Vol. VII
No. 2.

11th August, 1971.
(Wednesday)
20th Sravan, 1893 S. E.

# ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

CONTENTS

Oral Answers to Questions ... 125

Short - Notice Questions and Answers ... 156

Message from the Council :

re : Nomination of Members to the Joint Select Committee on the Andhra Pradesh Record of Rights in Land Bill, 1971. .. 159

Business of the House. ... 160

Calling Attention to Matters of urgent public importance :

re : Collection of full and half-fee concessions from students in S. K. V. P. College, Markapuram. ... 161

re : Need for completion of minor irrigation schemes in Podili taluk. ... 162

re : Non-clearance of Silt from Sekharapalli channel in Palakonda Taluk, Srikakulam District. ... 163

Papers laid on the Table of the House :

re : Notifications issued under A. P. Panchayat Samithis and Zilla Parishads Act. 1959. ... 164

re : Amendments to Rules framed under A. P. Public Libraries Act, 1960. ... 165

re - Notifications issued under A. P. Charitable and Hindu Religious Institutions and Endowments Act, 1966. ... 165

re : Amendments to Rules framed under A. P. Charitable and Hindu Religious Institutions and Endowments Act, 1968. ... 165

(Cont. Page - 2)

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES.
## OFFICIAL REPORT

Twenty First day of the Sixth Session of the
Andhra Pradesh Legislative Assembly.

## THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.

Wednesday, the 11th August, 1971.

The House met at Half-Past-Eight of the Clock.

(Mr. Speaker in the Chair.)

## ORAL ANSWERS TO QUESTIONS.

### Additional Funds for Development of Telangana

361—

*105 Q:— Dr. T. V. S. Chalapathi Rao (Put by Sri K. Prabhakara Rao) :- Will hon. the Deputy Chief Minister be pleased to state ;

(a) is it not a fact that the Government has provided additional funds outside the Plan allocation for the development of Telangana region during 1969-70;

(b) how many additional jobs were created by the same ; and

(c) what are the achievements of the additional spending ?

The hon. Deputy Chief Minister (Sri J. Vengala Rao) :-

a) Yes, Sir.

b) No precise information is available about additional jobs created. However on the basis of certain norms suggested by the Planning Commission for estimating job opportunities on the basis of outlays made in different sectors it is estimated that 20,000 jobs would have been created.

(c) A note is placed on the Table of the House.

### Paper laid on the Table.

### Physical Achievements under Different Sectors of Development Under Special Telangana Development Programme 1969-70.

S. No. 361—

Vide (c) of L. A. Q No. 105 (Starred) put by Dr. T. V. S. Chalapathi Rao :

The physical achievements under various sectors of development for which funds were allotted out Rs. 9.00 crores provided during the year 1969-70, for the accelerated development of Telangana region from the special assistance being given by the Government of India are indicated below :

As against the provisions of Rs. 900.00 lakhs in 1969-70, the expenditure was Rs. 894.68 lakhs (vide statement enclosed).

**Rural Electrification.**

Out of 422 villages programmed 413 villages have been electrified; work is in progress in one and remaining 8 villages were dropped as these were found to be unremunerative.

**Communications.**

Under Roads (P. R.) 384 kms of earthen road was formed, and 269 kms of road was metalled. 1862 cross drainage works were also completed. Under roads (P. W. D ) 39 kms of earthen road was formed, and 4 kms of road was metalled. Work on 4 bridges in the region and one railway over-birdge at Khammam besides 34 cross drainage works were also completed. 4 road works taken up by Kagaznagar Municipality of Adilabad disrrict were completed.

**Minor Irrigation.**

Under Minor Irrigation (Panchayati Raj) an additional potential of 5859 acres and under P. W. D. an irrigation potential of 445 acres was created besides stabilizing an existing area of 379 acres.

**Water Supply Schemes.**

Protected Water Supply facilities were provided in 9 of the 58 former town committees of the Telangana region, covering a population of 1 20 lakhs. Improvements were also made to the existing water supply facilities in six Municipal towns viz. Nirmal, Mahabubnagar, Narayanpet, Gadwal, Karimnagar, and Jangaon.

**Buildings.**

(i) **Panchayati Raj School buildings (Primary and Secondary) :** work on 458 school buildings was completed in all respects.

(ii) **School buildings in Municipal areas :** 5 primary school buildings in the municipal area of Nizamabad and two high school buildings in the municipal area of Khammam were completed.

(iii) **Hospital buildings :** Extension to hospital buildings at Karimnagar, Jangaon and Narsampet was completed.

(iv) **Buildings for private Colleges :** Grants were released for the construction of 12 private/aided colleges at Vikarabad, Palem, Warangal, Kamareddy, Nizamabad, Khammam, Mahabubnagar, Jagtial, Jammikunta, Kodad, Armoor, Kothagudem and Jadcherla. The Jadcherla College could not draw the amount as the Government had taken it over.

**Milk Schemes :**

The Cooling Centre at Bhongir was converted into a full fledged chilling centre. A Cooling Centre at Mulug in Warangal district was constructed.

Social Welfare including General Grants (Zilla Parishads)

Work in respect of 11 Social Welfare Hostels and one Children's Home was completed in all respects. Construction of 11 Community Halls was taken up in Adilabad district, out of which 4 were completed and work in 6 was nearing completion. 22 Irrigation wells were completed Among the works taken up for Scheduled Tribes, 2 Ashram Schools and 3 Minor Irrigation works were completed, 14 Mahila Mandals, 3 Children's Homes, 2 Community Halls, 5 Primary Health Centres, and one Maternity and Child Welfare Centre were completed. One Lift Irrigation work was also completed.

## STATEMENT

### Special Telangana Development Schemes 1969-70.

Statement showing the outlay and expenditure.

(Rs. in lakhs)

| Scheme | Provision | Expenditure including release of grants/loans |
|---|---|---|
| 1. | 2. | 3. |
| Grants and Loans. | | |
| 1. Roads (Panchayati Raj) | 132.46 | 132.46 |
| 2. School Buildings of Zilla Parishads (Primary and Secondary) | 103.10 | 103.10 |
| 3. Minor Irrigation (Panchayati Raj) | 23.20 | 23.20 |
| 4. Social Welfare. | 11.25 | 11.25 |
| 5. General Grants for Social Welfare, Women Welfare, Child Welfare etc. schemes. | 16.20 | 16.20 |
| 6. Buildings of Private Colleges. | 21.00 | 22.00 *** |
| 7. Municipal Roads. | 1.00 | 1.00 |
| 8. Water Supply (Municipal areas) | 14.00 | 16.30 + |
| 9. Rural Electrification. | 436.00 | 436.00 |
| Total: | 758 21 | 761.51 |
| Departments. | | |
| 10. School Buildings (Municipal Areas) | 3.00 | 1.76 |
| 11. Roads (P. W. D ) | 49.70* | 42.01 |
| 12. Hospital Buildings. | 1.75 | 1.39 |
| 13. Minor Irrigation (P. W. D.) | 31.00 | 26.56 |

| | | |
|---|---|---|
| 14. Protected Water Supply (Town Committees) | 51.34 | 55 03₿ |
| 15. Milk Supply schemes. | 5.00 | 6.42@ |
| Total : | 141.79 | 133.17 |
| Grand Total : | 900.00 | 894.68 |

*** Out of the additional amount of Rs. 2.00 lakhs provided for aided Colleges, Rs. 1.00 lakh allotted to Jadcherla College could not be adjusted as this College had since been taken over by the Government.

+ An additional amount of Rs. 2.30 lakhs as provided by diversion of funds.

* The final modified budget is Rs. 41.81 lakhs.

₿ An additional amount of Rs. 3 60 lakhs was provided by diversion of funds.

@ An additional amount of Rs. 1.50 lakhs was provided by diversion of funds.

శ్రీ కె. ప్రభాకరరావు -- ఇప్పుడు ఈ 9 కోట్లు అలాట్ చేస్తున్నారు అంటే, ఇది నాన్‌ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌గా ఖర్చుపెడుతున్నారా లేకపోతే ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌గా ఖర్చుపెడుతున్నారా ?

శ్రీ జె. వి. నరసింగరావు :- అవుట్‌సైడ్ ది ప్లాన్.

శ్రీ పి. సుబ్బయ్య (ఎర్రగొండపాలెం) :- ఇప్పుడు విభిన్న సెక్టరులలో 20 వేలమంది అన్నారు. మరి ప్రయివేటు సెక్టరుకూడ దృష్టిలో పెట్టుకొని చెప్పుతున్నారా లేకపోతే పబ్లిక్ సెక్టరేనా ?

శ్రీ జె. వి. నరసింగరావు :- ప్రశ్నకు జవాబు చెప్పాను. ప్రశ్న ఏమిటంటే, ఈ 9 కోట్లు ఖర్చుపెట్టడం వలన జాబ్ ఆపర్చునిటీస్ ఎన్ని కలిగినాయి అంటే 20 వేలు అన్నాను.

శ్రీ టి. పురుషోత్తమరావు (వర్ధన్నపేట) :- ఇప్పుడు ఈ 9 కోట్లు మొత్తము అంచలవారిగా ఖర్చు అయిందా ? ఇంకా ఖర్చుకాకుండా మిగిలిన డబ్బు ఎంతఉన్నదో చెప్పుతారా ?

శ్రీ జె. వి. నరసింగరావు :- 9 కోట్లలో రు. 8,94,68,000 ఖర్చు అయింది.

## COLLECTION OF DATA REGARDING THE COST OF LIVING IN RURAL AREAS

362—

*369 Q:— Sri Dhanenkula Narasimham (Udyagiri) :- Will hon. the Deputy Chief Minister be pleased to state :

(a) Whether the Bureau of Economics and Statistics is collecting data regarding the cost of living in rural areas ; and

(b) if not, the reasons therefor ?

Sri J. V. Narasina Rao :- (a) The Bureau of Economics and Statistics is collecting every year the consumer expenditure data in rural areas in collaboration with the National Sample Survey, Government of India. The Labour Bureau, Simla, Government of India is compiling a State-wise consumer price index for Agricultural Labourers for 15 States in the country including Andhra Pradesh.

(b) Does not arise.

శ్రీ జె. వి. నరసింగరావు :- బ్యూరో ఆఫ్ ఎకనామిక్స్‌వారు ప్రతి సంవత్సరము మన సింలా నేషనల్ శాంపుల్ సర్వేవారి సహకారముతో ఈ రూరల్ ఎక్స్పెండిచర్ డేటా మాత్రం కలెక్ట్ చేస్తున్నారు. లేబర్ బ్యూరో సింలావారు 15 రాష్ట్రాలలో-వాంట్లో ఆంధ్రప్రదేశ్ కూడ కలిసి-అగ్రికల్చరల్ లేబర్ గురించి ప్రైజ్ ఇండెక్సు డేటావారు కలెక్ట్ చేస్తారు.

శ్రీ ధనెంకుల నరసింహం :- మన ప్రణాళిక ఏర్పడిన తరువాత ఈ పేదల యొక్క జీవన పెరిగిందా లేక తగ్గిందా ? పేదల జీవనస్థాయి పెంచడానికి మన ప్రణాళికలో ఏవైనా అవకాశాలు ఉన్నాయా ? ఈ సర్వేవల్ల ఏమి వివరాలు తెలిశాయో మంత్రి గారు సెలవిస్తారా ?

శ్రీ జె. వి. నరసింగరావు :- పేదరికాన్ని రూపుమాపాలనే ప్రణాళికయొక్క ఉద్దేశము. ఏ కార్యక్రమము చేసినా దానియొక్క ఉద్దేశ్యము ఉత్పత్తిని ఎక్కువ సాధించడమూ, పేదరికాన్ని పోగొట్టడము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) :- ఇదివరకు కొన్ని గ్రామాలలో రూరల్ ఇండెక్సు తీస్తూఉండేవారు. అది మనకు ఎకనామిక్ రివ్యూలో రావడంలేదు. ఎక్కడా రావడంలేదు. అది ఎత్తివేశారా? ఆలమూరు, మాధవరము, కొట్టంగి ఇంకా 4,5 ఊర్లు ఉన్నాయి. తరువాతేమైనా రాయలసీమకు తెలంగాణాకు ఎక్స్టెండ్ చేసినారు అదేమైపోయింది ?

శ్రీ జె. నరసింగరావు :- ఆ నాలుగు ప్రదేశాలలోనె ఇప్పటికి జరుగుతుందండి. అది సక్రమ పద్ధతి కాదని అనుకొని మొన్న మొన్న ఒక నిర్ణయము తీసుకొన్నాము. ఈ పద్ధతి ఇకముందు లేకుండాచేసి తరువాత ఒక సక్రమ పద్ధతిగా ఈ ఫ్యామిలీ బడ్జెట్సు సర్వే వేయించాలని. ఇంకా ఆ కార్యక్రమము రూపొందించబడలేదు.

శ్రీ టి. సి. రాజన్ (పలమనేరు) :- అసలు ఈప్రశ్న వేయడం, మన ప్రణాళికలు అమలు పెట్టిన తరువాత గ్రామీణ ప్రాంతాలలోని పేదప్రజల స్థాయి ఏమైనా పెరిగిందా లేదా తెలుసుకోవాలనే ప్రశ్నవేయడం. మరి శాంపుల్ సర్వేవల్ల ఈ జీవన స్థాయి పెరిగిందని ప్రభుత్వానికి తోచిందా లేకపోతె తరిగిందని తోచిందా ?

శ్రీ జె. వి. నరసింగరావు :- జీవనస్థాయి పెరిగిందని మనవిచేస్తున్నాను. అది ఎంత అంటే ప్రత్యేక ప్రశ్న వేయాలని మనవిచేస్తున్నాను.

శ్రీ ఆర్. మహానంద (ధోన్) :- ఇప్పుడు సర్వే చేస్తున్నారు. లోగడ సర్వే

చేసిన దానికి దీనికి పోల్చినప్పుడు ఇప్పుడు జీవనస్థాయి పెరిగిందా లేక తరిగిందా ?

శ్రీ జె. వి. నరసింగరావు :- పెరిగింది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- మీరు పెరిగింది అంటున్నారు గాని. ఫిగర్సు, ఇవ్వడంలేదు.

శ్రీ జె. వి. నరసింగరావు :- జనరల్‌గా ఒక ప్రశ్న అడిగారు గనుక జనరల్‌గా మనవిచేశాను. ఫిగర్సు కావాలంటే ప్రత్యేక ప్రశ్నవేస్తే ఫిగర్సు సేకరించి మనవి చేస్తాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- ఇదివరలో తయారుచేసినది బాగలేదు. ఇప్పుడు కొత్తగా తయారుచేస్తున్నారని అన్నారు. ఇప్పుడు సింలా నేషనల్ లేబర్ శాంపుల్ సర్వేవారుగాని లేకపోతె సెంట్రల్ గవర్నమెంటు నేషనల్ శాంపుల్ సర్వేవారుగాని తీసుకువచ్చే ఫిగర్సులో ఏదో ఫిగరు ఇవ్వాలిగాని ఊరికే ఆవిధంగా చెప్పితే ఎట్లా ? కనుక ఆంధ్రప్రదేశ్ బ్యూరో ఆఫ్ ఎకనామిక్స్‌వారు 6-8-63 న చేసిన లెక్కప్రకారం ఇంత ఉన్నది, అప్పటికి తగ్గిందని అనుకొన్నారు, ఇప్పుడు ఎక్కిందని అంటున్నారు. దానిని సబ్‌స్టేన్షియేట్ చేయకుండా ఊరికే ఎక్కింది అని చెప్పితే ఎట్లా ?

శ్రీ జె. వి. నరసింగరావు :- నేను మనవిచేశాను, ఈ నాలుగు నెంబర్సులో మనము సేకరించింది కన్స్యూమర్ ఇండెక్సు, రిటెయిల్ ప్రైక్ ఇండెక్సు-ఫుడ్‌పైన, ఎంత, లైటుపైన నింత, క్లోతింగుపైన ఎంత అని మనము బేస్ ఇయర్‌గా 35-36 తీసుకొని, 100గా తీసుకొని చూసి లెక్కలు తయారు చేశారు. దాని ప్రకారంగా జనరల్ ఇండెక్సు పెరిగింది, 100 నుంచి 1990 వరకు పెరిగింది, ఆలమూరులో 1060 వరకు పెరిగింది. ఈ తీరుగా పెరిగింది. కాని కాస్ట్ ఆఫ్ లివింగ్ ఎంత పెరిగింది లేక పర్ క్యాపిటా ఇన్‌కం ఎంత పెరిగింది అంటే ప్రత్యేక ప్రశ్నవేస్తే వివరాలు సేకరించి చెప్పుతాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- కంపారిటివ్‌గా చెప్పాలండి. ఇప్పుడు వారు నూరునుంచి వెయ్యివరకు పెరిగిందన్నారు. కాస్ట్ ఆఫ్ లివింగు పెరిగినప్పుడు, కాస్ట్ ఆఫ్ ఇన్‌కం ఎంత పెరిగింది ? అది ఎప్పుడైతే రాదో, జీవన వ్యయము పెరిగింది, లాభము లేకపోయిందని అర్థం అవుతుంది.

శ్రీ జె. వి. నరసింగరావు :- అసలు ప్రశ్నలో ఇది ఉపప్రశ్నగా ఉదయించదని. కనుక ప్రత్యేక ప్రశ్నవేస్తే, షార్ట్ నోటీసు క్వశ్చన్ వేసినాగాని నేను సమాధానం ఇస్తాను.

## Boeing 747 Jumbo Jets

363—

*2179 Q:- Sri Vavilala Gopalakrishnayya :- Will hon. the Deputy Chief Minister be pleased to state :

whether the Goverrment will propose to the Government of

India, to name the Boeing 747 Jumbo Jets as "Sri Krishna Devaraya or Prataparudra".

J. V. Narasinga Rao :- The Government do not consider it necessary to address the Government of India.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- అశోకా అని పేరు పెడితే మాపేరుకూడ పెట్టమని మద్రాసువారు అడిగితే ఒప్పుకున్నారు. కనుక మనకు వచ్చిన వాటికికూడ కనీసం ఆంధ్ర గౌరవము కొరకైనా ఈ కాకతీయ చక్రవర్తుల పేరో, కృష్ణదేవరాయల పేరో పెట్టి ఆంధ్రులుకూడ బ్రతికి ఉన్నారని చెప్పుకోడానికైనా అవకాశము ఉండ కూడదా ? అది అడగడానికికూడ దమ్ములు లేవా గవర్నమెంటుకు ?

శ్రీ జె. వి. నరసింగరావు :- ఇంటర్నేషనల్ ఫ్లయిట్సు గనుక మేము అవసరం లేదని ఊరుకొన్నాము. ఇప్పుడు మీరు కావాలనుకొంటే మేము క్రేంద ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- కావాలనే ప్రశ్న వేశాము.

శ్రీ జె. వి. నరసింగరావు :- అందుకొరకే మేము కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తాములేండి.

## Sarpanches of Tribal Panchayats

364—

*119 (1615) Q:— Sri G. Sivaiah (Put by Sri P. Subbaiah) :— Will the hon. Minister for Panchayati Raj be pleased to state :

(a) whether it is a fact that non-tribal people were elected as Sarpanches from the tribal Panchayats. in the recent elections ; if so, what is the number of such Panchayats ; and

(b) whether the Government are contemplating to bring any legislation to debar the non-tribal people from being elected as Sarpanchas from tribal Panchayats ; if so, at what stage it is ?

The Minister for Panchayat Raj (Sri T. Ramaswamy) :-

(a) Yes, Sir. Out of 486 Gram Panchayats in Andhra area and 505 Gram Panchayats in Telangana area, lying completely in scheduled areas, 51 and 176 persons respectively, who were non-tribals, were elected as Sarpanchas.

b) It is already provided under sub-section (1) of Section 12 of the Andhra Pradesh Gram Panchayats Act, 1964 to the effect that the Sarpanch for every Gram Panchayat in the scheduled areas shall be elected from among the members of the Gram Panchayat belonging to the Scheduled Tribes.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- గిరిజనులు కాకుండా ఎన్నుకోబడినవారిని ఎవరినైనా డిస్‌క్వాలిఫై చేసిన కేసులు ఏవైనా ఉన్నవా ?

శ్రీ టి. రామస్వామి :- లేదండి. డిస్‌క్వాలిఫై చేయడానికి గవర్నమెంట్‌కు అధికారం లేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- గిరిజనులనే ఎలక్ట్ చేసుకోవాలని ఇదివరకు శాశనం చేశామని అన్నారు. గిరిజనులు అని పేరు పెట్టుకొని బయటివారు ఎలక్ట్ అయినారనేది గవర్నమెంట్ దృష్టికి వచ్చిందా ?

శ్రీ టి. రామస్వామి :- గిరిజనులని పేరు పెట్టుకుని ఎలక్ట్ అవటం కాదండి. నాన్‌ట్రయిబల్స్‌గానే ఎలక్ట్ అయినారు. ఎందుచేతనంటె 26-5-70 హైకోర్టువారు గవర్నర్ జారీచేసిన ఆర్డినెన్స్‌ను సస్పెండ్ చేశారు. అది సస్పెన్షన్‌లో ఉన్నప్పుడు కొందరు నాన్‌ట్రయిబల్స్ ఎలక్ట్ అయినారు. తర్వాత హైకోర్టువారు గవర్నర్ ఆర్డినెన్స్ కరెక్ట్, ఆయన చేయటానికి అధికారం ఉంది, ఆయన చెప్పింది వేలిడ్ అని చెప్పినారు. కాని యీ లోపల ఎలక్ట్ అయిన వారిని రద్దుచేయడానికి, డిస్‌క్వాలిఫై చేయడానికి మాకు హక్కులేదు. ఎలక్షన్ ట్రిబ్యునల్ కావాలి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- రెగ్యులేషన్ ఎప్పుడైతే గవర్నర్ చేశారో, అది హైకోర్టు అప్‌హోల్డ్ చేసిన తర్వాత వారంతట వారే డిస్‌క్వాలిఫై అయినారుకదా. వారు ఎట్లా కంటిన్యూ అవుతారు ?

శ్రీ టి. రామస్వామి :- వారంతట వారు డిస్‌క్వాలిఫై కారు. వారు ఎలక్ట్ అయ్యేటపుడు గవర్నర్ ఆర్డినెన్స్ సస్పెన్షన్‌లో ఉన్నదికాబట్టి-అది కరెక్ట్‌గానే ఉంది. ఎలక్షన్ ట్రిబ్యునల్‌యే రద్దుచేయాలి. లేకపోతే హైకోర్టులో రిట్ వేయాలి అని చెప్పినారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- దానిమీద హైకోర్టులో రిట్ వేశారా ?

శ్రీ టి. రామస్వామి :- వేయలేదు. హైకోర్టులో రిట్ గవర్నమెంట్ వేయాటానికి వీలులేదు. ఎందుకంటే గవర్నమెంట్‌కు ఇంటరెస్ట్ లేదు. As Govenment's rights or interests have not been effected Government did not file a writ.

శ్రీ పి. సుబ్బయ్య :- ఇపుడు వారు కంటిన్యూ అవుతున్నారు కాబట్టి ఇపుడు మన చట్టానికి చిన్న అమెండ్‌మెంట్ తీసుకువస్తే సరిపోతుందికదా. వారిని ప్రొటెక్ట్ చేసినవారం అవుతాముకదా,

శ్రీ టి. రామస్వామి :- అదికూడ ఆలోచించాము కాని గవర్నర్ ఆర్డినెన్స్ ఇస్తే సరిపోతుంది. ఇటీవల హైకోర్టు జడ్జిమెంట్ ఒకటి వచ్చినట్లు తెలిసింది. ట్రయిబల్ ఒక్క మెంబర్‌కూడ లేకపోతే నాన్‌ట్రయిబల్ ఎలక్ట్ అయినారు అది వేలిడ్ అని హైకోర్టు చెప్పింది. ప్రతి కేసు ఎగ్జామిన్ చేయాలి. జడ్జిమెంట్ వచ్చిన తర్వాత ఆలోచిస్తాము.

శ్రీ వి. పి. కేశవరావు (సంతనూతలపాడు) :- ట్రయిబల్ ఏరియాలో ట్రయిబల్ మెంబర్స్‌లేరు అంటున్నారు. ట్రయిబల్ ఏరియాలో పంచాయితీలకు ట్రయిబల్స్‌నే ఎన్నుకోవాలి. నాన్‌ట్రయిబల్స్‌ను ఎన్నుకొన్నప్పుడు రిటర్నింగ్ ఆఫీసరు అబ్జక్షన్ పెట్టలేదా ?

శ్రీ టి. రామస్వామి :- అప్పటికి హైకోర్టువారు యీ గవర్నర్ జారీచేసిన ఆర్డర్‌ను సస్పెండ్ చేసినారు. అందుచేత అప్పుడు వారు అడ్డుపెట్టలేదు.

శ్రీ కె. మునుస్వామి :- గిరిజన ప్రాంతాలలో గిరిజనులకు ప్రత్యేకత ఇచ్చినట్లు హరిజనులకు అట్లాంటి అవకాశం కలుగజేస్తారా ? సమితి ప్రెసిడెంట్‌గా, సర్పంచ్‌గా హరిజనులు వచ్చే అవకాశం కలుగజేస్తారా ?

శ్రీ టి. రామస్వామి :- ఎట్లా ? గిరిజన ప్రాంతాలని-నోటిఫైడ్ షెడ్యూల్డ్ ఏరియాస్ ఉన్నవి. అందువల్ల వారికి కల్పించాము. షెడ్యూల్డ్ కాస్ట్సుకు వేరే నోటిఫైడ్ ఏరియాస్ లేవు. అందువల్ల అది కష్టము.

శ్రీ కె. మునుస్వామి (సత్యవేడు) :- శాసనసభ నియోజక వర్గాలకు రిజర్వ్డు కాన్‌స్టిట్యుయన్సీస్ ఉన్నవికదా. ఆ బేసెస్ పెట్టుకొని హరిజనులకు అటువంటి అవకాశం కలుగజేస్తారా ?

శ్రీ టి. రామస్వామి :- మెంబర్‌షిప్‌కు రిజర్వు చేశాము. శాసనసభ పార్లమెంట్‌కు మెంబర్‌షిప్ రిజర్వు చేశాము. పంచాయితీ సమితులకు, పంచాయితీలకు. జిల్లా పరిషత్‌లకు మెంబర్‌షిప్ రిజర్వు చేశాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- ట్రయిబల్ ఏరియాలో ట్రయిబల్ మెంబర్స్ లేరు అంటున్నారు ఏమిటి ? నాన్‌ట్రయిబల్ మెంబర్స్ ఉన్నారు అంటారా ?

శ్రీ టి. రామస్వామి :- హైకోర్టు జడ్జిమెంట్ ప్రకారం ఒక ట్రయిబల్ మెంబర్ కూడ లేరు. అందరు నాన్‌ట్రయిబల్ మెంబర్స్‌యే ఉన్నారు. 5 పంచాయితీలు హైకోర్టుకు వెడితే 4 పంచాయితీలలో ట్రయిబల్ మెంబర్స్ ఒకరుకూడ లేరు. అందుచేత అది వేలిడ్, నాన్‌ట్రయిబల్స్ ఎలక్టు కావచ్చును అని హైకోర్టువారు చెప్పారు; అది పేపర్స్‌లో వచ్చింది. అయినా ఆ జడ్జిమెంట్ తెప్పిస్తాము; చూస్తాము; ఆలోచిస్తాము.

శ్రీ కె. సోమేశ్వరరావు (నిడుమోలు) :- పంచాయితీ ఏరియాలో ఉన్నటువంటి షెడ్యూల్డ్‌కాస్ట్, షెడ్యూల్డ్ ట్రయిబ్స్‌కు కలిపి-అది షెడ్యూల్డ్‌కాస్ట్, షెడ్యూల్డ్ ట్రయిబ్స్ సీట్‌గాపెట్టి వారు సర్పంచ్‌గా ఎలక్టు అయ్యేటట్లు చూస్తారా ?

శ్రీ టి. రామస్వామి :- షెడ్యూల్డ్ ట్రయిబ్స్ గురించి గవర్నర్ ఇచ్చిన ఆర్డినెన్స్ ప్రకారం పంచాయితీ సమితిలో షెడ్యూల్డు ట్రయిబ్స్ గ్రామాలు ఉంటే పంచాయితీ సమితి అధ్యక్షుడు షెడ్యూల్డ్ ట్రయిబ్స్ వాడేఉండాలని ఉంది. షెడ్యూల్డ్ కాస్ట్సుకు వీలులేదు.

## CESS REMISSION IN TELANGANA AREA

365—

*1656 Q:— Sri Dhanenkula Narasimham (Udayagiri) :— Will the hon. Minister for Panchayat Raj be pleased to State :

(a) whether cess remission is also being given along with the remission of land revenue, in Telangana area; and

(b) if so, why the same practice is not being followed in Andhra area ?

Sri T. Ramaswamy :- (a) Yes, Sir ;

(b) The provisions of Section 74-B of the Andhra Pradesh (Andhra area) District Board's Act 1920 as adapted to the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act 1959 do not provide for granting such remission as provided in the relevant provisions of Telangana area Act.

శ్రీ టి రామస్వామి :- ఎ) అవునండి.

బి) ఆంధ్రప్రదేశ్ ఆంధ్ర ఏరియా డిస్ట్రిక్ట్‌బోర్డ్స్ యాక్టు. ఆంధ్రప్రదేశ్ పంచాయితి సమితీస్ అండ్ జిల్లా పరిషత్స్ యాక్టు అనుసరించిన ప్రకారం దీనిలో ఆటోమేటిక్‌గా రివిజన్ ఇవ్వటం ఆ రిలవెంట్ ప్రొవిజన్స్ తెలంగాణాలో ఉన్నట్లులేవు.

శ్రీ ధనెంకుల నరసింహం :- తెలంగాణాలో ఏ ఏ జిల్లాలలో ఎంత సెస్సు రెమిషన్ ఇచ్చారో మంత్రిగారు సెలవిస్తారా ?

శ్రీ టి. రామస్వామి :- అది నాదగ్గరలేదు. అది యీ ప్రశ్నలో ఉద్భవించదు.

## TRANSFER OF PANCHAYAT EXECUTIVE OFFICERS IN KURNOOL DISTRICT

366—

*2176 Q:— Sri G. Thimma Reddy (put by Sri Vavilala Gopalakrishnayya) :- Will the hon. Minister for Panchayati Raj be pleased to state :

(a) the number of Panchayat Executive Officers in Kurnool District who have been transferred in the months of March, April, 1971; and

(b) the period of service put in by each of them in the places where they were working before the said transfer ?

Sri T. Ramaswami :- a) 19 Executive Officers of Gram Panchayats in Kurnool District were transferred by the Collector, Kurnool in the months of March and April, 1971.

(b) A statement is placed on the Table of House.

Statement placed on the Table in connection with L. A. Q. No. 2176 S. No. 366 by Sri G. Thimma Reddy.

| S. No. | Name of the Executive Officer | Name of the Gram Panchayat from where he was transferred. | Priod of service in that station. |
|---|---|---|---|
| 1. | 2. | 3. | 4. |
| | SARVASRI | | Y M Ds. |
| 1. | P. Devasahayam Grade II | Ulindakonda Grade II | 3 3 0 |

| | | | |
|---|---|---|---|
| 2. | S. Lakshmikanhta Rao Grade I | Kallur Grade II Panchayat | 3 3 6 |
| 3. | S. Thimma Reddy Grade I | Owk, II Grade | 1 3 4 |
| 4. | D. Govindaiah, Grade I | Velgode Grade II | 0 1 16 |
| 5. | C. Ramalinga Reddy Grade I | Returning from leave. Posted to Koilkuntla Grade I panchayat | — |
| 6. | D. Narayana Reddy Grade II | Koilkuntla Grade I | 2 0 17 |
| 7. | Md. Dastagiri, Grade I | Sirvel Gram Pt. Grade II | 0 4 1 |
| 8. | G. Narayana Rao, Grade II | Maddikera, Grade I | 0 2 25 |
| 9. | R. Rama Subbaiah Grade I | Revision Officer, Maddikera Gram Panchayat | — |
| 10. | Y. Narayana Murthy Grade II | Kowthalam | 3 3 2 |
| 11. | K. V. Raghuramaiah Grade II | Changalamarri | 1 0 0 |
| 12. | K. Krishna Murthy Grade II | Nandavaram | 1 11 18 |
| 13. | S. Ibrahim, Grade II | Halvi | 0 3 27 |
| 14 | G. Yusuf, Grade II | Gudur | 0 8 0 |
| 15. | H. Narayana Murthy, Grade II | Devanakonda | 0 3 12 |
| 16. | A. V. Chalapathi Raju, Grade II | Holagonda | 0 4 8 |
| 17. | B. Subbarayudu Grade II | Narnoor | 3 2 0 |
| 18. | B. C. Ankanna, Grade II | Bandiatmakur | 0 5 4 |
| 19. | G. Venkatarami Reddy Grade II | Chippagiri | 0 6 22 |

STRIKE OF STUDENTS OF JUNIOR COLLEGES

367—

*1868 Q:- Dr. T. V. S. Chalapathi Rao (put by Sri P. Kotaiah, Chirala) :— Will the hon Minister for Education be pleased to state :

(a) whether it is not a fact that the students of many Junior Colleges in Andhra region, particularly from Bhimavaram and Narsapur in West Godavari District resorted to strike in the month of December 1970 and January 1971 as a protest against the heavy curriculum prescribed for their studies ;

(b) whether the Government have received any representations on the subject (i) from the teachers and (ii) from the students : and

(c) if so, what are the steps taken by the Government to solve that problem ?

The Minister for Education (Sri P. V. Narasimha Rao) :- a) Yes Sir.

b) Representations have been received from the students and not from the teachers.

c) The grievances of the striking students were examined and in respect of two of their main demands regarding heavy syllabus and postponement of examinations instructions were issued deleting some portions from the syllabus and also postponing the examinations to the end of April 1971

శ్రీ ఎస్. వేమయ్య (సర్వేపల్లి) :- ఆ రెప్రజెంటేషన్‌లో కోరినటువంటి అంశాలు ఏమిటో చెబుతారా ?

Sri P. V. Narasimha Rao :- Heavy syllabus in all subjects, late publication and late commencement of lessons for want of text books, medium of instsuction difficulty, model papers far above the standards, proposed withdrawal of an examination by the Andhra University, compulsory study of heavy syllabus in Mathematics by B. P. students and heavy syllabus for M. P. students, heavy burden, lack of job opportunities to all students in Telugu medium, postponement of examinations......

They fall into two categories : one is about the syllabus and another about inadequacy of time for preparation for examinations.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- మీరు ఎగ్జామినేషన్స్ పోస్టుపోన్ చేస్తామని ఆర్డర్ కమ్యూనికేట్ చేసేలోగానే చాలా కాలేజిలలో ఎగ్జామినేషన్స్ జరిపినట్లు ప్రభుత్వానికి తెలుసునా ?

శ్రీ పి. వి. నరసింహారావు :- ఇది ఇంటర్‌మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్ గురించి ఉంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- వారు అడిగింది యీ సంవత్సరం యాన్యువల్ ఎగ్జామినేషన్ పోస్టుపోన్ చేయమని అడిగారు.

## REVISION OF PAY-SCALES OF THE TEACHING STAFF IN TECHNICAL EDUCATION

368—

*1575(1672-F) Q:- Sarvasri C. Janga Reddy (put by Sri P. Subbaiah)

and D. Venkatesam :— Willt he hon. Minister for Education be pleased to state :

(a) whether is it a fact that scales of the Teaching Staff of Technical Education Department were not revised since Feb., 1960, even though the scales of the teaching Staff in Arts& Science Colleges have been revised twice within ten years ;

(b) if so, why their scales are not revised when the cost of living has risen up in these 10 years ;

(c) whether it is a fact that the Director of Technical Eduction has recommended the revision of pay scales for the teaching staff in the Technical Education Department on par with the D. A merged scales ordered in G. O. Ms. No. 173 of 69-70 somewhere in the month of June 1969 ; and

(d) if so, what action has the Government taken or propose to take on the proposal of D. T- E. ?

Sri P V Narasimha Rao :- a) Yes, Sir.

b) The teaching staff of Technical Education Department have been given the All India Council for Technical Education Scales of pay with effect from 23-2-1960 which are higher than the correspon-ding state scales of pay even today. However, the matter is under examination.

(c) Yes, Sir.

(d) The matter is under consideration.

RECOGNITION OF THE POLYTECHNIC TEACHERS' ASSOCIATION

369—

*1576 (1672-G) Q:- Sarvasri C. Janga Reddy and D. Venkate-sam (put by Sri Poola Subbaiah) :- Will the hon. Minister for Edu-cation be pleased to state :

(a) whether it is a fact that the Adhoc Committee of the Govern-ment Polytechnics Teachers' Association has represented to the Government for the recognition of their association ;

(b) if so, when was it made and what action was taken on that ;

(c) whether the teaching staff of the Government Polytechnics are not entitled to form an association themselves ; and

(d) if so, under what rules or provisions of law ?

Sri P. V. Narasimha Rao :- a) No, sir.

b) Does not arise.

c) & d) They can form into an Association ; but, if they want recognition to the Association, they have to satisfy certain conditions as laid down in G. O. Ms. No. 1144, General Administration (Ser-C) Department, Dated : 8-8-1962.

శ్రీ ఎస్. వేమయ్య :- అసోసియేషన్ పెట్టుకోటానికి మెయిన్ కండిషన్స్ ఏమిటి ఫుల్‌ఫిల్ కావాలి ?

శ్రీ పి. వి. నరసింహారావు :- జి. ఒ లో వుంది. It is already published in the Gazette. I shall give details if the hon Member wants.

NON-PAYMENT OF SALARIES TO THE TEACHERS IN MUNICIPALITIES

370—

*1545 (1670-H) Q:— Sri A Madhava Rao :- Will the hon. Minister for Education be pleased to State :-

(a) whether it is a fact that in Samarlakota Municipality, Chirala Municipality and other Municipalities, Salaries of teachers are not paid since four months ;

(b) wherher the Government propose to immediately pay the salaries of teachers ; and

(c) if not, the reasons therefor ?

Sri P. V. Narasimha Rao :- (a) Yes, Sir. There has been some delay in the payment of salaries to teachers under the municipalities.

(b) & (c) The main reason for delay in paymant of salaries is shortage of funds in the Municipalities. Additional funds have been released to the municipalities of Chirala and Samalkot by the concerned District Educational Officers lately.

శ్రీ ఎస్. వేమయ్య :- సమ్ డిలే అన్నారు. నెలలా, సంవత్సరాలా ? డిలే యొక్క గ్యాప్ ఎంత ?

శ్రీ పి. వి. నరసింహారావు :- కొన్ని నెలలు కానిది డిలే అని అనుకొనే పరిస్థితి లేదు ఎడ్యుకేషన్ డిపార్టుమెంటులో. నాట్ యియర్స్. రెండు మూడు నెలలు అయింది.

శ్రీ టి. సి. రాజన్ :- మునిసిపాలిటీలలో టీచర్స్ జీతాలు పే చేయడానికి ఫండ్స్ లేకుండా ఉండడం అనేది చాలా అసమంజసంగా యున్నది. ఎందువల్ల మునిసిపాలిటీలలో ఫండ్స్ లేకుండా పోతాయి ? వారికి వచ్చే అదాయాన్ని బట్టి స్కూల్ పోస్టింగ్స్ ఉంటాయి కాని వారి జీతాలకు మాత్రం ఫండ్స్ లేదు అనడం చాలా అసందర్భంగా ఉంటుంది. దీనికి కారణం ఏమిటి ?

శ్రీ పి. వి. నరసింహారావు :- దీనికి ఒక దీర్ఘమైన చరిత్రయున్నది. వాళ్ళకు మనం సగం గ్రాంట్ యిస్తున్నాము, 1920 యాక్టు ప్రకారంగా. వాళ్ళు తమ డబ్బును బట్టి కాదు అక్కడ అవసరాలను బట్టి పెట్టుకోవడం జరుగుతున్నది. పెట్టుకొని మాకు తెలుపుతారు, సమయానికి తెలపరు. వాళ్ళకు మేము గ్రాంట్స్ యిచ్చే పరిస్థితి యుండదు. ఇంక్రిమెంట్స్ అన్నీ ప్రతి సంవత్సరంవస్తూ ఉంటాయి రివిజన్ ఆఫ్ పే స్కేల్స్ వస్తూ ఉంటాయి. దానికి ప్రొవిజన్ వారు చేసుకోరు. మేము సమయానికి చేసే పరిస్థితి యుండదు. ఇవన్నీ కోఆర్డినేషన్ లేకుండా జరుగుతున్న విషయాలు. ఇటీవల నరసింహం

గారి కమీషన్ వేసినారు. ఆయన రిపోర్టు వచ్చిన తరువాత ఈ పాట్రిన్ సవరించడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ టి. సి. రాజన్ :- మునిసిపాలిటీలలో ఉండే డబ్బును ప్రభుత్వం తన అప్పులక్రింద ఋణాలక్రింద ఎక్కువభాగం మునిసిపాలిటీ వారు ప్రభుత్వంయొక్క మెప్పుకోసం డిపాజిట్ చేసినదానివల్ల చాలా మునిసిపాలిటీలు ఈ మాదిరి స్థంబించి పోతున్నాయని ప్రభుత్వానికి తెలుసా ?

శ్రీ పి. వి. నరసింహారావు :- నాకు తెలియదు. మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మినిష్టర్ గారిని అడిగితే చెబుతారు.

శ్రీ మాలే వెంకటనారాయణ :- కోటిరూపాయల పైచిలుకు ఆంధ్ర రాష్ట్రంలో రావాలి, మా ఏలూరు మునిసిపాలిటీకి కొన్ని లక్షలు రావాలి. అది నిజమా ? ఏ మాత్రం రావాలి ?

శ్రీ పి. వి. నరసింహారావు :- కొంత రావలసిన మాట వాస్తవమేగాని యింత రావాలి అన్నచోట అంత రావడానికి తేలడం లేదు. వారికి ప్రభుత్వానికి మధ్య ఉన్న లావాదేవీలు, యివ్వవలసినవి రావలసినవి చూసుకుంటే కొంతవరకు యిన్ఫ్లేటెడ్ ఫిగర్స్ కూడా వాళ్ళు పంపిస్తున్నట్లు తెలుస్తున్నది. Th. t is under verification.

శ్రీమతి జె. ఈశ్వరీబాయ్ :- హాఫ్ గ్రాంట్ యిస్తున్నామని చెప్పారు. పూర్తి గ్రాంట్ యివ్వడానికి ఆలోచిస్తారా ? నాలుగు నెలలు ఎనిమిది నెలలు జీతాలు యివ్వనట్లయితే ఈ రోజులలో పరిస్థితులు మీకు బాగా తెలుసు.

శ్రీ పి. వి. నరసింహారావు :- అదే మనవి చేశాను.

Mr. C. Narasimham is going into the matter including the pattern of educational grants in Municipalities. After we receive his report only, the Municipal administration will be able to take action.

### NON-PAYMENT OF SALARIES TO THE AIDED SCHOOL TEACHERS OF SULURPET

371—

*1628 (2395-U.) Q.- Sri K. Muniswamy :- Will the hon. Minister for Education be pleased to state -

(a) whether the Government are aware of the fact that the teachers working in aided schools at Sullurpeta, Nellore District are not getting their salaries since 4 months from November, 1970 till to-day ;

(b) if so, the reasons therefor ; and

(c) will the Government take steps to pay their salaries atonce?

Sri P. V. Narasimha Rao :- (a) & (b) Salaries in respect of teachers in V. M. C. Aided Elementary School, Nagarajapuramg, Sulurpet, were released upto the month of June, 1971 including salaries for the strike period.

In respect of teachers in S. A. L. C. Elementary School Sulurpet, Salaries have not been paid from the month of April, 1971 because there was no certificate of non-participation of teachers in the strike from the management.

(c) Action will be taken for payment of salaries for the strike period also.

శ్రీ కె. మునుస్వామి :- అక్కడ ప్రతిసారి యిదే విధంగా జరుగుతున్నది. నాలుగు నెలలకు ఒకసారి యిచ్చే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. స్పెషల్ యిన్‌స్ట్రక్షన్స్ యిచ్చి మన్త్లీ యిచ్చేటట్లు చేయండి.

శ్రీ పి. వి. నరసింహారావు :- అందరికి సరిగానే దొరుకుతున్నాయి. అక్కడ పరిస్థితి ఏమిటో తెలియదు. కనుక్కుంటాను.

## Distribution of Breeding Rams

372—

*1294 Q:- Sri P Venkatasubbaiah :— Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) whether breeding rams will be distributed free of cost under crash programme to the sheep breeders ;

(b) whether Kota Panchayat Samithi has sent a requisition this year for the free distribution of improved varieties of breeding rams to the sheep breeders in Kota Panchayt Samithi of Nellore District ; and

(c) if so, what is the action taken by the Government.

The Minister for Agriculture (Sri Kakani Venkataratnam) :—
a) No, Sir·

b) No, Sir.

c) Does not arise.

ఎ. లేదు.

బి. లేదు.

సి. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎస్. వేమయ్య :- ఉచితంగా సప్లయి చేసే స్కీము ఉన్నదా ఈ పంచాయితి సమితులకు? లేకపోయినా ఆ స్కీము అనేది ఉంటే ఎప్పుడైనా అమలు పరిచినటువంటి ఫోగట్టా మి దగ్గర ఉంటే చెపుతారా ?

శ్రీ కాకాని వెంకటరత్నం :- 1965-66 సంవత్సరంలో ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాల క్రింద 1646 గొఱ్ఱె పొట్టేళ్ళు ఉచితంగా పంపిణీ చేయబడినవి. పశు సంవర్ధక పథకాల క్రింద, అర్థిక వనరులు తక్కువగా ఉండడంవల్ల ప్రస్తుతం ఈ పథకం కొనసాగించ బడడం లేదు.

శ్రీ ఎస్. వేమయ్య :- ఎక్కడెక్కడ ఉచితంగా యిచ్చారు ?

శ్రీ కాకాని వెంకటరత్నం :- 1646.

| | |
|---|---|
| నెల్లూరు :- | 180. |
| కృష్ణజిల్లా :- | 180. |
| అనంతపురంజిల్లా :- | 452. |
| కర్నూలుజిల్లా :- | 180. |
| కడపజిల్లా | 180. |
| ఖమ్మంజిల్లా :- | 240. |
| నల్లగొండజిల్లా :- | 234. |

OVER DRAFT

373—

* (2201) Q:- Sri S. Vemayya (Sarvepalli) :— Will the hon. Minister for Finance be pleased to State :-

(a) the exact amount of over draft from Reserve Bank of India as on 1-7-1971 ; and

(b) the measures that are contemplated to over-come the difficulty.

The Minister for Finance (Sri K. Vijayabhaskara Reddy) :-

(a) Rs. 2.42 Crores.

(b) The following measures are contemplated :-

1. Government had introduced certain economy measures in Government Expenditure under Plan and Non-Plan.

2. The Government of Andhra Pradesh have requested the Govt. of India for a special loan to clear its over draft with the Reserve Bank of India. It will help the State Government to avoid recurrence of such over draft in future

3. The State Government are floating an open Market Loan during the month of August, 1971 and this may help the Government to cover the overdraft partially.

శ్రీ ఎస్. వేమయ్య :- బి. భాగంలో చెప్పిన మెజర్స్ ఎంతవరకు ఫుల్‌ఫిల్ అయినవి ? ఇంకా ఎంతవరకు మనం సాధించాల్సింది ఉన్నది? అది పూర్తి వివరం సెలవిస్తారా ?

శ్రీ కె. విజయ భాస్కరరెడ్డి :- ఈ నెలలోనే లోన్ ఫ్లోట్ చేశాము. పబ్లిక్ డెట్ లోను అగు; ఓపెన్ మార్కెట్‌లో అది చాల వరకు హెల్ప్ చేస్తుంది. ఓవర్

డ్రాఫ్ట్ ఉంబుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- ఈ సంవత్సరం ఆగస్టు నాలుగవ తారీఖు వరకు ఆంధ్రప్రదేశ్ 10 కోట్ల 61 లక్షలు, తమిళనాడు 18 కోట్లు ఓవర్ డ్రాఫ్ట్ ఉన్న దని చెపితే మీరు ఒకటిన్నర కోట్లు ఉన్నది అంటున్నారు, ఏమిటి ?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :- నేను చెప్పినది 1-7-71 వరకు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- ఇవ్వాళవరకు ఎంత యున్నది ?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :- ఇవ్వాళ 13 కోట్లు యున్నది.

శ్రీ కోన ప్రభాకరరావు :- రెండు నెలల ముందు 60 కోట్లు, 45 కోట్లు చెప్పారు, అదంతా ఏమైనది ?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :- జూన్ 30 వ తారీఖుకు సాధారణంగా గవర్న మెంటు ఆఫ్ యిండియా వారు లోను యిచ్చి దానిని అడ్జస్టు చేస్తారు. ఆ పాటికి రిజర్వు బ్యాంక్ రూల్స్ ప్రకారం ఏమీ ఓవర్ డ్రాఫ్ట్ ఉండకూడదు. దానిని మళ్ళీ రీపే చేస్తాము. అందువల్ల జూన్ 30 వ తారీఖుకు ఓవర్ డ్రాఫ్ట్ ఉండదు, వాళ్ళు యిచ్చిన లోన్‌లో కూడా కొంతవరకు రీపే చేశాము.

శ్రీ కోన ప్రభాకరరావు, (బాపట్ల) :- ఓవర్ డ్రాఫ్ట్ లోన్‌గా మారింది అంటారు. మన బాధ్యత అట్లాగే యున్నది.

శ్రీ బి. రత్న సభాపతి, (రాజంపేట) :- మనకు ఈసంవత్సరం గవర్న మెంట్ ఆఫ్ యిండియా వారు ఎంత లోన్ యిచ్చినారో చెప్పగలరా ?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :- జూన్‌లో ఓవర్ డ్రాఫ్ట్ తగ్గించేదానికి 24 కోట్లు యిచ్చారు. అవి మామూలుగా యిస్తూ ఉంటారు. Again we have to adjust it month after month. To cover the overdraft Government of India gave on 30 th June 24 crores out of which we cleared 9 crores; the rest of it we will clear gradually

Sri **B.** Rathnasabhapathi : According to the Budget figures received టేబిల్‌పైన పెట్టినారు. ఫైనాన్స్ మినిష్టర్ స్పీచ్ చేసేటప్పుడు మనకు గవర్నమెంట్ ఆఫ్ యిండియావారు 60 కోట్ల రూపాయలు ఈ సంత్సరానికి అప్పు యిస్తున్నారు, మనం వారికి కట్టాల్సింది 70 కోట్ల రూపాయలు అని ఉన్నది. కేవలం గవర్నమెంట్ ఆఫ్ యిండియా దగ్గర తీసుకుంటున్నాము అప్పులంతా. వారికి యివ్వ వలసిన బాకీలు వడ్డీలు తీర్చడానికి సరిపోతున్నది. ఇంకా లోటు పడుతున్నది మన డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్‌కు. వాళ్ళ డబ్బును ఒక్క సయాపైసకూడ వినియోగించు కొనే అదృష్టం లేకుండా పోతున్నది. ఆ పరిస్థితిని బట్టి చూస్తే వీరు యిచ్చిన ఫిగర్స్‌కూ బడ్జెట్‌లో యిచ్చిన ఫిగర్స్‌కూ చాల డిస్‌క్రిపాన్సి ఉన్నది. 24 కోట్లు అంటున్నారు, ఓవర్ డ్రాఫ్ట్ 9 కోట్లు అంటున్నారు. ఇది అర్థం కావడంలేదు.

Sri K. Vijayabhaskara Reddy :- This 24 crores is to cover the draft as on 30 th June. On that day overdraft will be wiped out. గవర్నమెంట్ ఆఫ్ యిండియా యిచ్చిన తక్కిన లోన్స్ గురించి కాదు నేను చెప్పినది. జూన్‌లో ఓవర్ డ్రాఫ్ట్ అడ్జెస్ట్‌మెంట్‌కు అప్పులు యిచ్చినారు. తక్కిన డెట్స్‌కు నోటీస్ యిస్తే తక్కినవన్నీ చెపుతాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- నెలవారీగా అఖరు సాటర్‌డే ఎంత ఓవర్ డ్రాఫ్ట్ ఉన్నదో చెప్పగలరా ఈ సంవత్సరం ?

Sri K. Vijayabhaskara Reddy :- This question relates to 1-7-71.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- మన దగ్గర యిన్‌ఫర్మేషన్ ఉన్నదా ?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి ;- ఇప్పుడు లేదు.

శ్రీ జి. వెంకటరెడ్డి, (పరుచూరు) :- 1-7-71 నాటికి 2.42 కోట్లు ఓవర్ డ్రాఫ్ట్ ఉన్నది అన్నారు. ఈ రోజున 13 కోట్లు, 14 కోట్లు ఉన్నదని చెపుతున్నారు. What are the reasons to increase this overdraft.

Sri K. Vijayabhaskara Reddy :- Expenditure is more than our limits in the Reserve Bank.

## ALLEGATIONS AGAINST THE EXECUTIVE OFFICER SRISAILAM DEVASTHANAM

374—

*1896 Q:- Sri Poola Subbaiah :- Will the hon. Minister for Endowments be pleased to state :

(a) Whether a petition was handed over to the Minister for Religious Endowments on 18-3-1971 with allegations against the Executive Officer, Srisilam Devasthanam by Sri Poola Subbaiah, M.L.A. and

(b) if so, what is the action taken thereon ?

The Minister for Endowments (Sri R. Ramalinga Raju) :-

(a) Yes, Sir.

(b) The allegations levelled against the Executive Officer have been examined and they are proved unfounded.

(ఎ) ఇచ్చారు.

(బి) ఎగ్జిక్యూటివ్ అఫీసరుపై చేసిన అరోపణలు పరిశీలింప బడినవి. అవి నిజం కాదని నిరూపించ బడినవి.

శ్రీ పి. సుబ్బయ్య :- అ పరిశీలన అర్జీదారుని విచారించే చేశారా; పరిశీలనకు ఏ ఆఫీసర్‌ను పంపించారు?

శ్రీ ఆర్. రామలింగరాజు :- కమిషనర్ విచారించారు. అర్జీదారుని విచారించ

వలసిన అవసరం లేదని. యీ ఆరోపణలలో నిజంలేదని తెలుసుకోబడిన పిమ్మట అనుకున్నారు. మీరు విచారించమని కోరితే యిప్పుడు విచారిస్తాం.

శ్రీ పి. సుబ్బయ్య :- నన్ను విచారించకుండా ఏ విధంగా విచారణ జరిపారు? అసలు ఆ ఆరోపణలు ఏమిటో చెప్పండి.

శ్రీ ఆర్. రామలింగరాజు :- మీరు కావాలంటే యిప్పుడు మిమ్ములను విచారణ చేయిస్తాను.

శ్రీ ఆర్. మహానంద :- ప్రధానమైన ఆరోపణలు ఏమిటో సెలవివ్వండి.

శ్రీ కోన ప్రభాకరరావు :- అది సరియైన పద్ధతి కాదు. ఏదయినా ఒక పిటిషన్ వస్తే, పెటిషన్‌దారుని విచారించకుండా 'యిందులో నిజం లేదని తేలింది' అని అంటే ఎట్లా? పిటిషన్ పెట్టిన వారిని మొదట విచారించాలి. వారు ఎందుకు పెటిషన్ పెట్టారో వినాలి. తరువాత, 'కావాలంటే యిప్పుడు విచారిస్తాం' అంటే ఎట్లా?

శ్రీ ఆర్. రామలింగరాజు :- మొదటి ఆరోపణ - శ్రీశైలం దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు చిన్న పనులకు కొటేషన్స్ పిలిచేవారు యిదివరకు, కాని, పెద్ద పనులను విభజించి, తనకు తెలిసిన వ్యక్తులకు మాత్రం పంపిణీ చేస్తున్నారు. అయన 25 దుకాణ భవనాలను కాటేజెస్‌కు ప్రహరీ గోడలను తన స్వార్థానికి చెందిన వ్యక్తులకు యిచ్చారని అన్నారు. కాని, అది యదార్థం కాదని నిరూపణ అయింది. ఇవి అనేకమంది కంట్రాక్టర్లకు ఇచ్చారు. ఇంచు మించు పన్నెండుమంది, పదమూడుమందికి యిచ్చారు. వారు ఒక ప్రాంతానికి చెందినవారు కాదు. వివిధ ప్రాంతాలకు చెందిన వారికి ఇచ్చారు. వివరాలుకూడా ఎంక్వైరీలో యిచ్చారు. తరువాత, రథశాలకు 24 జింకు షీట్సును....

మిస్టర్ స్పీకర్ :- సుబ్బయ్యగారిని విచారించివుంటే, వారు ఎవరిని యీ విషయంలో ఎంక్వయిరీ చేయించాలో చెప్పి వుండే వారేమో. వారిని విచారించి, వారు ఎవరిని సూచిస్తారో వారిని విచారించమని చెప్పండి.

శ్రీ ఆర్. బి. రత్నసభాపతి :- ఈ ఎంక్వయిరీ ఎవరు చేశారు?

మిస్టర్ స్పీకర్ :- చెప్పారు. కమీషనర్ ఫర్ ఎండోమెంట్స్ అని చెప్పారు.

శ్రీ వి. సి. కేశవరావు :- పదముగ్గురు కంట్రాక్టర్సుకు యిచ్చామన్నారు. వారి పేర్లు చెబుతారా?

శ్రీ ఆర్. రామలింగరాజు :- ఒకరు - బి. నారాయణరెడ్డి - కర్నూలుజిల్లా, నంద్యాల వాస్తవ్యుడు, రెండు - యం. యన్. దేలా - ఇతడు ఆత్మకూరు వాస్తవ్యుడు, మూడు - పి. సత్యనారాయణరాజు - ఇతను పశ్చిమ గోదావరిజిల్లా, తణుకు తాలూకా, పొలమూరు గ్రామ కాపురస్థుడు; నాలుగు - కె. లక్ష్మిరెడ్డి - ఇతను కర్నూలు జిల్లా, దోన్ తాలూకా బోమిరెడ్డిపల్లి గ్రామ కాపురస్థుడు! అయిదు - జి. కోటిరెడ్డి - ఇతను ఒంగోలుజిల్లా, మార్కాపూరు తాలూకా ఎనముక్కల గ్రామ కాపురస్థుడు. ఆరు - కె.

రామయ్య, ఇతను కడపజిల్లా....

మిస్టర్ స్పీకర్ :- ఇంక అనవసరం.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- ఒక పిటిషన్ పంపిస్తే, పిటిషన్ పంపించినవారిని అడగడం సహజం. అది ఎం. ఎల్. ఏ. పంపిస్తే, అయనకు ఇన్‌ఫర్మేషన్ కూడా ఇవ్వకుండా ఎంక్వయిరీ చేశాము అంటే ఎట్లా ?

మిస్టర్ స్పీకర్ :- వారిని కూడా విచారించమని చెప్పాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- ఇప్పుడు విచారించడం కాదు. అది ఫండమెంటల్ యిష్యూ. అడిగినప్పుడు విచారించడం కాదు. అసలు, పిటిషన్ పెట్టిన వారిని అడగక పోవడ మేమిటి ? పిటిషన్ పెట్టినవారిని అడగకుండా, విచారించాము అంటే ఎట్లా ? అందులోనూ అసెంబ్లీ మెంబరు అయివున్నప్పటికీ, అయనకు చెప్పకుండా చేశాము. ఆయనను అడగడం అవసరం లేదనుకున్నాము అంటే, ఆ విధంగా అయితే, అసలు పిటిషన్ పెట్టడమే అనవసరం. అది ఫండమెంటల్ ఇష్యూ.

మిస్టర్ స్పీకర్ :- నేను మంత్రిగారికి చెప్పాను. సుబ్బయ్యగారిని కూడా విచారించండి, వారు యింకా సూచిస్తే వారిని కూడా విచారించండి అని చెప్పాను. నేను ఇంతకు ముందు చెప్పాను. ఇప్పుడుకూడా చెబుతున్నాను.

శ్రీ సి. సుబ్బయ్య :- ఎన్ని రోజులలో ఎంక్వయిరీ చేయిస్తారు ? ఎప్పుడు అనేది తెలియకపోతే అదీ అట్లాగే పోతుంది.

శ్రీ ఆర్. రామలింగరాజు :- మీరు ఎప్పుడు రమ్మనమంటే అప్పుడు వస్తారు. అసెంబ్లీ యీ నెలరోజులూ వున్నదిగదా. మీరు ఎప్పుడు రమ్మనమంటే అప్పుడు పంపిస్తాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- ఏంక్వయిరీ అయిపోయినట్లుగా మంత్రిగారు ఆన్సర్ చదివారు. ఇప్పుడు సుబ్బయ్యగారిని మళ్ళీ ఏంక్వయిరీ చేయిస్తామంటున్నారు. పిటిషనర్ ఏవిడెన్స్‌పై యీ ఏన్క్వయిరీ రీ-ఓపెన్ అవుతుందా ? ఇప్పుడు ఆయన స్పెసిఫిక్‌గా ఒక యిన్‌స్టెన్స్ యిచ్చారు. ఇప్పుడు తిరిగి వారి ఏవిడెన్స్ తీసుకోవడంలో మొత్తం తిరిగి ఏన్క్వయిరీ జరుగుతుందా ? లేకపోతే వారి స్టేట్‌మెంటు తీసుకుని క్లోజ్ చేస్తారా ?

మిస్టర్ స్పీకర్ :- రీ-ఎంక్వయిరీ విల్ బి హెల్డ్.

## GODAVARI BARRAGE

375—

*93 Q.- Sri Dhanenkula Narasimham :— Will the hon. Minister for Irrigation be pelased to state :

(a) When the construction of Godavari Barrage will be taken up ; and

(b) the expenditure that is likely to be incurred therefor ?

The Minister for Irrigation (Sri S. Sidda Reddy) :-

(a) The work on the Ralli Section of the Godavari Barrage has already been taken up.

(b) Rs. 26.59 crores, if the entire scheme is taken up.

శ్రీ యస్. సిద్దారెడ్డి :- గోదావరి బరాజ్‌కు సంబంధించిన ర్యాలి సెక్షన్‌ను తీసుకోవైనది.

బి) 26 కోట్ల 59 లక్షలు.

శ్రీ ధనెంకుల నరసింహం :- ఈ బ్యారేజ్ నిర్మాణానికి కాగల ఖర్చు మొత్తంలో భూస్వాములనుంచి ఎంత మొత్తం వసూలు చేస్తున్నారు? అలాగే ప్రభుత్వం ఎంత భరిస్తున్నది? మంత్రిగారు సెలవిస్తారా?

శ్రీ యస్. సిద్దారెడ్డి :- ఇప్పుడు వేసిన అడ్వాన్స్ బెటర్‌మెంట్ ప్రకారంగా అయిదారు కోట్లు వస్తుందని అనుకుంటున్నాం.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) :- ఇది ఓట్లు బ్యారేజీగదా. ఓట్లు బ్యారేజ్‌పైన బెటర్‌మెంట్ కలెక్ట్‌చేయగూడదని వుందిగదా. అటువంటప్పుడు ఎందుకు కలెక్ట్ చేస్తున్నారు? రైతులు యివ్వమని చెప్పారనుకుంటాను, కోర్టుకుకూడా వెళ్ళారనుకుంటాను. ఎందుకని వసూలు చేస్తున్నారు?

శ్రీ యస్. సిద్దారెడ్డి :- వారు ఇస్తున్నారు. ఆ బాధ మీకు అక్కరలేదు.

COLLECTION OF CESS FOR THE CONSTRUCTION OF GODAVARI BARRAGE

376—

*1588 (1673-H) Q:- Dr. T. V. S. Chalapathi Rao (Vijayawada-East) :— Will the hon. Minister for Irrigation be pleased to state:

(a) the amount of Cess collected for the construction of Godavari Barrage from the Pattadars of the two Godavari Districts upto 31-3-1970 ;

(b) how is it being utilised in the absence of the construction of the said Barrage ?

Sri S. Siddha Reddy :-

(a) Rs. 35, 18, 797 and Rs. 42,35,671 in East and West Godavari Districts respectively.

(b) The work on the Ralli Section of the Godavari Barrage has been taken up with the amount collec ed towards advance betterment contribution.

శ్రీ జి. వెంకటరెడ్డి :- ఈ గోదావరి బ్యారేజ్‌కు మొత్తం ఎంత ఖర్చు అవుతుంది? ఎంత అడ్వాన్స్ బెటర్‌మెంట్ క్రింద వసూలు చేస్తున్నారు?

శ్రీ యస్. సిద్దారెడ్డి :- అన్ని సెక్షన్స్‌కు కలిపి, మొత్తం 26 కోట్ల 59

లక్షలు అవుతుందనుకుంటున్నాం. ఇప్పుడు అనుకున్న పద్ధతి ప్రకారంగా అయిదారు కోట్లు వసూలు అవుతుందనుకుంటాం.

శ్రీ టి. సి. రాజన్ :- ఈ బ్యారేజ్ గోదావరి జిల్లాలోని రైతులకుమాత్రమే వుపయోగపడటం కాకుండా, దీనిపై నేషనల్ హైవేస్ వారికికూడా అపాయంవస్తుంది కాబట్టి, కేంద్ర ప్రభుత్వం ఎంత వాటా యిందులో భరిస్తారు ? రాష్ట్ర ప్రభుత్వం ఎంత భరిస్తుంది ? రైతులనుంచి ఎంత వసూలు చేస్తారు ?

శ్రీ యస్. సిద్దారెడ్డి :- నేషనల్ హైవేస్‌కు సంబంధంలేదు.

## Revised Estimates for Srisailam Project

377—

*1833 Q:- Sarvasri R. Mahananda and Dhanenkula Narasimham: Will the hon. Minister for Power be pleased to state :

(a) When was the revised estimate for Srisailam Project submitted to the Government by the Chief Engineer ;

(b) what is the cost of revised estimate ;

(c) has it been placed before the Project Control Board ; and

(d) if so, what is the decision of the Board ; and

(e) when this Project is expected to be completed.

The Minister for Power (Sri Krishna Murthy Naidu) :-

a) The revised estimate for Civil works of Srisailam Project was submitted by the Chief Engineer Srisailam Project in June 1968 and the Revised Estimate for Transmission lines and Sub-Stations was submitted by the Chief Engineer, Electricity Projects in January 19 69

b) The total cost of Revised Project Estimate, including the transmission lines and sub-stations is Rs 8323.00 lakhs, according to the estimates submitted by the Chief-Engineers.

c) No, Sir.

d) Does not arise.

e) The completion of the Project is expected by the end of the V th Five Year Plan depending on the availability of funds.

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :- ఎ) శ్రీశైలం ప్రాజెక్టు, రివైజ్డ్ ఎస్టిమేట్సు, సివిల్ వర్క్సు క్రింద 1968 జూన్‌నాడు, రివైజ్డ్, ఎస్టిమేషన్ ట్రాన్స్‌మిషన్ లైన్స్‌కు 1969 జనవరిలో సబ్మిట్ చేయడం జరిగింది - చీఫ్ ఇంజనీరు దగ్గర.

బి) రివైజ్డ్ ఎస్టిమేట్ మొత్తం ఖరీదు 83 కోట్ల 23 లక్షలు.

సి) లేదు.

డి) ఉద్భవించదు.

ఇ) ఈ ప్రాజెక్టు అయిదవ పంచవర్ష ప్రణాళిక అంతానికి అవుతుందని అంచనా వేయడమైనది.

శ్రీ ఆర్. మహానంద :- 68 జూన్‌లో, 69లో యీ రివైజ్డ్ ఎస్టిమేట్స్ తయారుచేస్తే, ఇది కంట్రోల్ బోర్డుముందు పెట్టలేదు అన్నారు. కంట్రోలు బోర్డు ముందు పెట్టకపోతే, ఫైనల్ శాంక్షను కావడానికి వీల్లేదు. ఎందుకని పెట్టలేదు ? రెండవది, నాలుగవ ప్రణాళికాంతంలోగానే పూర్తిచేయాలనే ఉద్దేశమున్నట్లుగా సూచనలు కనబడినతరువాత, యిప్పుడు 5-వ పంచవర్ష ప్రణాళిక అంటున్నారు. ఇంకా ఆలస్యమైతే, నాగార్జునసాగరు పూర్తిఅయి నీరువస్తే యిది అసలు చేయడానికి అవకాశమే వుండదు. అందువల్ల దీనిని తొందరగా కంట్రోలు బోర్డుముందు పెట్టి ఎస్టిమేట్సు శాంక్షను చేయించడం, అదనంగా ఫండ్సువచ్చే ఏర్పాటు చేయడం చేస్తారా ?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :- రెండుసార్లు కంట్రోలు బోర్డు మీట్ కావడం జరిగింది. చీఫ్ ఇంజనీరు దగ్గరనుండి ఎస్టిమేటు వచ్చిన తరువాత క్లారిఫికేషన్‌కోసం పంపించడం, రివైజ్డ్ ఎస్టిమేటు రావడం - అది ఫైనలైజు అయితేనేగాని ప్రాజెక్టు కంట్రోలుబోర్డు మీటయ్యే అవకాశముండదు. ఎస్టిమేటు ఫైనలైజేషనులో వున్నాయని చెప్పడం జరిగింది. మొన్ననే ఫిబ్రవరిలో ఫైనాన్షియల్ ఎడ్వయిజరునుంచి, చీఫ్ ఇంజనీరు దగ్గరనుండి రావడం జరిగింది. రిమార్క్సు కాల్‌ఫర్ చేసిన తరువాత - యింకా కొన్ని క్లారిఫికేషన్సు వచ్చిన తరువాత కంట్రోలు బోర్డుకు పంపించడం జరుగుతుంది. తరువాత, యిది ఆర్థిక పరిస్థితులనుబట్టి ఆలస్యమైందికానీ అంతకంటే వేరే కారణాలేమీ లేవు. ఐదవ పంచవర్ష ప్రణాళికలో మొదటి రెండు సంవత్సరాలలోనే కమీషను చేయడానికి ప్రభుత్వం సంకల్పిస్తుంది. ఇక్కడినుంచి మాత్రం జాప్యం వుండదని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య :- అసలు మొదటి ఎస్టిమేటు ఎంత ? తరువాత రివైజ్డ్ ఎస్టిమేటులో 83 కోట్ల 23 లక్షలకు పెరగడానికి కారణమేమిటి ? 75-76 సంవత్సరానికే పూర్తి చేస్తామన్నారు మొదట. అట్లా పూర్తిచేసే ఆలోచన వున్నదా ?

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :- అట్లా పూర్తిచేయడానికి ప్రయత్నాలు చేస్తున్నాము. మొదటి ఎస్టిమేటు సివిలు వర్క్సుకు 38 కోట్ల 47.54 లక్షలు, ట్రాన్స్మిషనులో 7 కోట్ల 27.90 లక్షలు - మొత్తం ఎస్టిమేటు 44 కోట్ల 575.48 లక్షలు. తరువాత పి. డబ్ల్యు. సి. సి. వారు డిజైను మార్చడంవల్ల, మెటీరియల్ కాస్ట్ పెరగడంవల్ల, స్పిల్ ఎవే డాము లొకేషను మార్చినందువల్ల, కొన్ని ప్రొవిజన్సు అధికం చేసినందువల్ల కాస్ట్ పెరిగింది. అంతకంటే వేరే యింకొక కారణంలేదు. తరువాత రివైజ్డ్ ఎస్టిమేటు సివిలు వర్క్సుకు 7,470 లక్షలు, ట్రాన్స్మిషను లైన్సుకు 853 లక్షలు. మొత్తం 8,323 లక్షలు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి : ఒరిజినల్ ఎస్టిమేటు 44 కోట్లన్నారు. ఆ తరువాత అది 83 కోట్లకు పెరిగింది. అది యింకా పెరుగుతుంది. ఇందులో ఎన్ని కోట్ల రూపాయల విలువగల మెషనరీ ఐడిల్‌గా పడివున్నది ?

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :- దానికి వేరే ప్రశ్న వేయాలి.

శ్రీ ఐ. నిరంజనరావు :- ఎస్టిమేట్సు పెరుగుతూనే వుంటాయి. ఈ ప్రాజెక్టు కోసం వరల్డు బ్యాంకునుంచి లోను అడిగారా, వారు యిచ్చే పరిస్థితిలో వున్నారా?

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :- ఆ సమాచారం నా దగ్గరలేదు.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి (లక్కిరెడ్డిపల్లి) :- ఇప్పటికి యీ ప్రాజెక్టుపైన యాక్చువల్‌గా ఎంత ఖర్చుచేయబడింది? ఇంకా దీనికి ఎంత డబ్బు కావాలి? 5-వ పంచవర్ష ప్రణాళికలో యిది పూర్తికావాలంటే ఆర్థిక వనర్లు సమకూర్చుకోడానికి ప్రభుత్వం ఏమి ఆలోచిస్తోంది? ఇది ఆంధ్రప్రదేశ్‌లో అన్ని రీజియన్సుకూ అవసరమైన చాలా ముఖ్యమైన ప్రాజెక్టుకదా. ఇండియా గవర్నమెంటునుంచి స్పెషలు అసిస్టెన్సు గాని, లేక ఇంటర్నేషనల్ ఏజన్సీసునుంచిగాని కొంత డబ్బు సంపాదించడానికి గట్టి ప్రయత్నాలు చేయాలని ప్రభుత్వం గట్టిగా ఆలోచిస్తున్నదా?

Sri V. Krishna Murthy Naidu :- In the Fourth Plan, for Civil Works, Rs. 21 crores are there. As against which, Rs. 7 crores was incurred during 1969-70 and 1970-71

The total expenditure on Civil works from the commencement of the work to the end of May, 1971 is Rs. 29.33 crores.

శ్రీ కోన ప్రభాకరరావు :- ఈ ప్రాజెక్టేకాదు. అన్ని ప్రాజెక్టుల విషయంలో కూడా డబ్బు లేకపోవడంవల్ల రివైజ్డు ఎస్టిమేట్సు వస్తున్నాయి. ఇప్పుడు దీనికి 40 కోట్లకుపైగా పెరిగిందన్నారు. ఇప్పుడుకూడా దీనికి కావలసిన ద్రవ్యం లేదు. కొంత కాలం పోయేటప్పటికి మళ్ళా రివైజు చేయవలసివస్తుంది. ఇందువల్ల కొంతకాలం ఆగి, డబ్బు వున్నప్పుడే రివైజు చేసుకొని ఆ కార్యక్రమం ఆరంభిస్తే బాగుంటుంది కదా?

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :- ఇది ఎప్పుడూ జరుగుతున్న వ్యవహారమే. డబ్బు వుంటుందని ప్రారంభిస్తాము, తరువాత క్రొత్త పరిస్థితులువచ్చి డబ్బు లేకపోవడం వల్ల రివైజు చేయవలసి వుంటుంది. రివైజు చేయవలసివస్తుందని అసలు ప్రాజెక్టే తీసుకోకుండా వుండడం జరగదు. ప్రాజెక్టు తీసుకున్న తరువాత ఆర్థిక యిబ్బందులు రావడంవల్ల, మెటీరియల్ కాస్టు పెరగడంవల్ల యిట్లా పెరుగుతూ వుంటుంది. ఎంతవరకు వీలుంటే అంతవరకూ యీ కాస్టుకూడా తగ్గించడానికి ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ ధనెంకుల నరసింహం :- సవరించబడిన ఎస్టిమేట్సు కంట్రోలు బోర్డుకు పంపకపోవడంవల్ల వారు ప్రభుత్వానికి నిరసన తెలియజేశారా? తెలిపివుంటే ఆ వివరాలు మంత్రిగారు తెలుపుతారా?

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :- అవి ప్రొసీజరల్ డిలే. అంతకంటే వేరే కారణమేమీలేదు.

శ్రీ యస్. రామచంద్రారెడ్డి (దోర్ణకల్) :- రివైజ్డు ఎస్టిమేట్సు పెరగడానికి

మంత్రిగారు కారణాలు చెప్పారు. అందులో డిజైను మార్పు అయినందువల్లకూడా పెరిగాయన్నారు. ఆల్టర్నేటివ్ డిజైన్స్ ఎందుకు వుంచుకోరు ? డిజైన్సు సరిగా లేక పోయినప్పుడు డిపార్టుమెంటల్ డిజైన్సు యిచ్చి దానిపైన ఫైనలైజు చేయించడానికి ఎందుకు ఆలోచించకూడదు ?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :- డిజైన్సు ఎప్పుడెప్పుడు ఛేంజి అయ్యాయో నా దగ్గర లేదు కాని, డిజైన్సు ఫైనలైజు అయిన తరువాతనే టెండర్సుకు పిలుస్తారు. ఎక్సికవేషనులో ఫౌండేషనులోగాని, యితరత్రాగాని, శాయిల్స్‌లో మార్పువస్తే దానిని బట్టి అవసరమైతే డిజైన్సుకూడా ఛేంజి చేయవలసివస్తుంది. అది కూడా ఎక్స్‌పర్ట్స్ రావడము, సి. డబ్ల్యు. పి. సి. వారు వచ్చి చూచిన తరువాత పరిస్థితులనుబట్టి స్ట్రిక్చరో, డిజైను ఛేంజి చేయడమో అవసరమైతే తప్ప చేయరు, అవసరమైతే మార్పు చేయక తప్పదు, అటువంటప్పుడే రివైజు ఎస్టిమేటు చేయడం జరుగుతూ వుంటుంది

శ్రీ కె. రామనాథం :- న్యూక్లియర్ పవరు ప్రాజెక్టు పెట్టినచోట్లలో కాస్టు అంతా సెంట్రలు గవర్నమెంటు భరిస్తుంది. మన రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి కొరత చాలా ఎక్కువగా వుండేటట్లు వున్నది. అటువంటప్పుడు యీ ప్రాజెక్టు ఖరీదు సెంట్రలు గవర్నమెంటు భరించాలి మన ప్రభుత్వం ఒత్తిడి చేయాలని ఆలోచిస్తున్నదా ?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :- ఆ విషయమై ముఖ్యమంత్రిగారు చాలాసార్లు సెంట్రలు గవర్నమెంటుకు వ్రాయడం జరుగుతోంది. అయితే వారు ఎంతవరకూ యిస్తారో తెలియదు. ఒత్తిడి మాత్రం వున్నది

శ్రీ టి. నాగేశ్వరరావు :- ఈ ప్రాజెక్టుమీద వచ్చే ఆదాయంలో ప్రభుత్వానికి ఎంత రిటరన్ వస్తుంది ?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :- ఆ సమాచారం నా దగ్గర లేదు.

## PURCHASE OF TOBACCO BY SOVIET UNION

378—

*618 (1708) Q:- Sri R. Mahananda :— Will the hon. Minister for Marketing be pleased to state :

(a) whether the Soviet Union has agreed to purchase Varginia and other varieties of Tobacco, from our state :

(b) if so, how much they have purchased in 1969-70 and through which agency ;

(c) whether our Government has requested the Soviet Union or other countries for purchase of Tabacco from our state ; and

(d) if so, who are they and what are the orders placed by them ?

The Minister for Marketing (Sri Ramachandra Rao Kalyani) :—

(a) & (b) There is no information regarding the entering into

agreement by the Government of India with Russia for supply of Tobacco from this State or with any other State. State Trading Corporation and other private firms in the State exported unmanufactured Tobacco of 10,030 M. Tonnes valued Rs. 642 lakh to Russai during 1969-70.

(c) No, Sir.

(d) Does not arise

శ్రీ ఆర్. మహానంద :- ఆ సమాచారం చేదంటున్నారు. పొగాకు పండే ప్రాంతాలలో స్టాకు ఎక్కువగా నిలవబడిపోయివున్నాయి. మన రాష్ట్రానికి ప్రత్యేకంగా టుబాకో బోర్డు కావాలని కోరుచున్నాము. ఎక్స్‌పోర్ట్సు లేకపోవడంవల్ల — ఐ. ఎస్. టి. డి. కే మోనాపలీ యిచ్చినందువల్ల యిబ్బంది వస్తోంది. అందువల్ల సేటు ట్రేడింగు కార్పొరేషను పెట్టి — దానిద్వారా యితర దేశాలకు కూడా ఎక్స్‌పోర్టు చేయించే ఏర్పాటు చేస్తామని యిదివరకు చెప్పారు. ఆ ప్రయత్నం ఎందుకు చేయలేదు ? మన రాష్ట్రానికి ప్రత్యేకంగా టుబాకో బోర్డు పెట్టించే ఏర్పాటు చేస్తారా ? ప్రస్తుతం వున్న నిలవలు రిలీజు చేయటానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు ?

శ్రీ రామచంద్రరావు కల్యాణి :- చాలా ప్రయత్నం చేశాము. సెంట్రలు గవర్నమెంటు ఒప్పుకోలేదు. వారు రిజక్టు చేశారు. 71—72 లో రష్యా 50 వేలు టన్నులు తీసుకోవాలని వున్నది.

శ్రీ పి. సుబ్బయ్య :. ఈ సంవత్సరం పొగాకు రైతులు పడ్డ అవస్థ అంతా ఇంతా కాదు. ఐ. ఎల్. టి. డి. కంపెనీ వారు ఇష్టం వచ్చినట్టు మంచి ఆకు తీసుకు పోయినా కూడా రేటు తగ్గించి తీసుకున్నారు. ఎస్. టి. సి. ఏమి చేసిందో తెలియదు. ప్రభుత్వం నిస్సహాయత ప్రకటించింది. రైతాంగాన్ని పొగాకు పండించాలని ఒక్కప్రక్క చెబుతూ ఈ విధంగా ఇక్కట్లు పెట్టడం న్యాయం కాదు.

శ్రీ రామచంద్రరావు కల్యాణి :- నెక్స్టు మంత్ కాన్ఫరెన్సు పిలిపించాము. అందులో డిసైడ్ చేస్తాము.

మిస్టర్ స్పీకర్ :- గౌరవ సభ్యునికి ఇన్విటేషన్ పంపండి.

శ్రీ మాలె వెంకటనారాయణ (ఏలూరు) :- ధరలు పూర్తిగా పడిపోయాయి. కాబట్టి ఎఫ్. సి. ఐ. మాదిరి ఒక ఏజెన్సీ ఏర్పాటు చేసి వారిద్వారా ఖరీదు చేస్తే బాగుంటుంది.

శ్రీ రామచంద్రరావు కల్యాణి :- ఆ స్కీము లేదు.

శ్రీ వి. సి. కేశవరావు (సంతనూతలపాడు) :- మన రాష్ట్రంలో పొగాకు నిలువ ఎంత ఉంది ? దానిని ఏ విధంగా సేల్ చేయిస్తారు ?

శ్రీ రామచంద్రరావు కల్యాణి :- ప్రయత్నం చేస్తున్నాము. ఆ వివరాలు లేవు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- ప్రభుత్వం పొగాకు పంటకు అగ్రికల్చరు

డిపార్టుమెంటు చేత డబ్బు ఇప్పిస్తున్నారు. అమ్మకం విషయం మాకు జవాబుదారి లేదంటున్నారు. రాష్ట్రంలో ఎంత నిలువ ఉందో తెలియదు అంటున్నారు. ప్రభుత్వం ఏమి చేస్తున్నట్లు ? పొగాకు బోర్డు విషయం ఏమైంది ? నాటు పొగాకు విషయం ఏమైంది ?

శ్రీ రామచంద్రరావు కల్యాణి :- కేంద్ర ప్రభుత్వం బోర్డుకు ఒప్పుకో లేదు. మేము ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ జి. వెంకటరెడ్డి :- పొగాకు విషయం ప్రతి సంవత్సరం వస్తూనే ఉంది. కాన్ఫరెన్సులు పెడుతూనే ఉన్నాము. మంత్రిగారు వచ్చినప్పుడు కాన్ఫరెన్సు పెడితే పరిశీలిస్తున్నాము అంటారు. కేంద్ర ప్రభుత్వం ఒప్పుకునే స్థితిలోలేదు. ఐ. ఎల్. టి. డి. ప్రభుత్వ కంట్రోలులో లేదు. నవభారత కంపెని ఒకటి వచ్చింది. ఎవరు కొన్నా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అభ్యర్థనను నిర్లక్ష్యం చేయడం తప్ప వినేవారు లేరు. ప్రతి సంవత్సరం చెబుతున్నాము. నాటు పొగాకు ఇంత నిలువ ఉంది, వర్జీనియా ఇంత నిలువ ఉందని చెబుతూనె ఉన్నాము. కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించాలా ఎట్లా పరిష్కారం చేయాలో ?

శ్రీ రామచంద్రరావు కల్యాణి :- వచ్చే నెల ఆలోచిస్తాము.

శ్రీ ఎ. భాస్కరరావు (కంకిపాడు) :- వర్జీనియా పొగాకును మాత్రమే కొంట్ లోనికి తీసుకునేట్లు ఉంది. నాటు పొగాకు పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది. మార్కెటు లేనందువల్ల కొన్ని కోట్లు నష్టం వచ్చింది. నాటు పొగాకు విషయంలో ఏదైనా ఆలోచన చేయడానికి అవకాశం ఉందా ?

శ్రీ రామచంద్రరావు కల్యాణి :- దానిని గురించే ఆలోచిస్తున్నాము.

## Credit Facilities to Agricultural Labourers

379—

*300 Q:- Sri N. Raghava Reddy (Nakrekal) :— Will the hon. Minister for Medium Irrigation and Flood Control be pleased to state :

the steps taken by the Government to provide credit facilities to the Agriculture laboures in the State ?

The Minister for Medium Irrigation and Frood control (Sri R. Narapa Reddy :-

Short term loan for Seasonal Agricultural Operations is being advanced to the Agricultural Labourers on pursonal surety basis upto a limit of Rs. 750/-. Short term loans for Seasonal Agricultural Operations and medium-term loans are being given to landless agricultural lab urers who are assigned Government waste lands by the Co-operative Farming Societies through the finances made available by the Co-operative Ceutral Banks on Government guarantee.

Marginal Farmers and Agricultural Labourers are being assisted by the programmes drawn up by the Marginal Farmers and Agricultural Labourers Development Agencies which started functioning in the districts of Visakhapatnam and Nalgonda,

శ్రీ ఎ. నిరంజనరావు :- మంత్రిగారు చెప్పింది అర్థం కాలేదు. వ్యవసాయ కూలీలకు పరపతి సౌకర్యాలు కలిగిస్తారా ? ఇంతవరకు కలుగజేసినది లేదు. నిర్దిష్టంగా చెప్పాలి కదా.

శ్రీ ఆర్. నారపరెడ్డి :- విపులంగా చెప్పాను. స్వంత పూచీమీద రు 750 ల వరకు ఇవ్వడానికి ఏర్పాటు చేశామని చెప్పాను. కో ఆపరేటివ్ సొసైటీల ద్వారా.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- ఎక్కడైనా ఇచ్చారా ?

శ్రీ ఆర్. నారపరెడ్డి :- అనేక చోట్ల ఇచ్చారు.

శ్రీ పి. సుబ్బయ్య :- ఉదాహరణలు కావాలి. ఎక్కడ ఇచ్చారు, ఎప్పుడు ఇచ్చారు?

శ్రీ ఆర్. నారపరెడ్డి :- కొద్ది రోజుల క్రిందట జాతీయం చేసిన బ్యాంకుల వారి సమావేశం జరిగింది. ప్రతిపక్ష సభ్యులు కూడా వచ్చారు. ఆ బ్యాంకులవారు కూడా వీకర్ సెక్షన్సుకు లోన్సు ఇచ్చామని అన్నారు. డిటైల్స్ కావాలంటే తర్వాత తెప్పిస్తాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- బ్యాంకులు ఎట్లా డబ్బు ఇస్తున్నాయో చెబుతాను. ఎస్. వేణుగోపాలరావుగారి భార్య పున్నమ్మ మిర్యాలగూడెంలో ఉన్నారు డబ్బు కావాలంటే పొలం రిజిష్టరు చేయాలి అన్నారు. రూ. 30 లు పెట్టి చేయించారు. ఇ. సి కావాలంటే తెచ్చారు. అంతా ఐపోయిన తరువాత చక్ వ్రాశారు. చక్ ఆఫీసుకు వచ్చేసరికి ఇవ్వడానికి లేదన్నారు. గవర్నమెంటు ఆర్డరు వచ్చింది. 10 మైళ్ళ దూరంలో ఉన్నాము కనుక ఇవ్వడానికి లేదన్నారు. నేను వారికి కమ్యూనికేట్ చేసాను. ఇటువంటి అవకతవకలు విచారిస్తారా ?

శ్రీ ఆర్. నారపరెడ్డి :- వీటన్నింటిని గురించి వావిలాల గోపాలకృష్ణయ్య గారు పేర్కొన్నారు. బ్యాంకులకు సంబంధించిన వారిని పిలిపించాము. వారిని గమనించాలని చెప్పడం జరిగింది. వారు కోఆపరేట్ చేయడానికి ఒప్పుకున్నారు. వారికి తెలుసు.

శ్రీ కె. మునుస్వామి :- జాతీయం చేసిన బ్యాంకులు క్రాప్ లోన్సుమాత్రమే ఇస్తున్నారు. వ్యవసాయ కూలీలకు కంప్లీట్ గా రిజెక్టు చేస్తున్నారు. సీజన్ కాని టైంలో వారికి ఏదైనా ఇవ్వడానికి వ్యవసాయ కూలీ అనే సర్టిఫికేటు ఆధారంగా ఇవ్వడానికి స్పెషల్ ఇన్స్ట్రక్షన్స్ ఏమైనా ఇస్తారా ?

శ్రీ ఆర్. నారపరెడ్డి :- వ్యవసాయ కూలీలకు ఇవ్వరు. వ్యవసాయ కూలీలు కౌలుకు చేస్తుంటే వ్యవసాయ ఖర్చులకు ఇస్తారు కాని వ్యవసాయ కూలీలకు ప్రత్యేకంగా రుణం లేదు.

శ్రీ కె. అంజనరెడ్డి (హిందూపూర్) :- కౌలు చేసేవారికి ఇవ్వాలని బైలాస్‌లో ఉంది. కాని అక్కడకు పోయేసరికి ష్యూరిటీ లోన్సు కావలసి వస్తుంది. ఆస్థి ఉన్న వారెవ్వరూ ష్యూరిటీ ఉండడం లేదు. అందువల్ల కౌలుదారులకు పూచీపడుచూ అప్పులు ఇవ్వడానికి ఆలోచిస్తారా ?

శ్రీ ఆర్. నారపరెడ్డి :- వ్యవసాయ కూలీలుగావుంటూ కౌలు చేస్తున్న వారుంటే వారు స్వంత పూచీతో రూ. 750 ల వరకు లోన్ ఇవ్వడానికి ఏర్పాట్లున్నాయి. ఇన్‌స్ట్రక్షన్సు ఇచ్చాం.

శ్రీ జి. వెంకటరెడ్డి :- బ్యాంకర్స్ స్టాండ్ ఏమిటంటే సెక్యూరిటీ ఉంటే కాని లోన్ ఇవ్వరు. No bank is giving loan to any person who is not having any property. బ్యాంకులు క్లియర్‌గా చెబుతూంటే అప్పులు ఇస్తున్నారనే పద్ధతిలో చెప్పడంకంటె అవకాశం లేదు. ఆస్థి ఉంటేతప్ప అప్పులురావు అని చెబితే వారు కూడా అర్థం చేసుకుంటారు. అప్పులు ఇస్తారని ఇక్కడ చెబుతున్నాము, అక్కడకు పోయి అడిగితే ఇచ్చేవారు లేరు.

శ్రీ ఆర్. నారపరెడ్డి :- ఇలాంటి కంప్లయింట్స్ చాలా వస్తున్నాయి. అగ్రికల్చర్ లేబర్స్‌కే కాదు, ఆస్థిపరులకు కూడా రావడంలేదని చెప్పేవారున్నారు. అక్కడక్కడ ఇవ్వక పోవచ్చును.

Sri G. Venkata Reddy :- You say any single instance where any Bank has given loan to any man who is not having any property at all ?

శ్రీ ఆర్. నారపరెడ్డి :- నేషనలైజ్‌డ్ బ్యాంకు గురించి మొన్న డిస్కషను జరిగింది. జవాబు చెప్పడం జరిగింది. కోఆపరేటివ్ సొసైటీకి యివ్వవలసినదని యిన స్ట్రక్షన్సు యివ్వడం జరిగింది; యిస్తున్నారని చెబుతున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య :- మంత్రిగారు చెప్పింది చాలా ఆశ్చర్యకరంగా ఉంది. రైతులు భూమి పెట్టుకున్నా, గోల్డ్ సెక్యూరిటీ పెట్టుకున్నా డిపాజిట్ పొజిషన్ బాగా లేదు అని బ్యాంకు రెఫ్యూజ్ చేస్తున్నారు. ఇది ఎన్నోసార్లు జరిగిన అనుభవం. మరి ఏ సెక్యూరిటీ లేకుండా అగ్రికల్చరిస్టులకు యిస్తున్నారని చెపుతున్నారు. ఇవ్వడం చాలా మంచిది. ఎక్కడ అమలు జరుపుతున్నారో ఉదాహరణలు చెప్పమంటే చెప్పడంలేదు.

శ్రీ ఆర్. నారపరెడ్డి :- డిటైల్స్ కావాలంటే తెప్పించి యిస్తాను. ప్రస్తుతం లేవని చెప్పాను.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :- నేషనలైజ్‌డ్ బ్యాంక్స్ రిప్రెజెంటేటివ్సును పిలిపించినాం. మేము మీటింగులో పాల్గొన్నాము. వారు దేనికి ఒప్పుకున్నారంటే సెక్యూరిటీ - ఓరియంటెడ్ యిస్తాం అన్నారు. కొలేటరల్ సెక్యూరిటీ గాని పర్సనల్ సెక్యూరిటీ మీద యిస్తామని చెప్పింది వారు అన్నట్లు మేము గ్రహించలేదు. లేబరుకి యిస్తామని అనడం వాస్తవం కాదు. వారు ఏమి శలవిస్తారు ?

శ్రీ ఆర్. నారపరెడ్డి :- లేబరర్స్‌కు యిస్తున్నారని చెప్పడంలేదు. ఎవరైతే చిన్న రైతులున్నారో ఎవరికైతే బంజరుభూములను పట్టాలు యిచ్చామో వారికి లోన్సు యివ్వమని చెప్పినపుడు యివ్వడానికి సహకరించడానికి ఒప్పుకున్నారు.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు, (సిరిసిల్ల) :- నేషనలైజ్డ్ బ్యాంకులు అసలు నిరుపేదలకు భూమిలేని కార్మికులకు యివ్వడంలేదు. అసలే యివ్వడంలేదు. ఎందుకో సంఅంటే వాటికి సెక్యూరిటీ అవసరం వుంది. కో ఆపరేటివ్ సెక్టారులో కూడా భూమి లేని వ్యవసాయకార్మికులకు రుణాలు యివ్వడంలేదు. ఇది వాస్తవిక పరిస్థితి. ప్రభుత్వం ఆర్డర్స్ ఇచ్చివుండవచ్చు. ఎందుకు అమలుపరచలేదో తెలుసుకుని తక్షణం అమలు పరిచే ప్రయత్నం చేస్తారా ?

శ్రీ ఆర్. నారపరెడ్డి :- కౌలు చేసుకునేవారికి 750 రూపాయలు సొంతపూచి మీద యివ్వమని యినస్ట్రక్షన్సు ఇవ్వడం జరిగింది. అవి సక్రమంగా అమలు జరుగకపోతే అమలు జరగడానికి ప్రయత్నం చేస్తాం.

### LARGE SCALE CO-OPERTTIVE SOCIETY GUDUR, WARANGAL DISTRICT

380—

*335 Q:- Sri Md. Rajab Ali (Khammam) :— Will the hon. Minister for Medium Irrigation and Flood Control be pleased to state :

(a) whether it is a fact that the entire stocks of Fertilisers and Di-Ammonium Phospate at the large scale co-operative society of Gudur, in Narasampet taluk, Warangal District, were completely damaged in 1970;

(b) whether the Government are aware that about 23 thousand rupees are due from the said society to the Warangal District Co-operative Marketing Society ; and

(c) the steps taken for recovering the said amount ?

Sri R. Narapa Reddy :-

(a) No, Sir.

(b) Yes, Sir. The latest position is that the Co-operative Society, Gudur, Warangal District has to pay an amount of Rs. 17,817-83 only to the District Co-operative Marketing Society, Warangal.

(c) Stock verification by the Department Officers during 1969 revealed that sale proceeds of fertilisers have not been properly accounted for. A statutory enquiry into the affairs of the society under section 51 of the Andhra Pradesh Co-operative Societies Act of 1964 was ordered. After receipt of enquiry report further action will be taken.

## SHORT NOTICE QUESTIONS AND ANSWERS

### Short Notice Questions and Answers.

380—A

### Construction of Collectorate Building at Ongole.

S. N. Q No 2481-K. Sri R. Mahananda :- Will hon the Deputy Chief Minister be pleased to state :-

(a) whether it is a fact that tenders are called recently for the Multi storied building for collectorate at Ongole;

(b) if so, what is the estimated cost of the same;

(c) whether it is fact the above tenders are stayed; and

(d) if so, the reasons therefor ?

Sri J. V. Narasinga Rao :-

a) Yes, Sir,

d) Rs. 41 00 lakhs

c) & d) The tenders called for twice were considered to be to high and tenders are recalled for the third time fixing the last date for receipt of tenders as 17-3-1971, after rejecting the high premium tenders.

శ్రీ ఆర్. మహానంద :- అధ్యక్షా, రెండుసార్లు టెండర్ను పిలిచి రిజెక్టు చేశామన్నారు. రెండుసార్లు ఎవరూ టెండరర్ను రాలేదనా ఏ కారణంవల్ల రిజెక్టు చేశారు ?

శ్రీ జె. వి. నరసింగరావు :- హై ప్రీమియం అని మనవిచేశాను. మొదటి సారి కాస్టు పర్సంటేజి 48.76 ఎక్సెసు పెట్టినారు. లోయస్టు ఈ విధముగా ఉంది. రెండోసారి పిలిచినప్పుడు 46.15 శాతము ఎక్కువ ఉంది. ఉంటే దానిని ఎంత తగ్గించమన్నా 34.12 కంటె తగ్గించలేదు. అదికూడా ఎక్సెస్ అయితే మూడవసారి పిలవడం జరిగింది.

శ్రీ ఆర్. మహానంద :- బిల్డింగు సైటు ఎక్కడ ? What is the site selected for the construction of these buildings ?

శ్రీ జె. వి. నరసింగరావు :- దానిగురించి వివరాలు. కలెక్టరు ఆఫీసు కాంపౌండా వేరేచోటా అనేది ఆలోచనలో ఉంది. ఒంగోలులో యిదివరకు కలెక్టరు ఆఫీసు ఉండే కాంపౌండులోనా లేక వేరే ప్రదేశంలోనా అనేది ఆలోచనఉంది. ఒంగోలు పట్టణంలోనే.

Sri R. Mahananda :- Once the Chief Secretary including some of the State Officers have gone there; they have selected a site; they have called for tenders ఇప్పుడు మళ్ళా ఆలోచన అంటున్నారు. ఆ ఆలోచన అనుమానంతో ఈ ప్రశ్న రావడం జరిగింది, We are not interested in contractors.

శ్రీ జె. వి. నరసింగరావు :- దానికి దీనికి సంబంధంలేదు. స్థలం ఏదయినా టెండరు అదే. కాంపౌండులోనా లేక వేరేచోటనా అనేది వేరేప్రశ్న. స్థలానికి ఈ ప్రశ్నకు సంబంధం ఉంది.

శ్రీ ఆర్. మహానంద :- స్థలం ఆ ఏరియాలో ఉండా, లేక వేరే....

మిస్టర్ స్పీకర్ :- స్థలాన్ని గురించి యిన్ఫర్మేషను లేదంటున్నారు.

శ్రీ ఆర్. మహానంద :- ఈ ఎస్టిమేటును 41 లక్షల రూపాయలు అనేది ఏ స్థలానికి సంబంధించినది అనేదానికి సంబంధించిన ప్రశ్నయిది.

Sri J V. Narasinga Rao :- Three-storeyed accommodation building for administrative offices at Ongole.

శ్రీ పి. సుబ్బయ్య :- జిల్లాపరిషత్తులో చర్చ జరిగింది. ఏమిటంటే కలెక్టరేటు భవనం అనేది యిప్పుడున్న కలెక్టరేటు భవనానికి ఎదురుగాఉన్న స్థలంలో కట్టాలని నిర్దేశించి మంత్రిగారు టెండర్సు పిలిచారు అన్నారు. ఎక్కడ యిచ్చారు ?

శ్రీ జె. వి. నరసింగరావు :- అదే మనవిచేశాను. ఇప్పుడున్న స్థలం ఏమిటో. అంతకంటె మంచిస్థలం చూపించితే ఆలోచనలో ఉందన్నాను.

శ్రీ పి. సుబ్బయ్య :- స్థలం మార్చడంవల్ల జనానికి యిబ్బంది కలుగుతుంది. కాబట్టి కలెక్టరు ఆఫీసు ఎదురుగా ఉన్న స్థలంలో కట్టాలనే అభిప్రాయానికి వచ్చారు. మళ్ళీ మార్చడం ఎందుకు ?

శ్రీ జె. వి. నరసింగరావు :- స్థలం గురించి ప్రశ్నలేదు కనుక వివరాలులేవు. బిల్డింగు వరకు రెండుసార్లు టెండర్సు పిలిచారనే ఫోగట్టాఉంది.

శ్రీమతి టి. ఈశ్వరీబాయి :- టెండర్సు పిలిచేటప్పుడు ఫలానా స్థలంలో కట్టవలసిందని పిలుస్తారుకదా. ఆస్థలం ఎక్కడ ఉందంటే అది తెలియదనడంలో అర్థం ఏమిటి ?

శ్రీ జె. వి. నరసింగరావు :- స్థలం సెలక్టుచేసి పిలిచారు. కలెక్టరు ఆఫీసు కాంపౌండు దగ్గర, కాని దానికంటె మంచిస్థలం ఉంది అంటే అందరూ కోరేరు కనుక అది ఆలోచనలో ఉంది. ఎప్పుడైనా మార్చుకోవచ్చు. మార్చుకోకూడదనికాదు.

శ్రీ జి. వెంకటరెడ్డి :- కలెక్టరేటు దగ్గర 11 ఎకరాల ఖాళీస్థలం ఉంది. గవర్నమెంటు స్థలంలో కట్టాలని నిర్ణయం చేశారు. ఎం. టి. రాజుగారు వచ్చి చూశారు. టౌను ప్లానింగ్ డైరెక్టరుగారు చూసినారు. వీరాస్వామిగారు కలెక్టరుగా ఉండగా రిపోర్టు సబ్మిటు అయినది. టెండర్సు పిలిచారు. ఎస్టిమేట్సు వేసారు. వేసిన తరువాత యిప్పుడు స్థలం మార్చే ప్రయత్నం జరుగుతూన్నదని వినికిడి. We have to acquire ; we have to invest further 5 to 6 lakhs. అక్కడ ఏదయినా ప్రొపోజల్సు పంపితే బిల్డింగ్‌కాస్టు పెరుగుతుంది. 20 లక్షలు నష్టం వస్తుంది. The cost of the building also will be increased to nearly 10 to 15 lakhs. Therefore, it is very necessary to change the site.

శ్రీ జె. వి. నరసింగరావు :- వేరే లాండ్ అక్విజిషన్ చేసే ప్రసక్తే లేదు. ఆ గవర్నమెంటు లాండులోనే యిక్కడా అక్కడా అనే ఆలోచన ఉంటే ఉండవచ్చు. కలెక్టరు కాంపౌండు ఎదురుగా ఉన్నదాని గురించి టెండర్సు పిలిచారని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. వెంకటరెడ్డి :- అక్విజిషను లేకుండా గవర్నమెంటు లాండులోనే కడతామనే అస్యూరెన్సు యిస్తారా ?

Sri J. V. Narasinga Rao :- We are prepared to do that.

Mr Speaker :- The present programme is to construct a building within the site opposite to the Collector's office. That is what he is saying. ఆ స్థలంలోనే ఎక్కడ కట్టాలనే విషయం ఆలోచనలో ఉందంటున్నారు.

శ్రీ జి. వెంకటరెడ్డి :- ఆమాట చెప్పడంలేదు.

శ్రీ జె. వి. నరసింగరావు :- ఇంకా ఏదయినా గవర్నమెంటు స్థలం బాగుందని తమరు ఎవరైనా చెబితే అదికూడా ఆలోచించవచ్చు. We are not closing the doors If there is any Government land, we are not going to waste money for acquiring private land. That assurance I can give.

శ్రీ పి. సుబ్బయ్య :- అదే మాకు కావలసినది. ప్రయివేటు సైటుపైన ఖర్చు పెట్టకూడదు.

## WIDENING OF THE ROAD BRIDGE NEAR NIZAMABAD RAILWAY STATION

380—B

S- N: Q No 2485-A. Smt. J. Eshwari Bai :- Will hon the Deputy Chief Minister be pleased to state :-

whether any action has been initiated to widen the road bridge on the railway line near Nizamabad Railway Station for which necessary amount has been advanced by the Zilla Parishad authorities?

Sri J. V. Narasinga Rao :-

Orders have been issued for widening the road bridge

But, no amount has been advanced by the Zilla Parishad authorities towards this work. Only Nizamabad Municipality has agrred to contribute Rs 52,193/- out of the estimated cost of Rs, 2,37,767/-

శ్రీమతి జె. ఈశ్వరిబాయి :- అధ్యక్షా, ఇప్పుడే మంత్రిగారు శలవిచ్చినట్లుగా 50 వేల రూపాయలు కార్పొరేషనువారు యిచ్చారు. స్టేటునుంచికూడా ఎంత యిచ్చారు. ప్రతి మినిష్టరు అటునుంచి పోవాలి. అది 10 అడుగులు మాత్రం వెడల్పుగా ఉంది. లారీలు, బస్సులు, కారులు పెద్ద ప్రొసెషనుగా నిలబడిపోతుంటాయి. మినిష్టర్సు ప్రతి నెలా పోతుంటారు. ఆలోచిస్తాము చేస్తున్నాము అంటే ఎంతవరకు జరుగుతుంది? రైల్వేవారు ఎంత ఖర్చు పెట్టదలచుకున్నారో వివరాలు చెప్పగలరా ?

శ్రీ జె. వి. నరసింగరావు :- రైల్వేవారికి ఆ డబ్బు అంతా చెల్లించడమైనది. ప్రభుత్వముపైపు నుంచి 1 లక్ష. 48 వేల 684 రూ.లు, మునిసిపాలిటీ పైపునుంచి 52,193 రూ.లు వారికి చెల్లించడమైనది. సాధ్యమైనంత తొందరలో కార్యక్రమము ప్రారంభిస్తామని అన్నారు. 10 అడుగుల నుంచి 40 అడుగుల వరకు వైడెన్ అవుతుంది.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :- ఎప్పుడు అవుతుంది ? స్పెసిఫిక్ టైము చెప్ప గలరా ?

Sri J. V. Narasinga Rao :- Approximately, they may complete within three to four months.

380-C.

SALARY FOR CONTINGENCY EMPLOYEES FOR THE STRIKE PERIOD.

S N Q. No. 2485 - T. Sarvasri N. Ramachandra Reddy, R. Satyanarayana Raju (Narasapuram) & N. Raghava Reddy :- Will the hon. Minister for Finance be pleased to state :-

(a) whether it is a fact that the contingent employees who participated in the strike during April - June, 1971 are not benifited by the G O. Ms. No. 262 Finance Dt. 30-7-'71 to treat the strike period as Earned Leave or leave not due; and

(b) if so, whether the Government will consider to extend the benifit of earning leave for contingent staff also on par with the temporary employees to enable them to get salary for the strike period ?

Sri K. Vijayabhaskara Reddy :-

(a) Yes, Sir.

(b) The matter is under consideration of Government separately.

Sri N. Ramachandra Reddi :- Will it be favourably considered ?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :- పోయినసారి చేశారు. అప్పుడు 17 రోజులు ఇప్పుడు 56 రోజులు కాబట్టి కొంచెము ఎక్కువ పిరియడ్ వుంది. అప్పుడు కంటింజెంటు ఎంప్లాయిస్‌కి 17 రోజులు ఎక్స్‌ట్రాడినరీ లీవ్ యిచ్చాము. కొంత యిబ్బందిని తొలగించాలనే ఉద్దేశ్యముతోనే we are considering and a decision will be taken.

## MESSAGE FROM THE COUNCIL

Nomination of Members to the Joint Select Committee on the A. P. Record of Rights in land Bill 1971.

Mr. Speaker :— I have received the following message from the Legislative Council which reads like this :

I transmit a copy of the following motion passed by the Legislative Counsil on 9-8-1971, concurring with the Legislative Assembly in setting up a Joint Select Committee to consider the Andhra Pradesh

Record of Rights in Land Bill, 1971.

Motion.

'That this House concurs in setting up a Joint Select Committee consisting of 32 Members, (24 Members from the Legislative Assembly and 8 Members from the Legislative Council) to consider the Andhra Pradesh Record of Rights in Land Bill, 1971 and that the following Members of the House be nominated to the Joint Select Committee.

1. Sri K. Vijayabhaskara Reddi, Finance Minister.
2. Sri G Ramachandra Reddi,
3. Sri K. Suryaprakasa Rao,
4. Sri M Ramdev Reddi,
5. Sri T. Venkatappaiah,
6 Sri G. V. Sudhakara Rao,
7 Sri Y. V. Krishna Rao,
8. Sri P. Rajagopala Naidu,

Yours faithfully,
P Ranga Reddi."

BUSINESS OF THE HOUSE

శ్రీ సి. వి. కె. రావు -- నిన్నటి రోజున ప్రివిలేజి మోషను విషయములో రికార్డ్సునుంచి తొలగిస్తామని తమరు అన్నారు. అదిచేశారా ?

Mr. Speaker :- I have not yet gone through the record. I do not consider it so urgent or important. I will go through the records. Where is the hurry ?

శ్రీ సి. వి. కె. రావు :- అధ్యక్షా, అడ్జర్నమెంటు మోషను గురించి నిన్న నేను ఒక నోటీసు యిచ్చాను. అవతల ఆకలి చావులతో ప్రజలు చచ్చిపోతున్నారు. తీవ్రమైన సమస్య. అడ్జర్నమెంటు మోషను అంటే చాల అర్జంటు మేటరుకదా.

Mr. Speaker :- It has not yet come to me. I will find out what it is and let you know.

Sri N. Ramachandra Reddi :- Sir. regarding the procedure to be adopted for acknowledgement of letters by the Minister for Marketing.

Mr. Speaker :- I requested you to give notice and you were not good enough to give notice. If you give notice I will pass it on to the concerned Minister and ask him to make a statement.

Sri N. Rama Chandra Reddi :- Where is the need for giving notice ?

Mr. Speaker :- Whatever it is, kindly give notice and I will call upon the concerned Minister to come prepared and make a statement on the floor of the House.

## CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

### Re : Collection of full and half fee concessions from students in S. K. V. P. College, Markapur.

శ్రీ పి. సుబ్బయ్య :- అధ్యక్షా, ఇది చాలా అన్యాయమైన విషయము. మార్కాపురములోని యస్. కె. వి. పి. కళాశాలలోని విద్యార్థులు 1969-70, 70-71 సం. లలో కొంతమంది పాస్‌కావడము, కొంతమంది ఫెయిల్డ్ కావడము జరిగింది. 69-70 లో ఇంటర్‌మీడియట్ విద్యార్థులు హాఫ్ ఫి కన్‌సెషను, ఫుల్‌ఫీ కన్‌సెషను పొంది వున్నారు. హాఫ్‌ఫీ కన్సెషను పొందిన విద్యార్థులు హాఫ్ ఫీ అంతా కట్టాలని, ఫుల్‌ఫీ కన్సెషను పొందినవారు ఫుల్‌పీ అంతా కట్టాలని ఆ విద్యార్థులకు 2 సం. ల తరువాత ప్రిన్సిపల్‌గారు నోటీసును జారీచేశారు. ఇదిచాలా అన్యాయము. ఆ డబ్బును కట్టకపోతే వారి సర్టిఫికేట్సును నిలుపుదల చేస్తామని చెబుతున్నారు. ఒక్కొక్క విద్యార్థి 250, 300 రూ. లు కట్టవలసిన పరిస్థితులు ఏర్పడినవి. రూల్సు ప్రకారము వారు తహశీలుదారు దగ్గర యిన్‌కమ్ సర్టిఫికేట్సును పొంది సక్రమమైన పద్ధతిలోనే యిచ్చారు. ఆ విద్యార్థులకు ఫీ ఎగ్జమ్షన్ కూడా యివ్వడము జరిగింది. 2 సం. ల తరువాత ఆ 2 సం. ల ఫీజు కట్టండి, లేకపోతే సర్టిఫికేట్సు యివ్వము అని చెప్పడము చాలా అన్యాయము. ఈ అన్యాయాన్ని తొలగించి విద్యార్థులకు సర్టిఫికేట్సు ఇచ్చేవిధముగాను ప్రిన్సిపాల్ యిచ్చిన నోటీసును వాపసు తీసుకునే విధంగాను. విద్యార్థులకు కన్సెషన్ దక్కే విధంగాను చేయాలని మంత్రిగారిని కోరుచున్నాను.

శ్రీ అర్. మహానంద :- అధ్యక్షా, అది ప్రైవేటు కాలేజీ అయినందువల్ల ప్రభుత్వమువారు తమ ఉత్తర్వులను డైరెక్టుగా అమలు జరుపలేని పరిస్థితిలో వున్నట్లు కనిపిస్తున్నది. ప్రభుత్వమువారు ఈ కన్సెషన్సుని శాంక్షను చేశారు. కొన్ని కాలేజీలు అమలు జరుపుతున్నవి. లోగడ ఈ కాలేజీవారు అమలు జరపకపోగా ఇప్పుడు విద్యార్థులు వెళ్ళిపోయేటప్పుడు ఆ డబ్బు కట్టితేనే గాని సర్టిఫికేట్సు యివ్వము అంటున్నారు. వారికి ఫైనాన్షియల్ డిఫికల్టీస్ వున్నవని, గవర్నమెంటు వారికి గ్రాంటు యివ్వనందువల్ల డొనేషనుతో నడుపుతున్నాము, ఈ డబ్బు లేకపోతే ఎట్లా అని అంటున్నారు. డొనేషనుకు గవర్నమెంటు యిచ్చిన కన్సెషనుకు సంబంధము లేదు.

Sri K. Ramanatham in the Chair.

బ్యాక్‌వర్డ్‌క్లాసెస్ వారికి వర్తిస్తుంది. కాని వున్నవారికి సంబంధించినది కాదు. లోగడ జరిగింది జరిగిపోయినది. వెంటనే విద్యార్థులకు సర్టిఫికేట్సు యిచ్చే ఏర్పాటు చేయకపోతే చదివిన ప్రయోజనము వుండదు. వెంటనే మంత్రిగారు చర్యతీసుకొని విద్యార్థులకు యిబ్బందిలేకుండా చేయాలని మనవిచేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- అధ్యక్షా, కన్సెషను యిచ్చారు. కాలేజీకి డబ్బు తక్కువ అయినదని విద్యార్థులనుండి 2 సం. ల తరువాత వసూలు చేస్తామనడము

చాలా దౌర్జన్యముగా వుంది. డబ్బులేదని అనేక ప్రయివేటు కాలేజీలు అంటున్నవి. డబ్బు యివ్వకపోతే సర్టిఫికేట్సు యివ్వము అన్నప్పుడు వాటిని రెస్ట్రిక్ట్ చేయకపోతే మన కృషిఅంతా నిష్ప్రయోజనము అవుతుంది కాబట్టి దాన్నిగురించి ఆలోచించాలని మనవి చేస్తున్నాను.

Sri. P. V. Narasimha Rao :- Sir, from the private aided managements, several representations were received with a request to release free compensation grant towards loss of fee income foregone by the managements in granting educational concessions to the students of Intermediate classes. The request could not be considered during 1969-70 and 1970-71 due to financial stringency. They are now being eonsidered for the current year.

శ్రీ పి. సుబ్బయ్య :- విద్యార్థులకు యిచ్చిన నోటీసులను విత్‌డ్రా చేసుకొనడము, సర్టిఫికేట్సు యివ్వడము జరగడములేదు.

శ్రీ పి. వి. నరసింహారావు :- అవి ఏమి లేవు. They need not be and they will not be called upon to pay for the past years. For this year we will sort it out.

Re : Need for completion of minor irrigation scheme in Podili taluk.

శ్రీ కె. నారాయణస్వామి :- అధ్యక్షా, కొన్ని మైనరు ఇర్రిగేషను స్కీములు 10 సం. ల క్రితము ఎస్టిమేట్సు అయి శాంక్షను చేయబడి వున్నవి. గొల్లపల్లి చెరువుకు 6 లక్షలు ఖర్చుపెట్టారు. దానిని పూర్తిచేయటానికి ఇంతవరకు చర్య తీసుకొనలేదని చెప్పడానికి విచారపడుతున్నాను. తుమ్మపాలెంలోని తుమ్మల చెరువు, అంబాపురం చెరువు వంకకి 3. 4 లక్షలు ఖర్చుపెట్టి 3 సంవత్సరముల క్రితము పని నిలుపు చేశారు. ఫండ్సులేవు అనే కారణముతో, 3, 4 లక్షలు ఖర్చుపెట్టిన తరువాతకూడా పని పూర్తి చేయడములేదు. వేమవరము, నర్సాపురం, తాడువారిపల్లి, సిద్ధవరం గ్రామాలలోని 4 చెరువులు శాంక్షను చేశారు. కరువు కాటకాలు వచ్చినాకూడ ఫండ్సుని రిలీజుచేసి పని మొదలుపెట్టడములేదు. మైనరు ఇర్రిగేషను పనులు ఈ విధంగా జరుగుతున్నవి అంటే ఏమి అనుకోవాలో అర్థము కావడములేదు. ఇప్పుడు ఏర్పడిన కరువు పరిస్థితుల దృష్ట్యా అయినా 10 లక్షలు గ్రాంటు యిస్తేనేగాని ఆపని పూర్తి చేయడానికి వీలుకాదు. అందువల్ల మంత్రిగారు ఈ సంవత్సరమే గ్రాంట్సు యిప్పించాలని కోరుచున్నాను.

Sri V. Purushothama Reddy :- Si , the four works, reservoir across Makaleru near Gollapalli village, reservoir across Peddavagu near Thuvapadu, reservoir across Vedulavagu near Thummalacheruvu village and reservoir across Pothara.uvagu near Ambapuram village are at different stages of execution. For the year 71-72, the following provisions have been made for these works :

| | |
|---|---|
| Reservoir across Makaleru near Gollapalli village | The scheme is expected to be completed by March 1972 by suitable reappro priation of funds. |
| Reservoir across Peddavagu near Thevapadu village | Rs. 50,000 |
| Reservoir across Vedulavagu, near Thummalacheruvu | Rs. 30,000 |
| Reservoir across Potharajuvagu near Ambapuram | Rs. 10,000 |

The slow progress on the works is due to paucity of funds. Efforts will be made to have them completed as early as possible.

As regards the remaining 4 schemes, extension of bund of Narapanaidu Cheruvu in Vemavaram village, formation of reservoir across Localavagu near Narasapuram village, formation of tank across Taduvaripalli and formation of tank across Dasaravagu near Siddavaram- estimates have been sanctioned. Items 1, 2 and 4 are proposed to be taken up this year under the hard-core programme. Item 3 will also be taken up this year under the normal minor irrigation programme.

### Re : Non - clearance of silt from Sekharapalli Chanal in Palakonda Taluk, Srikakulam District.

శ్రీ యమ్. వి. పరాంకుశం :- అధ్యక్షా, నేను పంపిన దానిలో శేఖరపల్లి ఛానల్ సిల్ట్ క్లియరెన్సు గురించే కాకుండా పర్మనెంటు గ్రాయన్ కట్టకుండా వున్న దాని వల్ల వచ్చే నష్టాన్ని గురించికూడా చెప్పాను. శేఖరపల్లి ఛానల్ అనేది సువర్ణముఖినది నుండి వస్తుంది. 200 సంవత్సరాల క్రితం పాలకొండ జమిందారు త్రవ్వించిన కాలువ ఇది. ప్రభుత్వం ప్రతి సంవత్సరం సిల్టుక్లియరెన్సు సరిగా చేయించనందువల్ల. సరైన పైపులు లేనందువల్ల అక్కడక్కడ ల్యాటర్స్ నీటిని కంట్రోలు చెయటానికి లేనందువల్ల షుమారు 3, 800 ఎకరాలు నష్టపడుతున్నాయి. ఈ కాలువ సరిగా వుండాలంటే సువర్ణముఖి నదిలో పర్మెనెంటు గ్రాయిన్ అవసరం. 1968 లో శ్రీకాకుళం జిల్లాలో కరువు వచ్చినపుడు దానికి ఎస్టిమేషను వేయించారు. కాని అది ఫైనలైజ్ కాలేదు. దీనిని రివైజ్ చేసి పని చేయడంలేదని 3 సంవత్సరాల నుండి చెబుతున్నారు. కాని ఇంత వరకు చేపట్టలేదు. ఈ ఆయకట్టు భూములకు నాగావళి కుడి కాలువ సప్లిమెంటరి వాటర్ సోర్స్ అయినందువల్ల ఈ భూములపై ప్రభుత్వం బెటర్ మెంట్ లెవి విధించింది. 5 సంవత్సరముల బెటర్ మెంట్ లెవి ఒకసారి చెల్లించుకోవలసిన దుస్థితి రైతులకు కలిగింది. అది చెల్లించుకోలేమని రైతులు రెవెన్యూ మంత్రిగారికి, కలెక్టరు గారికి చెప్పుకొన్నా ఇంతవరకు స్టే ఆర్డరు ఇవ్వలేదు. ప్రభుత్వం వెంటనే గ్రాయన్ ఏర్పాటు చేయాలని ఈ సంవత్సరమే పని ప్రారంభించాలని, ఈ కాలువపై సిల్టు

క్లియరెన్స్ కాకుండా మడుగులు ఏర్పాటుచేసి లస్టర్స్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాను,

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి :- సువర్ణముఖమీద ఎడమవైపు నుండి కాలువదీశారు. దీనికి ప్రభుత్వం సిల్ట్‌క్లియరెన్స్ చేయవలసివుంది కాని పోరంబోకుగా ప్రతి సంవత్సరం అక్కడి ప్రజలే చేస్తారు, కాని ప్రజలు చేయనందువల్ల నీరు సరిగా అందలేదు. నాగావళి నుండి కుడివైపు కాల్వకు చివరిలోవుండే గ్రామాలు దానిక్రింద వున్నాయి. అక్కడ కొంతనీరు తక్కువ అయినందువల్ల ఆ ఇబ్బందికూడా కల్గింది. ఈ సంవత్సరం అది కూడాతొలగించడం జరిగింది. ఈ సంవత్సరం పూర్తిగా నీరు ఇస్తున్నాము. ఎటువంటి కంప్లయింట్స్ లేవు.

శ్రీ పరాకుంకుశం :- 68లో ఎస్టిమెంటు అయింది. కలెక్టరుగారు కరువు పనుల క్రింద చేరుస్తామన్నారు, దానిగురించి మంత్రిగారు చెప్పలేదు.

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి -- కలెక్టరు కరువు పనులక్రింద తీసికోటానికి సిద్ధమయితే మేము చేయటానికి సిద్ధంగా వున్నాము.

## PAPERS LAID ON THE TABLE OF THE HOUSE.

(1) *Notifications* Issued under A. P. Panchayat Samithis and Zilla Parishads Act, 1959.

Sri Thota Ramaswamy :- Sir, I beg to lay on the Table under sub-section (2) of Section 69 of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act, 1959, a copy of each of the following Notifications with which certain amendments made under sub-section (1) of Section 69 of the Act have been published in the Gazette.

| Sl No. | Reference to the G. O. and date with which Notifications have been published in the Gazette. | Reference to the Gazette and date. |
|---|---|---|
| 1. | G O. Ms. No. 279, P. R. (Samithi I) Dept. 29-3-71 | Published in issue No 9 of the Rules Supplement to Part VII of the Andhra Pradesh Gazette dt. 1-7-71. |
| 2. | G. O. Ms. No. 280, P. R (Samithi I) Dept. Dt. 29-3-71 | Published in Issue No. 18 of the Rules Supplement to Part VII of the Andhra Pradesh Gazette at pages 67-68 dt. 22-7-71. |
| 3. | G. O. Ms. No 308, P. R. (Samithi I) Dept. Dt. 2-4-71 | Published in Issue No. 8 of the Rules Supplement to Part VII of the Andhra Pradesh Gazette dt. 24-6-71. |

(2) Amendments to Rules under A. P. Public Libraries Act, 1960.

Sri Krishnamoorthy Naidu (On behalf of the Minister for Education) :- Sir, I beg to lay on the Table under sub-section (3) of Section 25 of the Andhra Pradesh Public Libraries Act, 1960, a copy of G. O. Ms. No. 784, Education, dt. 25-3-1971 relating to the amendment issued to the Rules issued in G. O. Ms. No. 79, Education, dt. 18-1-1968.

Sir, I beg to lay on the Table under sub-section (3) of Section 25 of the A. P Public Libraries Act, 1960, a copy of G O. Ms. No. 785, Education, dt. 25-3-1971 relating to the amendment issued to the Rules issued in G. O. Ms. No. 586, Education, dt. 15-3-1967.

Sir, I beg to lay on the Table under sub-section (3) of Section 25 of the A. P. Public Libraries Act, 1960, a copy of G. O. Ms. No. 969 Education, dt. 10-6-1971 relating to the amendment issued to the, Rules for Ministerial Service under Zilla Grandhalaya Samithis issued in G. O. Ms. No. 80, Education, dt. 18-1-1966.

Mr Speaker :- Papers laid on the Table.

(3) Notifications issued under A. P. Charitable and Hindu Religious Institutions and Endowments Act, 1966.

Sri R. Ramalinga Raju :- Sir, I beg to lay on the Table a copy of the Notification issued in G. O. Ms. No. 3, Revenue, (Endts. III) Department dated 2-1-1971 containing Rules issued under section 3 read with section 4 of the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments Act, 1966 as required by sub-section (2) of section 107 of the Act.

Mr. Speaker :- Paper laid on the Table.

(4) Amendments to Rules framed under Andhra Pradesh Hindu Religious Institutions and Endowments Act, 1966.

Sri R. Ramalingaraju :- Sir, I beg to lay on the Table a copy of the amendments issued in G. O. Ms. No 500, Revenue (Endts. III) Department dated 8-6-1971 to sub-rule (1) of Rule 4 of the Rules issued under sections 27, 32, 33 and 34 of the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments Act, 1966.

Mr. Speaker :- Papers laid on the Table.

Presentation of petition re: opening of Fair Price shops and moratorium on laans and land revenue collections form ayacutdors of Nagarjunasagar Project (Sattenapalli Taluk)

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- అధ్యక్షా, ఒక పిటిషన్‌ను సమర్పిస్తున్నాను. ఈ నెల 8 వ తేదీనాడు సత్తెనపల్లి తాలూకా రైతు మహాసభ జరిగింది. అందులో రైతాంగము పన్నులను ఆపుచేయవలసిందని, మారటోరియము యిప్పించవలసినదిగా, కరువుకాటకాలను దృష్టిలో పెట్టుకొని చౌకడిపోలను ప్రారంభించాలని, నాగా

ర్జునసాగర్ ఆయకట్టు విషయములో వాటర్‌లాగింగ్ మార్పు చేయించడానికి కమిటీని వెయ్యాలని రైతాంగము సంతకము చేసిన పిటిషన్‌ను పంపుతున్నాను. దీనిని పిటిషన్ కమిటీకి పంపించాలని కోరుతున్నాను.....

Mr. Chairman .- Petition bv Sri Vavilala Gopalakrishnayya presented. It is referred to the Committee on Petition.

Annual Financial Statement (Budget) for 1971-72.

Voting of Demands for Grants (Discussion Contd.)

| | | |
|---|---|---|
| Land Revenue | Demand No. I | Rs. 2,43,53,000/- |
| Stamps Administration. | Demand No- VI | Rs. 29,12,000/- |
| Registration Department. | Demend No. VII | Rs 64,41,100/- |
| Famine Relief. | Demand No. XXXV | Rs. 4, 29, 33,000/- |
| Excise Department | Demand No. II | Rs 2,57,87,000/- |
| Other Taxes and Duties Administration. | Demand No. V | Rs. 7,30,600/- |
| Sales Tax Administration. | Demand No. IV | Rs. 1,43,45,000/- |
| Capital Outlav on Schemes of Governmnnt Trading. | Demand No. LV | Rs. 14,95, 45,700/- |

Sri P. Thimma Reddy (Minister for Revenue) : Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 2,43,53,000 under Demand No. I - Land Revenue".

'That the Government be granted a sum not exceeding Rs. 29,12,000 under Demand No. VI - Stamps Administration".

"That the Government be granted a sum not exceeding Rs. 64,41,100 under Demand No. VII - Registration Department".

"That the Government be granted a sum not exceeding Rs. 4,29,33,000 under Demand No. XXXV - Famine Relief".

Sri V. Krishnamurthy Naidu (Minister for Power) : Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 2,57,87,300 under Demand No II - Excise Department".

"That the Government be granted a sum not exceeding Rs. 7,30,600 under Demand No. V - Other Taxes and Duties Administration".

Sri K. Vijayabhaskara Reddy (Minister for Finance) : Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 1,43,45,000 under Demand No. IV - Sales Tax Administration".

Sri Kakani Venkataratnam (Minister for Agriculture) : Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 14,95,45,700 under Demand No. LV - Capital Outlay on schemes on Government Trading".

Mr Chairman : Motions moved.

Sri N. Raghava Reddi :- Sir, I beg to move :

To reduce the allotment of Rs. 2,43,53,000/- for land Revenue by Rs. 100/-

భూమిపైన భూస్వాముల గుత్తాధిపత్యాన్ని నిర్మూలించే విధంగానూ, రెండుపంటలు పండే భూమి 10 ఎకరాలు గరిష్ట పరిమితిగానూ, 5గురు సభ్యులుగల కుటుంబ ప్రాతిపదికగా దున్నువారికే భూమిపై పూర్తిహక్కు కల్పించే విధంగానూ, మిగులు భూమిని పేదలకు పంచే విధంగాను సరైన భూ సంస్కరణలు తీసుకురాని ప్రభుత్వ విధానానికి తీవ్రనిరసన తెలియజేయుట గురించి.

To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

భూస్వాములు, భూమి కలవారికి, ఇవ్వబడిన బంజరు పట్టాలు ప్రభుత్వ దృష్టికి తెచ్చినప్పటికి రద్దు చేయకుండా జాప్యం చేస్తున్నందుకుగాను.

To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

నల్లగొండజిల్లా నల్లగొండ తాలూకా వెల్మకన్నె, కల్వకుంట్ల కోయలాపురం, ఉప్పలపాడు గురజాల, బుడమర్లపల్లి గ్రామాలలో భూమికలవారి పట్టాలిచ్చినట్లు అధికార్ల దృష్టికి తెచ్చి రెండేళ్ళయినా యింతవరకు ఏచర్య తీసుకోనందుకుగాను.

To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

నూతన ప్యామిన్‌కోడ్ చేస్తామని శాసనసభకు ఇచ్చిన హామీని యీనాటికి అమలు జరుపని ప్రభుత్వ విధానానికి.

To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

ఒక సీజను మొత్తంగా పోతేనేతప్ప రాఫువారి రెమిషన్లు ప్రకటించుటకు కావలసిన విధానాన్ని రూపొందించని ప్రభుత్వ విధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

నల్లగొండజిల్లా, రామన్నపేట తాలూకా తోటమరి భూస్వామిణి కౌసల్యాదేవి తన భూముల పైవున్న రక్షిత కౌలుదార్లకు బేదఖలుచేసి నానా ఇబ్బందులు పెడ్తున్నా పట్టించుకోని, రక్షణ కలుగజేయని ప్రభుత్వ విధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 2.43,53,000 for Land Revenue by Rs. 100/-

చెర్వుల తట్టుభూములు భూమిలేని పేదలకు ఏకుసాలాకాసుకు ఇస్తామని అట్టిపద్ధతిని అమలు జరుపని ప్రభుత్వ విధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

సమగ్రమైన భూసంస్కరణలుచేసి దున్నువానికి భూమి పంచలేని ప్రభుత్వ విధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 2,43.53,000 for Land Revenue by Rs. 100/-

బంజరు కమిటీలు (అసైన్‌మెంటు) వేసి గ్రామ కమిటీలనుగాని తాలూకా కమిటీలనుగాని నడిపించకుండా ఉంటున్న ప్రభుత్వ వైఖరికి నిరసనగా.

To reduce the allotment of Rs 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

శిస్తు బకాయిలు వసూలు చేయుటలో కోఎర్సిన్ మెజర్సు తీసుకోబడినవని శాసనసభకు ఇచ్చిన హామీకి విరుద్ధంగా జప్తులు చేస్తున్న ప్రభుత్వ విధానానికి నిరసనగా.

Mr. Chairman :- Cut motions moved.

To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

ప.గో. జిల్లా తణుకు తాలూకా కొత్తపాడు గ్రామంలోని అర్. ఎస్. 52-1, 53-2 లోని 30 సం.లుగా పేదలు ఇండ్లు కట్టుకొనివున్న నిరుపేదలను ప్రభుత్వ వుత్తర్వులు వారికి ప్రత్యామ్నాయ స్థలాలు చూపించేవరకు ఆ యిండ్లు తొలగించరాదని వున్నప్పటికి దానికి విరుద్ధంగా తహసిలుదారు - ఆర్. ఐ. ల జిల్లా అధికార్లు అక్రమంగా తొలగించిన చర్యలుకు నిరసనగా.

To reducc the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs 100/-

కరువు పరిస్థితులు తీవ్రంగా వున్ననూ రాష్ట్రంలో భూమిశిస్తు; అన్నిరకాల అప్పులు వాయిదా వేయనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs 100/-

5 ఎకరాలలోపు భూములపై భూమిశిస్తును రద్దు చేయనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

ప.గో. జిల్లా నర్సాపురం తాలూకా చించినాడ, కలగంపూడి గ్రామముల హరిజనులకు యిండ్ల స్థలాలు జడ్. పి. పంచాయతి సమితివారు శాంక్షను చేయడం మరియు గెజిట్ పబ్లికేషను కావడం జరిగింది. అయినా యీ విషయంలో స్థానిక అధికార్లు పూర్తి నిర్లక్ష్యం వహిస్తూ చర్యలు తీసుకోనందులకు.

Mr. Chariman :- Cut motions moved.

Sri B. Niranjan Rao :- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 2,43.53,000 for Land Revenue by Rs. 100/-

Because of the failure to abolish land revenue on holdings less than 5 acres.

To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

For not post-poning the land Revenue and loans because acute drought conditions prevailing in the State.

Mr. Chairman :- Cut motions moved.

Sri G. RaJaram :- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

కృష్ణాజిల్లా కైకలూరు తాలూకా మండపల్లి గ్రామంలో శ్రీ బడే పాండురంగారావుగారి షుమారు 25 ఎకరముల భూమికి గత 2 సం.ల నుండి నీరు సక్రమముగా అందనీయనందున బీడుగా వున్నను, శిస్తులు, డ్రైనేజి సెస్సులు రెవిన్యూ అధికారులు వసూలు చేస్తూనే వున్నందున యీ సంవత్సరము కూడ నీరు అందచేయనందున, కైకలూరు తహశీల్‌దారునకు 27-7-71న పిటిషను యిచ్చినా తగినచర్య గైకొని సక్రమముగా నీరు అందు ఏర్పాటు చేయుటలో విఫలమైనందున.

To reduce the allotment of Rs 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

To discuss the abolition of Land Revenue for the Pattedars holding Lands upto 2½ acros.

To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

To criticise the Government for its failure for not taking proper steps to conduct survery to fix land revenue on the basis of classification of land yeild, water. sources, and market facilities available etc.

To reduce allotment of Rs. 2.43.53,00o for Land Revenue by Rs. 100/-

To criticise the Gevernment for its failure for having not maintaining proper accounts of corps failed causing great discontent among the ryots.

To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

To criticise the Government for its failure in not taking necessary steps to issue pass books to the ryots, stating the particulars of land etc., as promised by the hon'ble Minister in every session of Assembly.

Mr. Chairman :- Cut motions moved.

Sri Poola Subbaiah :- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

రాష్ట్రములో సక్రమమైన భూసంస్కరణలను ప్రవేశపెట్టకుండా కాలయాపన చేయుచూ. భూస్వామ్య విధానాన్ని కొనసాగించుచున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs 2,43,53,000 for Land Revnue by Rs. 100/-

For failure to levy land revenue surcharge on a graded basis and abolish land revenue for all holders with less then 2½ acres of wet and 5 acres of dry land.

To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenu by Rs. 100/-

For not evicting inligible Sivijamadars who occupied cultivable banjar lands in Visakhapatnam District.

To reduce the allotment of Rs. 2,43 53,000 for Land Revenue by Rs. 100/-

For not opening cheap grain depots in all municipalities and Taluk Head quarters and Firka centres in view of the steeprise in the price of foodgrains.

To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

For not adjusting the excess amounts of land revenue collected by the revenue authorities under the A. P. Sugarcane levy of Assessment Act, 1965 (since repealed) during the period from 1965 to 1967 in the villages of Anakapalli taluk, Visakhapatnam towards the land revenue payable by each of the pattadars in the current fasali

To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

జాయింటు పట్టాల విభజన చాలా ఆలస్యము జరుగుచున్నందున. వాక ఁచనిర్ణయము లేక ఆలస్యము చేయుచున్నందున నిరసనగా.

Mr. Chairman :- Cut motions moved.

Sri G. Siviah :- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 2,43,5`,000 for Land Revenue by Rs. 100/-

బంజరు భూములను పట్టాలకివ్వడములో జరుగుచున్న ఆలస్యము, లంచగొండితనము నకు నిరసనగా.

To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs. 130'-

రాష్ట్రములోని రెవిన్యూబోర్డును రద్దుచేయక ఆలస్యము చేయుచున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

10 రూపాయలలోపు శిస్తు రద్దు అయినను జాయింటు పట్టాదారులనే పేరుతో 10 రూపాయల పన్ను వసూలు చేస్తూవున్నందున అట్టి జాయింటు పట్టాదారులను మినహాయించనందుకు.

To reduce the allotment of Rs. 2,43;53,000 for Land Revenue by Rs 100/-

For not taking necessary steps to scale down the land revenue assessment fixed in Jaggavyapeta Agraharam, Anakapalli taluk Visakapatnam District, which was higher than the assessment fixed for all the villages with similar classification and sort

To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs 100/-

"For not carrying out progressive land reform in our state in line with the thinking of the top planners of our country."

To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

For not cancelling the patta issued to big landholders in the village of Rajupakalo, Narsipatnam taluk Visakhapatnam District of an extent of about 100 acres by the Government for a specific purpose of raising coffee plantations despite the fact these pattahdars have not raised coffee plantations as required.

To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

For trying to evcit poor cultivators cultivating lands in about 300 acers of land situated in the village of Rajupakala, Narsipatnam

taluk, Visakhapatnam district at the instance of big landholders of the village who have no valid title to the land concerned.

Mr. Chairman :- Cut motions moved.

Sri P. Venkatesan :- Sir, I beg to move.

To reduce the allotment of Rs 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

The Government has not taken any active steps to assing House sites in Gandhinagar Dharmavaram Municipality in spite of the dewllers of that area requested for assignment since ten years.

Mr. Chairman :- Cut motions moved.

Sri Vavilala Gopalakrishnaiah :- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

రెవిన్యూబోర్డు దద్దుచేయనందున,

To reduce the allotment of Rs 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

జిల్లా పరిషత్తులకు జిల్లా కలెక్టరును కార్యదర్శులను చేసి తాలూకాలను సమితి యేరియాలుగా నిర్ణయించి సమితి సిబ్బందిని తాలూకా సిబ్బందిలో కలిపివేసి జిల్లాపరిషత్తుకు 5 లక్షల వరకు శాంక్షనుచేసే అధికారం యిచ్చి ఆపై మొత్తాలను మంత్రివర్గానికి అప్ప చెప్పి రెవిన్యూబోర్డును సమితులను రద్దుచేసిన పరిపాలనా సంస్కరణలు అమలు జరుప వలసిందిగా కోరుటకు.

Mr Chairman :- Cut motions moved.

Sri R. Mahananda :- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

Goventment failed to provide Taccavi loans to Ryots in drought affected ares especially in the chronic drought affected taluks of 72 declared by the Government.

Mr. Chairman :- Cut motions moved.

Sri K. Butchaiah :- Sir, I beg to move :

To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

ఒంగోలుజిల్లా - సంతనూతలపాడు పంచాయతీ సమితికి చెందిన - మద్దూరు - కాటేపల్లి రాజుపాలెం గ్రామముల హరిజనులకు యిండ్ల స్థలముల ప్రతిపాదనలు చాలరోజులు నుండి అమలులో యున్నప్పటికి మంజూరు చేయనందుకుగాను.

To reduce the allotment of Rs. 2,43.53,000 for Land Ravenue by Rs. 100/-

గుంటూరుజిల్లా - ఒంగోలు జిల్లాలకు చెందిన - పూసూరు - ఏనుమమూర్రి సోషకు - లాండు ఎక్విజిషన్ - పూర్తిచేయనందుకుగాను.

Mr. Chairman :- Cut motions moved.

Sri R. Mahananda :- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs, 100/-

Government failed to arrange loans to the Landless poor who are assigned barjar lands.

To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

Government failed to rectify the defects committed by the Settlement Department in Ex-Jamindari Estates and also failed to allow representations to receive under Section 11 (a) of the Estate abolition Act

To reduce the allotment of Rs. 2,43.53.000 for Land Revenue by Rs. 100/-

Government failed to waive the sub-division and survey charges on the lands assigned to scheduled castes Scheduled Tribes and other denotified tribes.

Mr. Chairman :- Cut motions moved.

Demand No. II (Excise Department) — Rs. 2,57,87,000/-.

Sri N. Raghava Reddy :- Sir, I beg to move,

To reduce the allotment of Rs. 2,57,87,000 for Excise Department by Rs. 100/-

భూస్వాములకు చెట్లను మహెవూజుచేసే అధికారమిచ్చి గీత పారిశ్రామికుల నేడ్పించుటకు అవకాశమిస్తున్న ప్రభుత్వ విధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 2,57,87,000 for Excise Department by Rs. 100/-

గీత పారిశ్రామిక సొసైటీలేర్పరచి గీసేవానికి చెట్టు యిస్తామని అవాంగీకరించట్టం పాస్ చేసిన సందర్భంలో యిచ్చిన వాగ్దానానికి విరుద్ధంగా పెద్దపెద్ద కాంట్రాక్టర్లకే వేలం ద్వారా యిచ్చే ప్రభుత్వ విధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 2,57,87,000 for Excise Department by Rs. 100/-

రైతులకు చెల్లించే చెట్లపన్ను నేరుగా రైతులకే కాకుండా తహసీలుకు చెల్లించి తహసీలు చుట్టు రైతులను త్రిప్పి వ్యయప్రయాసలపాలు చేస్తున్న ప్రభుత్వ విధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 2,57,87,000 for Excise Department by Rs. 100/-

అబ్కారీ కంట్రాక్టర్లు చెల్లించివలసిన డిపాజిట్లు మూడునెలల నుండి ఆరునెలలకు పెంచి సామాన్య గీత కార్మికులు కాకుండ కలవారు మాత్రమే కాంట్రాక్టు తీసుకోగలిగిన విధానాన్ని రూపొందించినందులకుగాను.

To reduce the allotment of Rs. 2,57,87,000 for Excise Department by Rs 100/-

కల్లు కంట్రాక్టరు కల్లు దుకాణములలో అమ్మేది కల్తీకల్పి ప్రజల ఆరోగ్యము చెడగొట్టుచున్నా చెకెప్ లేకుండా చూస్తూఉన్న ప్రభుత్వ విధానానికి నిరసనగా.

Mr. Chairman :- Cut motions moved.

Sri Buragadda Niranjana Rao :- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 2,57,87,000 for Excise Department by Rs. 100/-

for not providing adequate staff to control illicit distillation.

Mr. Chairman :- Cut motions moved.

Sri G. Rajaram :- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 2,57,87,000 for Excise Department by Rs. 100/-

To discuss the different scales of pay for Sub-Inspectors and Inspectors in the Excise Department.

To reduce the allotment of Rs. 2,57,87 000 for Excise Department by Rs 100/-

To criticise the Government for its failure to collect arrears from the rental of liquor shop since 6 months at Mandavalli village, Kaikalur Taluk, Krishna District causing loss to the exchequor leading to corruption of local officials.

Mr. Chairman :- Cut motions moved.

K. Govinda Rao -- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 2,57,87,000 for Excise Department by Rs. 100/-

For not reducing the exorbitant price fixed by the State Government for alcohol for purchase by the , despite the fact there is repid fall in the revenue on excise duty etc. on alcohol- particularly in moffussil areas in our state.

To reduce the allotment of Rs. 2,57,87,000 for Excise Department by Rs. 100/-

రాష్ట్రంలో ఎక్సైజ్ బకాయిలను వసూలుచేయక ఆలస్యము చేయుచు ఎక్సైజ్ కాంట్రాక్టర్ల తోడ్పడువిధానానికి నిరసనగా.

Mr. Chairman :- Cut motions moved.

Sri Vavilala Gopalakrishnayya :- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 2,57,87,000 for Exise Department by Rs. 100/-

సర్‌సిల్క్ కంపెనీకి ఆల్కహాలు అమ్మకం రద్దుచేయవలసిందిగా కోరుటలో.

Mr. Chairman ;- Cut motion moved.

Demand No. IV (Sales Tax Administration) 1,43,45,000/-

Sri N. Raghava Reddy : Sir, I beg to move.

To reduce the allotment of Rs. 1,43,45,000 for Sales Tax Administration by Rs. 100/-

రాష్ట్రంలో సేల్సుటాక్సు ఎగగొట్టడానికి చేస్తున్న ప్రయత్నాలను అరికట్టలేని ప్రభుత్వ విధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 1,43,45,000 for Sales Tax Administration by Rs. 100/-

సామాన్యజనం వాడే నిత్యజీవితావసర వస్తువులపై అమ్మకం పన్ను విధించుటద్వారా ధరలు పెంచినందుకు నిరసనగా.

Mr. Chairman :- Cut motions moved.

Sri G Rajaram :- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 1,43,45,000 for Salex Tax Administration by Rs 100/-

To criticise the Government collecting the Sales Tax arrars of huge amount to a tune of Rs.3 crores especially in Vizag district only leading to inefficiency and corruption among the officials of that district.

To reduce the allotment of Rs. 1,43,45,000 for Sales Tax Administration by Rs. 100/-

To criticise the Government for not collecting the Sales Tax arrears to a tune of 4 crores causing a huge loss to the exchequer,

Mr. Chairman :- Cut motions moved.

Sri Poola Subbaiah :- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 1,43;45.000 for Sales Tax Administration by Rs. 100/-

ప్రభుత్వము ప్రజలు కొనుగోలుచేయు మామూలు వస్తువులపైన పన్ను విధించుచు ప్రజలను కష్టపెట్టుచున్నందున నిరసనగా.

Mr. Chairman :- Cut motions moved.

Sri Vavilala Gopalakrishnayya :- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 1,43,45,000 for Sales Tax Administration by Rs 100/-

భూతలింగం నివేదికను ప్రకటించవలెనని కోరుటకు.

Mr. Chairman :- Cut motions moved.

Sri B Niranjan Rao :- Sir, I beg to move

To reduce the allotment of Rs. 1,43,45,000 for Sales Tax Administration by Rs. 100/-

For the failure of the Government to collect the taxes in time.

Mr. Chariman :- Cut motion moved.

Demand No. V (Other Taxes & Duties Administration) Rs. 7,30,600/-

Sri G Rajaram :- Sir, I big to move.

To reduce the allotment of Rs 7,30.600 for Other Taxes & Duties Administration by Rs. 100/-

To criticise the policy of Government for changing frequent policies of other taxes causing unrest among the tax payers.

Mr. Chairman :- Cut motions moved.

Demand No. VI (Stamps Administration) Rs. 29,12,000/-

Sri Poola Subbaiah :- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 29,12,000 for Stamps Administration by Ts. 100/-

రాష్ట్రంలో ప్రజలకు కావలసిన డినామినేషనులుగల స్టాంపులు చిక్కక బ్లాకు మార్కెటులో ప్రజలు స్టాంపులను కొనుగోలుచేయవలసి ఉన్నందుకు.

Mr. Chairman :- Cut motion moved.

Sri N. Raghava Reddy :- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 29,12,000 for Stamps Administration by Rs. 100/-

సామాన్య రైతాంగం పంచుకున్న భూములపై గూడా స్టాంపు డ్యూటీ విధిస్తున్న ప్రభుత్వ విధానానికి నిరసనగా.

Mr. Chairman :- Cut motion moved:

Demand No VII Registration Department) Rs. 64.41,100/-

Sri N. Raghava Reddy :- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 64,41,100 for Registration Department by Rs. 100/-

రిజిస్ట్రేషను ఆఫీసుల్లో జరుగుచున్న అవినీతిని అరికట్టలేని ప్రభుత్వ విధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 64,41,100 for Registration Department by Rs. 100/-

ఐదువందల ఆస్థికిలోపు రిజిస్ట్రేషను ఫీ తగ్గించకున్న ప్రభుత్వ విధానానికి నిరసనగా.

Mr. Chairman :- Cut motion moved.

Sri B. Niranjan Rao :- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 64,41,100 for Registration Department by Rs. 100/-

For the failure of supply of stamps to the public.

Mr. Chairman ;- Cut motion moved:

Sri G. Rajaram :- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 64,41,100 for Registration Department by Rs. 100/-

To discuss the failure of the Government in making Legislation to curb the understamped syetem causing huge loss on the exchequer.

Mr. Chairman :- Cut motion moved:

Sri Poola Subbaiah :- Sir, I beg to move;

To reduce the allotment Rs. 64,41,100 for Registration Department by Rs 100/-

రిజిస్ట్రేషన్ ఆఫీసులలో జరుగుచున్న విచ్చలవిడి లంచగొండితనమునకు నిరసనగా.

Mr. Chairman :- Cut motion moved:

Sri K. Butchaiah :- Sir, I beg to move:

To reduce the allotment of Rs 64,41,100 for Registration Department by Rs. 100/-

గుంటూరుజిల్లా, చిలకలూరిపేటలో సబ్ ట్రెజరీ ఆఫీసు పెట్టనందుకుగాను.

Mr. Chairman .- Cut motion moved:

Demand No. XXXV (Famine Relief) Rs; 4,29,33,000

Sri R Satyanarayana Raju :- Sir. I beg to move:

To reduce the allotment of Rs, 4,29,33,000 for Famir e Relief by Rs. 100/-

రాష్ట్రమంతటా ఏనాడు లేనంత కరువు పరిస్థితులు తీవ్రంగా ఏర్పడినను ప్రభుత్వం కరువు నివారణ చర్యలు తీసుకోనందులకు నిరసనగా,

Mr. Chairman :- Cut motion moved:

SriG. Rajaram :- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 4,29,33,000 for Famine Relief by Rs. 100/-

To criticise the Government for its failure for not modifying the famine code which is outmoded.

To reduce the allotment of Rs. 4,29,33,000 for Famine Relief by Rs 100

To discuss the failure of the Government to provided relief measures in the wake of famine conditions.

To reduce the allotment of Rs. 4,29,33,000 for Famine Relief by Rs. 100/-

To discuss the policy of the Government in making discrimination in providing relief measures.

Mr. Chairman :- Cut motions moved.

Sri R. Mahananda :- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 4,29,33,000 for Famine Relief by Rs. 100/-

పూర్వమెప్పుడో తయారుచేసిన ఫామిన్‌కోడ్ రూల్స్ ఆచరణలో నిరుపయోగంగావున్నా ప్రభుత్వం కాలానుగుణ్యంగా రూల్సు మార్చనందుకు.

Mr. Chairman :- Cut motion moved.

Demand No. LV (Capital Outlay on Schemes of Government Trading) 14,95,45,700/-

Sri G. Rajaram :- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 14,95,45,700 for Capital Outlay Schemes of Government Trading by Rs. 100/-

To criticise the failure of the Government in the field of trading, whenever, wherever necessary to protect the weaker sections of the society such as small traders, wevers and petty ryots when they are in dire need.

Mr. Chairman :- Cut motion moved.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు, (సిరిసిల్ల) :- అధ్యక్షా, ల్యాండ్ రెవిన్యూ, సేల్స్‌టాక్స్, ఎక్సైజు మొదలయిన డిమాండ్స్‌పైన ప్రభుత్వము చాలాడబ్బు కోరుతూ వుంది. దాదాపు 30, 40 సంవత్సరములనుంచి కని విని ఎరుగని దుర్భిక్ష పరిస్థితి యీ సంవత్సరం ఏర్పడింది గాబట్టి మనమంతా ఆందోళనతో వున్నామనే విషయాన్ని నేను చెప్పనక్కరలేదు. ఈ సంవత్సరము మే నెలలో ఒకటి రెండు వర్షాలు వచ్చాయి, తరువాత వస్తాయనే ఆశతో రైతులు సేద్యము ప్రారంభిస్తే, జూన్‌లో కొద్ది వర్షాలు తప్ప, జూలై మొత్తము మాసములో మరి ఆగస్టు 11 వరకు వర్షాలులేక మొత్తము రాష్ట్ర వ్యాపితంగా, ప్రధానంగా తెలంగాణా రాయలసీమలలో యీ దుర్భిక్ష పరిస్థితి ఏర్పడింది. దీనిగురించి యింతకుపూర్వము కలెక్టర్స్ రిపోర్ట్సుపైన చర్చించాము. దానికి నివారణోపాయాల గురించి ఆలోచించాము. మన రాష్ట్ర ప్రభుత్వము రాష్ట్రములో వున్న ప్రజా ప్రతినిధులతో అన్ని రాజకీయ పార్టీలతో కలసి, యిది రాష్ట్రాన్ని ఎదుర్కొంటున్న అత్యంత ప్రధానమైన సమస్యగా భావించి రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా పేదప్రజలకు భూములు ఆస్తులు లేని ప్రజలకు శ్రమజీవులకు, వారి తక్షణ భృతి సమస్యను పరిష్కారము చేయడానికి వారి ఆకలి సమస్యను పరిష్కారము చేయడానికి ఒక యుద్ధ ప్రాతిపదికపైన వెంటనే ప్రాముఖ్యత గల సమస్యగా భావించి అత్యవసర చర్యలు తీసుకోడానికి, మరి అవసరమైన సడలింపులు చేసేదానికి ప్రభుత్వము కార్యక్రమము తీసుకోడానికి పూనుకుంటేతప్ప యీ సమస్య పరిష్కారము సాధ్యముకాదు ఈ కరువుకు సంబంధించిన ఒకటి రెండు అంశాలు మనవి చేస్తాను. ఇప్పటివరకు వస్తున్న వార్తలనుబట్టి గ్రామ సీమలలో వర్షాలు లేకపోవడమువల్ల భూములలో పచ్చి గడ్డి కూడా లేదు మొలిచిందికూడా ఎండిపోయింది. పశువుల మేత చాలా తీవ్రమైన సమస్యగా పరిణమించింది. ప్రతి సంవత్సరము రైతులు ఏవో పశువులను కొంటారు. ధరలు పెరిగిపోయిన యీ సంవత్సరము కూడా కొన్నారు, ఒక బక్క రైతు ఒక ఎద్దును కొనాలన్నా వేయి రూపాయలకంటే తక్కువ రావడము లేదు. పశువులు కొన్న యీ రైతులకు పశువులమేత ఒక పెద్ద సమస్య అయిపోయింది. మనుష్యులకంటే కూడా పశుగ్రాసము పెద్ద సమస్య అయిపోయింది యీనాడు....

కాబట్టి ప్రభుత్వం వెంటనే తగుచర్యలు తీసుకోవాలి. రాయలసీమలోగాని తెలంగాణాలోగాని ఆంధ్రప్రాంతంలోగాని కరువు ప్రాంతాలున్న ప్రాంతాలకు ప్రాముఖ్యం ఇచ్చి ప్రతి జిల్లాకు 500 లారీల గడ్డి పశువుల నిమిత్తము ప్రభుత్వం సప్లయి చేయాలి. ప్రతి జిల్లాలో 500 లారీలకు తక్కువ కాకుండా గడ్డి అవసర మయిన గ్రామాలకు సప్లయి చేయాలి. దానికి జిల్లాకు రెండున్నర లక్షల రూ. లు ఖర్చు అయితే అవుతుంది, ఇప్పటికిప్పుడే వెంటనే 4, 5 రోజులలో అవసరమయిన గ్రామాలకు గడ్డి సప్లయి చేసినట్లయితే పశువుల సమస్య పరిష్కరించిన వారమవుతాము. రైతులు ఇప్పటికే పంటలు సర్వనాశనమయి పశువులకుకూడా మేతలేక బాధపడుతున్నారు., కాబట్టి ప్రభుత్వం వెంటనే ఈ రోజునే అవసరమైన చర్యలు తీసుకుని కలెక్టరులకు ఆదేశమిచ్చి ప్రతి జిల్లాకు 500 లారీలకు తక్కువకాకుండా గడ్డి పశువుల నిమిత్తం సప్లయి చేయాలి. కరువు పరిస్థితి

కొత్త సమస్య కాదు. అనేక సందర్భాలలో మనం చర్చించాము. పండితులు చెప్పినట్లుగా ప్రతి 5 సంవత్సరాలలో 2 సంవత్సరములు పంటలు బాగా ఉంటే 2 సంవత్సరములు ఏవరేజ్‌గా ఉండి 1 సంవత్సరం పూర్తిగా పండక కరువు పరిస్థితి ఉంటుంది. ప్రతి 5 సంవత్సరములకు 2 సంవత్సరములు బాగుండి. 2 సంవత్సరములు ఒక మాదిరిగా ఉండి 1 సంవత్సరం పూర్తిగా కరువు ఉంటున్నది. పండిన సంవత్సరములో రయితు నిలువ చేసుకున్నది ఏమయినా ఉంటే పండని సంవత్సరం పూర్తిగా ఖర్చయిపోయి ఏమీ మిగలకుండా ఉంటున్నది. యీ సంవత్సరం ప్రత్యేకంగా వున్నకరువు ఇంతకు ముందెన్నడూ లేదు. ఆహార సమస్య చాలా కంటకంగా ఉన్నది యీ సంవత్సరం. కాబట్టి ప్రభుత్వ వెంటనే ప్రతి 2 మైళ్ళకు 1 గ్రామాన్ని కేంద్రంగా ఉంచి వ్యవసాయ కూలీలకు పేదలకు ఉపయోగకరంగా ఉండేటట్లుగా ధాన్యంకాని కిలో ఒక్కింటికి 75 నుంచి 80 పైసలకు మించకుండానూ జొన్నలు కిలో ఒక్కింటికి 40 పైసలకు మించకుండా ప్రభుత్వం సప్లయి జేస్తే గ్రామాలలో ప్రజలకు బ్రతుకుతెరువు చూపించినవారమవుతాము. మనమంతా వెంటనే అన్నిపక్షాలు కలిసి ఒక ప్రాతిపదిక పయిన యీ సమస్య పరిష్కరించడానికి పూనుకుంటేతప్ప యీ సమస్య పరిష్కారంకాదు. మనం ఎంత దోహదం చేసినా ఎన్ని ప్రతిపాదనలు చేసినా ప్రకృతి సహకారం లేనప్పుడు మనం ఏమీ చేయలేము. వచ్చేసంవత్సరంవరకూ యీ పేదలు పశువులు బ్రతకడానికి అనువయిన చర్యలు తీసుకోవాలి. ప్రతి 2 మైళ్ళకు 1 చీప్ గ్రెయిన్‌షాపు, ఫెయిర్ ప్రయిస్‌షాపు ఓపెన్ చేయాలి. కాని ఆచరణలో అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయి. వెనుకటి ఫామినుకోడుపులన 50 పైసల కూలికి వస్తాడు లేకపోతే గంజితాగుతాడు లేక వలసపోతాడు అనే పెద్దపెద్దరాజుల ఫామినుకోడు కాకుండా యీ పరిస్థితిలో రయితుల పరిస్థితి ఎలాగుంటుందో ఆలోచించాలి. ఆ విధంగా ఫామినుకోడును సవరించాలి. కరువు పరిస్థితిని పరిష్కరించడానికి పశువులకు గడ్డి సప్లయి చేయడం, ప్రజలకు ఆహారధాన్యాలు సరఫరాచేయడం తక్షణ చర్యగా భావించి ప్రభుత్వం ఖర్చుచేయాలి. రెండు కోట్లు ఇచ్చామన్నారు. ఇంత పెద్దరాష్ట్రములో ఇంత పెద్దకరువు వచ్చినప్పుడు యీ రెండు కోట్లూ చాలదు. కాబట్టి ప్రతి జిల్లాకు ఒకకోటి రూ. లు చొప్పున వెచ్చించాలి. అన్ని పక్షాలవారు కలిసి ఇది ప్రజల సమస్యగా భావించి పూనుకుంటేగాని యీ సమస్య పరిష్కారంకాదు. కాబట్టి గడ్డికొరకు ఆహారధాన్యాల కొరకు ఖర్చుచేసే కార్యక్రమము కాకుండా లాంగ్ రేంజ్ కార్యక్రమాలుకూడా చేయాలి. లాంగ్ రేంజ్ కార్యక్రమాలలో దుర్వినియోగం జరుగుతుంది. కొత్తబావులు త్రవ్వించడము, ఉన్నబావులు లోతు చేయించడము. నీరు లేనిచెరువులకు ఫీడరు చానల్స్ త్రవ్వించడము పయిన పనులు కేంద్రీకరించాలి. ఫీడరు ఛానల్స్ త్రవ్వితే చెరువులలో నీరునిలువచేయవచ్చును. ఫీడరు చానల్స్ అవసరం లేనిచోట రోడ్డులు ఎక్కడివారు అక్కడ వేసుకొనేకంటే లింకింగ్ రోడ్డులు వేయించడం మొదలయినవి చేయాలని కోరుతున్నాను. డబ్బు ఖర్చుచేయడంతో యంత్రాంగం లోపముంటె పనులు సరిగాకావు. వీనికి కలెక్టరులు, రెవిన్యూ అధికారులు కాకుండా ఇతర డిపార్టుమెంటులనుంచికూడా ఆఫీసరులనువేసి పనులు

సత్వరంగా చేయడానికి ఏర్పాటులు చేయాలి. మనం ఇక్కడ ఇంకా ఒక నెల వరకూ ఉండాలి. అది దురదృష్టము. యీ సమావేశము అతి తొందరలో కనుక ముగిసినట్లయితే మనమందరమూకూడ కార్యరంగములో ప్రవేశించి ప్రతి జిల్లాకువెళ్ళి పనులు సక్రమంగా జరిగేటట్లుగా చూచే అవకాశముంటుంది. మంత్రులు, శాసన సభ్యులు జిల్లాలవారీగా పర్యటించి నాయకత్వం వహించి కార్యక్రమాలలో పాల్గొనాలి. ఇక ల్యాండు రెవిన్యూ సంగతి. ల్యాండు రెవిన్యూ విషయంలో 18 కోట్లలో భూమి సిస్తుగా 15 కోట్లు రావాలన్నారు. భూమి సిస్తు తొలగించాలని ఉద్దేశ మున్నట్లు వినికిడిగా ఉన్నది. యీ భూమి సిస్తు తొలిగించడమా భూమిసిస్తు రేషనలైజు చేయడమా ఇవన్నీ దేనికి ? యీ నాడు సంఘంలో వీకర్ సెక్షన్‌వారు ఉన్నారు. చాలా తక్కువ కమతాలు కలిగి వ్యవసాయము వలన గిట్టుబాటు లేకుండా ఉండి బ్రతుకుతెరువు లేనివారు రెండు మూడు రూ. లు కట్టడం ఇబ్బందికాదు. ఆ భూమి సిస్తు కట్టడంతో కరణం చేతి లోనూ ప్రభుత్వఉద్యోగులచేతి లోను చాలా చిక్కులు పడుతున్నారు. ఆఖర్చులు తగ్గించడానికి ప్రభుత్వం అయిదు ఎకరాలు ల్యాండు రెండుఎకరాలు వెట్‌ల్యాండు అన్ని వాటిపయిన భూమి సిస్తులేకుండాచేస్తే తప్పకుండా సహకారంచేసిన వారమవుతాము. పదిరూ. లు మాఫీచేశామన్నారు. పదిరూ. లు కుష్కీరేటు ఉండదు. 2-3 ఎకరాలు కుష్కీ 6-7 రూ. లు సిస్తు కట్టవలసినవారు ఆ విధంగా మాఫీఅవాలి. వారికి 60, 20, 5 సెంట్లు వెట్‌ల్యాండుగా ఉంటుంది. ఇదంతా కలిసి 11 రూ. లు 10. 50 కావచ్చు. కరణంగారు లెక్కలు కల్పిస్తారు. సామాన్య రయితులు వారి హక్కు సంపాదించలేరు. కాబట్టి ప్రభుత్వము ఒకమినహాయింపు ఇచ్చినపుడు, ఒక కేటాయింపు ఇచ్చినపుడు అదిసుస్పష్టంగా ఎక్కువచిక్కులకు దారితీయకుండా సులభంగా ప్రయోజనం సాధించే వారికి అందేట్లుగా చూడాలి. అందుకొరకే మంత్రిగారిని మనవి చేసేది ఏమంటే ఈ అవకాశాన్ని తీసుకొని తక్షణమే భూమిసిస్తును 5 ఎకరాల మెట్టభూమి, 2 ఎకరాల మాగాణీ భూమిపైన విడివిడిగాచూపి దీనికి ఈక్వలెన్సు కూడా నిర్ణయంచేసి దానిపైన భూమిసిస్తు మాఫీ చేసినట్లు ప్రభుత్వం స్పష్టంగా ప్రకటన చేస్తే తప్పనిసరిగా రైతాంగానికి సంతృప్తి కలుగుతుంది. ప్రభుత్వానికి ఆదాయం అవసరం. తప్పనిసరిగా ఆదాయం పెరగవలసిందే. కానీ ఈ ఆదాయాన్ని నా సలహా ప్రకారం ప్రభుత్వం ఈ రెవెన్యూ క్రింద లెవెల్సులో తీసివేసి భూమిసిస్తును ఇన్నిఎకరాలకు అని మాఫీ ఇచ్చినట్లయితే పై లెవెల్‌లో 50 ఎకరాలు అంతకంటె పైనగలవారికి ఆదాయపు పన్ను అక్కరలేదుకాని ఈ ల్యాండు రెవెన్యూ సర్‌చార్జీ పద్ధతిని ప్రవేశపెట్టినట్లయితే తప్పనిసరిగా మన రాష్ట్రంలో ఆదాయం వస్తుంది. ల్యాండు రెవెన్యూ సర్‌చార్జీ పద్ధతిలో, ఆచరణలో ఇబ్బందులు ఉండవు. దానికి రాష్ట్రంలో ఇన్‌కమ్ టాక్సుకు సంబంధించిన చిక్కులు అసలు ఉండవు. మనం ఒకసారి ఇవాల్యుయేట్‌చేసి విధింపచేసినట్లయితే వసూలు చేసుకోవడంతప్ప ఇంకోపని ఉండదు. కాబట్టి 50 ఎకరాలు అంతకంటే పైనగలవారికి ఫ్లాటు రేటుపెట్టి తప్పనిసరిగా సిస్తు హెచ్చింపు చేసినట్లయితే నా అంచనా ప్రకారం భూమిసిస్తు 20, 25 కోట్ల రూపాయలవరకు ప్రభుత్వానికి రావడానికి అవకాశం ఉంది. ఆ విధంగా పేదప్రజలకు మాఫీ ఇవ్వవచ్చును, డబ్బు గలవాళ్ళు లేక

భూములుగలవాళ్ళ దగ్గర మనం పన్నుపెంచి డబ్బు సంపాదించుకొనడానికి ప్రభుత్వం ఇది తప్పకుండా ఆలోచించి తక్షణం చర్యతీసుకోవాలని మనవి చేస్తున్నాను. తరువాత ముఖ్యమైన సమస్య భూసంస్కరణ సమస్య. మంత్రిగారి ఉపన్యాసంలో జాగీరుదార్లు తీసేశాము. ఎస్టేట్ ఇనామ్ యబాలిష్ చేశామని చెప్పారు. అంతాజరిగింది. దానికి మంత్రిగారితోపాటు యావద్దేశ ప్రజలు, ఈ దేశం రైతాంగం ప్రత్యేకంగా ఆంధ్ర ప్రజలు అభినందనీయులు. అంతటితోటి ఆగదు. మనం ఈ మధ్యన ఆగిపోవడానికి వీలులేదు. ప్రపంచంలో వస్తున్న పరిణామాలు ప్రత్యేకంగా భారతదేశంలో వస్తున్న పరిణామాలు మనం గమనించాలి, వెనుకబడిన తరగతులు. దళితప్రజలు, వీకర్ సెక్షన్స్ వీళ్ళందరూ ఆర్థికాభివృద్ధి కావాలంటే పారిశ్రామిక విప్లవం రావాలి. 20 సంవత్సరాలలో 4 ప్రణాళికలు పెట్టినప్పటికీ గ్రామాలలో ఉండేజనాభాయొక్క దామాషా అలాగేవుంది. గ్రామాలలో ఉన్నవారు పట్టణాలకు వస్తున్నారు. వారికి పరిశ్రమలలో ఉపాధి కల్పించి ఈ గ్రామ భూమిపైనఉండే భారాన్ని తగ్గించడానికి ఎన్నిప్రయత్నాలు చేసినా ఆచరణలో సాఫల్యం కావడంలేదు. కాబట్టి తప్పనిసరిగా వెనుకబడిన ప్రజలకు, బీదప్రజలకు ఆర్థిక సౌష్టవము, వాళ్ళయొక్క హక్కు సంపాదించి పెట్టాలంటే గ్రామసీమలలో ఉన్న భూమిని సంస్కరించాలి. దానికి సంబంధించిన చట్టాలు చేయాలి. ఈ సందర్భంలో కేంద్రంలో ముఖ్యమంత్రుల మహాసభయొక్క నిర్ణయం ప్రకారం ఉపసంఘాన్ని వేశారు. ఆ ఉపసంఘంవారు భూసంస్కరణలను గురించి గైడ్‌లైన్స్ ఇచ్చారు. ఆ గైడులైన్స్‌లో గ్యారంటీడ్ఇరిగేషను సోర్సెస్ఉన్నటువంటి ఫస్టుక్లాసు భూమి అయినట్లయితే 10 ఎకరాలనుంచి18 ఎకరాల వరకు మాగాణీ దానికి ఈక్వివలెంటుగా 52 ఎకరాలమెట్ట భూమి అనిచెప్పి బ్రాడ్ గైడ్‌లైన్స్ఏవైతే యిచ్చారో ఆగైడులైన్సు మన ఆంధ్రదేశానికి కూడా వర్తించడానికి అనుగుణ్యంగా ఉన్నాయని, సక్రమంగాఉన్నాయనీ, సవ్యంగా ఉన్నాయని దాన్నిబాగాఅర్థంచేసుకొని మనంకూడా నిర్దిష్టంగా భూసంస్కరణలు రూపొందించి ఈసంస్కరణలన్నీ తేవాలనిచెప్పి మనవిచేస్తున్నాను. ఈనాడుసీలింగుచట్టాన్ని తీసుకొనిరాకపోయినట్లయితే మనం న్యాయం చేయలేము. కేవలం ఎగ్జంప్షన్సు తొలగించిసంస్కరణ చేశామనిచెప్పి తృప్తిపడితే ఇది తెలియని వాళ్ళకు ఏమో అర్థం కావచ్చుకాని ఈసమస్యలన్నీ తెలిసి, అనుభవంలో చూసినవాళ్ళకు అర్థంకాదు. వేల, లక్షలమంది రైతాంగం బాధపడుతున్న సమస్యను పరిష్కరించాలి కాబట్టి ఈ ముఖ్యమంత్రుల సలహా సంఘం యొక్క ఉపసంఘం వారిచ్చిన గైడ్ లైన్సు మేరకయినా మనం సిన్సియర్‌గా అమలు పరచి కుటుంబానికి 5 మంది సభ్యులుగా పరిగణించినట్లయితే తప్పనిసరిగా మన రాష్ట్రంలో 20 లక్షల ఎకరాల భూమి పట్టాదారులనుంచి సంపాదించడానికి సులభంగా అవకాశం వుంది. ఈ 20, 25 లక్షల ఎకరాల భూమిని సంపాదించాలి. పేద ప్రజలకు పంచి పెట్టాలి. భూములు లేనివారికి ప్రధానంగా యివ్వాలి. ఎకరము, అర ఎకరము వున్నవాళ్ళకు రెండు, రెండున్నర ఎకరాలు చేయాలి. పూర్తిగా తక్కువభూమి వున్నవారికి యింకా కొంచెం ఎక్కువ కలపాలి. అప్పుడే ఈ దేశంలో సాంఘిక న్యాయం జరుగుతుంది. సోషల్ జస్టిస్ జరుగుతుంది. భూసంస్కరణలు వచ్చి వాళ్ళ

కొనుగోలుశక్తి పెరుగుతుంది. పరిశ్రమలు అభివృద్ధి అవుతాయి. పరిశ్రమలో తయారైన వస్తువులు కొనుక్కోడానికి రైతాంగం ముందుకు వస్తారు. రైతాంగం ముందుకు వచ్చిన తరువాత వస్తువుల కొనుగోలుశక్తి పెరిగిన తరువాత పరిశ్రమలు బాగా పని చేస్తాయి. ఆ విధంగా పారిశ్రామికీకరణ దేశంలో సాగుతుంది. వ్యవసాయం, పరిశ్రమ రెండింటికి ఒకదానికి ఒకటి అనుబంధంగా వుండి దేశంయొక్క అభివృద్ధికొరకు దోహదకారిగా వుంటాయితప్ప మనం భూసంస్కరణలు చేయనిది ఈ దేశాన్ని ముందుకు తీసుకొని పోలేము. ప్రభుత్వం ఆ విషయంపైన తక్షణమైన చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. ఆ తరువాత పట్టాదారుల పాస్ బుక్, క్రెడిట్ పాస్ బుక్ సమస్యలు కూడా మంత్రిగారి ఉపన్యాసంలో చెప్పారు. నేనుమళ్ళీ వారికి కొత్తగా చెప్పనక్కరలేదు. పట్టేదారునికితనకు భూమి ఎక్కడ వుంది, ఏవిధంగా వుంది, ఏపద్ధతిలో వుంది. ఎంత శిస్తు, తనయొక్క యాజమాన్యపుయొక్క హక్కుయొక్క లక్షణం ఏమిటి, ఉన్నఅధికారం ఏమిటి, దానివల్ల కోపరేటివ్ సొసైటీల ద్వారాగాని జాతీయ బ్యాంకుల ద్వారాగాని వచ్చే ప్రయోజనం ఏమిటి యివన్నీ వివరాలు తాను స్వయంగా చదివించుకొనే పరిస్థితులలో లేడు, అర్థంచేసుకొనే పరిస్థితులలో లేడు, అనుభవం సంపాదించుకొనే పరిస్థితులలో లేడు. కాబట్టి తప్పనిసరిగా ఈ పాస్ బుక్‌లు యివ్వడమే కాకుండా ఈ క్రెడిట్ విషయంలో ఈ రెండింటిని జతపరచి రెండూకూడా ఒకే బుక్ ద్వారా సాధ్యమయ్యే పద్ధతిలో చేయాలని నేను ప్రత్యేకించి మనవి చేస్తున్నాను. భూమి లాండు ఎసైన్‌మెంటు సమస్య వచ్చినప్పుడు క్రాష్ ప్రోగ్రామువల్ల కొంత పని జరిగింది. క్రాష్ ప్రోగ్రామ్‌వల్ల పని తప్పనిసరిగా గణనీయమైన సంఖ్యలో మనం భూములు సంపాదించి ప్రభుత్వం భూములు, బంజరు భూములు నిరుపేదలకు యివ్వకలిగినాము. తప్పనిసరిగా ఈ క్రాష్ ప్రోగ్రామ్ వలన రైతాంగం ముఖ్యంగా వ్యవసాయకూలీలు, పేద రైతులు కొంత భూమి సంపాదించుకో కలిగారు. కాని యింకా అనేక లక్షల ఎకరాలు వున్నాయి. వీటిని ఇప్పటికయినా పంపకం చేయాలి. ప్రభుత్వం క్రాష్ ప్రోగ్రామ్ అని చెబుతుంది గాని, కమిటీలు పెట్టారు గాని దానికి సంబంధించిన స్టాఫును యివ్వడంలేదు. స్టాఫు యివ్వమంటే పైనాన్సువారు డబ్బులేదని ఆటంకాలు పెట్టినట్లు తెలుస్తున్నది. కాబట్టి ఎంతవరకయితే మీరు స్టాఫ్ ఇచ్చి ఈ భూములు పంపకం చేయించారో అంతవరకు ప్రయోజనం ఉంది కాబట్టి 1972 మార్చి వరకుకూడా స్టాఫ్‌ను సంపాదించి ప్రభుత్వం వెంటనే చేయాలని మనవి చేస్తున్నాను. తరువాత రెవిన్యూ వ్యవహారాలలో ఎసైన్‌మెంటు జి. ఓలే గానీ లేక రైతులకు ఋణాలిచ్చే జి. ఓలే కాని లేక ఈ కరువు వచ్చినప్పుడు రైతులకు ఇవ్వవలసిన మాఫీలు ఇలాంటివి సంబంధించిన రూల్సుకాని అనేక వ్యవసాయదారునికి, రైతుకి సంబంధించిన అనేకరూల్సు, జీ. ఓ లు ఉన్నాయి. వాటిని ఉపయోగించుకొని రైతు తనయొక్క ప్రయోజనాన్ని సాధించుకోవాలి. ఏ సమస్యను ఎలా పరిష్కారం చేసుకోవాలి, ఎవరి సహాయంతో పరిష్కరించుకోవాలి. ఎక్కడ పిటిషన్ పెట్టుకోవాలి. అనే వివరాలు తెలియడంలేదు. ఈ బోర్డు స్టాండింగు ఆర్డర్సు అనేవి తెలంగాణా

ప్రాంతంలో ఉన్నటువంటి రెవెన్యూ ఆఫీసులు మహా గందరగోళంగా ఉన్నాయి. కాబట్టి ప్రభుత్వం ఒక హ్యాండు బుక్ తయారుచేసి తెలుగులో స్పష్టంగా రైతాంగానికి అవసరమైన జి. ఓ లన్నీ కూడా వాటియొక్క పరిష్కార మార్గాలు వారుఎక్కడకుపోయి ఏవిధంగా హక్కుసాధించుకోవాలి స్పష్టంగా తెలుపుతూ ఒక హ్యాండు బుక్ఫర్ అగ్రికల్చరిస్టు. ఒకరైతుకు అవసరమైన జి. ఓ. లన్నీ తర్జుమా చేయించి. సులభంగా రైతాంగానికి పంపకం చేసి తక్కువ ధరలో రైతాంగానికి అందుబాటు చేయాలని మనవి చేస్తున్నాను. ఎక్సైజుపైన ఒకమాటచెబుతాను. ఈనాడు 35 కోట్ల రూపాయలు దానిమీద ఆదాయం వస్తుంది. ఎక్సైజు గురించి అనేక లోటుపాటులున్నాయి. దీనికి సంబంధించిన అడల్ట్రేషనే కాని దీనిలో సాగుతున్న లంచగొండితనమే గాని ప్రతి సంవత్సరం పెరుగుతోంది గాని తగ్గించడానికి ఏమి ప్రయత్నం జరగడంలేదు. తగ్గించే సాధనములేదు. ఎన్నడు పరిష్కారం అవుతుందో చెప్పలేము కాని ఒక్కవిషయం మనవి చేస్తాను. ఈ కో ఆపరేటివ్ సొసైటీసుకు మీరు ఇస్తున్నారుకదా వాటికి ఇచ్చినందువల్ల లాభంలేదు. ఈనాడు నాకు అనుభవంవుంది. నేను స్వయంగా ప్రయత్నం చేసినాను. కో ఆపరేటివ్ సొసైటీలలో కూడా సర్వాధికారాలు అధ్యక్ష, కార్యదర్శులకు రావడంవల్ల వాళ్ళు, కాంట్రాక్టర్సు చేసే అన్యాయాలకన్నా అపరిమితమైనవిగాచేసి గీత కార్మికుల పొట్టకొట్టి వేల రూపాయలు, లక్షల రూపాయలు సంపాదించుకొని కో ఆపరేటివ్ సొసైటీలపేరిట కొంతమంది వ్యక్తులు బ్రతుకుతున్నారు. కాబట్టి నేను కోరేది ఎక్కడెక్కడ కో ఆపరేటివ్ సొసైటీలు ఉన్నాయో అక్కడ మీరు పెద్దసొసైటీ అయితే ఒక ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, లేకపోతే రెండు, మూడు సొసైటీలు దగ్గరగా ఉంటే ఒక ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకు ఇస్తే బాగుంటుంది. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరే డబ్బుచలామణి నడిపించాలి. అతని చేతికే డబ్బురావాలి. బ్యాంకులో జమ కట్టించాలి. నిర్ణయాలు తాను చేయాలి, ఈ కార్మికులకు తాను డబ్బు పంపకం చేయాలి అనే పద్ధతిలో ఉంచేతప్ప ఈ అధ్యక్షులకు, కార్యదర్శులకు సహకార సంఘాలయొక్క డబ్బును నడిపించే అధికారం ఇచ్చినట్లయితే సంపూర్ణంగా సంఘాలు నాశనమవుతాయి. కో ఆపరేటివ్ సొసైటీలకు ఇంకా అధికారాలు పెంచవలసిందే కాని ఎగ్జిక్యూటివ్ ఆఫీసరునుపెట్టి వానికే అధికారంఇచ్చి వాళ్ళ ద్వారానే కార్మికులకు డబ్బుచెల్లించేఏర్పాటు చేయాలితప్ప ఇంకోవిధంగా చేయకూడదు. కో ఆపరేషన్కు యివ్వవలసినదే. దానికి యింకా పెంచవలసినదే. కాని ఎగ్జిక్యూటివ్ ఆఫీసరునుపెట్టి వారికి అధికారాలు ఇచ్చేట్లు చెయ్యాలితప్ప అక్కడ ఎవరిద్వారానో కార్మికులడబ్బు యిచ్చేట్లు చూడకూడదు. ఇక సేల్సుటాక్సు 51 కోట్లు వస్తున్నవి. ఇంకో 51 కోట్లు సేల్స్టాక్సు ఆఫీసర్లు తింటున్నారు. మరొక 51 కోట్లు అండర్ వాల్యుయేషన్ జరుగుతోంది. ఈ మూడు 51 కోట్లలో విజయభాస్కరరెడ్డిగారికి ఒక 51 కోట్లుమాత్రమే వస్తున్నది. మిగతారెండు 51 కోట్లు ఏవిధంగా పోతున్నాయి. అంతా దుర్మార్గం సాగిపోతున్నది. అంతానష్టం సాగిపోతున్నది. ప్రభుత్వం ఆలోచించి యిది సర్దుబాటు చేయడానికి ప్రయత్నం చేయకపోతేఆదాయంరాదు. ఫస్టుక్లాసు లంచగొండితనం సేల్స్టాక్స్లోనూ, ఎక్సయిజులోనూ సాగిపోతున్నది. అన్నిటికంటె అగ్రతాంబూలం.

అగ్రస్థానం ఎక్సయిజువారికే దక్కుతుంది. అన్నిరంగాలలో ఉండే లంచగొండి విధానాన్ని అరికట్టడానికి అడ్మినిస్ట్రేషన్‌ను పటిష్టం చేయడము, డెమాక్రెటిక్ అఫరేటస్ పెట్టడమేకాదు, నాన్ అఫిషియల్స్ సహాకారం తీసుకోవడమే కాదు. మనఅందరిముందు ఉన్నసమస్య ప్రభుత్వ బొక్కసానికి రావలసిన అనేకకోట్లు యిలాఅన్నిరంగాలలో దాదాపు 100 కోట్ల రూపాయిలు దుర్మార్గులయిన, స్వార్థపరులైన, జ్ఞానంలేని ప్రభుత్వోద్యోగులు తింటున్నారు. సక్రమమైన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం ఒక హై పవర్ కమిషను వేసి, ఎన్నో పడపోతలుపెట్టి, ఎన్నో ప్రతిబంధకాలుపెట్టి లంచగొండితనాన్ని అరికట్టడానికి ఒక బాధ్యతాయుత ఆలోచన చేయాలి. ప్రభుత్వానికి సలహానివ్వడానికి ఒక హై పవర్ కమిషన్‌ను వేసి రిపోర్టుపొంది పరిశీలన చేయించి ప్రజా వ్యతిరేకులుగా ఉండే లంచగొండి అధికారులపైన కఠినమైన చర్యలు తీసుకుంటేతప్ప ఎన్ని తీర్మానాలు చేసినా ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా అది నడవలేదు. నడపడానికి సాధ్యంకాదు. అన్ని రంగాలలో ప్రధానమైనటువంటి లంచగొండితనం ప్రభుత్వానికి అపఖ్యాతిగా, నష్టదాయకంగా ఉంది. అందువల్ల ఒక హై పవర్ కమిషను వేసి నిర్ణయాలను మన ముందు ఉంచి వాటిని అమలు జరపాలని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ జి. వెంకటరెడ్డి :- అధ్యక్షా, మన రాష్ట్రంయొక్క రెవిన్యూ, విజయభాస్కరరెడ్డిగారు ప్రవేశపెట్టిన సేల్సుటాక్సు దాదాపు 50 కోట్లు, 35 కోట్లు ఎక్సయిజు, 10 కోట్లు ల్యాండ్ రెవిన్యూ ఇదంతా కలుపుకొని దాదాపు 107, 108 కోట్లు రాష్ట్రం యొక్క ముఖ్యమైన ఆదాయం అవుతుంది అనుకుంటున్నామో అన్ని డిమాండులు కలిపి ప్రవేశ పెట్టారు. దానిని నేను బలపరుస్తున్నాను. దేశంలో నాకు 1968 జ్ఞాపకం వస్తోంది. 1968 లో యీ విధంగానే వర్షాలులేక ఇబ్బందులకు గురిఅయినాము. పశువులకు మేతలేక, కనీసము బియ్యం మార్కెట్లలో దొరకక, ప్రజానీకం మంచినీటి సౌకర్యం నోచుకోని పరిస్థితులు ఉన్నాయి. 10, 15 రోజులనుంచి వర్షాలులేవు. చౌక డిపోలు తెరవవలసిన అవసరంవుంది. సన్నకారుయిచ్చి మెట్టప్రాంతాలవారికి సహాయం చేయవలసిన అవసరం వుంది. ఏదైనా 10, 15 కోట్ల రూపాయలు కార్యక్రమాలు చేపట్టకపోతే ప్రజానీకం అవసరాలు తీర్చలేమనే అభిప్రాయం కలుగుతోంది. రెవిన్యూ మంత్రిగారు సెంట్రల్ టీమ్ వస్తోందని చెప్పారు. చాలాసంతోషం. ఇక్కడ ఒక్క విషయం దృష్టిలో పెట్టుకోవాలి. సెంట్రల్ టీమ్ వచ్చి వారి రిపోర్టు తయారు చేసేసరికి వర్షాలుపడితే యిక ఏమీలేదు. సెంట్రల్ కమిటీ ఆలోచన వేరుగా వుంటుంది. ముఖ్య మంత్రిగారు ఢిల్లీకి వెడుతున్నారు. చాలా సంతోషం. ఈ విషయంలో సహాయం చేయడానికి ప్రధాన మంత్రిగారు ఆలోచనచేసి యీ విషయంలో శ్రద్ధ వహించుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :- ముఖ్య మంత్రిగారు దేనిగురించి ఢిల్లీ వెడుతున్నారు? ఆయన వెళ్ళేది ఒకందుకు అయితే మీరు చెప్పేది దేనిగురించి ?

శ్రీ జి. వెంకటరెడ్డి :- మీ దృష్టిలో ఒకటి ఉంది. మా దృష్టిలో ఒకటిఉంది

రాష్ట్రం సక్రమమైన పద్ధతిలో ఉందని మా ఉద్దేశం. దానిమీద కామెంట్ చేయవలసిన అవసరంలేదు. ఐ డోంట్ వాంట్ టు కామెంట్ ఆన్ దట్. ఈనాడు బంగ్లాదేశ్ ఎలా క్లిష్ట పరిస్థితులలో ఉందని అనుకుంటున్నారో ఆంధ్రదేశంకూడా యీ కరువు పనులకు ఆ విధంగానే కొన్ని రిసోర్సెస్ 10 కోట్లో - 15 కోట్లో పెంచవలసిన అవసరం ఉంది. సెంట్రల్ గవర్నమెంట్ యైడ్ యివ్వవలసిన అవసరం ఉంది. రెవిన్యూ పరిపాలన విషయంలో ఆలోచించినట్లయితే ఒక ప్రత్యేక పరిస్థితిలో ఉంది. గ్రామ కరణాలు, రెవిన్యూ ఇనస్పెక్టర్, డిప్యూటీ తహశీల్‌దారు. తహశీల్‌దారు. సబ్‌కలెక్టరు. రెవిన్యూబోర్డు గవర్నమెంటుకు వచ్చేసరికి 8 స్టేజీలు అయినాయి. మనం గవర్నమెంటు నడిచేది ఎట్లా 3 టైర్ సిస్టమ్ అనుకుంటున్నామో అట్లాగే యీ రెవిన్యూ డిపార్టుమెంటు 8 టైర్ల సిస్టమ్ మీద నడుస్తోంది. ఈ 8 టైర్స్ సిస్టమ్‌లో ఒక అప్లికేషను ముఖ్యమంత్రి గారికి మనవిచేసుకుంటే అది రెవెన్యూ ఇనిస్పెక్టరు దగ్గరకు చేరేసరికి 8 మాసాలు సమయం పడుతుంది. మరల అవి పైకివచ్చే సరికి ఒక సంవత్సరం పడుతుంది. యీ మధ్యలో ఎవరూ మంచిచేసి అపుకోకపోతే. ఒకరికి 2. 3 సంవత్సరాలు పట్టి నట్లుంటే యిక ప్రభుత్వం ఎట్లాగ నడుస్తుంది. బ్రహ్మాండమైన రాజ్యాంగ సవరణ రావాలి. అని చెప్పినపుడు, చైతన్యం కలగాలి అని చెప్పినప్పుడు. బ్రిటీష్‌వారి లెగసీలో విప్లవం రావాలి. ఈ సమాజాన్ని ఫెడరల్ డెమొక్రటిక్ సిస్టమ్‌లో నియమించాలి అను కున్నప్పుడు ఆ ఔట్ లుక్‌తో ప్రయత్నం చేయాలి, 20 సంవత్సరాల స్వాతంత్రం తరువాత కూడా మన యీ ప్రయత్నం సాగించగలమా అనే అనుమానం వస్తోంది. The procedure being dimplemented is to be comp'etedly Changed. Administrarative Refroms Committee వేసాము, ఏదో చేసాముఅనేది కాకుండా ప్రొసిజర్ కంప్లీట్‌గా ఛేంయిక్ కావాలి, విలేజి కరణం నుంచి సెక్రటేరియట్ ప్రొసిజర్ వరకు యీ పెరూజల్, కాల్ ఫర్ దిస్ కంప్లీట్ ప్రొసిజర్ దిస్ హాస్ టు బి ఛేయింక్‌డు. ఇది ఛేయింజ్ కానంతకాలం యిట్లాగే ఉంటుంది. ఈ లాండు ఆసైన్ మెంటు యివ్వాలన్నది ఆర్డర్స్ ఉన్నాయి. గవర్నమెంటు చాల సీరియస్‌గా యిది చూస్తున్నది. క్రాష్ ప్రోగ్రామ్ వచ్చింది కాని ఎంతమందికి పట్టాలు యిచ్చారు. ఎన్ని వేల పట్టాలు యిచ్చాము. ఏక్-సాల్ పట్టాలు యిచ్చాము అంటారు. ప్రతి సంవత్సరం రైతు తహశీల్‌దారు ఆపీసుకుపోయి యీ పట్టాలను రెన్యూ చేయించుకోవాలి. ముడుపు చెల్లించుకోవాలి. ఈ అసైన్‌మెంట్ చేస్తున్నామని చెప్పుకొనడం వారి ప్రాణం తీయ డం మాత్రమే. ఈ విషయం తిమ్మారెడ్డిగారు కూడా ఒప్పుకున్నారు, అందువల్ల వచ్చిన యీ పరిస్థితి గురించి ఒక ఎమ్. ఎల్. ఏ. గా చెప్పినమాట ప్రభుత్వం నమ్మరు. కలెక్టరుగారు చెప్పినమాట బ్రహ్మాండంగా వింటారు. ఎందుకు యిట్లా జరుగుతోంది. వారు చెప్పినమాట వినవలసినదే. వినవద్దని నేను అనను. ఎందుకు కలెక్టర్లు యీ విధంగా చేస్తున్నారు. గవర్నమెంటు ఒక అర్డరువేసి ఉంటే సంవత్సరం అయినా విషయం ఏమిటి అనేది పరిశీలించారా. ఈ ఎలిమనేషన్ ప్రొపోజల్ రెవిన్యూబోర్డు దగ్గరకు వచ్చి రెండు సంవత్సరాలు అయింది. ముఖ్యమంత్రిగారు ఒక ఆర్డరు వేసినారు. దాని మీద ఒక క్వశ్చన్ వేసి కలెక్టరుకు తిరిగి పంపిస్తే యీ రెవిన్యూ డిపార్టుమెంటుతో

మనం యీ అడ్మినిస్ట్రేషను ఎలా నడపగలము. ఈ అర్డరు వేసినది ముఖ్యమంత్రిగారు. వెనుకకు పంపించారు. ఓల్డ్ స్టాండింగ్‌తో చేస్తున్న వ్యవహారంలో యీ ప్రభుత్వ ప్రొసిజర్స్‌ను మార్చకపోతే, ఈ కలెక్టరు పవరును డిగ్రేడ్ చేయకపోతే చాలాకష్టం. ఇప్పుడు ఉన్న కలెక్టరు బ్రిటీష్ కలెక్టరు కాదు. హి ఈజ్ ఓమ్ అపాయింటెడ్ కలెక్టరు: మన పవర్సు కలెక్టరు చేతులలో పెడుతున్నాము. ఈ పవర్సు అన్నీక్వాసీ-జుడీషియల్. ఈనాడు యీ పరిస్థితి భారతదేశంలో ఉంది, ఎందుకు యీ ప్రజా ప్రతినిధులము? ప్రజా సమస్యలు తీసుకు వెళ్ళిక లెక్టర్లను చూస్తూ ఉంటే, క్వాసి-జుడిషియల్ మాటర్సు అనిచెప్పే స్థితి ఈనాడు అంధ్రదేశములో ప్రభుత్వములో ఉన్నదంటే, దీని విషయము తీవ్రంగా అలోచించకపోతే ఈ ప్రతినిధులకు విలువలేదని మనవిచేస్తున్నాను. 31-7-71న రివిన్యూ బోర్డు ఇచ్చిన ఆర్డర్సు ఉన్నాయి. ప్రభుత్వము పాసుచేసిన ఆర్డర్సుకు ఏదో క్వైరీవేసి అవి ఇంప్లిమెంట్ కావడంలేను. రూల్సు ఇంటర్‌ప్రిట్ చేసే విషయములో క్వైరీ వేశారు. ఇంగ్లీషు భాష కాదండి, ఎట్లయినా ఇంటర్‌ప్రింట్ చేయవచ్చు. క్రింది లెవల్‌లో కలెక్టరుగాని, డిప్యూటీ కలెక్టరుగాని, తాసిల్దారుగాని ఈ గవర్నమెంటు ఆర్డర్సును ఖాతరు చేయటంలేదు. ఆ విధంగా ఖాతరు చేయకుండా కోహేస్ చేస్తున్నవారి మీద యాక్షన్ తీసుకొని ఏక్స్‌ప్లనేషన్ కాల్‌ఫార్ చేసే, ఈ విషయంలో తాశిల్దారుకు వ్రాసిన దానిమీద ఇదుకాదు అనే పద్ధతిలో మనము గనుక అలోచించే విధానాలు మన స్టేటులో ఉంటే ఇంక మనం చెప్పుకోవలసిన అవసరంలేదు. ఇది కూలంకషంగా చర్చించి సక్రమమైనటువంటి పద్ధతిలో చేయాలి. పైనల్ అథారిటీ గవర్నమెంటుకు ఉండాలి. తిమ్మారెడ్డిగారు రెవిన్యూ మినిష్టరు అయిన తరువాత కనీసం వారికి చెప్పితే, వారు పైల్‌కాల్ ఫర్‌చేసి. అది లాండ్ అసైన్మెంటు కానివ్వండి, ఇంకొకటి కానివ్వండి, ప్రభుత్వ రికార్డ్సు కాల్‌ఫార్‌చేసి ఆయన వ్యవహారము చేస్తున్నారు. ఇక మా మనవి వినేవాళ్ళు ఉండరు కలెక్టరు రెపల్‌లో పెడితే. వారు సంతకము పెడతారు. ఇంకేమి వ్రాయడంలేదు దానిమీద. ఎం. ఎల్. ఏ. పోయి రెప్రజెంట్ చేస్తే దానిమీద సంతకము చేసి క్రిందికి పంపిస్తే ఎవరు ఖాతరు చేస్తారు ? ఎం. ఎల్. ఏ. లెటరువ్రాస్తే. దానికి రిప్లయి ఇవ్వవలసిన బాధ్యత ఉన్నదని గవర్నమెంటు ఇన్‌స్ట్రక్షన్సు ఉన్నాయి. దానిమీద ఈనాటికి ఎన్‌క్వయిరీ జరుగుతున్నది. ఇది మేము చేయబోతాము అని చెప్పేటటువంటి పరిస్థితి లేకపోతే. ఎందుకు ఈ గవర్నమెంటు ఉండాలి ? ఈ విషయా లన్నీ రెవిన్యూ మినిష్టరు దృష్టికి తీసుకొనివస్తున్నాను. దీనిలో వెనుకాడితే లాభములేదు. మరి ముఖ్యమంత్రిగారు కలెక్టర్సుకు పవర్సు ఇవ్వాలనే పద్ధతిలో కాకుండా you must take a firm stand to solve these issues-not only the land assignment problem but other revenue problems also. బర్నింగు ఇష్యూష్ చెప్పు తున్నాను. ఏదైనా రెవిన్యూ ఆఫీసుకు వెళ్ళితే ఏదో ముడుపు చెల్లించుకోనిదే కాగితము కదలదు. అందుకోసమే ప్రజలు అనుకొంటున్నారు. బాబూ వీళ్ళందరికి దండాలు పెట్టేది ఎందుకు. గుమాస్తానుంచి పైలు వస్తుంది. ఆ గుమాస్తాను మంచిచేసుకొంటే సరి పోతుంది, 15 రోజులు హైదరాబాదులో ఉండేబదులు, 40, 50 రూపాయలు గుమాస్తా

జేబులో వేస్తే, 350 రూపాయలు ఖర్చు మిగిలిపోతుంది అని అనుకొంటున్నారు. ఇది రెవిన్యూ పరిపాలన. దీనిని సక్రమమైన పద్ధతిలో చేయాలని కోరుతున్నాను. May I request the whole Ministry to think very seriously about this problem and solve the revenue problems which are more important? రెవిన్యూ డిపార్టుమెంటుకు సంబంధము లేనివాళ్ళు ఎవరూలేరు. అందువల్ల ఈ ప్రాబ్లమ్ సాల్వ్ చేయకుండా దేశములో అన్నీ చెప్పుతూ ఉంటే ప్రయోజనము లేదు. చీరాల తాలూకాలో 7 రోజులలో 500 600 మందికి మందికి ఏక్‌సాల్ పట్టాలు ఇచ్చారు. అది మార్చి, ఏప్రిల్‌లో ఇచ్చారు. మళ్ళీ జూన్‌కు వచ్చేటప్పటికి, రిన్యూయల్ చేయించు కోవాలంటే అప్పుడు 50 రూపాయలు ఇచ్చుకోనిదే పని జరగదు. మళ్ళీ తాసిల్దారుకు 40, 50 రూపాయలు ఇస్తేగాని, ఏక్‌సాల్ పట్టారాదు. అసలు ఎక్‌సాల్ పట్టా అంటే ఏమిటో అర్థం కావడంలేదు. రెవిన్యూ బోర్డును నేను అడిగినాను. ఏకసాల్ పట్టా అంటే ఏమిటి, ఎందుకు ఇస్తున్నారు, ఎందుకు యాక్షన్ తీసుకోలేదు, కలెక్టరు ఏమి చేస్తున్నారు అని. ఈ విషయం మనము సీరియస్‌గా ఆలోచించకపోతే చాలా దుర్మార్గాలు నడుస్తాయి. ఒకటికాదు, చాలా ఫైల్సు ఉన్నాయి పెండింగులో. రెవిన్యూ సెక్రటరీకూడ ఇక్కడ కూర్చున్నారు, I represented about five or six files which are pending for the last several years in the Revenue Department. Though the Government passed orders, the lower categories people are not implementing. I shall show one such case. కారంచేడు పొలిటికల్ సఫరర్స్ విషయం ఉన్నది, regarding trouble between Harijans and political sufferers. ఇవన్నీ సక్రమంగా జరగకపోతే సక్రమమైన పద్ధతిలో ఆలోచించకపోతే ప్రయోజనంలేదు. తరువాత అసైన్‌మెంటు కమిటీలో కూడా చెప్పారు మొన్న. కలెక్టర్లు రిపోర్టు పంపించారు. ఎక్కడ అసైన్‌మెంటు కమిటీలు జరుగుతున్నాయి? మొన్న రివిన్యూ కన్సల్టేటివ్ కమిటీలోకూడ మేము క్లియర్‌గా మెన్షన్ చేశాము, ఏదైనా డిస్‌ప్యూట్ వస్తే ఆ లోకల్‌గా ఉన్నటువంటి సమితి ప్రసిడెంటుకు, ఎం. ఎల్. ఏకు నోటీసు ఇచ్చిన తరువాత అక్కడ సక్రమంగా స్పాట్‌లో డిసైడ్ చేయాలి. I am asking directly the Government, is there any single case in the State today where a single dispute has been solved on the spot in the presenee of M.L A. or Samithi presedent, I am put ing a staight question to thise who have passed the orders. The order was communicated on 8th November, 1970 and so for no Collector or Tahsildar or R. D. O. has taken care to see proper action has been taken. మిల్క్ స్కీమ్సు ఉన్నాయి. వీటికి సంబంధించినంతవరకు మన ప్రభుత్వమును అభినందించవలసిన అవసరం ఉన్నది. కాని ఈ విస్తృతమైన గుంటూరు, కృష్ణా, వెస్ట్ గోదావరి జిల్లాలలోనే గాక రాష్ట్రముయొక్క అవసరాలను దృష్టిలో పెట్టుకొని, ఇప్పుడు రాయలసీమలో తెలంగాణాలో కూడ పెట్టినారు, సంతోషము. కాని కోఆపరేటివ్ సొసైటీలు ఎక్కడైతే మిల్క్ ఎక్కువ ప్రొడ్యూస్ చేయడానికి అవకాశము ఉంటుందో అక్కడ

ఈ సొసైటీలు ఎక్కువగా తీసుకొని అగ్రెస్సైజ్ చేయాలని అగ్రికల్చరల్ మినిస్టరుగారికి మనవి చేస్తున్నాను. తరువాత ఈ సేల్సుటాక్సు అనేది it is a burning problem, not only here but throughout the country. ఏమిటంటే ఈ అరియర్స్ ఆఫ్ టాక్సేషన్‌కు ఎవరు కారకులు అనేవి ఇందాకా చక్కగా చెప్పారు. మనము ఉద్యోగులకు జీతాలు పెంచాలని అంటున్నాము. ఒక ప్రక్కనేమో మన ఆదాయము పెరగాలని కోరుకుంటున్నాము. కాని ఈ అరియర్సును కలెక్ట్ చేయడంలో ఏమీ జరగడంలేదు. ఇవి ఎందుకు కలెక్ట్ చేయడంలేదని నేను అడుగుతున్నాను. దీనిమీద స్ట్రింజెన్సీ ఆఫ్ లాస్, స్ట్రిక్ట్ యాక్షన్ తీసుకొని సేల్సుటాక్సు వసూలు చేయకపోతే, ఈ టార్గెట్ వసూలు చేయకపోతే ఆ సేల్సుటాక్సు ఆఫీసర్లను వారిని పనిష్ చేయాలి అనేటటు వంటివి లేకపోతే, మనము ఈ పన్నులు వసూలు చేయలేము, వసూలు చెయకపోతే గవర్నమెంటు నడవదు, అభివృద్ధి కార్యక్రమములు జరగవు. అందువల్ల ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని ముఖ్యంగా వీటిని సక్రమముగా వసూలువేసే మార్గము చూడాలి. అసలు ఈ నాలుగు చాలా ముఖ్యమైన డిమాండ్లు. ఈ ముఖ్యమైన నాలుగు డిమాండ్లను కలిపి ఒక అయిదు నిముషాలలో మాట్లాడండి అంటే ఏమి ప్రయోజనము ? ఈ నాలుగు డిమాండ్లు వేరువేరుగా ఉండాలి. ఇది కన్సిడర్ చేయాలని మనవిచేస్తూ, ఈ అవకాశము ఇచ్చినందుకు తమకు నా అభివందనములు తెలుపుకొంటూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ డి. వెంకటేశం, (ధర్మవరం) :- అధ్యక్షా. రెవిన్యూ పద్దుక్రింద 2 కోట్ల 43 లక్షల 53 వేల రూ. లు ఇవ్వబడింది. ఇది చాలాతక్కువ మొత్తం. రెవిన్యూ కలెక్షన్ పద్దుక్రింద జిల్లా అడ్మినిస్ట్రేషనుక్రింద కొంత మొత్తం కేటాయించబడింది. ఇది తక్కువగా చూపబడింది. రాయలసీమలో వర్షంచాలాతక్కువగా ఉంది. అనంతపురం జిల్లాలో ఉత్తరతాలూకాలు, దక్షిణ తాలూకాలు ధర్మవరం, పెనుగొండ, హిందూపురం. తాలూకాలలో ఒక అంగుళం వర్షంకూడ పడలేదు. అక్కడ పశువులకుకూడ గ్రాసము లేని పరిస్థితి ఉంది. మెట్ట పైరులు వేయలేదు. అక్కడెక్కడ వేసినచోట్ల ఎండిపోయిన పరిస్థితి ఉంది. కేటాయించబడిన 2 కోట్ల రూ. లు రెవిన్యూబోర్డునుంచి కలెక్టర్స్‌కు ఇచ్చినట్లు తెలుస్తున్నది. కలెక్టర్స్ బ్లాక్ వైజు డిస్ట్రిబ్యూషన్ చేస్తున్నారు. అది సరైన పద్ధతి కాదు. కొన్నిపాకెట్స్‌లో కొంతబాగాఉండే పరిస్థితిఉంది. కొన్నిపాకెట్స్ చాలా క్షామపరిస్థితులకు గురైన పరిస్థితిలో ఉంటాయి. కలెక్టర్స్ ఆ పాకెట్స్ పరీక్షించి అదనంగా డబ్బు ఇవ్వవలసి వుంటుంది. ప్రభుత్వమువారు ఆ మాదిరిగా కలెక్టర్స్‌కు ఆదేశాలు పంపించాలని కోరుతున్నాను. ఈ 2 కోట్లు చాలాతక్కువ. రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొని ఎక్కువడబ్బు కేంద్ర ప్రభుత్వంనుంచి తీసుకువచ్చి యీ గడ్డుపరిస్థితినుంచి గట్టెక్కించేందుకు తోడ్పడాలని కోరుతున్నాను. రెవిన్యూ కలెక్షన్స్ కోయర్సివ్ స్టెప్స్ తీసుకోకుండా ఉండాలని మేముకలెక్టర్స్‌కు ఆదేశం పంపుతున్నామని చెప్పారు. ఇంకా ఆదేశం పంపుతున్నామనే అంటున్నారు. విలేజెస్‌లో కొామెర్సివ్ స్టెప్స్‌తో రెవిన్యూ కలెక్షన్స్ జరుపబడుతువున్నవి. త్వరలో తహశీల్‌దార్సుకు డైరెక్టుగా ప్రభుత్వంనుంచి ఆదేశం పంపాలని కోరుతున్నాను. 10 వేల టన్నుల తింటిగింజలు డిస్ట్రిబ్యూషన్ చేయబడును అని

ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఇంకాఅందుకు చర్యలుతీసుకోలేదు. తాలూకా హెడ్ క్వార్టర్స్ ఫిర్కా హెడ్ క్వార్టర్స్‌లోకూడా తిండిగింజలు సరఫరా చేయటానికి ప్రయత్నం చేయాలి. వారంరోజులలో తిండిగింజలు రాష్ట్రమంతటా పంచిపెట్టడానికి ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. పట్టాదార్లకు పాస్‌బుక్స్ ఇచ్చుటకు ప్రయత్నం చేయబడును అని రెండుసంవత్సరాలుగా చెప్పబడుచున్నది కాని ఇప్పటివరకు ఈ ప్రయత్నము రూపొందించబడలేదు. ప్రతి పట్టాదారుకు ఎంత ల్యాండ్ ఉన్నదో పాస్‌బుక్‌లో తెలుపబడును. అని చెప్పారు కాని ఎపుడు ఆ పాస్‌బుక్స్ డిస్ట్రిబ్యూట్ చేస్తారో, ఎవరు తయారు చేస్తారో, ఎన్ని రోజులలో ఇస్తారో ఇక్కడ చెప్పబడలేదు. అసైన్‌మెంట్ ఆఫ్ ల్యాండ్స్ విషయంలో యాక్చువల్‌గా తాను శివాయిజమాల్యాండ్స్ అక్రమించుకొని పది, పదిహేను సంవత్సరాలనుచి దానిపైన జీవిస్తూ ఉన్నవారిని తొలగించి వేరే క్రొత్తవారికి పట్టాఇచ్చే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అది కలణంపైన ఆధారపడిన విషయము. ఇది ప్రభుత్వానికి, మంత్రిగారికి చెప్పాము. తాలూకా అసైన్‌మెంట్ కమిటీలో ఏదోసర్వే నెంబర్లు చెబుతారు. ఎసైన్‌మెంట్ కమిటీ మెంబర్స్ సంతకాలు పెడతారు. ఇందులో జరుగుచున్న అవినీతి అక్రమాలు కమిటీవారికి తెలియకుండా ఉండేపరిస్థితులు ఉన్నవి. తహశీల్‌దారు, డిప్యూటీతహశీల్‌దార్ ప్రత్యక్షంగా వాటిని పరీక్షించి-వాటిని సక్రమంగా రెవిన్యూ ఇన్స్‌పెక్టర్. కరణంరికమెండ్ చేసినారా అనేవిషయం చూడవలసిందిగా వారికి స్ట్రిక్టు ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వాలని కోరుతున్నాను. డి రిజర్వేషన్ ఆఫ్ ఫారెస్ట్ ల్యాండ్-1 లక్ష 23 వేల 846 ఎకరాలు చేసి పట్టాలకు ఇవ్వడమైనదని చెప్పబడింది. అనంతపురంజిల్లాలో డి రిజర్వుడు ఫారెస్టు అన్నది లేకుండా ఉంది. కలెక్టర్, జిల్లా ఫారెస్టు ఆఫీసర్ ఒకచోట కూర్చొని ఇక్కడ తక్కువ ఫారెస్టు ఉన్నది, ఇక్కడ డి రిజర్వు చేయనక్కరలేదని వ్రాసినట్లు తెలియజేయుచున్నాను. కొన్నిగ్రామాలలో పేదప్రజలు దగ్గరగా ఉన్నచోలాలలో వ్యవసాయం చేసుకొంటూ జీవనం చేసుకొంటుంటే అంటువంటి భూమి డిఫారెస్టు చేయకుండా వారిని తొలగించటం విషాదకరమైన విషయము. ధర్మవరం తాలూకా గంగినేనిపల్లి గ్రామంలో పేదప్రజలు రిజర్వు ఫారెస్టులో వ్యవసాయం చేసుకొని జీవనం చేస్తున్నారు. అటువంటివారికి ఆ భూమి డిరిజర్వు చేయటానికి ప్రయత్నం చేయవలెను. సేల్స్‌టాక్స్ విషయంలో చాలా అవినీతి ఉంది. ఈ సేల్స్‌టాక్స్ డిపార్టుమెంటులో ప్రతివారు ప్రతి వర్తకుని దగ్గరనుంచి మామూళ్ళు పుచ్చుకొనే అచారంవుంది. ఎ. సి. టి. ఓ. లు దోవలలో కాచుకొని లారీలు పట్టుకొని డబ్బుతీసుకొని విడిచిపెట్టడం జరుగుతున్నది, దీనికి గాను సి. ఐ. డి. లనుపెట్టి వారిచేత తణిఖీచేయించి తగిన బందోబస్తుచేసి సేల్సుటాక్సు రాబడి అభివృద్ధి చేయటానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. అంజనరెడ్డి, (హిందూపూర్):- అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండ్సునుబలపరుస్తున్నాను. రెవిన్యూ పద్దులకు సంబంధించి యీ సంవత్సరం తీసుకొన్నటువంటిచర్యలు - పాస్‌బుక్స్ ఇష్యూచేయడం, లాండ్. ఫారమ్స్ తీసుకురావటం, ఎబాలిషన్ ఆఫ్ ఇంటర్‌మీడియరీస్, బంజరుభూములు పంపకం చేయటం - ఇటువంటి చర్యలు తీసుకొన్నందుకు ప్రభుత్వాన్ని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. ప్రతి సంవత్స

రం రాష్ట్రంలో ఏదో ఒకమూల కరువుఅన్నది తరచుగా వస్తున్నది. ప్రత్యేకంగా రాయలసీమ ప్రాంతంలో అనంతపురం జిల్లాలో తరచు కరువు వస్తున్నది. ఈ కరువునివారణ కోసం ప్రతిసంవత్సరం ఆ విధంగా కోట్ల రూ. లు చెల్లించేదానికంటే శాశ్వత కరువు నివారణకోసం ఏదైనా చర్యలు తీసుకొనటానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. గంగాజలాలను దక్షిణాదికి కావేరికి తీసుకువచ్చే పథకం కేంద్రమంత్రి కె. ఎల్. రావు గారు తయారు చేస్తున్నారు. అందుకు వారిని అభినందిస్తున్నాను. ఆ పథకం వెంటనే అమలు జరిపించాలి. ఆ విధంగా గంగాజలాలను తరలిస్తే ఉత్తరాదిన వరదలవల్ల నష్టం రాకుండా చేయటానికి, దక్షిణాదిన రాయలసీమవంటి కరువుప్రాంతాలు సస్యశ్యామలం అయ్యేటట్లు చేయటానికి అవకాశం ఉంది. దానికి సత్వరమే చర్యలు తీసుకొనుటకు ప్రయత్నం చేయాలి. అనంతపురం జిల్లాలో వరుసగా నాలుగు సంవత్సరాలనుంచి కరువుకు గురైన ప్రాంతాలు ఉన్నవి. రెమిషన్స్ ఇచ్చిన గ్రామాలు ఉన్నవి. గ్రామాలలో కార్మికులకు పని చూపించాలనే దృష్టితో కరువుపనులు చేపట్టుటకు కొంత మొత్తం ఇవ్వటం జరిగింది. ఆ మొత్తం ఖర్చుపెట్టటంలో-కేంద్రప్రభుత్వంనుంచి బ్లాక్‌వైజు డిస్ట్రిబ్యూట్ చేయాలని ఆదేశం ఉన్నదని చెప్పి - ఉద్యోగస్తులు ఆ ఆదేశాన్ని గుడ్డిగా పాటించి అన్ని ప్రాంతాలలో - చిన్న తాలూకాలలో, పెద్ద తాలూకాలలో, బాగా పంట పండిన తాలూకాలలో, పంటపండని తాలూకాలలో. కెనాల్స్‌క్రింద క్రిందటి సంవత్సరం బాగా పండిన ప్రాంతాలలో - అన్నింటికి సమానంగా పంచుతున్నారు. 33 వేల రూపాయలు సమంగా పంచడం అంటే చాల విచిత్రంగా యున్నది. ఎక్కడైతే సివియరిటీ ఎక్కువగా యున్నదో, ఎక్కడైతే వెనుకటి సంవత్సరాల నుంచి కరువు ప్రాంతాలుగా ఉన్నాయో ఆ ప్రాంతాలలో ఎక్కువగా ఫండ్స్ యివ్వాలి. అక్కడ పనులు చేపట్టడానికి ప్రయత్నం చేయాలి. ఆ విధంగా కాకుండా సమంగా అన్నిటిని ఒకే గాటికి కట్టి వేయడం అంటే అది చాల నిరాశగా యున్నది. దాని విషయంలో వెంటనే తగుచర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ప్రతి సంవత్సరం కూడ లాండ్ రెవిన్యూ బకాయి పడుతూ వస్తున్నది. నాలుగైదు సంవత్సరాలు కరువు ప్రాంతాలుగా ఉండే వాటిలో 8 సంవత్సరాలు బాకీలు ఉన్నాయి. ఆ ప్రాంతాలలో నిలిచిపోయిన బాకీలమీద వడ్డీ వసూలు చేయడం అన్యాయంగా యున్నవి. దానిని జూలై 70 వరకు మాత్రమే మాఫీచేసారు. ఇదివరకు మాఫీ చేసినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఇకముందుకూడ ఎరియర్స్‌పైన యింటరెస్ట్ కలెక్ట్ చేయడం అన్‌ది శాశ్వతంగా మాఫీచేస్తే బాగాఉంటుంది. కరణాలు లెక్కలు వ్రాయడంలో చాల బాధకలుగుతుంది. కాబట్టి దానినికూడ మానిపించేసి మరొకరకంగా రాబట్టడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. బంజర్ల పంపకంలో కొన్ని అన్యాయాలు జరుగుతున్నాయి. సబ్‌డివిజన్ ఫీజ్ హరిజనులకు ఎగ్జంప్షన్ ఉంటే హరిజనుల దగ్గర, షెడ్యూల్ కాస్ట్స్ దగ్గర, షెడ్యూల్ ట్రైబ్స్ దగ్గర సబ్ డివిజన్ ఫీజ్ 5 రూపాయల బదులు 40 రూపాయలు, 50 రూపాయలు యిస్తేతప్ప సబ్‌డివిజన్ చేయడానికి వీలులేదని అక్కడక్కడ కొంతమంది చేస్తూ యున్నారు. ఇటువంటి వాళ్ళను దృష్టిలో ఉంచుకొని చర్యలు తీసుకోవాలని, అటువంటి వాళ్ళను కఠినంగా శిక్షించాలని కోరుతున్నాను. పంపకం కాకుండా ఉన్నటువంటి 4,71,000

ఎకరాలలో ఎక్కువ భాగం భూమి ఉన్నటువంటి వారిచేతులలోనే, అక్రమణలోనే ఉన్నాయి. వారిని వెంటనే తొలగించి భూమి లేనటువంటి వారికి పంపకం చేయించ కానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. స్ప్లిట్టింగ్ ఆప్ జాయింట్ పట్టాస్ విషయంలో చాల జాప్యం జరుగుతూ ఉన్నది. సులభంగా ఆ కార్యక్రమం పూర్తిచేయడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. తగాదాలు లేనటువంటి ప్రాంతాలలో కరణాలకు దానిని ఎన్‌ట్రస్ట్ చేస్తే సులువుగా స్ప్లిట్టింగ్ ఆప్ జాయింట్ పట్టాస్ పూర్తికావడానికి అవకాశం ఉన్నది. దాని విషయంలో చర్యతీసుకోవాలని కోరుతున్నాను. స్టాంప్స్ రిజిస్ట్రేషన్‌కు సంబంధించి ప్రభుత్వానికి ఆదాయం చాలతక్కువ వస్తున్నది. సబ్‌రిజిస్ట్రార్స్ రిజిస్టర్ అయ్యేటప్పుడు పార్టీలతో కొల్యూడ్ అయి వాల్యు తక్కువ కట్టించడం జరుగుతున్నది. అక్కడ రెండు రకాల ఫీ ఉంటుంది. లా ఫీ, ఎలిపీక్ అని. ప్రభుత్వానికి చెల్లించి మొత్తం వీళ్ళకుకూడ యివ్వాలి అవి పబ్లిక్‌గా జరుగుతున్నవి. ఎక్కడ చూసినా విపరీతంగా జరుగుతున్నది. కాని యాన్టికరప్షన్‌వారు ఏమిచేస్తున్నారో ఏమి అర్థంకావడంలేదు. సబ్ రిజిస్ట్రారు ఆఫీసువద్ద ఆ రకమైన దానిని అరికట్టితే తప్ప ప్రభుత్వానికి వచ్చే ఆదాయం రాకపోవడమే కాకుండా కరప్షన్ విపరీతంగా పెరిగిపోవడానికి అవకాశం యున్నది. దానిని నిర్మూలనం చేయడానికి గట్టి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను, ఎక్సైజ్‌కు సంబంధించి క్రితం సంవత్సరంకంటె ఈ సంవత్సరం లక్షకంటే ఎక్కువగానే ఆదాయం వచ్చినది. దానికి చాల సంతోషిస్తున్నాము. ఇంకా ఎక్కువ రావడానికి అవకాశం యున్నది. ఇల్లిసిట్ డిస్టిలిరీస్ ఎక్కడచూసినా ఉన్నాయి. దానికి ఎక్సైజ్ డిపార్టుమెంట్‌కి లాలోచి ఉండడంవల్ల ఆదాయం తగ్గిపోతున్నది. ఎప్పుడైతే ఇల్లిసిట్ డిస్టిలిరీస్ రద్దు అవుతాయో అప్పుడు లాభం వస్తుంది. వేలంపాట పాడినట్లయితే యింకా ఎక్కువ పాడడానికి అవకాశం ఉంటుంది. కనుక దానిపైన చర్య తీసుకోవాలని కోరుతున్నాను. సేల్స్‌టాక్స్‌కు సంబంధించి 51 కోట్ల రూపాయలు కంటె ఎక్కువ రావటానికి అవకాశం యున్నది. ఫేమ్ను చూస్తున్నాము హిందూపూర్‌లో. ఒక సంవత్సరం ఒకపేరు పెట్టుకోవడం. ఒక లక్షకు టర్నోవర్ మించిన తరువాత సి. టి. ఒ. ఎసెస్‌మెంట్‌కు ఎక్కడ వస్తుందో అనే భయంతో వాళ్ళు వెంటనే యింకో పేరు మార్చేస్తున్నారు. పేరు మార్చడం ద్వారా ఈ ఎసెస్‌మెంట్ నుంచి తప్పించుకోవడం ప్రభుత్వానికి టాక్స్ ఎగవేయటానికి అవకాశం ఉంటుంది. అందువల్ల వచ్చేటటువంటిది పోతున్నది. లంచగొండితనాన్ని నిర్మూలించడం, ఎక్కువ ఆదాయం వచ్చేదానికి కఠినచర్యలుతీసు కోవాలని కోరుతూ విరమిస్తున్నాను.

(Mr. Deputy Speaker in the Chair)

శ్రీ వి. సి. కేశవరావు :- అధ్యక్షా. ఈ డిమాండ్ చాలా ముఖ్యమైనది. ఈరాష్ట్రంలో గత మూడు ఏండ్లనుంచి ఒక సంవత్సరం కరువు, యింకో సంవత్సరం వరదలు మళ్ళీ కరువు ఈ విధంగా ఏర్పడుతున్నాయి. 68 సంవత్సరంలో కరువు వచ్చినప్పుడు ప్రజలకు ఘనం అనుకొన్నంత సహాయం చేయలేకపోయాము. ఎందు

వల్ల అంటే కరువు పనులు చేయించడానికి రాష్ట్రంలో డబ్బులేదనే సాకు. సెంట్రల్ గవర్నమెంటువారికి మా రాష్ట్రంలో కరువు వచ్చినదని చెపితే సెంట్రల్ గవర్నమెంటు వారు ఈ విషయాలు పట్టించుకోవడంలేదు. 69-70 లో వరదలు వచ్చినప్పుడుకూడ అదే జరిగింది. మనం అడిగింది యెక్కువ డబ్బు అయితే మనకు యిచ్చినది దాదాపు ఏ వదవ వంతో యిచ్చారు. ఆ విధంగా రాష్ట్రాన్ని మొట్టమొదటనుంచి సెంట్రల్ గవర్నమెంటు చిన్నచూపు చూస్తూనే యున్నది. ఇప్పటికి అప్పుడే మన రాష్ట్రంలో కరువు తాండవిస్తున్నది. ఎక్కడ చూసినా వర్షాలు లేవు. ఉత్తరదేశంలో వర్షాలు వరదలతో మునిగిపోతున్నాయి కొన్ని రాష్ట్రాలు. మన రాష్ట్రంలో ముఖ్యంగా కొన్ని జిల్లాలలో కరువు తాండవిస్తున్నది. గుంటూరు కృష్ణా ఒంగోలు రాయలసీమ జిల్లాలలో వర్షాలు గత సంవత్సరంకూడ లేవు. వర్షాలు లేక గత సంవత్సరం పంటలు పండ లేదు. పశుగ్రాసం లేదు. పోయిన సంవత్సరమే రైతులకు పశుగ్రాసం కొంతవరకు సప్లయిచేశారు. ఈ సంవత్సరం పశుగ్రాసం ఒక లారీ గడ్డి దాదాపు 700, 800 రూపాయలు అమ్ముతూ వున్నది. ఈ పరిస్థితులలో రైతుల స్థితి ఏమిటి అని ఆలోచించ వలసియున్నది. ఒంగోలు జిల్లాలో గత సంవత్సరం నాగార్జునసాగర్ నీళ్ళవల్ల అక్కడక్కడ పొగాకు పండించింది తప్ప ఆహారధాన్యాలు యే మాత్రం పండలేదు. పశుగ్రాసం పూర్తిగా చెడిపోయింది. ఈ సంవత్సరం వర్షం పొట్టులేదు, చెరువులు ఎండిపోయి నాయి. ఒంగోలు పట్టణంలో మంచినీళ్ళు కూడ లేవు. కృష్ణలో నీరు కావలసినంతనీరు బైటకుపోతున్నది. ఎవరికి ఉపయోగంలో లేకుండా నీరంతా సముద్రంలోకి పోతు న్నది. ఆ నీరును కొంత గుండ్లకమ్మలోకి వదలినట్లయితే కాలవలు ఉన్నచోట కొంత మంది రైతులు పశుగ్రాసానికి అయినా గడ్డి పెంచుకోడానికి పనికి వస్తుందేమో. అది అయినా ఆలోచిస్తే మంచిదని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ విధంగా నీరు వృథా చేసే దానికంటే గుండ్లకమ్మలోకి కొంతనీరు వదలినట్లయితే ఆ నీటివల్ల రైతులు కొంత పంటలు పండించుకోడానికి, పశుగ్రాసం అయినా మొలిపించుకోడానికి వీలు అవుతుందని, అది ప్రభుత్వం ఆలోచించాలని చెపుతున్నాను. పంటలు లేని కారణంగా యిప్పుడు ధాన్యం ధరలు పెరిగి పోయినాయి. అక్కడక్కడ, లీస్ట్ క్వాలిటీ ఆఫ్ రైస్. కిలో రూపాయి 25 పైసలు అమ్ముతున్నది. ఇదివరకు 60, 70 పైసలు అమ్మేటివి ఈరోజున 125 పైసలు అమ్ముతున్నది. ప్రభుత్వం వారిని యిక్కడ అనేకసార్లు కోరాము. ఫేయిర్‌ప్రైస్ షాప్స్ పెట్టమని కోరాము. ఇంతవరకు ప్రభుత్వం దానిని గురించి ఆలోచించినట్లు ఎక్కడా కనిపించడం లేదు.

ప్రజలు వలస పోతున్నారు మా జిల్లానుంచి. ఎక్కడయినా కూలి దొరుకుతుం దేమోనని చూస్తున్నారు. కాని, యెక్కడా కూలి దొరకడంలేదు. వ్యవసాయ కూలీల స్థితి చాలా అధ్వాన్నంగా వున్నది. వారి స్థితి బాగుచేయడానికి వెంటనే ఫేయిర్‌ప్రైస్ షాప్సు పెట్టాలి, రైతులకు గడ్డి సప్లయి చేయాలి, లోన్సు యివ్వాలి.

ల్యాండ్ అసయిన్‌మెంటు విషయంలో ప్రభుత్వంవారి రిపోర్టులో 9 లక్షల 86 వేల ఎకరాలు యిచ్చామని, యింకా 4 లక్షల ఎకరాలపైన భూమి వున్నదని చెబు

తున్నారు. నాకు ముందు మాట్లాడిన వెంకటరెడ్డిగారు చెప్పారు. ఇవాన్నీ 'ఏక్‌సాల్' పట్టాలు. ఇవి ఎందుకు ? యెలక్షన్ కొరకా ? ప్రతి సంవత్సరం మనముందుకు వచ్చే లాగా.... 72 లో ఎలక్షన్లు వస్తున్నాయి కాబట్టి, వీరందరూ యీ నాయకుల చుట్టూ తిరగాలి, రేపు మాకు వోట్లు యిస్తేనే, మేము భూములు యిప్పిస్తామని. రెన్యూ చేయిస్తాము అని అనడానికి, వీరిచుట్టూ తిప్పించుకోడానికి యీ పద్ధతి పెట్టారు. లేకపోతే, లక్షలాది భూమిలేనివారు బాధపడుతుంటే యెందుకని యీ ఏక్‌సాల్ పద్ధతి పెట్టారు ? దీనివలన ఆచరణలో జరిగేదేమిటి ? ఒక సంవత్సరానికి పట్టా యిచ్చినప్పుడు - మళ్ళీ రెన్యూ చేయాలన్నప్పుడు మునసబు కరణాలకు, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్, తహసీల్దారులకు డబ్బుయిస్తే తప్ప యిది రెన్యూ కాదు. వ్యవసాయానికే డబ్బులేనివాడు, కూలి చేసి తినడానికి తిండిలేనివాడు, - అటువంటివాళ్ళు ఎంతమంది లంచాలుపెట్టి ఏక్‌సాల్ పట్టాలు తెచ్చుకోగలరు ? ఏ విధంగా రెన్యూ చేసుకోగలరు ? తరువాత, అలాగే లంకలాండ్స్ కో-ఆపరేటివ్ సొసైటీస్‌కే యిస్తామని అంటున్నారు. హరిజన కో-ఆపరేటివ్ సొసైటీస్‌కు యీలంక భూములు యివ్వమని అంటున్నాం. ఇవే కాదు దేవాలయాలకు చాలా భూములు వున్నాయి. వందలాది, వేలాది యెకరాలు వున్నాయి. ఈ వేలకొలది ఎకరాలను ఏ కొద్దిమంది భూస్వాములో ఆక్షన్ పేరుతో నామినల్‌గా యెకరానికి పదిరూపాయిలు చెల్లించి వారు బాగుచేసుకుని తింటున్నారు. అట్లాగాకుండా, హరిజనులకు యీ దేవాలయభూములు, లంక భూములు యివ్వండి. హరిజన టెనెంట్ కో - ఆపరేటివ్ సొసైటీస్ చాలా వున్నాయి. వాటికి ఆక్షనుకు యివ్వండి. ఆ సొసైటీస్ పేర ఆక్షను వేయండి. లేదా, సంవత్సరానికి గవర్నమెంటుకు యింత అని ఫిక్స్ చేస్తే రెంటుక్రింద దానిని యివ్వమని చెబితే లాండ్‌లెస్ పూర్ హరిజనులు బాగుపడడానికి అవకాశముంటుంది.

తరువాత పాడి పరిశ్రమ. ఈ రిపోర్టులో లక్ష రూపాయలు - రైతులకు పశువులు కొనుక్కోవడానికి దాదాపు రు. 750-00 ల చొప్పున యిస్తామని అన్నారు. ఎక్కడా హరిజనులకు యిచ్చిన దాఖలాలేదు. కాకాని వెంకటరత్నంగారికి వారు కనబడరు. మా ప్రాంతంలో హరిజనులు రైతులవద్దనుండి ఒక గేదెనో ఒక ఆవునో తీసుకొచ్చి సంవత్సరం పొడవునా మేపి, బాగా తయారయిన తరువాత వారికి యిస్తారు. ఆవిధంగా ఒంగోలునుండి పశువులు మద్రాసుకు పోతున్నాయి. మద్రాసునుండి వంద రూపాయిలు ఒక కూలివానికి, హరిజనునికి యిచ్చి, మేపించుకుని, బాగా తయారుకి వచ్చిన తరువాత మద్రాసుకి తోలుకుపోతున్నారు. వారు రైతులను అర్థించి అక్కడా యిక్కడా కొంత కొంత పశుమేత తెచ్చుకుంటూ వుంటారు. హరిజనులకు మాత్రం యీ డబ్బు యివ్వడం లేదు. బాగా ఆస్థులున్నవారికి, పొలాలున్నవారికి మాత్రమే కృష్ణా జిల్లాలో యీ అప్పులు యిస్తున్నారు. వ్యవసాయశాఖా మంత్రిగారు యీ పద్ధతిని మానివేసి, ముఖ్యంగా హరిజనులకు, వ్యవసాయ కూలీలకు అప్పులుగాయిచ్చి, గవర్నమెంటువారి భూములు యిస్తున్నట్లుగా అప్పులుగా యిచ్చి, పశువులను మేపుకొనడానికి అవకాశం కల్పించాలని నేను మీ ద్వారా మంత్రిగారికి మనవిజేసున్నాను.

శ్రీ ఒబ్బి రామయ్యశ్రేష్ఠి :- పాడిపశువులు కొనుక్కోవడానికి కృష్ణాజిల్లాలో కొంతమందికి యిచ్చారు, హరిజనులకుమాత్రం యివ్వలేదు అని గౌరవ సభ్యులు అంటున్నారు. కాని, యింతవరకూ ఎవరికీ యివ్వలేదు. అది యింకా అమలులోకి రాలేదని మనవి జేస్తున్నాను.

శ్రీ వి. సి. కేశవరావు :- ఈ రిపోర్టులో వున్నది. రు. 750.00 లు యిస్తున్నామని. ఇక్కడ లక్ష రూపాయలు యిచ్చినట్లుగా రిపోర్టు వున్నది. ఎవరెవరికి యీ అప్పులు యిచ్చారో పేర్లతో ఆ లిస్టు టేబులుపై పెట్టమనండి. ఈ రిపోర్టును మీరుగాని, మంత్రిగారుగాని కాదనలేరు. ఇందులో హరిజనులకు ఎంతమందికి యిచ్చారు అని నేను అడుగుతున్నాను. ఇది ఛాలెంజిగా తీసుకొని ఆ రిపోర్టు బయట పెట్టమని చెబుతున్నాను.

శ్రీ సి. పాండురంగారావు (కైకలూరు) :- అధ్యక్షా, ఈ డిమాండ్సును బలపరుస్తూ నేను ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. మన రాష్ట్రంలో నేడు వర్షాభావం వలన కరువు పరిస్థితులు ఏర్పడినవి. ఆగష్టు నెల, ఈరోజున 11వ తేదీ అయినప్పటికీ, యిప్పటికి ఏ మాత్రం వర్షం లేకపోవడంవల్ల మా కృష్ణాజిల్లాలో చాలా భాగం సాగకుండాను, సాగుఅయిన భూముల్లో పైర్లు చచ్చిపోవడమూ జరిగింది. డెల్టా ప్రాంతమే యిట్లావుంటే యింక రాయలసీమ, తెలంగాణా ప్రాంతాల పరిస్థితి చెప్ప నక్కరలేదు. శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలో చాలా అధ్వాన్నంగా, పశుగ్రాసం కూడా లేకుండా ఎంతో విపరీతమైన క్షామానికి గురి అవుతున్నవి. ఆ విషయం నేను ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. కొల్లేటి ప్రాంతం చూస్తే 40 వేల ఎకరాలలో రెండవ పంట - దాళవా సాగవుతుంది. గత మూడు సంవత్సరాలు తుఫానుకు గురిఅయి, ఎంతో నష్టమైనప్పటికీ, ఆ భూములకు శిస్తు రెమిషన్ యిస్తేగాని, అక్కడ వున్నటువంటి ఫార్మింగ్ సొసైటీలకు - సుమారు 30 - వాటికి భూమిశిస్తు రెమిషన్ యివ్వడంలేదు. ఇది చాలా అన్యాయమని మీద్వారా రెవెన్యూ మంత్రిగారికి తెలుపుకుంటున్నాను. కొల్లేటి ప్రాంతంలో, వ్యక్తిగతంగా సాగుచేసిన - సుమారు 10 వేల ఎకరాలలో శిస్తురెమిషన్ యిస్తే, యీ కలెక్టివ్ ఫార్మింగ్ సొసైటీస్‌కు మాత్రం రెమిషన్ యివ్వకపోవడం సబబుకాదు. దీనిని ప్రభుత్వంవారు మరొకసారి పరిశీలించి, శిస్తు మాఫీని - ఈ ఫార్మింగ్ సొసైటీలకు కూడా ఏర్పాటు చేయవలసిందిగా మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇంక, బంజరు భూముల పంపిణీ సమస్య వున్నది. మా ప్రాంతంలో సుమారు 10 వేల ఎకరాలు వున్నది. క్రాష్‌ప్రోగ్రాం ప్రకారంగా యిప్పటికీ వేలాది ఎకరాల భూమి పట్టాలు యివ్వబడకుండా నిలుపుచేయబడి వున్నది. క్రాష్‌ప్రోగ్రాం ప్రకారంగా, తాలూకా కమిటీస్‌వేసి, ఆ పట్టాలుగూర్చి రెవ్యూ చేయాలని ఇన్‌స్ట్రక్షన్స్ వున్నప్పటికి, యీరోజుకూ కమిటీస్‌గాని, రెవ్యూ చేయడంగాని జరగలేదు. మీరు రావడంలేదు అంటారు. ఎప్పుడు పంపిస్తున్నారు? అసెంబ్లీ సెషన్ వున్నప్పుడు అక్కడ కమిటీ ఏర్పాటు చేయడం, మీరురాలేదు, మేము యిచ్చేశాము అని నెపం వేయడం జరుగు

తున్నది. అందువలన మీద్వారా రెవిన్యూ మంత్రిగారికి నేచేసేమనవి ఏమిటంటే - ఈ క్రాష్‌ప్రోగ్రాం ప్రకారంగా యిచ్చేపట్టాలు వాటిని యిచ్చేముందయినా తాలూకా కమిటీముందు పెట్టి, రెవ్యూచేసి, వారికి పట్టాలుచేస్తే, సక్రమంగా పింపిణీ జరుగుతుందని మనివిజేస్తున్నాను. ఆలాగే కైకలూరు తాలూకాలో పైపాగా గ్రామంలో రెవిన్యూ నుంచి 110 ఎకరాలు అగ్రికల్చర్ వారు సీడ్ ఫారమ్ క్రింద యిచ్చారు. అది సక్రమంగా పనిచేయక, సీడ్‌వేయక, లాసెస్ రావటం జరిగింది. 68, 69, 70 లలో వారు సీడ్ వేయకుండా ఇండివిడ్యువల్‌గా వేలంపెట్టి, రైతులకు లీజుకు యివ్వడం, అయిదువేలు, పదివేలు తీసుకోవడం, తద్వారా అగ్రికల్చర్ డిపార్టుమెంటుకు వచ్చిన లాసెస్‌ను భర్తీ చేసుకోవడానికి ప్రయత్నించటం జరిగినది. ఇదికూడా చాలా అన్యాయం, అక్కడవున్న గవర్నమెంటు భూమిపై పట్టాలు యిస్తున్న యీ సమయంలో ఇప్పుడు దానిని అగ్రికల్చర్ డిపార్టుమెంటుకు యిచ్చి, అది వేలంవేసి, పెద్ద భూస్వామి చేతుల్లోపెట్టి, వారు లాభం పొందేటట్లు చేయడం అన్యాయం. దీనిపై రెవిన్యూ మంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, ఆ 110 ఎకరాలు మళ్ళీ రెవిన్యూకి హాండోవర్ చేసుకుని, పేదలకు ఉచితంగా పట్టాలుయిచ్చే ఏర్పాటుచేయమని మీద్వారా వారిని కోరుతున్నాను. ఒక చిన్న విషయమున్నది. కలిదిండి గ్రామంలో ఎక్స్ సర్వీస్‌మన్ సొసైటీ వున్నది. అందులో 300 మంది సభ్యులున్నారు. ప్రభుత్వం 1500 ఎకరాల భూమి యిచ్చింది. ఆ సొసైటీలో 300 మంది వుండడంవల్ల ఒకరు పనిచేసి, ఒకరు పనిచేయక అది సక్రమంగా పనిచేయక పోవడంవల్ల, యిచ్చిన ధనం సద్వినియోగం కావటంలేదు. డ్రెయినేజి సమస్య ఎక్కువగా వున్నందువల్ల పంటలు పండక అధ్వాన్న పరిస్థితిలో వున్నవి. అందుచేత ఆ సొసైటీని రద్దుపరచి ఎవరికి వారికి వ్యక్తిగతంగా పట్టాలకు ఆ భూమిని యిప్పిస్తే సరిగా పండించుకుంటామని వారు యునానిమస్‌గా ఒక రిజల్యూషను కూడ పాసుచేసి పంపారు. అదికూడ ఒకసారి పరిశీలించి ఆ సొసైటీని రద్దుపరచి వ్యక్తిగతంగా పట్టాలకు యిచ్చే ఏర్పాటు చేయవలసిందని మీద్వారా మనవిచేస్తున్నాను. ఈ అవకాశమిచ్చినందుకు తమకు ధన్యవాదాలర్పిస్తూ నేను శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. ఈశ్వరరెడ్డి (పత్తికొండ) :- అధ్యక్షా, ఎప్పుడూ రాయలసీమలో కరువు వుండేది, మేము కరువు అని ఆందోళన చేసేవారము. కాని యీ సంవత్సరం రాష్ట్ర వ్యాపితంగా కూడా కరువు ఏర్పడింది. పరిస్థితి భయంకరంగా కనిపిస్తోంది. ధాన్యం ధరలు పెరిగిపోతున్నాయి. కూలివానికి చేసుకుందామంటే పనిలేదు. పైరులు ఎండిపోతున్నాయి, మూడువందల రూపాయలు ఖర్చుపెట్టి వేరుశనగ వేస్తే - విత్తనం, ఎరువులు, సేద్యం చేసినవి అంతా నష్టమైపోయి రైతులు కృంగిపోతున్నారు. రాయలసీమలో ఎప్పుడూ కరువే. అంతో యింతో పండుతూ వుండేది. ఎప్పుడూ క్షామమే, అర్ధకరువే. మూడు నాలుగు సంవత్సరాలనుంచి పంట తగ్గుతూ తగ్గుతూవచ్చి యీ సంవత్సరం అసలే పండకపోవడంవల్ల వలసపోయి బ్రతుకుదామంటే కూడ దిక్కుతోచక ప్రజలు, రైతులు, కూలీలుకూడ బాధపడుతున్నారు, మొన్న 5వ తేదీన పత్తికొండ తాలూకాలో కూలీలు ఒక యాత్రరూపంలో వచ్చి వారి ప్రతినిధినైన నాద్వారా

తహశీల్దారు గారికి ఒక మెమొరాండం సమర్పించడం జరిగింది. ఇది గోరంతను కొండంతచేసి చెప్పడంకాదు. వాస్తవాన్నికూడ పూర్తిగా చెప్పలేని విధంగా వున్నది. రాయలసీమ యీనాడు విపత్కర పరిస్థితులలో కఱవుకు గురై దుర్భర పరిస్థితిలో వున్నది. ప్రభుత్వం దానికి రెండుకోట్ల రూపాయలు, మూడుకోట్ల రూపాయలు యిస్తే చాలదు. యుద్ధ ప్రాతిపదికమీద వెంటనే పనులు ప్రారంభించాలి. పనులు ఏ కాంట్రాక్టరుకూ యివ్వకుండా డిపార్టుమెంటు ద్వారానే ప్రారంభించాలి. గంజి కేంద్రాలు కూడా ప్రారంభించవలసిన అవసరమున్నది. వర్షమసలై ఫారెస్టునుండి పశువులకు మేతకూడా తెప్పించాలి. వేలకొలది ఖరీదుచేసే పశువులు కఱవుకు గురై చని పోతున్నాయి. సుగాలీల, యితర బలహీనవర్గాల పరిస్థితి చూస్తే వారు అర్ధాకలితో వుంటున్నారు. వారు ఆమ్మేకట్టెలు కొనేవారుకూడ లేక యిబ్బంది పడుతున్నారు. గొన్నలుకూడ దొరకడంలేదు. పుడ్ కార్పొరేషనువారి అక్కడక్కడ వున్నాయి. ఆ ధర వీరికి అందుబాటులో లేదు. బెజవాడ నుంచి నూకలైనా తెప్పి అమ్మించి అని వారు వ్యాపారస్థులను అడుగుతున్నారు. గడ్డిసమస్య కూడా తీవ్రంగానే వున్నది. శాశ్వత కరువు నివారణ తుంగభద్ర ప్రాజెక్టు రెండవదశ పూర్తిచేసి చిన్న నీటివసర్లు కల్పించవలసి యున్నది. రోడ్లకోసం డబ్బు ఖర్చు చేస్తున్నాము. ఈ డబ్బుతో ఆ ప్రాజెక్టు పని పూర్తిచేసినా ఒకటి రెండు సంవత్సరాలు కరువు పరిస్థితిని తట్టుకొనే పరిస్థితి వచ్చేది. క్షామనివారణకు అన్ని గ్రామాలకూ ఎలక్ట్రిసిటీ యిస్తే బాగుండేది. కొంతమంది శాస్త్రజ్ఞులు అనంతపురం జిల్లా, దానిని ఆనుకొనివున్న కర్నూలు జిల్లాలలో పచ్చగడ్డి కూడా మొలవని పరిస్థితి వస్తుందని అభిప్రాయం చెబుతున్నారు. కానీ ఆధునికయుగంలో యిప్పుడు అంజనరెడ్డిగారు చెప్పినట్లు, ఉత్తరాది నదులనుకూడా దక్షిణాదిన ప్రవహింపచేసే దీక్షున్నాయని, ఎడారిగా మారిపోయే ప్రమాదంలేదని కొంతమంది చెబుతున్నారు. కాని దానికి మనస్సు, పట్టుదల, దీక్ష వుండాలి. శ్రీశైలం ప్రాజెక్టు, తుంగభద్ర ప్రాజెక్టు రెండవదశ పూర్తిచేసి మైనరు యిరిగేషను నీటివసరులు సమకూరిస్తే క్షామ నివారణ చర్యలవుతాయి. సర్వసామాన్యంగా శాస్త్రజ్ఞుల అభిప్రాయమేమంటే వర్షాలు రావడంలేదు, భూమిమీద మట్టి కొట్టుకుపోతుంది, అడవులు పోయాయి, కాబట్టి కొంత కాలంలో అది తిజర్టుగా మారిపోయే పరిస్థితి వస్తుందనే భయంకూడా వున్నది.

రెవిన్యూ డిపార్టుమెంటుకు గ్రామం పునాది. గ్రామోద్యోగ వ్యవస్థ చాలా ముఖ్యమైనది. ఇది చాలా కాలం తీరిన వ్యవస్థ. ఇప్పుడు ప్రభుత్వం తలపెట్టిన సోషలిస్టు ఆర్థిక వ్యవస్థలో అభివృద్ధి కార్యక్రమాలకు యీ గ్రామోద్యోగుల వ్యవస్థ పెద్ద అడ్డంకిగా తయారై కూర్చున్నది. రైతు భూమి తనఖా బ్యాంకునుంచి అప్పుతెచ్చుకోడానికి సర్వే నంబరుకోసం కరణం దగ్గరకు పోతే 400-500 రూపాయలు ఖర్చుపెట్టిస్తారు. నీకు డబ్బు వచ్చేవరకూ కాంట్రాక్టు తీసుకొని పని చేస్తాను తప్ప వట్టి నంబరు వేసి ఇవ్వడం కుదరదంటాడు. 18 ఎ నంబరు రశీదు యివ్వమంటే నాకు ఇచ్చే డబ్బుతో అంత పెద్ద రశీదు ఇవ్వడానికి కుదరదు అంటాడు. పాస్‌బుక్ ఇవ్వడానికి ఏ కరణమైనా నిరాకరిస్తాడు. అభివృద్ధి కార్యకలాపాలకు ఈ రెడ్డి కరణాల వ్యవస్థ అడ్డంకిగా వున్నది. బం

జరు భూములను లక్షల ఎకరాలు పంచిన మాట వాస్తవమే. నాకు భూమి వుంటే నా తమ్మునికి భూమి లేకుండా వుంటుంది. కాబట్టి పలుకుబడికో, డబ్బుకో లోబడి భూమి లేదని యిస్తుంటారు. ఇచ్చిన భూమిలో నోరులేనివారికి తక్కువ భూమి ముట్టింది. బంజరు భూముల పంపకంలో అక్రమాలు జరిగిన విషయం అందరికీ తెలుసు. గ్రామోద్యోగులు తిష్ట వేసుకొని కూర్చున్నారు. ఈ వ్యవస్థను రద్దుచేసే సమయం వచ్చింది. దీనిని రద్దుచేయడం చాలా అవసరం. పాస్‌బుక్స్ వెంటనే యిస్తే బాగుంటుంటుంది. జాయింటు పట్టాలు విభజన చేసి ఎవరిపొలం వారికి యిస్తే ఎవరు ఎంత రెవిన్యూ చెల్లించాలో తెలుస్తుంది. దానిని ప్రాతిపదికగా తీసుకొని కో ఆపరేటివ్ సొసైటీలు మున్నగువాటినుంచి రుణాలు తీసుకోడానికి వీలుంటుంది. పది రూపాయలలోపు సిస్తు మినహాయింపు చేశామంటున్నారు. ఇది రాయలసీమలో చాలా ఉపయోగమైనదే. కానీ అమలులో లేదు. జాయింటు పట్టాదారులు తమకు తామే అర్జీ వ్రాసుకొని పది రూపాయలలోపు సిస్తు మినహాయింపు యివ్వమని తహసీల్దారుకు యిస్తే అసలు చేస్తారు. కానీ యిది అమాయకులైన రైతులతో జరిగే పనికాదు. రెవిన్యూ యిన్‌స్పెక్టరు ప్రతి గ్రామానికీ వెళ్ళి పదిరూపాయలలోపు సిస్తు చెల్లించే వారెవరున్నారో చూచి లిస్టు తయారుచేసి వారికి సిస్తు చెల్లించనక్కరలేదని నోటీసు యిస్తే జరుగుతుంది. యిది పదిహేను రోజులలో జరిగే పని. రెవిన్యూబోర్డు కలెక్టర్సుకూ, తహసీల్దారులకూ యీ విధంగా యిన్‌స్ట్రక్షన్సు యివ్వాలని కోరుతున్నాను.

బట్టీ సారాయి ఆగలేదు. ప్రొహిబిషను వున్న రోజులలో వున్నట్లే సాగుతున్నది. ఇట్లా సాగకపోతే ప్రభుత్వానికి అదనంగా యింకొక 30 కోట్ల రూపాయల ఆదాయం వచ్చేదంటున్నారు. ఇంతకు ముందున్న బట్టీలు అట్లాగే వుంటున్నాయి. 50-60 మంది కూలీలను పెట్టుకొని లఘు పరిశ్రమగా దీనిని తయారు చేస్తున్నారు. దీనివల్ల శాంతి భద్రతల సమస్యకూడా ఏర్పడుతోంది. త్రాగినవారు దొంగతనాలు, సంఘ వ్యతిరేక చర్యలు చేస్తున్నారు. గుంటూరులోని కమీషనరుకు కూడా నేను కంప్లయింటు పంపాను. వెందెర్లు స్టేషనులో నిలబడితే యీ బట్టీ కనిపిస్తుంది. కళ్ళకు కనబడేదానిని కూడా పట్టుకొనకపోతే యిక ఏమి చేస్తారు? నేను గుంటూరు వరకూ కూడ సమాచారం పంపితే ఆయన వచ్చేది నాలుగు రోజుల ముందుగానే వీరికి తెలుస్తుంది. ఇటువంటి సారా బట్టీలను అరికట్టే విధానంలో నూటికి నూరుపాళ్ళు లోపం వున్నది. కానీ, యిది కాని పని అనిపిస్తోంది. దీనిని అరికట్టితే ప్రభుత్వానికి యింకా ఆదాయం వస్తుంది, గ్రామాలు బాగుపడతాయి, శాంతి ఏర్పడుతుంది. కాబట్టి దీనిని అరికట్టే ప్రయత్నం చేయాలని కోరుతూ నేను విరమిస్తున్నాను.

శ్రీ ఆర్. బుచ్చిరామయ్యశ్రేష్ఠి. (జగ్గయ్యపేట) :- అధ్యక్షా, గౌరవనీయులైన రెవిన్యూ శాఖామాత్యులు ప్రవేశ పెట్టిన రెవిన్యూ డిమాండును నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. ప్రభుత్వ దృష్టికి కొన్ని సూచనలను తీసుకురాదలచుకున్నాను. రెవిన్యూ డిపార్టుమెంటులో ఉన్న అవకతవకలు మన అందరికి తెలిసినవే. అన్నింటి

కంటే ముఖ్యమైనది పట్టా ట్రాన్స్‌ఫర్. భూమి కొనుక్కున్న తరువాత పట్టా ట్రాన్స్‌ఫర్ కావడం చాలా కాలం జాప్యం జరుగుతోంది. మొన్ననే రెవిన్యూ శాఖామాత్యులు జవాబు చెప్పారు. పట్టా రిజిస్ట్రేషను పొందిన తరువాత మూడుమాసాల లోపల పట్టా ట్రాన్స్‌ఫర్ చేయాలని చెప్పారు. కృష్ణా జిల్లా, నందిగామ తాలూకాలో చెరువుపాలెం గ్రామంలో ఆర్. ఎస్. 702 లో 22 ఎకరాలు భూమి పులగం నాగయ్య వగైరా వారి జనులు 17 గురు 5-1-59 న రిజిష్టర్ పొందారు. 17-4-70 వరకు 5-1-59 న రిజిష్టర్ పొందిన వారినుంచి కాని రిజిష్టర్ చేసిన మన్నె సుల్తాన్ వారినుంచి కాని ఏ విధమైన పన్నులు వసూలు చేయడంలేదు. కొన్నవారికి కాని అమ్మిన వారికి కాని ఏ విధమైన సంబంధం లేకుండా ఉంది. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి 17-4-70 న జిల్లాకలెక్టరుగారికి, డి. ఆర్. ఓ. గారికి రెవిన్యూ మంత్రిగారికి చర్యతీసుకొని పట్టా ట్రాన్స్‌ఫర్ చేయాలని కోరడం జరిగింది. ఆ రైతులకు ఎల్. ఎం. బీలు కాని ఇతర బ్యాంకులు కాని సొసైటీలు కాని అప్పులు ఇవ్వడానికి అవకాశం లేకుండా ఉందని తెలియ చేశారు. దీనిపై వెంటనే చర్య తీసుకుంటారని ఇప్పటికీ ఆశిస్తున్నాను. ఉదాహరణగా దీనిని చెప్పాను. జాయింటు పట్టాలు విభజన చేయని కారణంచేత రూ. 10 ల లోపల సిస్తు మినహాయించాలని ప్రభుత్వం చట్టం చేసినప్పటికి అమలు జరగడం లేదు. రాయలసీమ ప్రాంతంలో అమలు జరుగుతోంది. అన్నారు. సంతోషం. అమలు జరగపోవడానికి కారణం మూడు నాలుగు జాయంటు పట్టాదారులుంటే ఇప్పటికే అట్లాగే ఉండడం. మా తాతగారిపేరే ఈ రోజుకు అడంగల్ రిజిస్టర్‌లో ఉందని మనవి చేస్తున్నాను. అంటే నాకు అప్పు ఇచ్చేవాడు లేడన్నమాట. ఈ విధంగా జాప్యం జరుగుతోంది కనుక సర్వేయర్లను ఎక్కువగా వేసి జాయింటు పట్టాలను సబ్ డివైడ్ చేయించకపోతే దీని ఉపయోగం పొందలేడని మనవి చేస్తున్నాను. జమాబంది అనేది ఒక తిరునాళ్ళ. నెల రోజులు గ్రామోద్యోగులు, రెవిన్యూ అధికారులు అందరూ కూర్చుని జమాబందీ చేస్తారు. సహకార సంఘాలలోను పంచాయతీలలోను వివిధ సంఘాలలో ఆడిట్ అనేది ఉంది. ఆయా ప్రాంతాలకు వెళ్ళి లెక్కలను తనిఖీచేసి ఆడిట్ తయారు చేస్తారు. అదేమాదిరిగా ఫిర్కా వారిగా ఆడిట్ ఏర్పాటు చేసి జమాబందీ చేస్తే సులువుగా ఉంటుంది. నాగార్జునసాగర్ ఎస్టేట్ ఏరియాక్రింద బంజరు భూముల పంపకానికి మార్కెటు రేటు నిర్ణయించారు. సాగరువల్ల ఉపయోగ పడుతుంది కనుక ఈ భూమికి ఎకరం రూ. 500 లు మార్కెటు రేటుగా నిర్ణయించారు. ప్రభుత్వానికి ఆదాయం రావలసిందే. కాని ఇంకా అక్కడకు నాగార్జునసాగరు నీరు రాలేదు. సాగుకాలేదు. పది సంవత్సరాల లోపల ఇవ్వడానికి వీలున్న ఆ డబ్బును ఇప్పటినుంచి వసూలు చేయడం న్యాయం కాదని రెవిన్యూమంత్రిగారు దీనిని విచారించాలని మనవి చేస్తున్నాను. ఈ ఆర్డరు ప్రకారం వసూలు చేయకుండా నీరు వచ్చేవరకు వాయిదా వేయించాలని కోరుతున్నాను. స్వతంత్ర యోధులకు పారితోషికంగా భూములు ఇస్తాము అన్నారు. స్వతంత్ర సముపార్జనకోసం ఎన్నో అష్టకష్టాలు పడ్డవారిని గుర్తించి భూదానం చేస్తామని అన్నారు. వారికి గౌరవప్రదంగా ఉచితంగా ఇచ్చే స్థితి లేనందుకు విచారిస్తున్నాను. వారిలో చాలా

మందికి ఇంకా దొరకలేదని మనవి చేస్తున్నాను. ఇచ్చిన భూమి అక్కడ లేకపోవడం, లేదా మరెవ్వరి ఆక్రమణలోనో ఉండడం - ఇటువంటివి జరుగుతున్నాయి. ఈ నాటికైనా అటువంటి స్వతంత్ర యోధుల లెక్కలను తయారుచేసి ఇస్తే సంతోషిస్తాము. వారికి పారితోషకం ఏదైనా ఇచ్చి సన్మానించడానికి అవకాశం ఉంటుంది. పాడి పరిశ్రమను గురించి మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండును నేను బలపరుస్తున్నాను. ప్రత్యేకంగా పాలసరఫరా సంఘాలను ఏర్పాటుచేసి భూవసతి లేని పేదలను 37 మంది వ్యవసాయ కూలీలను 13 మంది రెండెకరాలు లోపల ఉన్న వారిని సభ్యులుగా చేర్చి సంఘాలను ఏర్పాటు చేయబోతున్నారు. ప్రతి సభ్యునికి పాడిపశువులు కొనడానికి రూ. 750 లు అప్పుగా ఇవ్వబడును అని మాత్రమే ఉంది. కాని కేశవరావుగారు ఏమన్నారంటే కృష్ణా జిల్లాలో హరిజనులను త్రోసివేసి మిగతావారికి అప్పులు ఇస్తున్నారని చెప్పారు. ఇంతవరకు సొసైటీలు ప్రారంభం కాలేదు. ఎవ్వరికి అప్పు ఇవ్వలేదు. రిపోర్టులో చూపిస్తానని కూడా అన్నారు. పాడిపశువులు కొనుక్కోడానికి అప్పు ఇవ్వబడును అని మాత్రమే ఉంది. కేశవరావుగారు ఆ విధంగా చెప్పడం శోచనీయం. సమితులు, పరిషత్తువారు కలిసి హరిజనులకు రూ. 500 లు గేదెలు కొనుక్కోడానికి కృష్ణాజిల్లాలో ఇవ్వడానికి ఏర్పాటు చేశారు, అలాంటి సౌకర్యం హరిజనులకు కలిగిస్తే అభివృద్ధిలోనికి రావడానికి అవకాశం ఉంటుందని ఊహించి చేయడం జరిగింది. హరిజనులు ఏ విధంగాను వెనుకబడకుండా కావలసిన సౌకర్యాలు చేయవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను. జై హింద్.......

శ్రీ బి. పాపిరెడ్డి (అల్లూరు) :- అధ్యక్షా, దాదాపు 107 కోట్ల రూపాయిల డిమాండును సభవారి ముందున్నది. కోటికి ఒక్క సెకండు చూసినా టైం ఇవ్వడంలేదు. టైం ఇస్తే బాగుంటుంది. మన ముందున్న ఎక్సైజ్ డిమాండుకు సంబంధించి చాలా మంది చాలా మాటలు చెప్పుకుంటూంటారు. ఒక్క విషయం మీ ముందు పెడతాను. ఈమధ్య ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్లకు ఎడ్వర్టయిజ్‌మెంట్ చేసారట. ఎమ్. ఎ చదువుకున్న పిల్లగాడు సెలక్షన్ ఆఫీసర్ వద్దకు పోయాడు. దారిలో బ్రోకరు కనబడి నీది ఉత్తరమా దక్షిణమా అని అడిగాడు. ఆ పిల్లగానికి అర్థంకాలేదు. బ్రోకరు చెప్పాడట - కనీసం కృష్ణమూర్తి నాయుడు గారినుంచి కాకపోయినా ఆయన ఫ్యాన్ నుంచైనా ఉత్తరం ఉందా, అది ఉత్తరం, లేదా, దక్షిణ పట్టుకెడుతున్నావా, అది దక్షిణం అని. కనీసం మూడునెలల జీతమైనా ఆఫీసరుకు ఇవ్వాలని చెప్పాడట. ఈ విషయం నవీన బ్రహ్మం గారు కాలజ్ఞానం వ్రాసారు. అది ఎంప్లాయిమెంటు ఎక్ఛేంజీల ద్వారా దొరుకుతుంది అని చెప్పాడట బ్రోకరు. ఎక్సైజ్ డిపార్టుమెంటు విషయంలో చెప్పిన ఈ కథ అన్ని డిపార్టుమెంటులకు వర్తిస్తుందని నా నమ్మకం. తరువాత మనకు రెవిన్యూ డిమాండు యిచ్చారు. రెవిన్యూ డిమాండులో మన తిమ్మారెడ్డిగారు ఎంతో తంటాలుపడి ఎన్ని బోర్డులు పెట్టనీయండి, రెవిన్యూ సెక్రటేరియట్ పెట్టండి, రైతుకు సంబంధించినవి అంతాకూడా కరణం చేతిలోనే ఉంది. కరణానికి కాసులేనిదే ఆయన కలం కదలదు. అప్పట్లు ఏ రిపోర్టు వచ్చినా కలెక్టరు దగ్గరనుంచి రాలేదు అంటారు. కరువు అని అంద

రం అయస్తున్నాం కాబట్టి తిమ్మారెడ్డిగారు ఒప్పుకుంటున్నారు, సెక్రటేరియటు ఒప్పుకుంటున్నారు. ఎవరైనా ఎం. ఎల్. ఏ ఏదయినా చెబితే కలెక్టరు రిపోర్టు రాలేదంటున్నారు. కలెక్టరు తహసీల్దారు రిపోర్టుమీద ఆధారపడతారు. ఆఖరకు తహసీల్దారు ఆధారపడేది కరణం రిపోర్టుమీద. అందువల్ల కరణం వ్యవస్థను ఏదో ఒక విధముగా రూపుమాపే పద్ధతి ఆలోచిస్తే బాగుంటుందని నా మనవి. మనం ఈ సంవత్సరం ప్రకాశం పంతులుగారి సెంటినరీ సెలబ్రేషన్సు చేయబోతున్నాం. సుమారు లక్షరూపాయలు ఖర్చుపెట్టబోతున్నామని పత్రికలో చూశాము. ప్రకాశం పంతులుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 10 రూపాయల లోపు శిస్తును మాఫీ చేయబోతున్నామని 55 ఎలక్షన్లకు పోయేముందు చెప్పారు. దాని ప్రకారంగా వారి జ్ఞాపకార్థం వారి శిలావిగ్రహాన్ని పెట్టినా పెట్టకపోయినా వారిపేరుతో పదిరూపాయల లోపు శిస్తులు మాఫీచేసే ప్రయత్నం చేస్తే బాగుంటుంది. ఇకపోతే ఈ కరువు వ్యవహారం అందరూ మాట్లాడుతూనే ఉన్నారు. కరువు సందర్భంలోనైనా నేను మనవిచేసేది ఏమిటంటే కొంతమందికి అక్కడ ఎవరో గద్దెంకాలి బాధపడుతూంటే నీకికి నిప్పు యివ్వమన్నాడట. సెపరేటిస్టులు కాస్త ఓపిక పడితే కరువు సర్దుకున్న తరువాత సెపరేషను, యింటిగ్రేషను మాట్లాడుకోవచ్చు, సెపరేటిస్టులు సెపరేషన్ స్లోగన్ దూరంగా పెడితే బాగుంటుంది. తరువాత ఆల్కాహాలు యిప్పుడు హైదరాబాదులో అందరూ అనుకుంటున్నారు. ఆల్కాహాలువల్ల కొంత అసలు ఈ సెపరేషన్ స్లోగన్‌కూడా ఆల్కాహాలువల్ల వచ్చిందని కొంతమంది అనుకుంటున్నారు. 1967 లో కొంతమందికి ఆల్కాహాలు కోటాలు ఉంటూ వచ్చినవి. ఆ తరువాత 1967 లో ఏదో వేరే కారణాలవల్ల ఆల్కాహాలు కోటాలు మార్చినారు. మార్చడంలో కొంతమంది సెపరేటిస్టు నాయకులకు యింటరెస్టు ఉన్నాయి. దానివల్ల వారు కోపపడి ప్రభుత్వం మన చేతిలోకి వస్తేనేకాని మాకు కోటాలురావు అని ప్రయత్నం చేస్తున్నారనికూడా అనుకుంటున్నారు. నా మనవి ఏమిటంటే పాపం వాడు కష్టపడి సంపాదించిన ఒక రూపాయిలో బేడడబ్బులు సారా త్రాగుతున్నాడు కాబట్టి ఆల్కాహాలు దేశం యిచ్చేదానికంటే సలీసుగా కన్స్యూమర్సుకు సప్లయి చేసేటట్లు ప్రభుత్వం ఆలోచించాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ వై. సూర్యనారాయణమూర్తి (పిఠాపురం) :- అధ్యక్షా, రివిన్యూ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండు బలపరుస్తున్నాను. చాలా శ్రమకోర్చి రైతులు ఏ ఏ సందర్భాలలో ఏ కష్టాలున్నాయి. వారి కష్టాల నివారణ కోసం ఏ కార్యక్రమాలు తీసుకోవాలి. అసలు మునసబు కరణాల తగాదా ఏమిటి, గ్రామాధికారులద్వారా రైతులు పడే యిబ్బందులు ఏమిటి, ఏ లెక్కలయొక్క సారాంశము ఏమిటి, ఏ పద్ధతిలో ఏమి చేయాలనే వి యంకోసం పూజ్యులైన తిమ్మారెడ్డిగారు విశేషమైన కృషిచేసి రైతులను పిలిచి అధికారులను రప్పించి చాలా కష్టపడి చాలా విషయాలు తెలుసుకున్నారు. నా సంతోషమును వారికి తెలియచేస్తున్నాను. అయితే దీనిలో కొంత భాగం పాలుపంచుకునే రైతుల బాధ్యత వుంది. అక్కడవున్న శాసనసభ్యుల బాధ్యత వుంది. ముఖ్యంగా ఉద్యోగులపైన విపరీతమైన బాధ్యత వుంది అనే విషయం మరచిపోకూడదు. ఎవరో

ఈ కార్యక్రమాన్ని చేపట్టినటువంటి ఒక మంత్రిగారు రైతుల యిబ్బందులను గురించి ఏదో న్యాయం చేయాలనే విషయం కోసం ప్రత్యేకత యిస్తున్నారో దానిని అనుసరించి పెద్దలు వెనకాల వున్నప్పుడు మాత్రమే యిది సరియైన న్యాయం చేకూర్చడానికి వీలవుతుంది అనేటటువంటిది మాత్రం ముఖ్యమైన విషయం. ఏదో జరిగింది. కష్టం జరిగింది. రైతాంగం జీవనమృతులై ఉన్నారనేది తెలిసిన విషయమే. మా ప్రాంతంలో జరిగిందనేటటువంటి విషయం చెబుతూనే ఉన్నారు. అయితే కష్టనష్టాలలో ప్రభుత్వం ఆదుకోగలిగినప్పుడు ఎంతవరకు సహాయం చేయగలుగుతారు అనేది ఆలోచిస్తే కష్టాలను తీర్చడానికి సరిపోదు అని నా నమ్మకం. అన్ని కష్టాలు తీర్చగలమా అంటే తీర్చలేము. కాని తీర్చగలిగినంత తీర్చడానికి సంసిద్ధులం అయివున్నాం అనే విషయం ఒకటి వుంది. సహాయం చేసి రైతులను ముందుకు తీసుకుని పోవడంలో రైతులకు అందించవలసుకున్నది సక్రమమైన పద్ధతిలో అందుబాటులో రావడానికి కొంతమంది ఉద్యోగులు కార్యకర్తలు వీరందరు సరియైన కార్యక్రమం తీసుకోవాలి. అయితే మంత్రిగారు చెప్పారు. పంటలు పండలేదు కాబట్టి రైతాంగాన్ని యిబ్బంది పెట్టకుండా సావకాశం కుదిరిన తరువాత యివ్వగలిగితే పుచ్చుకోండి అని చెప్పారంటున్నారు. కాని తహసీల్దారు అక్కడికి పోయి జప్తు నోటీసు యిస్తున్నాం ఏమి చెబుతారు అని మాట్లాడుతారు. ఎవరికి ఎవరికి సంబంధం ఉందా? ఎవరి మాట ఎవరు వింటున్నారు? ఇక్కడనుంచి కాగితంపోతే అమలుజరుగుతున్నదా అనేది అనుమానస్పదముగా ఉంది. అటువంటి పరిస్థితి ప్రభుత్వంలో జరగడానికి వీలులేదని మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. కరణంగారు భూమి మీదకు పోడు. పండిందా లేదా అని చూడడు. మొదట ఊడ్చేటప్పుడు వ్రాస్తాడు. ఈ లోపల పండిందో ఎండిందో చూసేపనిలేదు. రివిన్యూ యినస్పెక్టరు ఊరిలో కరణంగారు వ్రాసినటువంటి లెక్కలు నోట్ చేసుకుని వెళ్ళిపోతాడు. ఆ లెక్కలు తహసీల్దారు వెరిఫై చేస్తారు. అదేవిధముగా ఆర్. డి. ఓ. కలెక్టరు. చివరకు మంత్రిగారికి వచ్చే సమాధానం సలక్షణంగా పండుతుందని వస్తుంది. అసలు మొదట ఊడ్పించే ఉండవచ్చు. తరువాత అనావృష్టి కారణంగా పెట్టుబడి రాకపోవడమే కాకుండా గడ్డికూడా కనిపించని దుష్పరిస్థితి ఉంటుంది. అది చూచేనాధుడులేడు. రెమిషనుకావాలంటే మంత్రిగారుఆర్డరువేస్తారు. డి. ఆర్. ఓ.గారు. ఆర్. డి. ఓ. గారు, కలెక్టరుగారు విచారణచేసి న్యాయంకలిగించమంటారు. అక్కడికిపోతే ఏమిటిజరుగుతుందంటే కరణం వ్రాసాడు ఎట్లామార్చాలి యిది సాధ్యంకాదు. అందుచేత రైతు కష్టపడినట్లే ఉద్యోగులు కూడా కష్టపడాలి. అక్కడకు వెళ్ళి నిజంగా ఏమి జరిగిందో చూడడం వారి ధర్మం. తమ ధర్మం నెరవేర్చడానికి కష్టపడి న్యాయం చేయాలి. ఒక కార్యక్రమం చేపట్టి మనం అనుకున్న విషయానికి ప్రాముఖ్యత యివ్వాలనే భావంతో అంతరాత్మతో సరియైన న్యాయం చేకూర్చాలి. ఈ విధముగా చేసినప్పుడు తప్ప న్యాయం జరగదు. జరిగిన నష్టాన్ని నివారించడానికి పనులు చేయాలని సంకల్పించడం ఉచితమైంది. ఎవరికోసం డబ్బు ఖర్చుపెడుతున్నారో వారికి అందేటట్లు చూడడం చాలా ముఖ్యం. పీల్డులోకి పోకుండా కష్టపడకుండా భోజనం చేద్దామనుకోవడం అధర్మం. ఏదయినా రిపోర్టు కావాలన్నప్పుడు కేవలం కరణంమీదనే ఆధారపడకుండా రైతుల కష్టాలను అర్థం చేసుకొనడానికి స్వయ

ముగా ఫీల్డుమీదకిపోయి చూచి యదార్థం రిపోర్టు యివ్వాలి. అలా చేయకపోవడంవల్ల రైతుకు చాలా అన్యాయం జరుగుతున్న విషయం మంత్రిగారికి తెలిసిన విషయమే. అక్కడచేసే న్యాయాన్యాయ విచారణలో స్థానికంగా ఎం. ఎల్. ఏ, సమితి ప్రెసిడెంటు గ్రామ పెద్దలు యిచ్చే సలహాలు తీసుకుని న్యాయం చేకూర్చాలని విజ్ఞప్తి చేస్తున్నాను. రైతులకు సహాయం చేయడంలో ఉద్యోగులు సక్రమమైన పద్ధతులలో న్యాయంగా పని చేసేటట్లు మంత్రిగారు చూడాలి. మంత్రిగారు ఈ డిపార్టుమెంటులో చూపిస్తున్న శ్రద్ధకు నా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

శ్రీ బి. వి. రమణయ్య (అల్లవరం) :- గౌరవ అధ్యక్షా, చాలామంది గౌరవ సభ్యులు చెప్పినట్లు మన రాష్ట్రములో విపరీతమైన కరువు కాటక పరిస్థితులు ఏర్పడినవి. ఉత్తర దేశములోని బీహారు మొదలైన రాష్ట్రాలలో వరదలు, దక్షిణ రాష్ట్రము అయిన మన ఆంధ్రప్రదేశ్‌లో వర్షాలు లేక కరువు పరిస్థితులు ఏర్పడిన విషయము తెలిసినదే. ఫుడ్ కార్పొరేషనువారి దగ్గరవున్న బఫర్ స్టాక్స్ బంగ్లాదేశ్‌నుంచి వచ్చిన శరణార్థులకు సరిపోతుందా అనే భయము వుంది. రెఫ్యూజీలు ఈస్ట్ పాకిస్తానునుంచి రానివ్వండి, బర్మానుంచి రానివ్వండి, సిలోనునుంచికాని సౌహృద్యముగా మానవతా దృక్పథముతో ఎట్లా ఆదుకొంటున్నామో అట్లాగే మన దేశములోవున్న ప్రజలకుకూడా కరువు కాటక పరిస్థితులలో బాధ పడుతున్నవారికి, ఆకలితో బాధ పడుతున్నవారికి వార్ ఫుటింగ్‌పైన ఏర్పాట్లు చేయవలసిన అవసరము వుంటుంది. బంగ్లాదేశ్ శరణార్థులపైన ఖర్చుచేయడానికి పార్లమెంటు 200 కోట్ల రూపాయలకు ఆమోదము యిచ్చినది. మామూలు పరిస్థితులలో తరుగు రాష్ట్రాలకు ఆహార ధాన్యాలను సరఫరాచేసే ఆంధ్రప్రదేశ్‌కి బాధ కలుగుతున్నప్పుడు, సైక్లోన్ రూపములోగాని, వర్షాలు లేకగాని.... మనము 50 కోట్లు రావాలంటే 2 కోట్లు తీసుకోండి అని చెప్పే దృక్పథము కేంద్ర ప్రభుత్వము అవలంభించడమువల్ల చాలామంది మిత్రులు చెప్పినట్లు న్యాయముగా మనకు రావలసిన కోటాను మనము పొందలేకపోతున్నామనే చెప్పవలసి వుంటుంది. గ్రేవిటీ ఆఫ్ ది సిచ్యుయేషను రెవెన్యూ మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు సాకల్యముగా ఆలోచించి కేంద్ర ప్రభుత్వము మీద వత్తిడి తీసుకువచ్చి 25, 30 కోట్లు అయినా తీసుకురావలసిన అవసరము వుంది. సస్యశ్యామలమైన కోనసీమవంటి డెల్టా ప్రాంతాలలో వర్షాలు లేక కరువు పరిస్థితులు ఏర్పడి వున్నవి. వ్యవసాయ కార్మికులకు పనిపాటలు లేని పరిస్థితి ఏర్పడి వుంది. మెట్టప్రాంతాల పరిస్థితి ఎట్లా వుంటుందో ఆలోచించలేము. ఫెయిర్ ప్రైస్ షాప్స్ ఏదో సిటీలలోను డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్సులోను పెట్టడము కాకుండా రూరల్ ఏరియాలలోకూడ ఎక్కువగా ఏర్పాటుచేసి అవసరమైతే గవర్నమెంటు సబ్సిడైజుచేసి తక్కువ ధరలకు సరఫరా చేయాలని కోరుతున్నాను. పేటరన్ ఆఫ్ రెవెన్యూ డిపార్టుమెంటు గురించి చాలామంది చెప్పారు. వెంకటరెడ్డిగారు ఎంతో ఆవేదనను వ్యక్తము చేశారు. కొన్ని ముఖ్యమైన విషయాలను అన్ బై యాన్డ్‌గా రిప్రజెంటు చేసినప్పటికి కూడ క్రింద మునసబు, కరణాలు యిచ్చిన రిపోర్టులనుబట్టే చెబుతాము అనడము అది ప్రజాస్వామ్యము అవుతుందా అని అడుగుతున్నాను. ఇది చాల అనర్థదాయకమైన విష

యము. రెవెన్యూ బోర్డును ఎబాలిష్ చేయాలనే థింకింగు వుంది. మద్రాసు, కేరళ రాష్ట్రాలలో రద్దు చేయడము జరిగింది. ఆంధ్రలో కూడ రెవెన్యూ బోర్డును రద్దుచేసి, కరణము, మునసుబు వ్యవస్థనుకూడ రద్దు చేయవలసిన అవసరము వుంది. ఈ వ్యవస్థ ఏనాటినుంచో పాతుకు వచ్చినది. ఈశ్వరరెడ్డిగారు, పాపిరెడ్డిగారు చెప్పినట్లు వారు చెప్పినదే వేదము. ప్రభుత్వము ఎన్ని రిలాక్సేషన్స్ యిచ్చినప్పటికి ఈ వ్యవస్థలో మార్పు తీసుకురావడము కష్టముగావుంది. ఎట్లా అయితే యస్. డి. సి. లు, యు. డి. సి. లు ఆఫీసర్సుద్వారా అడ్మినిస్ట్రేషను జరుగుతున్నదో అట్లాగే ఇక్కడకూడ జరగడానికి అభ్యంతరము వుండదు. ఈ రాష్ట్రములో ఎన్నో వేలమంది మునసుబు, కరణాలు వున్నారు. రిజర్వేషన్సు యిచ్చినప్పటికి షెడ్యూల్ కేస్ట్స్, షెడ్యూలు ట్రైబ్స్ వారికి ఈ వసతులు ఎక్కడా అమలు జరపడము లేదు. తప్పకుండా అమలు జరుపవలసిన అవసరము వుంది. ఐ. ఏ. యస్. వంటి ఆల్ ఇండియా సర్వీసెస్‌లోనే రిజర్వేషన్సు యిస్తున్నపుడు కలెక్టరు క్రింద పనిచేసే మునసబు, కరణము పోస్టులలో హరిజనులను వేయడానికి ఎందుకు వీలులేదు అని అడుగుచున్నాను. మన రాష్ట్రములో 3, 4 మంది హరిజన కలెక్టర్లు పనిచేస్తున్నారు. వారిక్రింద పనిచేసే సబార్డినేట్స్ బై వర్‌చ్యూ ఆఫ్ రిజర్వేషను వస్తుంది తప్ప ఎవరికో హృదయము మారి యిచ్చే వ్యవస్థకాదు అని మనవి చేస్తున్నాను. షెడ్యూల్డ్ కేస్ట్సు వారిని ఒక్కరినైనా వేశారా? కరణము, మునసబు వ్యవస్థను రద్దుచేసేవరకు అయినా రిజర్వేషనును అమలు జరపాలని మనవిచేస్తున్నాను. లాండ్ రిఫారమ్స్‌వల్ల పేదవారికి, వీకర్ సెక్షన్సుకు చాలా తక్కువ ఉపయోగము జరుగుతోంది. ఒకసారి 9 లక్షల ఎకరాలు పంచాము అంటారు. ఇంకొకసారి 13 లక్షలు పంచాము అంటారు. మరొకసారి 26 లక్షలు అంటారు. యూనిఫారమ్ సీలింగ్‌ని తీసుకువస్తే నేగాని వీలులేదని కేంద్రప్రభుత్వము చెబుతోంది. లాండ్ సీలింగ్ 10-18 ఎకరాలమధ్య పెట్టాలని కేంద్ర ప్రభుత్వము అంటున్నది. మన ప్రభుత్వముకూడ ఆ ధోరణిలో ఆలోచించి దొడ్డిదారిన పోయే ఎక్జమెషన్స్‌ని రద్దుచేసి రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ అమలు చేయాలని మనవిచేస్తున్నాను. మాడెల్టా ప్రాంతములో కలెక్టివ్ ఫార్మింగ్ సొసైటీ సిమ్కో అని ఏర్పాటుచేశారు. 13వేల లంక భూములను ఈ సొసైటీ స్కీములో ఏర్పాటు చేశారు. ఈ కలెక్టివ్ ఫార్మింగ్ సొసైటీ సభ్యులకు మొన్న వచ్చిన తుఫాను టైములో రెమిషను ఇవ్వలేదు. ఆ సొసైటీ మెంబర్సు సెంటు భూమిలేని పేదవారు. పెద్ద భూస్వాములకు రెమిషను యిచ్చారు కాని ఈ సొసైటీలో సెంటు భూమిలేని పేదవారికి, వ్యవసాయ కార్మికులకు ఎందుకు రెమిషను యివ్వలేదు అని అడుగుచున్నాను. తప్పనిసరిగా యివ్వాలని కోరుచున్నాను. ఆర్గనైజేషనులో కావలసినన్ని లోపాలు వున్నవి. పంపిణీ చేయడములో లోపాలు జరుగుతున్నవి. 10 సం.లకు లీజు అగ్రిమెంటు జరిగిన తరువాత రెవెన్యూబోర్డు కావాలని అంటున్నది. I can cite one example The Collector of East Godavari has assign d the collective farming society - lanka land of 77 acres - Tatinudi land in East Godavari to one landlord Reddy Society of Ravulapalem and that Society is asked by Harijans. కలెక్టివ్ ఫార్మింగ్ సొసైటీలకు యివ్వాలని

లంకల తహశీల్దారు రికమెండు చేశారు. కో ఆపరేటివ్ డెప్యూటీ రిజిష్ట్రారు రికమెండు చేశారు. పి. ఎ. టు కలెక్టరు రికమెండు చేశారు. వీకర్ సెక్షన్సుకు సహాయము చేస్తామనే ప్రభుత్వము హరిజనులకు యిస్తారా ఇవ్వరా అని ప్రశ్నిస్తున్నాను. ఫ్రూట్ సొసైటీ అని రావులపాలెంలో ఒక సొసైటీవుంటే ఆ పేరుమీదే జనవరి నెల 23వ తేదీన ఇంకొక సొసైటీకి పెర్మిషను ఇచ్చారు. అటువంటి పెర్మిషను యిచ్చివుంటే రద్దుచేసి వీకర్ సెక్షన్సుకు సహాయము చేస్తున్నాము అనేది ఋజువు చేసుకోవాలని మనవి చేస్తున్నాను. వీకర్ సెక్షన్సుకు న్యాయము చేకూర్చాలని మనవిచేస్తున్నాను.

శ్రీ టి. సి. రాజన్ (పలమనేరు) :- అధ్యక్షా, రెవిన్యూ డిమాండుమీద ఎవరు మాట్లాడినా ఒక్కటిగానే వుంటుంది. దీనితో మంత్రిగారు పూర్తిగా ఏకీభవిస్తారని అనుకొంటున్నాను. ఈ డిమాండులో చెప్పుకోవలసినవి చాల విషయాలు వున్నాయి. రిజిస్ట్రేషను, వాటరు సెస్ రద్దుచేయడము, భూముల కేటాయింపు మొదలైన మంచివిషయాలు వున్నాకూడ సభ్యులు తమఆందోళనను వెలిబుచ్చడానికి కారణము అంగడిలో అన్నివున్నా అల్లునినోట్లో శని వున్నట్లు, అమలుచేసే మెషినరీ బాగాలేదు అని మనవిచేస్తున్నాను. ప్రభుత్వము ఏమైనా మంచి కార్యక్రమాలను ఇక్కడ ప్రవేశపెట్టినప్పుడు అవి సరిగా పేదప్రజలకు అందడములేదు. ప్రభుత్వము ఎందుకు శ్రద్ధ తీసుకోవడములేదు అని అడగవలసి వుంటుంది. ప్రభుత్వము సరియైన శ్రద్ధ తీసుకోనందుకు నిందించవలసి వుంటుంది. నిన్న ఒక ప్రశ్నకు రెవిన్యూ మంత్రిగారు సమాధానమిస్తూ రు. 10ల లోపు శిస్తుకట్టే వారు కట్టవలసిన అవసరములేదని చెప్పారు. ఈ ఉత్తర్వు యిచ్చి ఎన్నోరోజులు అయినది. కాని ఇది ఏ రైతుకు తెలియదు. మనముచేసే చర్యలు చెప్పకపోయినా మంచి పనిని గురించి అయినా రైతులకు తెలియచేయాలనే ఆతృత లేకపోవడము విచారకరము. ఏయే జిల్లాలలో ఎవరెవరు రు. 10లలోపు శిస్తు కట్టేవారు ఉన్నారు అనేది తెలుసుకొని సరాసరి కలెక్టరునుంచి వారు రూ. 10 ల లోపు శిస్తు కట్టేవారు కనుక శిస్తు కట్టవలసిన అవసరములేదని ఆర్డరు పంపిస్తే కరణముగాని, రెడ్డిగాని శిస్తు వసూలుచేసే అవకాశము వుండదు. రయితులకు ప్రభుత్వము ఈ మేలు చేసినదికదా అని చెప్పుకొనే అవకాశము వుంటుంది అని మనవిచేస్తున్నాను.

బంజరు భూములు పంచటానికి కమిటీ వేశారు. అది నామమాత్రమే కాని దానికి ఎలాటి అధికారాలు లేవు. ఏదో ఇన్ని మాసాలలో అన్ని సివాయి జమాదార్లను ఇన్ని ఎకరాలు ఇంతమందికి ఇచ్చారని రిపోర్టు చదవటంతప్ప ఇంకో అధికారంలేదు. పంపకాలలో కూడా తాలూకా ఆఫీసులో వుండేవారు, బి. డి. ఓ. ఆఫీసులో వుండేవారు పంచుకుంటున్నారు తప్ప సామాన్య రైతులకు, పేదలకు భూములు అందడంలేదు. ఏ గ్రామంలో ఎంతమంది భూమి లేనివారికి ఎంతెంత భూమి ఇచ్చారనేది ఒక లిస్టు ఇస్తే తెలుస్తుంది. అలా ఒక లిస్టు తయారుచేస్తే లోపాలుకూడ జరగవని మనవిచేస్తున్నాను. పాస్ పుస్తకాలు ప్రవేశపెడతామని చెప్పారు. అది మంచిదే. ఇంతకుముందు ప్రవేశపెట్టిన పుస్తకాలు ఎందుకూ పనికిరాకుండా పోయాయి. వాటిలో ఏవి వున్నాయో తెలియదు. వాటిని పాస్ పుస్తకాలు అనడంకంటే ప్రాపర్టి పుస్తకాలు అంటే బాగుంటుందని నా అభిప్రాయం. వారి ఆస్తిపాస్తులు ఎంతవున్నాయో ఒక్క కరణాలకుతప్ప వారికి తెలి

యదు. అందువల్ల ఆ పుస్తకాల్లో భూమి విస్తీర్ణము, దానివిలువ, ఇతరత్రా మార్టిగేజ్‌వేస్తే అది తెలిపే కాలమ్ భూమి సర్వేనెంబర్ మొదలైన అన్ని కాలమ్స్ వుంటే బ్యాంకులలో లోన్ తీసుకోటానికి కూడ అవకాశం వుంటుంది. అలాగే సాల్వెన్సి సర్టిఫికెట్, స్కాలర్‌షిప్స్‌కు సర్టిఫికేట్ తీసుకోటానికి అవకాశం వుంటుంది. కనుక వీటన్నిటిని దృష్టిలో పెట్టుకుని ఆ పుస్తకాలు తయారు చేయాలని కోరుతున్నాము.

కలెక్టర్లు ఋతుపవనాల గురించి రిపోర్టు పంపారు. దానిని ఎవరు తయారుచేస్తారో కాని దానిపై ఆధారపడి ప్రభుత్వానికి ఒక నిర్ణయం కలిగి వాడు ఫలానా ఫలానా ప్రాంతాలలో కరువు వుందని మాకు తెల్పేవరకూ తెలియడంలేదు. కనుక రిపోర్టు కలెక్టరు పంపే టప్పుడు ఒక కాపీని స్థానిక ఎం. ఎల్. ఏ. లకు కూడా పంపితే అది సరిగా వున్నదా లేదా అని చూడటానికి అవకాశం వుంటుంది. ఏమైనా లోపాలువుంటే ప్రభుత్వ దృష్టికి మేముకూడ తీసుకువచ్చే అవకాశం వుంటుంది. అలాకాకపోతే ఏవో 3, 4 నెలల తరువాత మా దృష్టికివస్తే అప్పుడు మేము ఎంత పోట్లాడినా ప్రయోజనంలేకుండా పోతున్నది, రిపోర్టు అనుకూలంగా లేదనే వాదన వస్తున్నది. కనుక కలెక్టరు రిపోర్టు పంపేముందు ఒక కాపిని మాకుకూడా పంపాలని మంత్రిగారు తగిన ఉత్తర్వులు ఇవ్వాలని కోరుతున్నాను.

పన్నీ వసూళ్ళు మాఫీ చేయాలంటున్నారు. ఎవరు కట్టలేదో వారికి మాఫీ అంటున్నారు కాని కట్టినవారి విషయం ఏమీలేదు. ఎన్నో అవస్థలుపడి కట్టినవారు వుంటారు కనుక వారు కట్టినదికూడా శిస్తుక్రింద జమ అయ్యేట్లు చూడాలని మంత్రిగారిని కోరుతున్నాను.

రాయలసీమలో ఎన్ని చెరువులు వున్నాయో ప్రభుత్వానికి తెలియదు. మంచి వర్షాకాలంలో విమానం నుంచి చూస్తే చిరిగిన గుడ్డలు మాదిరి కన్పిస్తాయి. చాలా చెరువులు వున్నాయి. కాని రాత్రి నిండితే ఉదయానికి ఎండిపోయే కేఅన్నీనూ, దశాబ్దాల నుంచి నిండని చెరువుల క్రిందకూడా తరిరేటు వేస్తున్నారు. వాటివిషయం ప్రభుత్వం గమనించి వాటికి తరిరేటు కాకుండా మెట్టరేటు వసూలు చేయాలని కోరుతున్నాను. శంకరపల్లి చెరువు ఎప్పుడూ నిండదు. దానిక్రింద మామూలు శిస్తు వసూలు చేస్తున్నారు. నీరు సరఫరా చేయకుండా వసూలు చేయడం అన్యాయం కనుక వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని ఇలాంటి చెరువుల క్రింద శిస్తు వసూలు చేయకుండా చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. చిట్టినాయుడు (పాడేరు) :- అధ్యక్షా, రెవిన్యూ మంత్రిగారు ప్రవేశ పెట్టిన డిమాండును పూర్తిగా బలపరుస్తూ ఈ సందర్భంలో మా ఏజన్సీ గిరిజన ప్రాంతాల విషయమై కొన్ని సంగతులు ప్రభుత్వ దృష్టికి తీసుకురాదలచాను. విశాఖపట్టణం జిల్లాలో పాడేరు, ఎంతపల్లి తాలూకాలు చాలా వెనుకబడివున్నవి. ఆ ప్రాంతాలలో తాతముత్తాతల కాలంనుండి సాగు హక్కుభుక్తంలో వున్న భూమి ఇంతవరకు సర్వేకాకుండా, పట్టాలు కాకుండా వున్నాయి. ప్రభుత్వం త్వరలోనే ఆ ఏజన్సి గిరిజన ప్రాంతాన్ని సర్వేచేయించి

ఆ భూములను సాగుచేస్తున్న రైతులకు పట్టాలు ఇవ్వాలి. కొన్ని ఏరియాలలో, కొంత కొంత ప్రాంతాలు సర్వేచేయించి ప్రస్తుతానికి సర్టిఫికెట్ ఆఫ్ పోస్టింగ్ అని ఇవ్వడం జరిగింది. దానివల్ల కూడా కొన్ని చిక్కులు ఏర్పడుతున్నవి. ఒకరు సాగుచేస్తుంటే ఇంకొకరిపేర పట్టాలు అవుతున్నాయి. కనుక అవసరంగా ఎసైన్‌మెంట్ జరిపే స్టాఫ్‌ను వేసి తికమకలు లేకుండా, లావాదేవీలు లేకుండా చేయాలి. పదిహూపాయల లోపు శిస్తు కట్ట నక్కరలేకుండా ప్రభుత్వం మినహాయింపు ఇచ్చింది. ఏజన్సి గిరిజన ప్రాంతాలలో భూము లన్ని సర్వేజరిపి పట్టాలు అయ్యేవరకూ అక్కడ శిస్తు వసూలు చేయకుండా వుంచాలని కోరుతున్నాను. మాఏజన్సి ప్రాంతంలో భూమి మరమ్మత్తు చేసుకోవాలంటే చాలాకష్టంగా వుంది. అది కొండలతో, గుట్టలతోకూడిన ప్రదేశం కనుక వాటిని చదును చేసుకొని సాగు చేసుకోటానికి డబ్బు అవసరం. ఈ భూములను సర్వేచేయించి మా ఏజన్సి ఏరియాలో ప్రభుత్వము ల్యాండ్ మార్టిగేజ్ బ్యాంక్స్ ఓపెన్ చేయించి ఎక్కువ డబ్బు యిచ్చి సహ కారము చేస్తే బాగుంటుంది. అట్లా ఆ బ్యాంక్సును ఓపెన్ చేయాలంటే కొద్ది సమయము పడుతుంది. గాబట్టి ప్రస్తుతమున్న షెడ్యూల్డ్‌ట్రైబ్స్ కార్పొరేషన్ ద్వారా - దానిద్వారా అనేక సౌకర్యాలు మాకు కలుగుతున్నాయి - మా అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి గ్రాంట్సు యింకా యితర సౌకర్యాలు ఎక్కువగా ప్రభుత్వము మంజూరుచేసి యిప్పిస్తే వుపయోగంగా వుంటుంది. నేను మొన్ననే మా తాలూకాకు వెళ్ళి రావడము జరిగింది. ప్రభుత్వము మా వెనుకబడిన హరిజన గిరిజనుల విషయములో ప్రణాళికల ద్వారా అనేక విధాల లక్షలు కోట్లు గ్రాంట్లు కేటాయించి ఖర్చుపెడుతున్నది. ఇదివరలో 5, 10 సంవత్సరాల క్రితము మా కార్యక్రమాల గురించి మా అభివృద్ధి గురించి ప్రభుత్వము కొంతడబ్బు ఫర్టిలైజర్స్‌కు అని యింకా యితర వాటికి అని అగ్రికల్చరల్ లోన్స్ యిచ్చింది. 5, 10 సంవత్సరాల క్రితము యిచ్చినప్పటికి సరైన విధానాలు మాకు తెలి యక వాటిని ఉపయోగించుకునే పరిస్థితులలో లేము, ఇంకా సద్వినియోగము చేసుకున్నది లేదు. ఈ ప్రభుత్వము ఒకవైపు మా అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రయత్నిస్తూ వుంటే రెండవవైపు 5. 10 సంవత్సరాల క్రితము మాకు యిచ్చినటువంటి లోన్స్ గురించి ఆయా డిపార్టుమెంట్స్ డిమాండ్ నోటీసులు యిస్తూ చాలా ఒత్తిడితెస్తూ లోన్స్‌ను వసూలు చేయడానికి ప్రజలను యిబ్బంది పెడుతున్నారు. ఇది మా ఏరియా ప్రజలకు చాలా ఘోరంగావుంది. మాది ఏజన్సీ గిరిజన ప్రాంతము అయినప్పటికి యీ సంవత్స రము యిప్పటివరకు వర్షాలులేక అనావృష్టి పరిస్థితి ఏర్పడింది. ఈ సంవత్సరము కరువు కాటకాలు వచ్చేపరిస్థితి వుంది. పరిస్థితులు యిట్లావుంటే, వెనుక యిచ్చినటువంటి అప్పు లను వసూలు చేయడానికి ఆయా డిపార్టుమెంట్స్‌వారు ప్రజలపైన చాలా ఒత్తిడి తెస్తు న్నారు. అందుకని ప్రభుత్వమును కోరేదేమంటే, ఆ వెనుక యిచ్చినటువంటి లోన్స్‌ను రైటాఫ్ చేయాలి, ఎందుకంటే ప్రభుత్వము అన్నివిధాల మాకొరకు కృషి చేస్తున్నప్ప టికి దానిని మేము వుపయోగించుకొనే పరిస్థితులు లేవు. మంత్రిగారికి కూడా ఒకటి రెండు సార్లు చెప్పడము జరిగింది, యీ విషయాన్ని పరిష్కారం చేస్తే ప్రజలకు వుపయోగము చేసినవారు అవుతారు, ఇకపోతే, 1969వ సంవత్సరములో పార్వతీపురము అనకాపల్లి,

రాజమండ్రి, భద్రాచలంలో ఏజన్సీ సర్వే యూనిట్సు పెట్టామని డిమాండ్సులో వుంది, కాని యింతవరకు మా ఏరియాలో సర్వేగురించి సెటిల్‌మెంట్ గురించి ఏమీలేదు' అందు కని ప్రభుత్వము మా వెనుకబడిన ఏజన్సీ గిరిజన ప్రాంతాన్ని దృష్టిలో పెట్టుకొని చట్ట బద్ధంగా దానిని అమలుపరిస్తే బాగుంటుంది అని చెబుతూ తమరు ఈ అవకాశము యిచ్చి నందులకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- అధ్యక్షా, బహుశ : యిది అన్ని డిమాండ్స్ కంటే పెద్దడిమాండు. 120 కోట్లు వసూలు అయ్యేదానికి సంబంధించిన డిమాండు చాలా ఖర్చు అయ్యే డిపార్టుమెంటు పాల డిపార్టుమెంటు వుంది, దానిని కాదని దీనికొరకు కార్పోరేషన్ పెట్టాలని ఆలోచిస్తున్నారు. అంటే క్రింద కో-ఆపరేటివ్ సొసైటీస్ పైన కార్పోరేషన్స్ అంటే యిక యీ శాసనసభకు ఏమి సంబంధము లేకుండా వీరవిహారము చేసుకోవచ్చునా ? ఇప్పటికే వున్న కార్పోరేషన్స్‌తో నష్టి కొట్టు కున్నట్లుంటే యింకొక కార్పోరేషన్ వద్దు వద్దు అని చెబుతున్నాను. పోతే గుంటూరు జిల్లా నర్సరావుపేటలో చిల్లింగ్ ప్లాంటు పెట్టామన్నారు. చుట్టూ 33 మైళ్ళకు అందు బాటులో వస్తుందన్నారు, కాని ఆ సెంటర్ పెట్టి ట్లు లేదు. దీని విషయములో ప్రభు త్వము జోక్యము కలుగచేసుకోవాలి. ఇక ఎక్సైజ్ డిమాండు సంగతికి వస్తే, గాంధీ గారు పోయినారు గాబట్టి గాంధీగారు వద్దన్నారు, కాని బ్రాందీగారు గవర్నమెంటు లెక్కల్లోకి రావడములేదు, త్రాగేవారున్నారు, కాని కంట్రాక్టర్స్, ఆఫీసర్స్, వారే చూసుకుంటున్నారు. ప్రభుత్వానికి డబ్బు రావడములేదు. ప్రొహిబిషన్ తీసివేయమంటే ప్రొహిబిషన్ వుండకూడదనిగాదు, అది అమలు జరుగడములేదు గాబట్టి ప్రభుత్వానికి డబ్బు అయినా వస్తుందేమోనని తీసివేయడము అయింది. కాని రావడములేదు, డబ్బు లెక్క చెప్పారు. కాని యింతకన్న ఎక్కువ లువాలి. దానిని సరిచేయవలసిన అవసరము వుంది. గట్టిగా పనిచేసేవారిని ఆ డిపార్టుమెంటునుండి మార్చివేస్తున్నారు. పార్థసారధి గారిని రెవిన్యూ డిపార్టుమెంటులో వేశారు. స్ట్రాంగ్ మనిషివుంటే తొలగించడము యీ ప్రభుత్వ విధానము. ఇక స్పిరిట్ దారిలో పోతుంటే డబ్బాలకు డబ్బాలు ఎవాపరేట్ అయిపోతున్నది. దానిని అరికడితే యింకా ఎక్కువ డబ్బు వస్తుంది. ఇక సేల్సుటాక్సు వుంది, ఎక్కువ పన్ను వేశారా ? తక్కువ వేశారా అనిగాదు. బాల్డర్ రిపోర్టును జ్ఞాపకము చేసుకుంటే క్లియర్‌గా తెలుస్తుంది. ఇన్‌కంటాక్స్, వెల్త్‌టాక్స్ గురించి చెప్పారు. ఇండియాలో 500 కోట్ల రూపాయలు ఎగ్గొడుతున్నారని చెప్పారు. ఎగ్గొట్టేవాడు పెద్ద మనిషి అవుతున్నాడు. యిప్పుకునేవాడు యిబ్బందిపడుతున్నాడు, యీ మొత్తము ప్రజల మీద పడుతున్నది. అసలు వేసినడబ్బు వసూలు చేస్తున్నారా లేదా ? ఇంతకుముందు వున్న కమీషనరును తొలగించి యింకొకరిని వేశారు. బాగానేవుంది, ఎంతడబ్బు వస్తుంది? ఎంత వసూలు కావాలి ? 51 కోట్లు వస్తుందన్నారు, కాదు, టాక్సు 150 కోట్లు వసూలు అవుతుంది, ప్రతి ఆఫీసరు అంచెలవారీగా ఖర్చుక్రింద పోతున్నది, లెక్కల్లోకి రావడము లేదు. టాక్సు తప్పించుకొని పోతున్నారు, యిక దొరికేది ఎవరు వారికి ? 20 వేలవరకు పన్ను వేయమని అన్నారు, సంతోషమే, కాని 20 వేల వారిని లెక్కలు చూపించడము

లేదని డిస్క్రిప్షన్ వుపయోగించి వేస్తున్నారు, పుస్తకాలు దిక్కులేవు. దీనిలో సెంట్రల్ సేల్సు టాక్స్ 4 కోట్ల 20 లక్షలు చూపించారు. విశాఖపట్టణము ఏమైందో చెప్పలేము. ఇది ఫాల్స్ ఎకౌంట్, ఎందువల్లనంటే, రెవిన్యూబోర్డు చేతిలోవున్న ఆర్డర్స్‌ను రెండు సంవత్సరాలనుండి ఎందుకు యివ్వరు ? ఫుడ్ కార్పోరేషన్ ధాన్యము కొన్నది, ప్రభుత్వము కొనిపించింది. కొనిపించిన ఎకౌంట్ తేలలేదు, యీ ఫిక్టియస్ లెక్కఎందుకు? అండర్ ది కన్సిడరేషన్ ఆఫ్‌ది రెవిన్యూబోర్డు అని ఎన్నినాళ్ళు ? ఉన్నదంటారా లేదంటారా ? ఒకమాట చెప్పండి, ఏడ్పించడానికి వారికి వుపయోగము, వసూలు చేయకుండా వుంచడానికి వీరికి వుపయోగము. ఎకౌంట్ రాకుండా వుండేది మనకా? ఈ సేల్స్‌టాక్స్‌లో లూప్‌హోల్స్ చాలావున్నాయి. వాటిని పరిష్కరించడానికి కమిటీని వేశారన్నారు. భూతలింగము కమిటీని. ఆ భూతము ఎప్పుడు బయటపడుతుందో తెలియదు. అది మనకు భూతముగాదు. డబ్బు ఎగ్గొట్టేవానికి భూతముగాదు. ఎవరైతే మర్యాదగా యిచ్చేవారుంటారో వారికి భూతము. ఈ భూతాన్ని - సరిగా ఆయన రిపోర్టుయిస్తే ఆ రిపోర్టు మాకుచెప్పాలి. సీక్రెటుగా వుంచారు ఎందుకు ? ప్లగ్గింగ్‌చేసి వచ్చేది వసూలు చేయాలి. కృపా పోనీయకండి. న్యాయంగా వసూలు చేయండి. అన్యాయంగా వద్దు. సేల్స్‌టాక్స్ విషయంలో కాటేజ్ యిండస్ట్రీస్‌కు ఎగ్జమ్షన్ యిచ్చాము అన్నారు. మళ్ళీ లేదన్నారు. వున్నది లేనిది తెలియదు, ఇదివరకు రిపోర్టు వ్రాసిన అతను చెప్పాడు. ఇస్తారా యివ్వండి, లేకపోతే లేదు అని చెప్పండి. ఇకపోతే రెవిన్యూ గురించి చెప్పాలి. ఈ రిపోర్టులో వున్న ఒక సంగతినిబట్టి యీ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. అదేమంటే, యిదివరకు తటపటాయించినా, యిప్పుడు జమాబందీని వుంచాలని ఒప్పుకున్నందుకు నేను అభినందిస్తున్నాను. చాలసంతోషం. ఫిర్కా లెవెలలోకూడా జమాబందీ చేస్తామన్నారు. యీ మెషనరీని వర్కింగు ఆర్డరులో పెట్టాలి. డిప్యూటి కలెక్టరులు ఉంటారనుకోండి. మన శాసనసభ్యులు అందరూ జమాబందీకి హాజరయి రైతుల విన్నపాలు వారికిచెప్పి పరసనల్ ఇంటరెస్టు లేకుండా అబ్జెక్టివ్‌గా సేవచేస్తే ఉపయోగం ఉంటుంది. తరువాత ఇప్పుడు కరువు వచ్చింది. ధాతకరువు జ్ఞాపకం వస్తోంది. అంత పరిస్థితులు లేవంటున్నారనుకోండి. గొడ్లకు మేత జానానికి తిండిలేదు. ఎక్కడో కొద్దిగా పండిన పంట రహస్యంగా ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేశారు. బాగా ధాన్యం పండే గుంటూరులో ఇవాళ బియ్యములేవు. సైకిళ్ళపయిన వచ్చేవారికి బియ్యంలేవు, ప్రొక్యురుమెంటు చేసిన ధాన్యానికి దుకాణాలు లేవు. ప్రభుత్వానికి చెబితే మాకు చేతకాదు అంటారు. కూలీలకు పనిలేదు. కరువు కాటకాలు ఉన్న పరిస్థితిలో డబ్బు ఖర్చుపెడతారనుకోండి, అప్పుతెచ్చి ఖర్చుచేస్తారు. కాని యీ కరువుపేరు చెప్పి మధ్యలోమింగే కరువుదాసులుంటారు. మనం తెచ్చిన డబ్బు నడుమలో మింగేస్తారు, వారిని కనుక అరికట్టకపోతే సీరియస్ కండిషన్సు వచ్చి లా అండ్ ఆర్డరు భగ్నమవుతుంది. ఎడ్మినిస్ట్రేషనులో మంచి అట్‌మాస్ఫియరు కావాలి. వాటరు రేటు తగ్గించామన్నారు, సంతోషం.

భూసంస్కరణల విషయం ఉంది. భూ సంస్కరణల విషయంలో మన ప్రభుత్వముకు స్లోగన్ తప్పించి యాక్షనులేదు. చాలామంది కౌలుదారులను వెళ్ళగొట్టారు. ప్రభుత్వా

నికి పిటీషనులు పెట్టుకుంటే వినదు. సీలింగ్సు తెచ్చాం అన్నారు. సీలింగ్సులో ఒక ఎకరమయినా ఇవ్వలేదు. 1960 నుంచి 71 వరకు ఇలాగేఉంటే ఒక ఎకరమయినా పంచకుండా సిగ్గులేకుండా యీ ప్రభుత్వం మాట్లాడుతూంది. ఒక ఎకరమయినా పంచలేని ప్రభుత్వం సీలింగ్సు తెస్తుందంటే ఎవరు విశ్వసిస్తారని అడుగుతున్నాను. నేను కొంచెం స్ట్రాంగుగా చెప్పినట్లున్నాను. బాధతో చెప్పవలసివచ్చింది. కేంద్రప్రభుత్వం 10 ఎకరాలు స్టాండర్డు నిర్ణయిస్తే మీరు అమలుచేయలేదు. తరుగాత శివాయిజమా భూములు 1,20,000 ఎకరాలు పెద్ద భూస్వాముల చేతులలో ఉంటే, జమీందారు చేతులలో ఉంటే అవి వసూలు చేయలేదు. ఇందాక వెంకటరెడ్డిగారు యీ లాండ్ డిస్ప్యూట్ బబుల్‌ను బరస్ట్ చేశారు. ఈ భూములన్నీ ఇస్తున్నామనేది ఏ సంవత్సరానికా సంవత్సరం మన కాళ్ళదగ్గరకు వచ్చినవారికిస్తారా ? మన కాళ్ళదగ్గర పొలిటికల్ మొహమాటము, ఆఫీసరుల దగ్గర లంచగొండితనం మొహమాటము ఉన్నది. ఇందువలన వారు పొలాలకు పోకుండా మా వెంబడి తిరుగుతుంటారు. అందుకని మీరు ఇచ్చేది పరమనెంటుగా ఇవ్వండి. లెనిను మహాశయుడు చెప్పాడు. ఇండివిడ్యువల్‌గా పొలాలుఇస్తే ఉపయోగ ముండదు వారు డెవలప్ చేయలేరు, కలెక్టివ్ ఫార్మింగు కావాలన్నారు. మనము అమ్మమ్మా కలక్టివ్ ఫార్మింగ్ కమ్యూనిజము అంటాము. ఒప్పుకోనంటారు. కాబట్టి యితులకు ఇచ్చేది పరమనెంటుగా ఇవ్వండి. సంవత్సరం సంవత్సరం కౌలువద్దు, ఎందుకంటే విలేజికరణం చేతిలో భూమి ఉంటుంది. విలేజి మునసబు యల్. డి. సి. చేతిలో మన బ్రతుకంతా ఎడ్మినిస్ట్రేషను ఉంటుంది. ఇది మారాలి. కరువు ఎదుర్కొనడానికి ప్రభుత్వం తీవ్రమయిన చర్యలు తీసుకుంటుందని ఆశిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. నిరంజనరావు (మల్లేశ్వరం) :- అధ్యక్షా, రెవెన్యూ డిమాండులో కొన్ని ప్రతిపాదనలు చేశారు. పట్టాదారుల పాస్‌బుక్కుల విషయాలు, క్రెడిట్ పాస్ బుక్కుల విషయాలు ఫిర్కావైజు జమాబంది గురించి వాటర్ రేటు తగ్గింపు గురించి, డి. ఒ. 2204లో ఫారెస్టు, రెవిన్యూ కలిపి ఫారెస్టు లేనిచోట్ల పట్టాలివ్వాలని కొన్ని ప్రతిపాదనలు చేశారు. కాని ఇబ్బంది వాటిని ఆచరణలో పెట్టడములో ఉన్నది. ప్రభుత్వ ప్రతిపాదనలు అమలులో ఉండాలంటే యంత్రాంగం కూలంకషంగా అర్థంచేసుకుని వ్యవహరించాలి. ప్రభుత్వము కూడ తన యంత్రాంగం కష్టసుఖములు చూడాలి. అప్పుడే అనుకున్న ప్రతిపాదనలు అమలు కాగలవు. అయితే ఇప్పుడు పెద్దలు గోపాలకృష్ణయ్యగారు చెప్పారు. భూమిగురించి లెక్కలు కావాలంటే కరణం చేతిలో ఉంటాయి. శక్రటేరియట్‌లో యల్. డి. సి. చేతిలో ఉంటాయి. మనరాష్ట్రప్రజలు ఎక్కువగా వ్యవసాయంపయిన ఆధారపడి వున్నారు. భూసంస్కరణలు అవసరం. భూసంస్కరణలు సక్రమంగా అమలు చేయడంతో కరణం ప్రాముఖ్యత ఎంతోవుంది, ఇక విషయం చెబుతాను. తెలంగాణాలో పది సంవత్సరముం క్రితము గుజ్జుల దశరథరామయ్య వెర్సెస్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ సంబంధించి సుప్రీమ్ కోర్టువారు వతందారుల వారసత్వాన్ని చెల్లదని 1961లో తీర్పుఇచ్చారు. యీ తీర్పు ఆంధ్రప్రాంతమునకు చెందినది. అది తెలంగా

ఐకు జి. వో. యస్. 1904లో 21-11-61న విడిపారు. ప్రభుత్వానికి వతందారుల సంఘాలు ఇతరుల రిప్రజెంటేషన్లు ఇచ్చాయి. ప్రభుత్వ నిగ్రహాయంకమ అప్పటి రెవెన్యూ మంత్రి వి. బి. రాజుగారు తెలిపారు. వతందారులు అంటే చెద్దతలంపులేదు. యీ తీర్పు తెలంగాణా వతందారులకు వర్తిస్తుందా అనేది ఇంటర్ ప్రిటేషను హైకోర్టునుంచి తెస్తే ప్రభుత్వానికి అభ్యంతరం లేదన్నారు. వతందారులు రిట్ పిటిషను నెంబరు 1575 2167లో హైకోర్టులో రిట్ 15669 26-10-70న హైకోర్టునుంచి తీర్పుచెప్పారు. పది సంవత్సరములు దాటినా ప్రభుత్వం ఏమి చేయలేదు. హైకోర్టు తీర్పు ఇచ్చినా కలెక్టరులకు తెలియచేయలేదు, ఇది డెమొక్రటిక్ గవర్నమెంటుకు మంచిదికాదు. మన పాలసీ మారకపోతే ప్రజలలో విశ్వాసం పోతుంది. కాబట్టి ఇప్పటికయినా ప్రభుత్వం తప్పని సరిగా ఈ విషయాన్ని అంతా కూలంకషంగా చర్చించి ప్రభుత్వం వెంటనే ఆదేశాలు మన కలెక్టర్లకు, తహసిల్దార్లకు పంపించి దాన్ని గురించి తగినటువంటి చర్యలు తీసుకోవలసినదిగా కోరుతున్నాను. అయితే ఒకవేళ ఈ వ్యవస్థ మంచిగా పనిచేయడంలేదు అనే అభిప్రాయం ఉంటే మహారాష్ట్రలో ఈ రకంగా ప్రోపర్టీగా గుర్తించి దానికి ఏదో కొంత కంపెన్సేషన్ చేసి వాళ్ళు తీసుకొన్నట్లుగా తెలిసింది. అదే పద్ధతిపైన ప్రభుత్వం అటువంటి చర్య తీసుకోవచ్చు. మనం జాగీర్దార్లు తీసుకొన్నాము. ఈ సంస్థానాలు తీసినాము, ఇంకా రాజాధిరాజులను అందరినీ తీసినప్పుడు ఈ వ్యవస్థను తీసివేయడం అంత పెద్దవిషయం కాదు. కనుక తగినటువంటి నిర్ణయం సమయంలో తీసుకుంటే వాళ్ళ సహకారం కూడా మనకు సక్రమమైన పద్ధతిలో దొరుకుతుంది. దీని గురించి వతందారులలో ఒకరకమైన అలజడి ఉందని మాత్రం ప్రభుత్వానికి చెబుతూ సెలవు తీసుకొంటున్నాను.

Shri K Brahmananda Reddi :- I want to tell the House regarding backward districts of the State. It has been finally decided by the Government of India on the recommendations of the State Government, for industrial development and concessional finance from Banks etc all the four districts of Rayalaseema, 7 districts of Telangana except Adilabad and Hyderabad; and, Srikakulam, Nellore and Ongole, all these 14 districts have been agreed to by the Central Government, treating them as backward districts in the State

(Shouts)

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- ఇప్పుడు ఆదిసరే. ఎందుకంటే డిస్ట్రిక్టు క్రైటీరియా తీసుకొన్నారు కనుక మీరు నిర్ణయించాము అన్నారు. కాని గవర్నమెంటు ఇంకో పాయింటుకూడా వ్రాసిందని మీరు ఒకసారి చెప్పారు. అన్యం డిస్ట్రిక్టు కాకుండా తాలూకా ఏరియాకే గాక లోకల్ ఏరియాకూడా ఆలోచిస్తున్నామని.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- దీనిలో రెండు ఉన్నాయి. 1. బ్యాక్‌వర్డు డిస్ట్రిక్ట్సు. ఆ బ్యాక్‌వర్డు డిస్ట్రిక్ట్సులో ఇదివరకు కడప, శ్రీకాకుళం, ఒంగోలు వగైరాలకు పేర్లు వచ్చాయి. ఇప్పుడు ఫైనల్‌గా లెటరుకూడా వచ్చింది. దానిప్రకారం All the four districts of Rayalaseema, all the 7 districts of Telangana except Adila-

bad and Hyderabad i. e., Nizamabad, Kareemnagar Khammam, Nalgonda, Medak, Mahaboobnagar and Warangal have been included.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :- అదిలాబాదులో కొన్ని పరిశ్రమలు ఉన్నాయి. అది బ్యాక్‌వర్డు ఏరియా కదండి.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- అది ఫర్దర్‌గా ఆలోచిద్దాము. ముందు ఇప్పుడు వచ్చినవి చూడండి. బ్యాక్‌వర్డు స్టేట్స్‌కు ఎంపైర్ కంట్రీలో ఉన్నటువంటి బ్యాక్‌వర్డు స్టేట్సులో ఆంధ్రప్రదేశ్ ఒకటి. కాబట్టి Srikakulam, Nellore and Ongole have been included among for industrial development and concessional finance from Banking institutions etc. మేము ఏమి ప్రపోజు చేశాము అంటే కొన్ని డిస్ట్రిక్టులను కలిపి ఒక జోనుగా ఒక డిస్ట్రిక్టు సైజుగా ఏర్పాటు చేశాము : A zone equal to the size of a district and such are two in number for the State. There are two such zones of the size of a district both in Telangana area and Rayalaseema area. దానిలో కొంచెం చిన్న కాంటిగ్యుటీ పేచీవున్నది. బహుశా 10, 15 రోజులలో సెటిల్ అవుతుంది. అది బ్యాక్‌వర్డు జోను. The zone equal to the size of a district will get 10% subsidy also for industrial units that are started there,

Sri K. Rami Reddy :- I want a clarification. హైదరాబాదు సిటీలో తప్ప మిగతా హైదరాబాదు డిస్ట్రిక్టు ఏ రూరల్ ఏరియాస్‌లోను ఇండస్ట్రీసు లేవు. మరి అందులో హైదరాబాదు డిస్ట్రిక్టు ఎందుకులేదు ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- ఇంకా ఏమి క్లారిఫికేషన్స్ లేవు.

श्री गङ्गन्ना :- अध्यक्ष जी। रेवेन्यु और दूसरे विभागों के जो डिमांड्स पेश हुये हैं । उन की दिल से ताईद करता हूँ। यह बहुत अहम डिमांड है। जिस प्रकार आदमी के दिल को धक्का लगने के बाद हार्टफेल हो जाता है, दिमाग पर असर हो तो वह पागल हो जाता है उसी तरह रेवेन्यु काश्तकारों के लिए यह रेवेन्यु का महकुमा है। इसीलिए इस की अहमियत है। काश्तकारों के हालत जानने वाले मिनिस्टर के हाथ में यह महकुमा है और इस में काबिल आफीसर्स भी हैं मुझे अभीष्ट है कि वह काश्तकारों के मसायल की अच्छी तरह हल करेंगे।

लाउनी से जमीनों का बटवारा तो हो चुका है लेकिन किस के हुदूद कहाँ तक है उस का सरवे आज तक नहीं हुआ है। जिस के कारण काश्तकारों में आपस में झगडे पैदा हो रहे हैं और वह अदालतों में जा रहे है इसलिए अगर उन का सरवे हो और हुदूद नुमाई होजाउे और

जमाबन्दी में अमल हो जाए तो यह बातें खतम हो जाऐंगी और उन को लोन लेने में भी सहूलत होगी।

एक और बात यह कि काश्तकार इतनी मेहनत करके फसल उगा कर गल्ला बाजार में लेजाता है तो वह चोर समझा जाता है। उस को पटवारी से और पंचायत से सर्टिफिकेट लाना पडता है। फिर ३ फीसद व्यापारी काट लेता है। अगर आजादी के २५ साल बाद भी हम इस का इन्तेजाम न कर सकें और काश्तकार को ऐसी तकलीफ हो तो अफसोस का बात है। मैं सरकार के साथ हूँ और सरकार मेरे साथ लेकिन मुझे यह कहना पडता है कि जब तक हम काश्तकारों के सुख दुःख को न देखें उन की मुशकिलात को दूर न करें हम अपना फर्ज पूरा नहीं कर रहे हैं। मुझे विश्वास है कि हमारे मुख्य मंत्री जो बहुत अच्छे और अनुभवी हैं उन के जमाने में इन बातों का जरूर हल निकाला जाएगा।

रेवेन्यु, समाज में रीढ की हड्डी की तरह होता है। जिस तरह आदमी रीढ की हड्डी के बगेड खडा नहीं रह सकता उसी तरह रेवेन्यु का भी हाल है। मैं अधिक समय न लेते हुअे हमारे राज्य में दुर्दशा है उस पर अपने खयालत जाहेर करूंगा। मैं परसूं ही अपने एरिया को दो दिन के लिए गया था। लेकिन वहाँ की हालत देख कर मेरे कदम वहाँ से नहीं हट सके। गाँवों में गरीब, मजदूर, काश्तकार भूखे हैं। उन को आधा पेट पाऊ पेट भी खाना नहीं मिल रहा है। यह बदनसीबी है या भगवान का कोप है, एक तरफ तो बारिश ज्यादा होकर गाँव तबाह हो रहे हैं और दूसरी तरफ बारिस न होने से तबाह हो रहे हैं। यह हम सब की परीक्षा का समय है यह सरकार की परीक्षा है, नेताओं की परीक्षा है हम सब को इस परीक्षा से गुजरना जरूरी है। मैं वहाँ गया तो ५०० कुनटल अनाज जमा करके अंबील और गुड़ लु रोजाना लोगों को खिलाने पिलाने, पूरे गाँव के लिए एक ही चूल्हें पर तैयार करके लोगों में तकसीम करने का इन्तेजाम किया हूँ चना जवार जो भी मिल सका उस से शुरू किए हैं। लेकिन इस से कुछ नहीं होता। इसलिए मेरी प्राथना है कि सरकार इस पर अच्छी तरह विचार करे। जिस आदमी के बीवी बच्चे भूखे हो उस के दिल का हाल उसी से पूछिए। आप भी पबलिक के आदमी है। आप भी हैदराबाद में घर घर जाते हैं। मुझे खुशी है कि हमारे

मुख्य मंत्री यहाँ बैठे हुअे हैं। उन ही से यह मसला हल हो सकता है। फाइनांस मंत्री भी बहुत बडे, मोटे, ऊँचे आदमी हैं। मैं समझता हूँ कि उन का दिल भी उतना ही खुला होगा। मैं आशा करता हूँ कि वह इस नाजुक समय पर फाइनांस को अवाम की भलाई के लिए खोल देंगे।

इस के बाद लोन की समस्या है। हर ताल्लुके में डेढ दो सौ ग्राम होते हैं। हर एम. एल. ए. के हलके में भी लग भग उतने ही गाँव होते हैं। अगर एक एक हलके लिए एक एक लाख रूपये लोन दे तो हर गाँव के लिए ५, ६ सौ से ज्यादा तकसीम नहीं कर सकेंगे। इस से क्या हो सकता है। हमें काश्तकारों और मजदूरों को मजदूरी देने का प्रोग्राम ठीक ढंग से बनाना चाहिए। इस के लिए ज्यादा दफतरियत में न जाते हुअे फील्ड में जाकर काम करना चाहिए। कल ही चीफ मिनिस्टर से मेरी बातचीत हुई। मुझे खुशी है कि उन्होंने भी दुःख प्रगट किया और हमदर्दी जाहेर की कि हमारी जनता पर अैसा बुरा वक्त आया है उन्होंने भी कहा कि मैं घर घर गाँव गाँव फिरूंगा और लोगों को ज्यादा से ज्यादा रिलीफ दिलाने की कोशिश करूंगा। हमारी खुशनसीबी है कि हम को अैसे चीफ मिनिस्टर मिले हैं। मैं यह भी कहूँगा कि जानवर जो मजदूर और काश्तकार की सहायता करते है वह भी आज मर रहे हैं। हमारा फर्ज हो जाता है कि भूखे रहने वाले लोगों और जानवरों की मदद करें उन्हें बचाअे। तब की हम मानवता के भक्त, गाँधीजी के शागिद और पंडितजी के वंशज साबित हो सकते हैं। मैं मुख्य मंत्री जी से प्रार्थना करूँगा कि वह ज्यादा से ज्यादा लोन की व्यवस्था करें मैं यह नहीं कहता कि यह भारी जिम्मेदारी केवल सरकार ही की है। हम लोग भी लोगों से चन्दा या आनज हासिल करके फ्री बाटने की व्यवस्था कर सकते हैं। यह समय घर में बैठने का नहीं है हमें देहातों में जाकर काम करना चाहिए जिस तरह जंग में दिन रात काम करते हैं उसी तरह हमारे आफीशल्स भी और नानआफीशल्स भी काम करके इस दुशकाल और तकलीफ का मुकाबेला करना चाहिए। इस से लोग भी महसूस करेंगे कि हमारे दुःख दर्द को समझने वाला भी कोई है। मैं ज्यादा वक्त नहीं लेता, मैं अपना अखलाकी फर्ज अदा करते हुअे आप से रुखसत होता हूँ। जय हिन्द ॥

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- అధ్యక్షా. నేను ట్రాన్స్‌ఫర్ ఆఫ్ టీచర్సు విషయంలో ఒక కాల్ అటెంషన్ యిచ్చాను. నా చేతికి అసెంబ్లీ సెక్రెటరీయట్ నుంచి ఒక లెటరు వచ్చింది. దానిలో ఏమన్నారంటే "The Member can raise the question during the disicussion on Panchayathi Raj on 8 th August". ఈ లెటరు 9-వ తేదీన వ్రాసారు. 11న మాకు యిచ్చారు.

Mr. Deputy Speaker :- I will find out why this delay.

శ్రీ ఆర్. మహానంద :- ఈ రెవెన్యూ శాఖ మొత్తం రాష్ట్ర ప్రభుత్వానికి తల్లి శాఖ వంటిది. ఈ శాఖద్వారా అన్నిరకాల పనులు జరగాలి. అందువల్ల రెవెన్యూ మంత్రిగారి రాజకీయ జీవితము మొదటినుంచి చూస్తే, చెప్పినటువంటి ఉపన్యాసములు చూస్తే మంత్రి అయిన తరువాత డిపార్టుమెంటు నోరు, చెయ్యి, కాలు కట్టేసిన పరిస్థితిలో ఉన్నారా, 144 సెక్షన్‌లో వున్నారా అనేది మాకు చాలా బాధ కలుగుతోంది. ఆయన మంత్రిగా అనుకోకుండా ఫ్రీగా యాక్ ఏ తిమ్మారెడ్డిగారిలా ఆలోచించినట్లయితే ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చే అవకాశం వున్నది. అనుభవం వున్నది, శక్తి వున్నది ఆయనకు. కాని అంగట్లో అన్నీ వున్నాయి, అల్లుడినోటిలో శని అన్నట్లు వుంది. అంతకు తప్ప ఏమీ కనబడడంలేదు. అదీ కాకుండా ఫేమిన్ కోడ్ ఎప్పుడో వ్రాసారు. కాలానికి అనుగుణమైనదికాదు. ఫేమిన్ కోడ్ రూల్సుకూడా ప్రస్తుతం అనుభవాలు దృష్టిలో పెట్టుకొని ఆచరణలో ఎట్లాంటి యిబ్బందులు వస్తున్నాయో చూసుకొని ఫేమిన్ కోడ్‌ను కూడా మార్చాలని తమద్వారా మనవి చేస్తున్నాను. ఈ Chronic drought affected areas ప్రభుత్వంవారు 72 తాలూకాలుగా నిర్ణయించారు. ఈ 72 తాలూకాలను అభివృద్ధి పరచడానికి ఏమైనా స్కీము తయారు చేస్తున్నారా ? తయారు చేయడం లేదు. ఉపయోగమైన స్కీములు తయారుచేసి శాశ్వత కరువు నివారణ పథకాలు ఆచరణలో పెట్టడానికి ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను. శిస్తూ రెమిషన్ రూల్సు విషయంలో కూడా చాలా యిబ్బందులు వున్నాయి. బూజుపట్టిన రూల్సు. ఒంగోలు కలెక్టరు 28 ఫిబ్రవరిలో జిల్లాకు సంబంధించిన శిస్తు రెమిషన్ యివ్వవలసిన పరిస్థితులు, అత్యవసర పరిస్థితులు ప్రభుత్వానికి వ్రాస్తే ఆర్డరు పోలేదు. భూమి శిస్తు రివిజన్ రూల్సు 16-బిని వారు వ్రాసివున్నారు. దాని ప్రకారం ఆచరణలో పెట్టడానికి వీలులేకుండా వున్నది. లెక్కలుకూడా వున్నాయి. స్టాండ్‌స్టిల్‌గా నిలబడిపోయినవని మనవి చేస్తున్నాను. కాబట్టి యీ రెమిషన్‌రూల్సుకూడా మార్పుచెయ్యాలి. సర్వే అండ్ సెటిల్‌మెంట్స్‌లో లోపాలు వున్నాయి. సెక్షన్ 11-ఎ ప్రొవైసోక్రింద చేయబడే Abolition Act విషయంలో ఎన్నోసార్లు బాధలు ఏకరువు పెట్టాము. 119 మంది శాసనసభ్యులు ముఖ్యమంత్రిగారికి యీ యిబ్బందులను తొలగించడానికి, విన్నవించుకొన్నారు. ఈ విషయంలో బాధపడేవారిని కనికరించాలని మనవి చేస్తున్నాను. ఎక్కడా ఏమీ కదలడం లేదు. రెవిన్యూ మంత్రిగారు, సెటిల్‌మెంటు అధికారులు, యిక్కడ శాసనసభ్యులు, మిగతా పెద్దలు సమావేశము జరిపారు. న్యాయమైన కేసులు తీసుకోవాలి. వందల, వేల ఎకరాలు జమీందారీలకు కట్టిపెట్టనవి తీసుకోవాలని మేము

చెప్పాము. అలాంటివి ఏదైనా ప్రభుత్వ అధికారులద్వారా ఇతర జిల్లాలవాళ్ళు సంపాదించుకుంటే దానిని మీరు రద్దు చేయండి. 11-ఏ ప్రొవిజన్ క్రింద హైకోర్టుకుపోయే అధికారం గవర్నమెంటుకు లేదు. అవి రెవెన్యూబోర్డుకు యిచ్చారు. రెవెన్యూ బోర్డు తప్పుల తడకగా వ్యవహరిస్తున్నారు. అసిస్టెంట్ సెటిల్‌మెంటు ఆఫీసరు వద్దంటే, జిల్లా సెటిల్‌మెంటు ఆఫీసరు వద్దంటే, డైరెక్టర్ ఆఫ్ సెటిల్‌మెంట్ ఆఫీసరు వద్దంటే రెవెన్యూ బోర్డుకు వచ్చేసరికి వందల ఎకరాలు దాఖలుచేసి పట్టాలు యిచ్చే విషయం మీద తమకు నేను మనవి చేస్తున్నాను. అందువల్ల ఈ సెక్షను 11-ఏ క్రింద ప్రభుత్వానికి అధికారం యిచ్చేది సవరించాలని మనవి చేస్తున్నాను. ఈనాములకు సంబంధించి ముఖ్యమంత్రిగారు రావణాసురుడి కాష్టం ఏమిటో తెలియదన్నారు. ఈ ఈనాములు రద్దు చేయడానికి మొదలు పెట్టింది వారికి తెలియదా? వారు మద్రాసు రాష్ట్రంలో మనం ఉన్నప్పటినుంచి శాసన సభ్యులుగా ఉన్నారు. ఈ ఈనాముల విషయంలో రైతులగోడు ఏదోకూడా వారికి తెలుసు.

నరసరావుపేట తాలూకాలోకూడ వున్నాయి. మరి సుప్రీం కోర్టుకు పోయినప్పటికి దిక్కు లేకుండా వున్నాయి. రెవెన్యూ మంత్రులు మారిపోతున్నారుగాని దీనికి ఏమి పరిష్కార మార్గము కనపడడంలేదు. ఈ సెక్షన్ 3 (2) (డి) ని కూలంకషంగా పరిశీలించి ఎంత తొందరగా మార్పుచేస్తే అంత మంచిది. కొన్ని కుటుంబాలు బాగుపడతాయనే విషయము ప్రభుత్వ దృష్టికి తమ ద్వారా తెస్తున్నాను, ఈ గ్రామ లెక్కలుకూడ, దాదాపు 32, 33 వరకు కూడా వున్నాయి. ఇవన్నీకూడా సింప్లిపై చేయాలి. సింప్లిపై చేయడానికి లోగడ వున్నటువంటి గ్రామీణ వ్యవస్థ ఇంకా దానిని పకడ్‌బందీగా చేయాలి. ఇది చాలామంది సభ్యులు చెప్పారు. అయ్యా కరణాలను తీసివేయండి, మునసబులను తీసివేయండి అని. వీరిని తీసివేసే పరిస్థితులు లేవు. మీరు తీసివేయకపోయినా, కనీసం ఈ లెక్కలను కుంచింపచేసి, కొద్దిగా ఉండేటటువంటి సంఖ్యను తగ్గించి. గ్రామీణ వ్యవస్థను కాస్తా పకడ్‌బందీగా ఉండేటట్లు చేయకపోతే చాలా అన్యాయము జరుగుతుందని మనవి చేస్తున్నాను. పట్టాదార్ల పాస్ బుక్కు తయారు చేస్తామని అన్నారు, చాలా సంతోషము. కనీసం వీరి హయాములోనైనా అది ఒక మంచి కార్యము చేసి ఇదిగో తిమ్మారెడ్డిగారు చేసినారని ఒక పేరు సంపాదించుకొమ్మని నేను మనవిచేస్తున్నాను. ఇక ఈ బంజరుభూముల విషయంలో కలిగినటువంటి వారి దగ్గర ఉండేటటువంటి శివాయిజమా భూములను మీరు వదిలించడంలేదు. ఈరోజు 20, 30 లక్షల ఎకరాలు మీరు పంచుతాము అన్నారు. లోగడ వారు చేసుకొంటున్నటువంటి ఏక్‌సాల్ పట్టాలే యిచ్చారుగాని లేక కాశీగా ఉన్నటువంటి వాటిని యిచ్చారేగాని ఈరోజు పెద్దపెద్ద రైతులు ఎవరైతే శివాయిజమా భూములు అనుభవిస్తున్నారో వాటిని వదిలించడానికి నంబరు 7, 6 నోటీసులు సక్రమంగా ఇవ్వక ఉద్యోగులు వారు లాలూచిపడి దానివలన లక్షలు, వేలు ఎకరాలు ఇంకా పెద్దవాళ్ళ దగ్గిరే ఉన్నాయి. ముందు ఆ కార్యక్రమము తీసుకోవాలి. మీకు వున్నటువంటిది మీరు యివ్వడంకాదు ఘనకార్యము. ఎవరైతే అక్రమంగా అనుభవిస్తున్నారో వాళ్ళ దగ్గరనుంచి

మిగులు భూములు రాబట్టి పేదవాళ్ళకు ఇచ్చేటటువంటి కార్యక్రమము మీరు మొదట తీసుకోవాలి. అంతేకాకుండా, ఇదివరకు ఆ లెక్కలు తయారుకాలేదు. అది ఒకటే కాకుండా ఈ గ్రామాలలో ప్యాశ్చర్ పోరంబోకులు అని వున్నాయి. అవన్నీ పంచాయితీలకు వెస్టు చేస్తే, ఇప్పుడు కలెక్టర్లు ఏమి చేస్తున్నారు అంటే అక్కడ గ్రామాలలో ఉండేటటువంటి పశు సంపదను, వారియొక్క అవసరాలను గమనించకుండానే నేను ఇంతకుందుము చెప్పినట్లు, పెద్దపెద్ద రైతులకు, శివాయి జమా దార్లకు వాళ్ళకే కట్టిపెట్టి ఇవన్నీ విత్ డ్రాచేసి కలెక్టర్సు మేము క్రాష్ ప్రోగ్రామ్సు ఇస్తున్నామని అంటున్నారు. ఇది ఎక్కడి అన్యాయము ? పశువులకు మేత లేకుండాపోతే, ఆవి అంబా అని అరిస్తే, మరి ఈ విధంగా కరువు కాటకాలు రాకుండా ఎట్లుంటాయి అనేది గవర్నమెంటు గమనించాలి. రెండవది, మాకు కొత్తగా ఒంగోలు జిల్లా పెట్టారు. సంతోషము. మీదంతా వెనుకబడిన ప్రాంతము. మిమ్ములను అభివృద్ధి చేయడానికి పెట్టామని అన్నారు. మరి మా జిల్లాకు ఏమి గ్రాంట్లు యిచ్చారని అడుగుతున్నాను. మరి అందరితోపాటు 3, 4 లక్షలు అంటే ఏమవుతుంది ? అందులో 9 తాలూకాల్లో 6 తాలూకాలు కరువు ప్రాంతాల్లని గవర్నమెంటే ఒప్పుకొన్నారు. అందువల్ల ఒంగోలు అభివృద్ధి కావాలంటే అక్కడ బిల్డింగ్సుకుగాని. తక్కావి లోన్సుకుగాని, కరువు పనులకుగాని తగినంత ఇవ్వవలసిన అక్కరలేదా ? ఏదో కనీసం ఈ ఇండస్ట్రీస్ ప్రోగ్రాము క్రిందనైనా మా జిల్లాను చేర్చినట్లుగా ఉత్తరువు వచ్చిందన్నారు. అది చాలా సంతోషమైన విషయము. అందుకు ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను. ఈ సందర్భంలో సేల్సు టాక్సు విషయం గురించికూడ ఒక మాట చెప్పుతాను. ఈ సేల్సుటాక్సు మనకు కామధేనువు. దానినుంచి కోట్లు రూపాయలు రావలసియున్నది. కానీ ఈ యంత్రాంగము చాలా లూజ్‌గా వున్నది. దీనికి సరిగా గ్రిప్ కొట్టేటటువంటి పరిస్థితి లేదు. కనుక ఈ యంత్రాంగాన్ని చాలా పకడ్‌బందిగాచేసి, ఇంకా దానిని కాస్త విస్తృతపరచి రెయిడ్‌చేసి అయినాసరే, న్యాయంగా రాబట్టవలసినటువంటివారి దగ్గర ఎందుకు ఈ టాక్సు రాబట్టడం లేదని ? ఎంతోమంది దొంగ లెక్కలు తయారుచేసి, బోర్డులు మార్చి, పేర్లు మార్చి మోసము చేస్తున్నందువలన ప్రభుత్వానికి రావలసినంత రాకుండా పోతున్నది. కనుక అదికూడ గట్టిగా రాబట్టాలని మనవిచేస్తున్నాను. ఇక ప్రొహిబిషన్ విషయంలో కూడ, ఇప్పటికికూడ కావలసినన్ని ఆరక్ షాపులు, డిపోలు ఇష్టం వచ్చినట్లు జరుగుతున్నాయి. ఇక్కడేమో ఏదైతే రెంటెడ్‌కు తీసుకొంటున్నారో వారు పూర్తి కోటాను డిపోనుంచి తీసుకొనే పరిస్థితిలో లేకుండా పోతున్నారు. ఇక్కడ దొంగగా తయారు చేసినవారి దగ్గర తక్కువరేటుకు దొరుకుతున్నందువలన, ఈ రెంటుకు తీసుకొంటున్నవాడు తన దగ్గర ఖర్చు కానందువలన తక్కువ కోటా తీసుకొంటున్నాడు. దానివలన ఎక్సైజు డ్యూటీద్వారా ప్రభుత్వానికి రావలసినటువంటి వరుమానం తగ్గిపోతున్నది. అలాంటిది లేకుండా చేయడానికి ఇటువంటి ఇల్లిసిట్ డిస్టిలేషన్ లేకుండా చేయాలి. అది చేయడానికి [illegible] మిషనరీ ఎక్కువ చేయాలని తమ ద్వారా ప్రభుత్వానికి మనవి

శ్రీ బి. నిరంజనరావు :- అధ్యక్షా, ఈనాడు ఈశాఖనుగురించి చెప్పాలంటే, ఇంటిపేరు కస్తూరివారు, ఇంటిలో అంతావాసన ఉన్నట్లు ఉన్నది. ఎందుకంటే ఒకసారి తిమ్మారెడ్డిగారు పోల్చుకొన్నారు. ఆయన పరిస్థితి ఏవిధంగా ఉండేది అంటే పాండవ పట్టమహిషిని తీసుకొన్నారు, అన్యాయం, అయినా చివరకు ఏమి చేయలేని స్థితిలో ఉండిన ధర్మరాజువలె వున్నానని అన్నారు. కాని నేను అలా పోల్చను. ఎందుకంటే, వారిని నేను ఆదర్శ గృహిణితో పోలుస్తాను. ఎందుకంటే వారికి ఎన్నోచేయాలసి ఉంది. అయితే భర్త తీసుకొనివచ్చి ఇస్తేకదా గృహిణి చేసేది. మరి బ్రహ్మానందరెడ్డిగారు అసలు ఈ శాఖను మార్చడంలేదు. వారికి తెలియనటువంటిది కాదు. మనము చెప్పే దేమో సోషియల్ జస్టిస్ అని ఎన్నో చెప్పుతున్నాము. మరి యంత్రాంగాన్ని మార్చర పోతే ఇవన్నీ ఏ విధంగా అమలు జరుగుతాయి. బ్రిటీష్‌వాళ్ళు ఆ రోజులలో రెవిన్యూ వసూలు చేసుకోడానికని ఈ రెవిన్యూ డిపార్టుమెంటును పెట్టారు. ఆ రోజులలో డబ్బు వసూలు చేయడం ధ్యేయము. ఈవేళ ధ్యేయము మారిపోయింది. ప్లాన్సు మారినాయి. ఆలోచనలు మారినాయి. ఎన్ని మారినా అదే వ్యవస్థ ఉంటున్నది. కలెక్టర్లు ఏదో చాలా చేయాలని, అందులో వాళ్ళు ముఖ్యమంత్రిగారి ఉపన్యాసము విన్నతరువాత, ఈ వీకర్ సెక్షన్సును ఇంప్రూవ్ చేయాలని వారికి ఉత్సాహం ఉన్నది. కాని ఈ తాతల నాటి బూజు పట్టినటువంటి ఈ రూల్సు ఉండడంవలన మేము ఏమీ చేయలేకుండా పోతున్నామని అంటున్నారు. అందుచేత, మీరు విలేజిని ఒక అడ్మినిస్ట్రేటివ్ యూనిట్‌గా తీసుకొన్నారు కాబట్టి ఈ రోజు మీరు వీకర్ సెక్షన్సుకు సహకార సంఘాలు పెట్టండి, ఇంకొకటి పెట్టండి. ఏదైనా చేయండి. ఏమి చేసినా, విలేజి ముఖ్యము కాబట్టి, అక్కడనుంచి మార్పు తెస్తేగాని ఏమీ జరగదు. తరువాత సేల్సుటాక్సులో అనేక ఎగ్జంప్షన్సు ఇచ్చినారు 10 వేల నుండి 15 వేల వరకు ఇచ్చారు. అలాగే ఇన్‌కం టాక్సు కట్టేవాళ్ళకు ఎగ్జంప్షన్సు ఉన్నాయి. మరి రైతులు ఏమి అన్యాయము చేసినారు. అధ్యక్షా,? అయిదు ఎకరాలు లోపు ఉన్నవారందరికి సిస్తు మాఫీ....

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- 10 రూపాయలు సిస్తువరకు మాఫీ చేశాముకదా.

శ్రీ బి. నిరంజనరావు :- 50 సెంట్లు ఉంటే 10 రూపాయలు సిస్తుకాదు. అంటే 50 సెంట్లు ఉన్న వారికేనా.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- మీకు తెలియదేమో. 20 ఎకరాలు, 30 ఎకరాలు ఉన్నవారి ఎగ్జంప్షన్ వచ్చింది, మెట్ట భూముల వాళ్ళకు. మరి మాగాణి భూములు ఉన్నవారికి ఎందుకు చేయాలి ?

శ్రీ బి. నిరంజనరావు :- మరి 10 వేల నుండి 15 వేల వరకు సేల్సు టాక్సుకు ఎగ్జంప్షన్ ఇచ్చారుకదా, అంటే 2 వేల రూపాయలు, 2500 రూపాయలు నికర ఆదాయము ఉండేవాళ్ళకు ఎగ్జంప్షను ఇచ్చారు. అయితే 5 ఎకరాలు ఉన్నటువంటి మాగాణి రైతుకు ఎంత ఆదాయము వస్తుంది ఈవేళ, మీరు లెక్కలు తీయండి. క్రిష్ణా,

గోదావరి డెల్టాలో చూపించండి; 5 ఎకరాలు మాగాణి ఉన్నరైతుకు 2 పేళ్ల రూపా యలు ఆధాయము 5 ఎకరాల మీద వస్తున్నదేమో లెక్కలు తీసి చూపించండి. నేను ఒప్పుకొంటాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- దానికి దీనికి పొత్తేలేదు. ఇప్పుడు వాటర్ ఇవ్వడా నికి ప్రస్తుతము డబ్బు ఖర్చు పెడుతున్నాము. వ్యాపారం చేసుకొనేవాడికి ఏమి చేస్తు న్నాము పన్ను తీసుకోవడం తప్ప ?

శ్రీ బి. నిరంజనరావు :- ఆ వాటర్ రేటు కృష్ణా ఆనకట్ట కట్టినప్పుడిది, ఆ ఖర్చు అంతా ఎప్పుడో వచ్చింది. దాదాపు వందకోట్లు వసూలు చేశారు. అందువల్ల అది న్యాయం కాదు. ఈ పీకర్ సెక్షన్సు 5 ఎకరాల లోపున వస్తారు. ఇది మీరు ఆలో చన చేయక తప్పదు. ఎలక్షన్సు వస్తున్నాయి, ఈ సమస్య మీకు ఎదురు వస్తుంది. అం దులో సందేహము లేదు. పోతే, కొల్లేరు ప్రాంతములో లంక భూములు సాగుకు ఇచ్చారు. అక్కడ 5 సంవత్సరాలుగా అధిక వర్షాలుపడి వారు అది కట్టలేనటువంటి పరిస్థితిలో ఉన్నారు. కనీసం ఆ కొల్లేరు ప్రాంతములో ఉన్నటువంటి రైతులకు ఈ సిస్తు ఎగ్జంప్షను చేయమని కోరుతున్నాను.

మరి, ఈ వేళ రాష్ట్రములో కరువు వచ్చిందని తెలుసు. మరి కనీసం ఈ సం వత్సరానికైనా సిస్తులు వసూలు చేయడం, లోన్స్‌గాని, ల్యాండ్ రెవిన్యూగాని వసూలు చేయకుండా ఉండేందుకు ఆర్డర్సు ఇప్పించాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె. యస్. నారాయణ, (సికింద్రాబాద్) :- అధ్యక్షా. బ్యాక్‌వర్డ్ క్లాసెస్ వారికి ప్రత్యేకమైన సదుపాయాలు ప్రభుత్వం ఏర్పాటు చేయాలనే విషయానికి సంబం ధించి ఒక విషాదమైన గాధగా తయారైంది. ఎన్నోసార్లు యీ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ లిస్టు తయారుచేసినా ఎవరో హైకోర్టుకు పోవటం హైకోర్టు ఇది చెల్లదని తీర్పుచెప్పటం జరుగుతువున్నది. మొత్తం జనాభాలో నూటికి 60 మంది ఉన్న యీ బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌కు చెందిన ప్రజలకు సౌకర్యాలు ఏర్పాటు చేయటానికి హైకోర్టు జడ్జిమెంట్ అడ్డంకుగా ఏర్పడిన పరిస్థితి మనకు తెలుసు. అసలు ప్రభుత్వం వారినిగురించి ఆలోచించటానికి ఆలస్యంచేస్తే యీ ప్రజలందరు కోరటం, తర్వాత ప్రభుత్వం వారికి కొన్ని సదుపాయాలు కలుగజేయటానికి ఒప్పుకోవటం, తర్వాత జి. ఓ ఇష్యూ కావటానికి ఆలస్యం కావ డం - చివరకు జి. ఓ ఇస్యూకావటం తర్వాత కొందరు హైకోర్టుకు పోవటం జరిగింది. ఈ జి. ఓ ఎం. ఎస్ నెం. 1779. 23-9-70 వ తేది ఇస్యూ చేయబడింది. హైకోర్టు డెసిషన్ ఏప్రియల్ 20 వ తేది వచ్చింది. జి. ఓ ఇష్యూ చేసిన తేదీకి హైకోర్టు జడ్జి మెంటు ఇచ్చిన తేదీకి మధ్య ఏడు మాసాలు వ్యవధి ఉంది, ఈ ఏడు మాసాల వ్యవ ధిలో ప్రభుత్వం బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌వారికి ఎన్నో సదుపాయాలు సౌకర్యాలు కార్యక్ర మాలు చేయవలసి ఉండెను. కాని ప్రభుత్వం అలా చేయకుండా ఊరుకొన్నారు. "ఎవ రో హైకోర్టుకు పోతారు: ఇది చెల్లదు: ఇది ఇన్‌వేలిడ్ చేస్తారు" అనే అభిప్రాయంతో ప్రభుత్వం అసలు యీ జి. ఓ ఇస్యూ చేసినదేమో. కేబినెట్ నిర్ణయం చేసిన తరు

వాత, జి, ఓ ఇష్యూ చేసిన తర్వాత - హైకోర్టు జడ్జిమెంట్ వచ్చేంతవరకు - యీ 7 మాసాలు ప్రభుత్వం ఏ చర్య తీసుకోలేదు, హైకోర్టు డెసిషన్స్ కొన్నివచ్చాయి. బ్యాక్‌వర్డ్‌క్లాసెస్ లిస్టు వేలిడ్ కాదు అన్నారు.

## STATEMENT BY THE CHIEF MINISTER

re : Appointment of a Committee for collecting of factual data of incomes derived from different categories of agricultural land in the State.

Sri K. Brahmananda Reddy :- Sir, At the time of discussion on the Governor's Address, I said Government would constitute a Committee to gather factual data with regard to the incomes derived from various categories of lands in the State so that it might be useful for any consideration thereafter either with regard to ceilings or otherwise.

Sri C. V. K. Rao :- I raise a point of order. Now, this is the hour fixed for discussion on backward classes etc. and the Chief Minister is unwarrantedlv stealing the time of the House. Therefore it should be compensated.

Sri K. Brahmananda Reddy :- Certainly.........

Mr. Deputy Speaker :- You will have your opportunity.........

Sri K. Brahmananda Reddy :- I made an announcement in this House a few days ago that the Government are proposing to set up a Committee to gather factual data in respect of incomes derived from different categories of agricultural lands in the State. This announcement was welcomed by all political parties in the Assembly. I am glad to inform the Members that Government have now decided to set up a Committee for the above purpose consisting of the following:

| | | | |
|---|---|---|---|
| 1. | Sri P. Venkatasubbaiah, M.P. | ... | Chairman |
| 2. | ,, M. Ramagopala Reddy, M.P. | ... | Member |
| 3. | ,, S. R. A. S. Appala Naidu, M.P. | ... | ,, |
| 4. | ,, Y. V. Krishna Rao, M.L.C. | ... | ,, |
| 5. | ,, N. Raghava Reddy, M.L.A. | ... | ,, |
| 6. | ,, K. Lakshminarasimharao, M.L A. | ... | ,, |
| 7. | ,, Bathina Subbarao, M.L A. | ... | ,, |

A suitable Officer will be appointed as Secretary of the Committee.

The terms of reference of the Committee will be as follows :—

(a) categorisation of agricultural lands in various regions of the State with special reference to the fertility of the soils, appropriate classification and assuredness of the irrigation facilities provided; and

(b) to determine in respect of each category the average annual gross or nett income computed with reference to a 5-year period taking into account :—

(1) the variety of crop or crops and the customary crop rotation practices adopted;

(2) the average gross yields derived in respect of various crops;

(3) average prices fetched for the produce of the crops, and

(4) the average cultivation in respect of various crops and the taxes and fees payable in respect of the lands.

The Committee will be asked to submit its report within four months.

Sri Konda Lakshman Bapuji :- May I ask that the scheduled castes, scheduled tribes and backward classes are represented in the Committee because these are the sections primarily affected and only big landlords are there?

Sri K Brahmananda Reddy :- There is a member belonging to the Backward Classes, there is a Harijan, and there is a Communist (Right) Member. Sri Bathina Subbarao belongs to Scheduled Caste; Sri S. R. A. S. Appala naidu belongs to a backward class etc; Sri K Lakshminarasimharao will come forward to represent scheduled tribes, the Communist Party (Right) and the communist Party (Left) are there and the Telangana Praja Samithi is represented

Sri Ch. Rajeswara Rao :- It is a political decision.

Sri K. Brahmananda Reddy :- No. Sir.

The idea is as I mentioned, to gather factual data. After the data is gathered, how much land should be there and how much should be left, it is a political decision to be taken by the Assembly.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :- ముఖ్యమంత్రిగారు ఒక కమిటీవేశారు. భూములయొక్క ఆదాయం గురించి చెబుతారు. దాంతోపాటు ఒక కుటుంబానికి ఎంత ఆదాయం సరిపోతున్నది అంచనాలు వేయటం అవసరంకదా. అదికూడ ఆ కమిటీకి ఇచ్చిన రిఫరెన్స్‌లో పెడితే సరిపోతుంది.

Voting of Demands for 1971-72 (Discussion-Continued)

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ :- అధ్యక్షా, యీ డిస్కషన్ సందర్భంలో ఇక్కడ ముఖ్యమంత్రిగారు కూడా ఉంటే బాగుంటుంది. వారు బాక్‌వర్డు క్లాసెస్ విషయంలో శ్రద్ధ చూపిస్తున్నట్లు ఇంప్రెషన్ ఇస్తున్నారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- ఇంప్రెషన్ ఇవ్వడంకాదు. చాలా శ్రద్ధ వహిస్తున్నాను.

శ్రీ కె. యస్. నారాయణ :- కాన్‌స్టిట్యూషను అమెండ్ చేస్తేనే బాక్‌వర్డ్ క్లాసెస్ వారికి సదుపాయాలు మనం చేయగలము. లేకపోతే లేదు అన్నే అభిప్రాయం చాలామంది మనస్సులలో కలుగుతున్నది. ఆ విషయంలో సెంట్రల్ గవర్నమెంటు కూడ కదలించటానికి ప్రయత్నం జరుగుతున్నది. మన ముఖ్యమంత్రిగారు కూడ కలుగజేసుకొని సెంట్రల్ గవర్నమెంట్‌కు చెప్పి వ్రాసి. అవసరమైతే కాన్‌స్టిట్యూషన్ అమెండ్‌చేసి అయినా - కొంతకాలం యీ బాక్‌వర్డ్ క్లాసెస్ వారికి, వెనుకబడిన ప్రజానీకానికి సదుపాయాలు కలుగజేయాలని కోరుతున్నాను. హైకోర్టు నిర్ణయం వచ్చింది. ఇప్పుడు ఏమీ చేయలేము - అని మంత్రిగారు మొన్న ఒకమాట అన్నారు. కాలేజీలలో సీట్స్ రిజర్వేషన్ ఆఫీసులలో ఉద్యోగాలకు సంబంధించినంతవరకు హైకోర్టు నిర్ణయం ఉంది. కాని ఇతర వెల్‌ఫేర్ స్కీములు ప్రభుత్వం చేపట్టటానికి హైకోర్టు జడ్జిమెంట్ అడ్డమురాదని మనవిచేస్తున్నాను.

(Sri K. Ramanadham in the Chair)

వెల్‌ఫేర్ స్కీమ్స్ అంటే స్కాలర్‌షిప్స్ ఉన్నాయి. మూడు కోటిరూపాయలు స్కాలర్‌షిప్స్ క్రింద ప్రభుత్వం అనౌన్స్ చేసినది. 70 లక్షల రూపాయలు లిస్టెడ్ బాక్‌వర్డ్ క్లాసెస్ కోసమని, 30 లక్షల రూపాయలు ఎకనమికల్లీ బాక్‌వర్డ్ క్లాసెస్ కోసము యిస్తామని అన్నారు. ఈ స్కీము యింప్లిమెంట్ చేయడంకోసం హైకోర్టు డెసిషను అడ్డురాదు. అటువంటి స్కీమ్స్ త్వరితగతంగా యింప్లిమెంట్ చేయాలని కోరుతున్నాను. హాస్టల్స్ హైదరాబాద్ సిటీలోగాని జిల్లాలలోగాని, తాలూకా హెడ్‌క్వార్టర్స్‌లోగాని, బాక్‌వర్డ్ క్లాసెస్ కోసం, హరిజనులకోసం, షెడ్యూల్డ్ ట్రైబ్స్‌కోసం ఏర్పాటు చేశారు. ప్రైవేట్ హాస్టల్స్ ఉన్నాయి. కమ్యూనిటీస్ వాళ్ళు నడుపుకొనేటటువంటివి. ఆ ప్రైవేట్ హాస్టల్స్‌కు ప్రభుత్వం కొంత లిబరల్‌గా గ్రాంట్స్ యిచ్చి వాటిని పోషించడానికి చర్యలు తీసుకోవలసిందని మనవిచేస్తున్నాను. వొకేషనల్ గ్రూప్స్ అని ఒక రికమెండేషన్ వచ్చింది. వృత్తులవారు, కులాలవారు, పద్మశాలీలు, ఫిషర్‌మెన్ మొదలైనవారికి సదుపాయంచేసి ఏ విధంగా సహాయం చేస్తున్నదో ఆ విధంగా యింకా ఎన్నో కమ్యూనిటీస్ ఎన్నో కులాలవారు, క్రాఫ్ట్స్‌గా, వొకేషనల్‌గా ఉన్నారు. బాక్‌వర్డ్ క్లాసెస్ కమిషన్‌వారు అందులో రికమెండేషన్స్ చేసినారు. ఆ స్కీమ్స్‌ను యింప్లిమెంట్ చేయడంకోసం ప్రభుత్వం చర్యలు గైకొనవచ్చునని మనవిచేస్తున్నాను. ఫైనాన్స్ కార్పొరేషన్‌ను ఏర్పాటుచేసి ఏ వృత్తుల వారికి, ఏ విధంగా సహాయం చేయవచ్చు. అగ్రికల్చర్ లేబరర్స్‌లో, బాక్‌వర్డ్ క్లాసెస్‌కు చెందినవారు చాలమంది వున్నారు. హరిజనులు కాకుండా చాల పెద్దసంఖ్యలో అగ్రికల్చర్ లేబరర్స్‌గా ఈ కులాలకు చెందినవారు ఉన్నారు. వారికి లోన్స్ యివ్వడం. యింప్లిమెంట్స్ సప్లయిచేయడం, భూములు వారికి సదుపాయం చేయడంకోసం యిటువంటి విషయాలు చూడడంకోసం, ఫైనాన్షియల్‌గా వారికి సహాయం అందజేయడం కోసం ఫైనాన్స్ కార్పొరేషన్‌ను, యిటువంటి ఒక మెషనరిని క్రియేట్‌చేసి చేయాలని నేను వారిని కోరుతున్నాను. హౌస్‌సైట్స్ విషయంలో వీకర్ సెక్షన్స్ కోసమని ప్రభుత్వం శ్రద్ధచూపుతున్నారు. లాండ్ డిస్ట్రిబ్యూషన్

చేయడం, యిల్లు కట్టించడం, ఈ సదుపాయం ఈ కమ్యూనిటీస్‌కుకూడ అందచేయాలి. బీదప్రజలు ఎంతమందో ఉన్నారు. వారికి కొంత పర్సంటేజ్ అందడంకోసం ఈ హౌసింగ్ కార్పొరేషన్‌లో బాక్‌వర్డు క్లాసెస్‌ను యిన్‌క్లూడ్‌చేస్తే బాగాఉంటుంది. లేక సెపరేట్‌గా ఆలోచిస్తాము అంటారా ఆ విధంగాకూడ ఆలోచించవచ్చు. హౌస్‌సైట్స్ గిరిజ యివ్వాలి, గిరిజనులకు యివ్వాలి అనే ప్రతిపాదన యున్నది. ప్రభుత్వం యింప్లిమెంట్‌నులకు చేసే స్కీమ్ ప్రకారం ప్రతిగ్రామంలో బాక్‌వర్డు కమ్యూనిటీస్ వారికి యివ్వడానికి ఏర్పాటు చేయాలని, హౌసింగ్ కార్పొరేషన్ యిండ్లు కట్టించి యివ్వడానికి ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. బాక్‌వర్డుక్లాస్ కమిషన్‌వారు చాల రికమెండేషన్స్ చేశారు. స్కీమ్స్ ఫార్ములేట్ చేయడం కోసం యింప్లిమెంట్ చేయడంకోసం సెపరేట్ డైరక్టరేట్ పెడితే బాగాఉంటుంది. ఒక సీనియర్ ఆఫీసర్ హెడ్ అనేమాట చెప్పినారు. ప్రభుత్వంవారు ఆలోచించి ప్రస్తుతం జాయింట్ డైరక్టరేట్ సరిపోతుంది. అయితే. సెపరేట్ సెల్ ఏర్పాటు చేస్తాము. దాని తరువాత పని ఎట్లా పెరుగుతూ ఉంటుందో అప్పుడు సెపరేట్ డైరెక్టరేట్ అనేది ఆలోచించుకోవచ్చునని వారు అన్నారు. ఒక సెపరేట్ ఆఫీస్ ఏర్పాటు చేయడంవల్ల ఒక సెపరేట్ డైరెక్టరేట్ పెట్టడంవల్ల దానికి కొంత ఎమర్జన్సీ కలుగుతుంది, దానికి ఒక ప్రత్యేకత కలుగుతుంది. ఇప్పుడు సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంట్ ఉన్నది. ఆ డైరక్టర్‌ను యివన్నీ చూడమని అంటే యింత కాలం నుంచి ఏవిధంగా బాక్‌వర్డు క్లాసెస్‌ను నిర్లక్ష్య వైఖరితో చూస్తున్నట్లుగా, సవతి పిల్లలను చూస్తున్నట్లుగా ఉండేదో ఆ విధంగానే జరుగుతుందిగాని న్యాయం జరగదు. అందుచేత ప్రత్యేకంగా ఒక ఆఫీసర్‌ను పెట్టడంతో, ప్రత్యేకంగా డిపార్టుమెంట్ పెట్టడంతో దానికి కొంత ప్రత్యేకత కలుగుతుంది. యింపార్టెన్స్ వస్తుంది. వారు ఏమిపని చేసినారని అడాగాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉంటుంది. దానిని పురస్కరించుకొని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మళ్ళీ ఆలోచించి ఒక సెపరేట్ డైరక్టరేట్‌ను ఏర్పాటు చేయండి. అది కాకపోయినా కాబినెట్ డెసిషన్ ప్రకారం జాయింట్ డైరక్టర్‌ను సెపరేట్‌గా ఏర్పాటు చేయాలని అనుకొన్నప్పుడు - అనుభవం కలిగిన మనిషిని, బాక్‌వర్డు క్లాసెస్‌పట్ల అభిమానంతో పనిచేయకలిగిన మనిషిని చూచిపెట్టాలి. బాక్‌వర్డు క్లాసెస్ అంటే అభిమానం లేనటువంటి మనిషిని పెడితే యిబ్బందిలో పడతారు. కాలేజీలలో సీట్స్ రిజర్వేషన్, ఉద్యోగాలలో సీట్స్ రిజర్వేషన్ ఉన్నాయి. వాటిన్ని సస్పెండ్‌చేసి పెడుతున్నాము. సుప్రీమ్‌కోర్టు డెసిషన్ వచ్చేంతవరకు అని అన్నారు. ఎక్కడెక్కడ ఏ ఏ పోస్టులకోసం అడ్వర్‌టయిజ్ అయినాయి, ఎన్ని ఉన్నాయి అవి ఆ లెక్కలన్నీ తీసి రెడీగా పెట్టుకుంటే ఒకవేళ జడ్జిమెంట్ అనుకూలంగా బాక్‌వర్డుక్లాస్ పక్షంగా వచ్చినప్పుడు తొందరగా వాటిని అమలుపరచడం కోసం ప్రభుత్వం చర్య తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఈ విషాద గోడును వింటూ చాలకాలంగా చాల సంవత్సరాలుగా, తరతరాలుగా జరిగిపోతున్నది. వారికి న్యాయం చేయడంకోసం ముఖ్యమంత్రిగారు ఏ విధంగా శ్రద్ధచూపుతున్నారో దానికి అనుగుణంగా పార్లమెంట్‌ను మూవ్‌చేసి గవర్నమెంటును మూవ్‌చేసి కాన్‌స్టిట్యూషన్‌ను అమెండ్‌చేసి వారికి రక్షణ కలిగించాలి

అది జరిగేంతవరకు వెల్‌ఫేర్ స్కీమ్సు చేయడానికి అవకాశం ఉన్నది. హైకోర్టు జడ్జి మెంట్ అడ్డంరాదు. డిపార్టుమెంట్ వారిపక్షాన ఒకడిటెరెంట్ ఎఫర్టు చేస్తారని ఆశిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. వి. కె. రావు (కాకినాడ) :- అధ్యక్షా, వెనుకబడిన తరగతులకు ప్రభుత్వం చేయవలసిన మేలు విషయంలో యిప్పటికి బండారం అంతా బైటపడి పోయిందని నేను భావిస్తున్నాను. వెనుకబడిన వర్గాలు, దళిత వర్గాలు, వీకర్ సెక్షన్స్ అని పదే పదే భగవంతుని నామంవలె జపంచేస్తూ ఉన్నారు. అంతటి ప్రేమ, అంతటి దయ ఈ ధనికవర్గాలకు చెందిన ప్రభుత్వానికి ఉన్నట్లయితే అందుకు పరీక్ష ఒక్కటే యున్నది. ప్రభుత్వం నియమించిన మనుష్యులే కమిషన్‌గా ఏర్పడి, యిప్పుడు దేశంలో తర్జనభర్జన జరుగుతూ ఏది బాక్‌వర్డునెస్, ఎవరు బాక్‌వర్డు తరగతులు, ఆ తరగతులకు ఏమి సదుపాయం చేయాలి అని నిర్వచనం వచ్చినప్పుడు అది బ్లాక్ అండ్ వైట్‌లో స్పష్టంగా శాసనసభ ముందు, ప్రజలముందు పెట్టిన మీదట అమలు పెట్టకుండా కబుర్లు చెపుతూ ఉన్నారు అనేటట్లయితే ఏ ప్రజాస్వామిక వాదిగాని, నిజాయితీగా రాజకీయాలలో ప్రవర్తించే మనిషి ఈనాడు ప్రభుత్వంయొక్క అంధకార వైఖరిని ఏమని ఉండవలసి ఉంటుందని ప్రశ్నిస్తున్నాను. మాటలలో ప్రజల తరఫున అనిచెప్పడం ఆచరణలో ప్రజల వెనక్కు తిరగడం, ప్రజలను మరచిపోవడం జరుగుతోంది. ఇప్పుడు తాపత్రయం అంతా సీట్స్‌గురించి, అధికారం గురించి. ధనార్జన గురించి, తమచేతుల క్రింద ఎవరిని పెట్టుకోవాలి అని మినహాయించి ప్రమాణంగా తమ బాధ్యతలను నిర్వర్తించడానికి వెనుకబడిన వర్గాలు, తరగతులకు యిచ్చిన వాగ్దానాలను ఎందుకు అమలు పెట్టడంలేదు అని అడుగుతున్నాను. దీనికి జవాబు చెప్పాలి. బాక్‌వర్డు క్లాసెస్ అనేటప్పుడు దృక్పధం ఏమిటి ? ఏదో కులాలు మాకులం, పైకులం యితర కులాలు, ఈ కులాలకు ఏదో ముష్టి పడేశాము. ఆ ముష్టి పడవేసినది యివ్వాలని ఎక్కడ యున్నది అనే దృక్పధం మినహా యించి యింకొకటిలేదు. ఇది ఈ బాక్‌వర్డునెస్, పేదరికం, తక్కువ చదువు జీవితం తక్కువ స్థాయిలో ఉండడం, మురికికూపాలు హాబిలిటేషన్. చేస్తే పని కానిపని, యింకాకులం యిన్ని ఉన్నమీదట దీనిపైన కష్టపడి ఒక కమిషన్ రిపోర్టు తయారుచేసిన మీదట దానిపైన జి. ఒ. యిచ్చి జి. ఒ. ను అమలు పెట్టకుండా నిజాయితీతో వ్యవహ రించకుండా ఈనాడు ఈ ప్రభుత్వం యిది చేసినది అని ఈ శాసనసభలో భాగస్వాములుగా ఉన్నటువంటి ప్రతివ్యక్తికూడ సిగ్గుపడాలి. ఈనాడు ఈ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అమ్ముకేసి, యిచ్చిన వాగ్దాలను అమ్ముకేసి వ్యవహరిస్తున్నదని తమకు మనవి చేసు కుంటున్నాను. కోట్లు ఉన్నాయి. పండితులు ఉన్నారు. నాయకులు ఉన్నారు. ఒక్కొక్క మనిషి ఒక్కొక్క నిర్వచనం చేస్తున్నారు. వర్గ దృక్పధంబట్టి తనయొక్క సోషల్ స్టేటస్‌నుబట్టి ఆ మనిషి నిర్వచిస్తున్నాడు, ఒక పేదవాడుకూడ పైవర్గమునకు పోయిన తోడనే మరచిపోతున్నాడు. ఈ సమాజంలో ఉన్నటువంటి కలుషితం ఈ సమాజంలో ఉన్నటువంటి విషపూరితమైన వాతావరణంలో ఈనాడు పైకి పోయేటప్పటికి అది క్రియం

అయిపోతున్నది. క్రింద ఉన్నటువంటి వారందరిని మరచిపోవడం, క్రింద ఉన్నటువంటి వారందరిని పనికిమాలిన పురుగుల క్రింద చూచేటటువంటిది ఉన్నది. దీనికి నిర్వచనాలు చాలా ఉన్నాయి. దీనికి కోర్టులు ఉన్నాయి. మహానుభావులు వర్గదృక్పథాన్ని మరచిపోక కులతత్వాన్ని మరచిపోక తమ బంధుత్వాన్ని మరచిపోక వాళ్ళు తీర్పులు యిస్తారు. ప్రభుత్వం ఏమయింది అని అంటున్నాము. ప్రభుత్వం చేతకాని ప్రభుత్వం అయినది కనుకనే ఈ దుర్గతి అనుభవిస్తున్నాము. చేతకాని ప్రభుత్వం ఈ రాష్ట్రంలో ఉన్నది కనుకనే యిది కీలుబొమ్మ క్రింద ఆడిపబడుతున్నదని నేను హెచ్చరిస్తున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- ఎవరో చేసిన దానికి మా మీద పడతావెందుకు బాబూ. మేము ఏమిటి చేయాలో చెప్పండి.

శ్రీ సి. వి. కె. రావు :- మీ ఇందిరాగాంధీ చేయవచ్చు; హైకోర్టు చేయవచ్చు; చేసినప్పుడు, ధైర్యం అక్కరలేదా? 280 మంది శాసన సభ్యులము వున్నాము. ప్రజలు ఎన్నుకున్నారు, ప్రజలు ఎలుగెత్తి చాటుతున్నారు. మీ మంత్రులుకూడా మిమ్మలను సపోర్టు చేస్తూ, విమర్శిస్తున్నారు. ధైర్యం ఎందుకు లోపించింది? ధైర్యం లోపించినప్పుడు, నిజాయతీ గలిగినవారికి ఒక మాట చెప్పినప్పుడు ఆ మాట మీ కళ్ళు తెరవాలని నేను హెచ్చరిస్తున్నాను. 60 లక్షలమంది వెనుకబడిన తరగతులవారికి మీరు యిచ్చిన వాగ్దానాలు ఎంతవరకు అమలుజరిపారు అని నేను అడుగుతున్నాను. నిర్జీవం. ఏమీ లేదు. ఇక పోతే. షెడ్యూలు కాస్ట్సునుంచి వచ్చిన మహానుభావులు వున్నారు. మంత్రిపదవి వచ్చింది. ముక్తివచ్చింది. ఇంక, ప్రతీదానికి బ్రహ్మానందరెడ్డిగారు చెప్పిన ప్రతిదానికీ తాళం వాడు వేయడమేనా? భగవంతుడనే మెచ్చాలిగదా. పదవి వచ్చిన తరువాతనయినా నా బాధ్యతను నేను సరిగా నెరవేర్చానా, లేదా అనేది గమనించి ప్రవర్తించాలి దా, అప్పుడే మీ పదవికి, మీ నాయకునికి, మీ దేశానికి పేరు తెచ్చిన వారవుతారు, యీ శాసనసభల గౌరవాన్ని నిలబెట్టిన వారవుతారు.

I want to tell the brutal truth. Here is a Government which has been talking all these days about socialism and weaker sections. What have they done to 50 to 60 lakhs of Backward Class; it is caste ridden and classs-ridden and they want to deny the right that is put in black and white. నిజమే. హైకోర్టు ఇచ్చింది. హైకోర్టు ఎందుకు ఇచ్చింది? హైకోర్టు ఏదో ఒక విషయానికి సంబంధించి ఇచ్చింది. హైకోర్టుకుకూడా వర్గదృక్పథం గదా, మీ ఇందిరా గాంధీగారు దానిని మార్చాలని ప్రయత్నిస్తున్నారు. ఇవాళ, ఇక్కడ వున్నది. అందుకే ఇచ్చిన వాగ్దానాలు ఏమైనవి? తక్షణమే, యీ డిబేటు వినడంతోనే వాటిని అమలుచేయడం మొదలు పెట్టాలని చెబుతున్నాను. అందుకు లీడ్ బ్రహ్మానందరెడ్డిగారు తీసుకుని. ఢిల్లీకి వెడతారని అనుకుంటున్నాను. ఎందుకంటే - చాలా చొరవ చూపిస్తున్నారు. బ్రహ్మానందరెడ్డిగారు యిక్కడ వీకర్ సెక్షన్; ఆవిడ అక్కడ స్ట్రాంగర్ సెక్షన్. నా జీవితమంతాకూడా వీకర్ సెక్షన్సుకు, దోపిడీ చేయబడిన వర్గాలకు, అట్టడుగున వున్న కులాలకు - వారినుంచి ఉద్భవించాను. వారిగురించి పాటుబడుతున్నాను.

సోషల్ స్టేటస్ సమస్య కానేకాదు. అందుచేత, ఆ వాగ్దానాలను వెంటనే అమలు చేయవలసిందిగా బ్రహ్మానందరెడ్డిగారిని మీ ద్వారా వినయంగా కోరుతున్నాను. సెలవు.

శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ. (భోనగిరి) :- అధ్యక్షా, వెనుకబడిన వర్గాల గురించి - విషయాలు చాలా వున్నప్పటికి, ఈ కొద్ది సమయంలో ముఖ్యమైన అంశాలు మాత్రం మనవి జేస్తాను.

ఇందులో స్టేట్ గవర్నమెంటు పాత్ర, సెంట్రల్ గవర్నమెంటు పాత్ర, జూడిషినల్ అథారటీస్ పాత్ర, ప్రజల పాత్ర - యీ నాలుగూ యిమిడి వున్నాయి. స్టేటు గవర్నమెంటువారు యింతవరకూ మూడుసార్లు లిస్టు ప్రిపేర్ చేసి నోటిఫై చేసినా, యీ ఆఖరు లిస్టు అయినా కొట్టివేయరని అనుకున్నప్పటికీ, హైకోర్టులో కొట్టివేయడం జరిగింది. ప్రభుత్వం చాలా తొందరగానే, ఆలస్యం లేకుండా సుప్రీంకోర్టుకు అప్పీలు చేశారు. ఆ విషయంలో ప్రభుత్వం వెనకాడిందని అనడానికిలేదు. బ్యాక్‌వర్డ్‌క్లాసెస్ వారి పక్షంగా కూడా హైకోర్టులో రుజువయితే - దానిని అక్కరలేదని వారు కొట్టివేశారు. వారిని పార్టీగా చేర్చుకోలేదు. ప్రభుత్వం వారు కొన్ని విషయాలలో చెప్పినటువంటివాటిని, బ్యాక్‌వర్డ్‌క్లాసెస్‌వారు - ఎవరయితే లాభం పొందేవారు వుండెనో, వారు చక్కగా తమ హక్కులు రక్షింపబడే విషయంలో కోర్టు ఎదుట తమకేసు పెట్టే అవకాశం వుంటుందని కాబట్టి సుప్రీమ్ కోర్టులోకూడా బ్యాక్‌వర్డ్ క్లాసెస్ వారి పక్షంనుంచి ప్రయత్నం చేస్తున్నాం. ప్రభుత్వం కూడా యీ విషయంలో అర్థికంగా తోడ్పడాలని కోరడం జరిగింది. భారత ప్రభుత్వంతో కూడా మేము ఇటీవల వెళ్ళి - నేను, గౌతులచ్చన్నగారు, కాటం లక్ష్మినారాయణగారు మేము ఒక మెమోరాండం యిచ్చి, కలిసి చెప్పాము. వారు చాలా సానుభూతితో ఆలోచించి; - ఇంతవరకే అఖిల భారత స్థాయిలో బ్యాక్‌వర్డుక్లాసెస్ లిస్టు తయారు కావలసి వున్నది. ఇప్పటికైనా, కాస్త అలస్యం అయినప్పటికి, తక్షణమే ఆలిస్టు స్పెసిఫికేషన్ చేయడం అవసరమని ప్రధానమంత్రిగారు ఒప్పుకుంటూ, దానిని ఎగ్జామిన్ చేయిస్తామని అన్నారు. ఇందులో స్టేట్‌గవర్నమెంటు వారిని కోరినటువంటి ఒక అవసరమైన విషయం - అదీ భారతదేశమంతటా సెన్సస్, కాస్టువైజ్‌సెన్సస్ తియ్యాలనే బేస్. వెనుకబడిన వారి సంఖ్య ఎంత వున్నది? ఏ వర్గంవారి సంఖ్య ఎంత వున్నది? వారి ఎడ్యుకేషనల్ స్టాండర్డు ఏమిటి? ఎకనమిక్ స్టాండర్డు వారికి ఎంత వున్నది? అనేటటువంటి స్టాటిస్టికల్ ఇన్‌ఫర్‌మేషన్ కరెక్టు లేనందువలన వున్న వాతావరణంలోనే ఒక నిర్ణయం తీసుకోవలసి వుంటుంది. దానిపై కోర్టు ఆఫ్ లా అనేక విధాలుగా ఇంటర్‌ప్రెట్ చేసి, తమ అభిప్రాయాన్ని వారు తెలుపడం జరుగుతుంది. కాబట్టి, స్టేట్ బ్యాక్‌వర్డుక్లాసెస్ కమిషన్ రిపోర్టుపైన, స్టేటుగవర్నమెంటువారు కాస్ట్‌వైజు సెన్సస్ బ్యాక్‌వర్డుక్లాసెస్‌వారిని తియ్యాలి అన్నారు. - ఏ విధంగా నయితే షెడ్యూల్డుక్యాస్ట్స్, ట్రైబ్స్‌ని వుంటాయో, అదే విధంగా తియ్యాలి అన్నారు. కాని, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా దీనిని జరిగిన సెన్సస్‌లో పాటించలేదు. మద్రాసు గవర్నమెంటువారు కోం

నారు. ఎప్పుడయితే స్టేట్ గవర్నమెంటువారు ఈ ఛోగట్టా అవసరమనుకుంటున్నారో, భారత ప్రభుత్వంవారు ఒకవేళ అది చేయకపోతే, ఆ బాధ్యత స్టేట్ గవర్నమెంటు పైన లేదా ? స్టేట్ గవర్నమెంటు తన అవసరాలకొరకు సెన్సెస్ వర్క్ ఎందుకు స్టార్టు చేయగూడదు ? ఇప్పుడయినప్పటికి, వారు ఒప్పుకున్నటువంటి, బ్యాక్‌వర్డ్ క్లాసెస్, యింకా ఎవరయినా క్లెయిమ్ చేస్తుంటే, యీ డీటేయిల్స్ అన్నీకూడా, స్టాటిస్టికల్ ఇన్‌ఫర్‌మేషన్, సెన్సస్‌తోపాటుగా కలెక్టు చేయాలని నేను స్టేట్ గవర్నమెంటుకు చెబుతున్నాను. స్పెసిఫిక్ ఇన్‌ఫర్‌మేషన్ కలెక్టు చేయకుండా దానిని వదిలిపెట్టినట్లయితే, ఎవరు ఎడ్వాన్స్‌డ్ ? ఎవరు కాదు ? అని, ఒక వర్గంలో ఏ ఒకరో యిద్దరో అడ్వాన్స్ అయినంతమాత్రంచేత మొత్తం ఆ వర్గమంతా అడ్వాన్స్ అయినట్లు అనుకోవడం సరి కాదు - అందుచేత సరియైన అభిప్రాయానికి రావడానికిగాను, యీ విషయమై స్టేట్ గవర్నమెంటు బాధ్యత వహించాలని నేను ప్రత్యేకంగా కోరుతున్నాను.

ఇకపోతే, 1952 వరకు ఒక లిస్టు వుండేది. నేను స్టేట్ గవర్నమెంటుతో ఒక విషయం చెప్పదలనుకున్నాను. ముఖ్యమంత్రిగారు రేపు ఢిల్లీ వెడుతున్నట్లుగా పత్రికలలో చదివాము. బ్రహ్మానందరెడ్డిగారు న్యూస్‌పేపర్ చదువుతున్నట్లుగా వుంది. హౌస్‌లో పేపర్సు చదవకూడదనుకుంటాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :, పత్రికలు కాదు, హౌస్‌సైట్స్‌పైన ఉమాశంకర్ దీక్షిత్‌గారు ఒకస్టేట్‌మెంట్ చేశారు, అదిచూస్తున్నాను.

శ్రీ కొండా లక్ష్మణ్‌బాపూజీ :- రేపు వారు ఢిల్లీ వెడుతున్నారు కాబట్టి, వారి దృష్టికి యీ విషయం తీసుకువస్తున్నాను. మేము అక్కడ రిప్రజెంట్ చేసినది 52 వరకు గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారు అమలు జరిపిన లిస్టు ఒకటి వున్నది. కాకా కాలేల్కర్‌గారి అప్పాయింట్‌మెంట్ తరువాత, దానిని రద్దుచేశారు, 952 వరకూ అఖిల భారతస్థాయిలో ఏ బాక్‌వర్డు క్లాసెస్ లిస్టు అయితే వున్నదో, - మనస్టేట్‌కు సంబంధించిన బాక్‌వర్డుక్లాసెస్ వారుకూడా అందులోచేరి వున్నారు కాబట్టి, దానిని రినోటిఫై చేయమని గవర్నమెంట్ ఆఫ్ ఇండియాను, మనస్టేట్ గవర్నమెంట్ తరఫున కోరవలసి వున్నది. ఈ విషయంలో సుప్రీంకోర్టు ఏమిచేస్తుందో, గవర్నమెంటు ఏమిచేస్తుందో అది వేరేమాట, గవర్నమెంట్ ఆఫ్ ఇండియావద్ద ఒకలిస్టు వున్నది. అది కోర్టు ఆఫ్ లాలో ఛాలెంజ్ చేయబడలేదు. కొట్టివేయబడలేదు. ముఖ్యమంత్రిగారు యీ విషయమై ప్రధానమంత్రి గారితో రేపు చర్చించాలి. అది రినోటిఫై అయ్యేట్లు చూడాలి. దానివలన చాలా ప్రాబ్లెమ్స్ సాల్వ్ కావచ్చునని అనుకుంటున్నాం.

ఇకపోతే, స్టేట్ గవర్నమెంట్ మొన్న కమిషన్‌పై కొన్ని నిర్ణయాలు చేసినవి. కె. యస్. నారాయణగారు కొన్ని పాయింట్స్ చక్కగా చెప్పారు. వాటిని నేను రిపీట్ చేయదలచుకోలేదు. జి. ఒ. వున్నది. ఇది ముఖ్యమంత్రిగారి దగ్గర, మంత్రిగారి దగ్గర వుందో లేదో తెలియదు కాని యిందులోని 18-20 చాప్టర్సు చూడదగినవి. ఏజ్ విషయంలో బాక్‌వర్డు క్లాసెస్ గురించి రిలేక్సేషను గురించి కొన్ని జి. ఒ. లు వెళ్ళాయి.

కమిషను రికమెండు చేసింది హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంటు ఎవరు వుండాలి అని. ఫర్ ది టైమ్ బీయింగ్ జాయింట్ డైరెక్టర్ అన్నారు, అంటే ఇమ్మిడియట్లీ అని అర్థం. డిపార్టుమెంటు, తరువాత కాబినెట్ డిసిషను అయి 9 నెలలు అయినా జాయింటు డైరెక్టరు అప్పాయింటుమెంటు యింతవరకూ అవలేదు. పని లేదంటారు. ఎప్పుడైనా మమ్ములను పిలిచి అడిగారా ? గవర్నమెంటు డెసిషను తీసుకున్న తరువాత యిన్ని నెలలో మా బాక్‌వర్డుక్లాసు వారికి ఫలాన బెనిఫిట్స్ అందాయని చూపెట్టగలరా ? ఎంత మంచి సంకల్పం గవర్నమెంటుకు వున్నా బెనిఫిట్ ఏమీ అందనప్పుడు యిదేదో జనరల్ యింప్రెషను క్రియేట్ చేయడానికి చేశారని అనుకోవలసి వుంటుంది. ప్రదేశ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుల వారైన గౌరవనీయ నరసారెడ్డిగారు కూడా బాక్‌వర్డుక్లాసుల వారి విషయంలో చాలా ఎనౌన్సు చేశారు. అన్ని పొలిటికల్ పార్టీలవారూ ఎన్నికలు దగ్గరవున్నాయి. ఓట్లు కావాలి, అంటున్నాయి. జనసంఘం అంటున్నది, కమ్యూనిస్టు పార్టీ అంటున్నది, కాంగ్రెసువారూ అంటున్నారు. కాని సిన్సియర్ పొజిషను ఏమిటి ? బాక్‌వర్డుక్లాసుల వారికి ఏమైనా లాభం అందిందా ? అందలేదు. ముల్కీ రూల్సు కొట్టి లేనప్పుడు రిజర్వేషను పోస్టులు యిక్కడివారిచేత ఫిలప్ చేయించాలని బాక్‌డోర్ మెథడ్‌లోకూడా ముఖ్యమంత్రిగారు ఎనౌన్సుచేసి కలెక్టర్సుకు యిన్‌స్ట్రక్షన్స యిచ్చి లోకోవల ట్రాన్సఫర్సు చేయించి తెలంగాణా వారిని అప్పాయింటు చేసేవిధంగా చేశారా లేదా? కాన్‌స్టిట్యూషనులోని ఆర్టికిల్ 46 ప్రకారం వీకర్ సెక్షన్సుకు ప్రాధాన్యం యివ్వాలన్నప్పుడు ప్రభుత్వానికి తోచిన వీకర్ సెక్షన్సుకైనా ప్రభుత్వం నోటిఫై చేసి ఏమే బెనిఫిట్స్ యివ్వాలో యివ్వాలని కోరుతున్నాను. ఆర్టికిల్ 46 క్రింద ఎకనామిక్ అండ్ ఎడ్యుకేషనల్ బెనిఫిట్స్ యివ్వాలనే దానిమీద చర్య తీసుకోలేదు. అసలు ఎడ్వయిజరీ కమిటీ ఏర్పాటు చేసినట్లయితే మేము ఎసెస్‌చేసి వుండేవాళ్ళము - డైరెక్టొరేటుకూ. జాయింట్ డైరెక్టరుకూ పని వుందా లేదా అనేది మేము ఎసెస్‌చేసి వుండేవారము. కమిషను రిపోర్టులోవున్నా అది ఎందుకు పెట్టలేదు? దీనిని పర్సూ చేయకూడదనే ఉద్దేశం వున్నదేమో గవర్నమెంటుకు. సెల్ పెడతామని జి. ఒ. లో వున్నది. ఇంత వరకూ పెట్టలేదు. ఆ సెల్ ఏమైనా సలహా చేసినట్లుగాని, డిస్కస్ చేసినట్లు కానీ మా దృష్టికి రాలేదు. వారు అర్థసంవత్సరపు రిపోర్టు రిజిసలు కమిటీలో పెట్టాలని చెబితే ఆరు మాసాలైంది, హైకోర్టు జడ్జిమెంటుతో నిమిత్తంలేదు, హాఫ్ యియర్లీ రిపోర్టు ఎందుకు సబ్మిట్ చేయలేదు ? దీనిమీద ఎడ్మినిస్ట్రేటివ్ లెవలులో శ్రద్ధాభక్తులు లేవు. ఇవి మేము దురుద్దేశంతో చెబుతున్నామనడానికి వీలులేదు. వెనుకబడిన వర్గాలకు సౌకర్యాలు చేయాలనే అభిప్రాయం వున్నదనడంలో సందేహంలేదు, నాకు ముఖ్యమంత్రితో రాజకీయంగా వ్యతిరేకతవున్నా షెడ్యూల్డు కులాలకు. షెడ్యూల్డు ట్రయిబ్సుకూ సౌకర్యాలు కలిగించే విషయంలో వారు ప్రత్యేక శ్రద్ధ వహించారు. ఇంకా అభివృద్ధి కలగాలనే చేస్తున్నారు. అయినా బాక్‌వర్డుక్లాసెస్ విషయంలో ముఖ్యమంత్రిగారు ప్రాక్టికల్ సైడున ఎంత చూచుకోవలసి వుంటుందో అంతగా చూచుకోలేకపోతున్నారు. వారి యిబ్బందులు మాకు తెలియవు. మంచి సంకల్పంతో యివి కావాలని వారు తలచినప్పుడు ప్రాక్టికల్

పైడున శ్రద్ధ వహించకపోతే యిది వ్యర్థమవుతుంది. స్కాలర్‌షిప్స్ అన్నారు, యివ్వవచ్చును. ఎకనామిక్ బాక్‌వర్డు సెస్ కాకుండా అదర్ బాక్‌వర్డు క్లాసెస్‌కు యివ్వవచ్చును. ఎవరికీ అభ్యంతరంలేదు. ఎవరూ ఛాలెంజి చేయరు. అదర్ బాక్‌వర్డు క్లాసెస్‌కు సర్టిఫికెటు యిష్యూ చేయాలంటే ఎట్లా చేయాలనే యిన్‌స్ట్రక్షన్సు యిష్యూ కాలేదు. దీనికి గవర్నమెంటు ఎడ్మినిస్ట్రేటివు యాక్షను చాలా అవసరం. ఆ కమిషను రికమెండేషను యిచ్చింది. దానిమీద యింతవరకూ గవర్నమెంటు ఆలోచన చేయలేదు. తొందరగా ఆలోచన చేయాలని కోరుతున్నాను. ఒకేషనల్ డెవలప్‌మెంటు విషయమున్నది. వృత్తుల వారికి ప్రత్యేకంగా కొంత ఫినాన్షియల్ అసిస్టెన్సు యివ్వవచ్చుకదా. బాక్‌వర్డు క్లాసెస్ పేరుతో ఎవరికి ఏవృత్తులున్నాయో చూచి వారికి కొంత సహాయం చేయడానికి ప్రయత్నం చేయవచ్చుకదా. ముఖ్యమంత్రిగారు కూడ ఒప్పుకున్నారు. గంగపుత్ర సంఘంవారు షెడ్యూల్డు ట్రయిబ్సులో లేరు. లంబాడీలు, గంగపుత్రవారూ. ఎరుకుల వారూ హరిజనులకంటె అధ్వాన్నస్థితిలో వున్నారని ప్రధానమంత్రి కూడా స్వయంగా ఒప్పుకున్నారు. మేము చేయాలనుకున్నా పార్లమెంటులో జరగలేదు అనుకున్నారు. ఇటువంటి సెక్షన్సుకు బెనిఫిట్‌లేదు, బాక్‌వర్డు క్లాసెస్‌కు బెనిఫిట్‌లేదు. గ్రూపు (1) పూర్తిగా అధ్వాన్న పరిస్థితిలో వున్నది. ఒక్క దమ్మిడీ అయినా సహాయం దొరకడం లేదు వారికి. వారికి ఎకనామిక్ ఎడ్వాంటేజి కలుగచేయడానికి గవర్నమెంటు సర్వీసుతో యిబ్బంది కావచ్చుకాక, వారు కష్టపడి వృత్తి చేసి జీవించే వృత్తిపైన వారికి సహాయం చేసి వారికి ఆదాయం ఎక్కువగా వచ్చేటట్లు చేయడానికి అవకాశమున్నదికదా. ఆర్టికల్ 46 ప్రకారం తక్షణమే వారికి చేయవచ్చుకదా. దానివల్ల అదర్ ఎడ్వాన్స్‌డ్ సెక్షన్సుకు కాంపిటీషను కాదు. వారికి నష్టపరిహారం కాదు. వీరికోసం స్పెషల్ ప్రొవిజను చేయవచ్చుకదా. ప్రత్యేకంగా షెడ్యూల్డు కాస్టులకూ షెడ్యూల్డు ట్రయిబ్సుకూ టెక్నికల్ కాలేజీలు పెట్టవచ్చు. బాక్‌వర్డు క్లాసుల వారికి బిల్డింగ్స్ హాస్టల్సు కొన్ని వున్నాయి. వాటికి కొంత గ్రాంటుయిస్తే అభ్యంతరం లేదుకదా. రెంటెడ్ బిల్డింగ్సులో నామమాత్రంగా హాస్టల్సు పెట్టి కుకప్‌చేసి డబ్బు ఎక్కువ తీసుకుంటారని భావిస్తే ఇటువంటి వాటికి యివ్వకండి. సొంత బిల్డింగ్సులో హాస్టల్సుపెట్టి చదువుతున్నవారికి ధనసహాయం చేయండి. ఏమీ చేయకుండా అట్లాగే ఊరుకుంటె తీపిమాటలతో తృప్తిపెట్టే ప్రయత్నం అనేమాట వుంటుంది. ఆమాట రాకుండా చూసుకోగలరని నేను ప్రత్యేకంగా కోరుతున్నాను.

శ్రీ టి. నాగేశ్వరరావు (మంగళగిరి) :- అధ్యక్షా, సమాజంలో వర్ధమాన వర్గాలున్నాయి. బలహీన వర్గాలున్నాయి. వారిమధ్య వ్యత్యాసాలు తొలగించాలనే విషయం నిర్వివాదాంశం. డాక్ట్రిన్ ఆఫ్ స్పెషల్ ఆపర్చ్యునిటీ అనే సిద్ధాంతం వెనుక బడిన జాతుల ఎడల తప్పకుండా అమలుచేయాలి. ఈ సందర్భంలోనే ప్రభుత్వం వెనుకబడిన తరగతులకు సంబంధించిన జి. వో ఇచ్చారు. ప్రభుత్వం మాత్రం ఈ విషయంలో they are very anxious to help the backw. rd classes. జి. వోను కొట్టివేసినప్పుడు ప్రభుత్వం ఎంతో యాంక్షస్‌గా ఫీలైనారు. వెంటనేచర్య తీసుకున్నారు. సుప్రీంకోర్టుకు అప్పీలు చేసారు. అక్కడ ఎమినెంట్ కౌన్సిల్‌ను ఎంగేజ్ చేసినట్లుకూడా

తెలుస్తున్నది. తీసుకోవలసిన చర్యలు తీసుకుంటున్నారు. అంతేకాకుండా బాక్‌వర్డు క్లాసెస్ అనే డిఫినిషనులో వస్తున్న లోపాలు సరిదిద్దడానికి స్టాట్యుటరీ డిఫినిషన్ ఏమైనా అవసరం అవుతుందేమో అని నిర్దుష్టమైన క్రైటీరియా ఏర్పరుచవలసి ఉంటుందనే విషయమై రాష్ట్రప్రభుత్వం ముప్ ఐనట్లున్నది. కోర్టుల డిఫినిషన్ ప్రకారం సోషల్లీ ఎడ్యుకేషనల్లీ బాక్‌వర్డు క్లాసెస్ ఏర్పరుచబడినవా అనేది విచారించవచ్చును. మరల అది జస్టిషియబుల్ అవుతుంది. అట్లాగే కాలక్షేపం అవుతుంది. హైకోర్టు చెప్పింది ఏమిటంటే social and educational backwardness must be comparable to scheduled castes and tribes అన్‌టచబిలిటీ అనే క్రైటీరియా దీనికి వర్తిస్తుంది. బాక్‌వర్డు క్లాసెస్ విషయంలో ఇన్‌ఫేరియర్ సోషల్ స్టేటసు చూడవలసి ఉంటుంది. ఈ విధంగా యాంబిగ్యుయస్‌గా ఉంది. క్రైటీరియాను నిర్దుష్టంగా లే చేసి ఎవరు బాక్‌వర్డు క్లాసెస్ అనేది చూడవలసి ఉంటుంది. కోర్టులు మరల ప్రవేశిస్తాయి. ఇటువంటివి లేకుండా సాంఘిక న్యాయం సాధించబడాలంటే list of backward classes and castes ను issue చేయటానికి ప్రెసిడెంటు గారికి అధికారం ఇస్తూ రాజ్యాంగానికి సవరణ తీసుకు రావలసిన అవసరం ఉంది. అప్పుడు కోర్టులు దీనిని ఎటాక్ వేసే అధికారం ఉండదు. వారికి సాంఘిక న్యాయం చేకూరుతుంది, తరువాత అవసరమైనప్పుడు పార్లమెంటుకాని శాసనసభకాని మాడిఫికేషన్సు చేస్తూ ఉండవచ్చును. ఇది అత్యవసరమైన చర్యగాను ప్రాక్టికల్ సజెషన్‌గాను కనపడుతున్నది. దీనిని ప్రభుత్వం ఆలోచించాలని కోరు తున్నాను. హైకోర్టువారు కొట్టివేసిన పద్ధతివల్ల ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్సులోనూ సర్వీసెస్‌లోనూ రిప్రెజెంటేషన్ ఇవ్వటానికి వీలుండదు. ఇది అందరికి తెలిసినదే. ఆర్టి సాన్ క్లాసెస్‌కు వారు కోరినటువంటి ఆర్థిక కార్యక్రమం చేయడానికి ఎట్టి అభ్యంతరం లేదు. ప్రభుత్వం ఈ విషయంలో ఇప్పటికే కొన్నిచర్యలు తీసుకున్నారు. మంగళ్ళకు చాకలి వారికి ప్రొఫెషన్ టాక్స్, లైసెన్స్ టాక్సు రద్దుచేశారు. జాలరుల విషయంలో వడ్రంగుల విషయంలోను ఈ మధ్యనే జి. వో వచ్చింది. వృత్తిపరంగా జాతులకు చేయటానికి ఏ అభ్యంతరం లేదు. ఏకోర్టు అడ్డురాదు. ఆర్థికమైన కార్యక్రమం, ఎకనమిక్ డెవలప్‌మెంటుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. స్కాలర్‌షిప్స్ విష యంలో ఎంతకాలంగానో బాక్‌వర్డుక్లాసెస్ విద్యార్థులు ఎదురు చూస్తున్నారు. ఫాల్స్ సర్టిఫికేట్లు రావటంవల్ల ఇతరులకు పోతున్నాయి. ఎక్కువభాగం కన్‌సెషన్స్ నిజమైన బాక్‌వర్డుక్లాసెస్‌కు రావటం లేదనేది అందరికి తెలిసినదే. ఈ సంవత్సరం 70 లక్షల కేటాయింపు లిస్టెడ్ బాక్‌వర్డుక్లాసెస్‌కు ఉంది. ఏ విధంగా ఇవి వారికి చెందేట్లు చేస్తుందో గట్టిగా ఆలోచించవలసిన విషయం. ఎకనమిక్ బాక్‌వర్డుసెస్ అంటే వారికి దక్కదు. ఈ సందర్భంలో లిమిటెడ్ పర్పస్‌కోసం ఎడ్యుకేషనల్ పర్పస్‌కోసం స్కాలర్‌షిప్సుకు సంబంధించి ఒక ఉత్తరువు జారీ చేయవచ్చునేమో ఆలోచించవలసి ఉంటుంది. ప్రభుత్వం వెనుకబడిన తరగతుల యెడల చూపించే సాదర భావానికి కృతజ్ఞత తెలుపుతూ సుప్రీంకోర్టులో తీర్పు అనుకూలంగా వచ్చినా ప్రతికూలంగా వచ్చినా వారికి సాంఘిక న్యాయం ఆలస్యం లేకుండా అందడానికి రాజ్యాంగ సవరణ అవసరమైతే తీసుకువచ్చి వారికి సాంఘిక న్యాయం చేకూరుస్తారని నమ్ముతూ విరమిస్తున్నాను.

(Mr. Deputy Speaker in the Chair)

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు :- అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ దురదృష్టమేమోకాని వెనుకబడిన జాతులకు ప్రభుత్వ పరంగా సహకారం చేద్దాం అనుకున్నప్పటికి హైకోర్టు వారు నిర్ణయాలను కొట్టివేయడం జరుగుతోంది. పక్కన్న పొరుగు రాష్ట్రాలలో స్వతంత్రం వచ్చినప్పటినుంచి మద్రాసు, మైసూరువంటి చోట్ల అక్కడవుండే వెనుకబడిన జాతులకు సహాయం చేయగలుగుతున్నారు. ఈ విషయంలో మనకు చట్టరీత్యా ఏదో ఒక ప్రతిబంధకం వస్తున్నది. క్రితంసారి సోషల్ వెల్ఫేరు మినిష్టర్ల కాన్ఫరెన్సులో ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు. అవసరమైతే రాజ్యాంగాన్ని సవరించవలసి ఉంటుంది. ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధవహిస్తున్న ముఖ్యమంత్రిగారు ప్రధానమంత్రి గారిని కన్సల్ట్‌చేసి వీలైనంత త్వరలో రాజ్యాంగ సవరణ తీసుకురావడానికి వీకర్ సెక్షన్స్‌కు సహకారం ఇవ్వడానికి అవకాశం కలుగచేయాలి. వెనుకపడిన జాతులవారికి సహాయం చేయాలని ముఖ్యమంత్రి గారికి దృఢమైన నమ్మకం, సిన్సియారిటీ ఆఫ్ పర్పస్ ఉందని నాకు ఎప్పుడు విశ్వాసం కలిగిందంటే - ఈమధ్య బాంకర్స్ కాన్ఫరెన్సు జరిగింది. ఆ సమావేశంలో చిన్న వృత్తులు చేసుకునే వెనుకబడిన వారైన కుమ్మరి, కమ్మరి, మంగలివంటి వారికి ఎటువంటి సెక్యూరిటీ లేకుండా లోన్స్ ఇవ్వాలని ఆ విధంగా వారి వారి వృత్తులలో పైకిరావడానికి అవకాశం కల్పించాలని చెప్పారు. దానినిబట్టి చూస్తే ముఖ్యమంత్రిగారి సిన్సియారిటీని అనుమానించడానికి ఎటువంటి అవకాశంలేదు. కె. యస్. నారాయణగారు, కొండా లక్ష్మణబాపూజీగారు వెనుకబడిన తరగతులకు సంబంధించి ప్రత్యేక డైరక్టరేటు ఏర్పాటు చేస్తేనేకాని ఏమీ సాధించడానికి అవకాశం ఉండదు అన్నారు. దానికి హెడ్‌గా ఒక బాక్‌వర్డు తరగతులకు చెందిన ఉద్యోగిని నియమించాలని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :- అధ్యక్షా. వెనుకబడిన తరగతులకు సంబంధించిన జి. వో. ఇష్యూచేశారు. హైకోర్టువారు దానిని కొట్టివేశారు. బాక్‌వర్డు క్లాసెస్ కమిషనువారు సూచించిన ఎడ్యుకేషనుదీ, ఎంప్లాయిమెంటు విషయంలో హైకోర్టు తీర్పు అడ్డంవస్తుంది కాని ప్రభుత్వం డబ్బు ఖర్చుచేసి, కొంత ఖర్చు లేకుండాను, కలుగచేసే సౌకర్యాలు విషయంలో అడ్డం ఉండదు. ఉదాహరణకు వడ్రంగులకు కర్ర కావాలి. వారు చాలా బాధపడుతున్నారు. వారికి అడవినుంచి ప్రత్యేకం కేటాయించి చౌకధరకు కర్ర ఇచ్చినట్లయితే కొంత సౌకర్యంగా ఉంటుంది. హైకోర్టు కొట్టివేసింది అంటే చేతులు ముడుచుకుని కూర్చునేబదులు కోర్టు తీర్పుతో నిమిత్తం లేకుండా వివరాలతో కూడిన మిగతా రికమెండేషన్సు అమలు చేయడానికి అవకాశం ఉంది. అందుకు వెంటనే చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- అధ్యక్షా, మిత్రులు మాట్లాడిన విషయాలను బలపరుస్తున్నాను. పేదలకు ఇండ్లు ఇస్తున్నాం అన్నారు. వెనుకబడిన తరగతుల వారికి

ఇండ్లు ఇవ్వబడుతున్న సమయంలో ఆపివేస్తారు. ఎటువంటి ఇబ్బంది లేకుండా స్థలాలు ఇస్తే కన్‌జెస్టెడ్ ఏరియాలనుంచి బైటపడతారు. ఇందుకు రాజ్యాంగం, హైకోర్టు తీర్పు అడ్డంరాదు.

శ్రీ టి. వి. రాఘవులు (గోపాలపురం) :- సర్. ఇప్పుడు రాజ్యాంగరీత్యా ఏర్పడిన చిక్కుని అధిగమించాలంటే మనం ఏదయినా సవరణ గురించి ఆలోచించాలి తప్ప ప్రభుత్వం చేయవలసిన కృషి అంతా చేసినది. అందులో మనం ముందుకు వెళ్ళాలంటే ఏదయినా సవరణ గురించి ఆలోచించాలి. రెండవది కొంతమంది ఒక భావం వ్యక్తంచేశారు. కేవలం సర్వీసెస్‌లో ప్రాతినిధ్యం, కళాశాలలో అడ్మిషన్సు విషయమే కదా అడ్డువస్తుంది. తక్కిన వాటిలో ఎందుకు చేయలేదు అన్నారు. వీకర్ సెక్షన్ అని ఆర్టికల్‌లో వాడిన భాష. మనం తయారుచేసిన లిస్టులో కులాలపేర్లు ఉన్నాయి. కులాల ప్రాతిపదిక తీసుకున్నారనే అభ్యంతరం హైకోర్టు చెబుతున్నది. కనుక మనం ఏవిధముగా ముందుకు ప్రొసీడు కావడానికి వీలులేదు.

శ్రీ సి. వి, కె. రావు :- ఆయనను హైకోర్టు జడ్జి చేయవలసినది.

శ్రీ టి. వి. రాఘవులు :- నేను హైకోర్టు జడ్జిని అయితే జీ. ఓను అప్‌హోల్డ్ చేస్తును. జీ. ఓ. కావాలనేవాడను. కాని యిప్పుడు అప్‌హోల్డ్ చేయడం నాచేతిలోలేదు. చిత్రం ఏమిటంటే మదరాసులో యిటువంటిది అభ్యంతరంలేదు. మైసూరులో 6 సార్లు కొట్టేశారు. మనది 6 సార్ల వరకు వెళ్ళలేదు, గ్రంధం. సమాజంలో బడుగు జాతుల వారికి యివ్వడంలో ప్రభుత్వం చేయతగిన కృషి చేసినది. అపీలు తొందరలో అయితే బాగుంటుంది. సంస్కరణ గురించి తలపెట్టాలని గట్టిప్రయత్నం చేయాలని కోరుతున్నాను,

శ్రీ డి. పెరుమాళ్ళు :- అధ్యక్షా. బాక్‌వర్డు క్లాసెస్ కమిషను రిపోర్టుపైన రీజియనల్ కమిటీలో అసెంబ్లీలోకూడా చర్చ జరిగింది. దానిమీదట ప్రభుత్వంకూడా చర్యతీసుకోవడం జరిగింది. హైకోర్టులో కొట్టివేయబడిన బ్యాక్‌వర్డు క్లాసెస్ కమిషను రిపోర్టు గురించి తిరిగి సుప్రీంకోర్టుకు ప్రభుత్వం తరఫున అపీలు చేయడంకూడా గౌరవ సభ్యులకు తెలిసినదే. కాని ప్రభుత్వం చేయగలిగినదంతా చేసినది. మరి కోర్టువారు యిచ్చినటువంటి జడ్జిమెంటు ప్రకారం ఉల్లంఘించడానికి వీలుకాకుండా ఈ జడ్జిమెంటు చెబుతూంది.

శ్రీ సి. వి. కె. రావు :- జడ్జిమెంటు మొత్తం మా ముఖాన ఒక కాపీపడేస్తే మేము చూసుకుని చెప్పేవారము.

Sri D. Perumallu .- In G. O. Ms. No. 1783, Education, Dated 23-9-1970, the Government upheld the status of 93 communities as backward classes. The High Court in its Judgement dated 13-5-1971

held that this G O. Ms. No. 1793, Education dated 23-9-1970 as invalid stating that it violated Article 14 and Article 15 of the Constitution. The entire classification of backward classes was held to be wrong. The Government filed an appeal in the Supreme Court against the High Court Judgement. The Supreme Court did not grant stay of the judgement of the High Court. The case is now pending in the Supreme Court. So long as the Appeal is pending in the Supreme Court, the Government cannot issue a fresh list of backward classes as this may be construed as acceptance of the decision of the High Court that the present classification was wrong and the Government case in the Supreme Court may adversely affect.

Sri Konda Lakshman Bapuji :- It cannot be for all the purposes. As Sri Ch. Rajeswara Rao pointed out, there are so many issues where the rights of some Classes would not be affected or challenged.

శ్రీ డి. పెరుమాళ్ళు :- లోగడ వెనుకబడిన జాతులకు ఏమయితే మనం చేయడానికి చూస్తున్నామో, బలహీన వర్గాలకు లోగడ యిచ్చిన సౌకర్యం తిరిగి సుప్రీం కోర్టువారి నిర్ణయం వచ్చేవరకు అమలు చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. హైకోర్టువారు ఈ జీ. ఓ. చెల్లదని తీర్పు యిచ్చినందున వెనుకబడిన జాతులకు ఉద్యోగంలో కాని వృత్తి కళాశాలలో కాని సీట్లు కేటాయించడం న్యాయవిరుద్ధమని భావిస్తున్నది. ఈ కారణముచేత స్కాలర్‌షిప్స్ వగైరా ఇచ్చుట న్యాయవిరుద్ధమని ప్రభుత్వము తలచుచున్నారు. అయినప్పటికికూడా యిదివరకు మనం చేస్తున్నాం, ఆర్థికంగా వెనుకబడిన వారికి ఏ విధముగా చేసినామో ఆ విధముగా చేయడానికి సుప్రీంకోర్టు జడ్జిమెంటు వచ్చేవరకు చేయడానికి ప్రభుత్వం సంకల్పించుకున్నది. చెప్పినారు చాలమంది సభ్యులు. జాయింటు డైరెక్టరు పోస్టుఫిల్ అప్‌చేయాలని, ఎందుకు చేయలేదని అడిగినారు. అది ప్రస్తుతానికి అవసరంలేదని ప్రభుత్వం పరిశీలించి మొదటనే ........

శ్రీ కె. లక్ష్మణ్‌బాపూజీ :- ప్రభుత్వం అంటే ఎవరు? క్యాబినెట్ డిసైడ్ చేసినప్పుడు జాయింట్ డైరెక్టరు ఫర్ ది ప్రెజెంట్ అని గవర్నమెంటు చేసిందానికి వ్యతిరేకంగా ఎవరు డిసైడు చేసినారు ?

శ్రీ డి. పెరుమాళ్ళు :- క్యాబినెట్టు డిసైడు చేసినది కాని అంతగా పనిలేదు. లోగడ సుప్రీమ్‌కోర్టుకు అపీలు చేయడం తరువాత అపీలు నిర్ధారణ అయిన తరువాతకూడా చేయాలనే ఉద్దేశ్యముతో ప్రభుత్వం సంకల్పించింది. అపాయింటుమెంటు చేయడానికి సిద్ధముగా ఉన్నాం. ప్రస్తుతానికి అంత పనిలేదని భావించినాము. జడ్జిమెంటు వచ్చిన తరువాత జాయింట్ డైరెక్టరు పోస్టుఫిల్ అప్‌చేస్తాము. హౌస్‌సైట్స్ విషయంలో చెప్పినారు. న్యాయంగానే చేస్తూనేఉన్నాం. ఇదివరకు 12 శాతము....

శ్రీ కె. లక్ష్మణ్‌బాపూజీ :- జడ్జిమెంటు వచ్చిన తరువాత ఎన్నిరోజులకు చేస్తారు ?

శ్రీ డి. పెరుమాళ్ళు :- వెంటనే చేస్తాం.

శ్రీ కె. లక్ష్మణ్ బాపూజీ -- వెంటనే అంటే ఎన్నిరోజులు పడుతుంది? ఫర్ ది ప్రెజెంట్ అంటే యింకా టైము రాలేదు.

శ్రీ డి. పెరుమాళ్ళు :- ఆ పోస్టువల్ల ఉపయోగం లేదని....

శ్రీ కె. లక్ష్మణ్ బాపూజీ :- ఎంతపని పెండింగులో ఉందని అడిగినారా ? You want to nullify the whole backward classes issue?

శ్రీ డి. పెరుమాళ్ళు :- బ్యాక్ వర్డు క్లాసెస్‌కు యింగ్లస్థలాలు సేకరించిన సందర్భంలో 25% వరకు చేయడానికి నిర్ణయం తీసుకున్నాం. 25% వెనుకబడిన తరగతులకు యివ్వడం జరుగుతున్నది. సెపరేటు డైరెక్టరేటు కావాలని కమిషనువారు సూచన చేశారు. ప్రభుత్వం చాలా పరిశీలన చేసినది. పరిశీలన చేసినమీదట అవసరం ఉండదు. సెపరేటు డైరెక్టరేటు అని నిర్ణయం తీసుకున్నది. అందుచేత సెపరేటు డైరెక్టరేటు పెట్టడం అనేది ........

శ్రీ కె. యస్. నారాయణ :- అవసరం లేదని ఎందుకు అన్నారు ?

శ్రీ డి. పెరుమాళ్ళు :- సెపరేటు సెల్ సూచన చేశారు కమిషను, ఇదివరకు షెడ్యూల్డ్ క్యాస్ట్స్ షెడ్యూల్డ్ ట్రయిబ్స్ సెల్ ఉంది. ఆ సెల్‌లోనే వెనుకబడిన జాతుల సమస్య తీర్చడానికి అవకాశం ఉంటుంది అనే ఉద్దేశ్యముతో సెపరేటు సెల్ అవసరం లేదని ఒక నిర్ణయానికి వచ్చింది.

శ్రీ కె. లక్ష్మణ్ బాపూజీ :- సెపరేటు సెల్ కావాలని డిసైడు చేశారు.

శ్రీ డి. పెరుమాళ్ళు :- సూచన చేశారు. కాని అది అంత అవసరంలేదు. షెడ్యూల్డ్ ట్రయిబ్స్‌కు ఉంచిన సెల్‌లోనే వెనుకబడిన తరగతుల సమస్యలు పరిష్కరించవచ్చు అనేటటువంటి ఉద్దేశ్యముతో సెపరేటు సెల్ అక్కరలేదనే నిర్ణయానికి ప్రభుత్వం వచ్చింది.

శ్రీ కె. లక్ష్మణబాపూజీ :- క్యాబినెట్ నిర్ణయానికి వ్యతిరేకంగా అడ్మినిస్ట్రేటివ్ డెసిషన్ తీసుకున్నారు. సెల్ కావాలని క్యాబినెట్ డిసైడ్ చేసినది. అక్కర లేదని మంత్రిగారు అంటున్నారు.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు, (అమలాపురం) :- ఏ ఏ కారణాలవల్ల క్యాబినెట్ డెసిషన్ రూల్ ఔట్ చేశారు. ఇక్కడ అంతా శాసన సభ్యులే కనుక రహస్యముగా ఉంచవలసినది ఉండదు. కారణాలు చెబుతారా ?

శ్రీ డి. పెరుమాళ్ళు :- బ్యాక్‌వర్డ్ కమిషను సూచన చేసినప్పుడు పరిశీలన చేసి....

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు :- ఎందుకు అవసరం లేదనుకున్నారో కారణాలు చెప్పారుకాదు.

శ్రీ డి. పెరుమాళ్ళు :- షెడ్యూల్డ్ క్యాస్ట్సుకు సెల్ ఉంది. కనుక వెనుక బడిన తరగతులకు సెల్ అక్కరలేదు. షెడ్యూల్డ్ క్యాస్ట్సుకు డైరెక్టరేటు ఉందికనుక సపరేటు డైరెక్టరేటు అవసరంలేదని ప్రభుత్వం నిర్ణయానికి వచ్చింది.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు :- కావాలనిచెప్పే కమీషను మెంబర్సు శాసన సభ్యులు తెలివి లేనివారు అసమర్థులు అనా, ఏ కారణంచేత రూలౌట్ చేశారు?

శ్రీ డి. పెరుమాళ్ళు :- ప్రస్తుతము అంత అవసరము లేదనే నిర్ణయానికి ప్రభుత్వము వచ్చినది.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :- ఏ కారణమువల్ల ? ప్రజా ప్రతినిధులు చెప్పిన పాయింటుకు విలువ లేదన్నమాట.

శ్రీ కె. ఎస్. నారాయణ :- హైకోర్టు డెసిషన్ వచ్చిన తరువాత 7 మాసాలలో ఏమి చేశారో చెప్పగలరా ?

శ్రీ సి. వి. కె. రావు :- అధ్యక్షా, హైకోర్టు తీర్పును సమర్థించుకొంటున్నారు. ప్రభుత్వాన్ని సమర్థించుకొంటున్నారు. హైకోర్టు బ్యాక్‌వర్డ్ క్లాసెస్ లేవు అన్నది కనుక లేవు. దానిమీద ఇంకొక కోర్టు చెప్పాలి. తాము ఎట్లాగూ బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌కి సహాయము చేస్తున్నారు కాబట్టి ఇంక చేయవలసినది లేదని అంటారా ? ఇదేనా అవలంబించే పద్ధతి ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- అధ్యక్షా, బ్యాక్‌వర్డు క్లాసెస్, వీకర్ సెక్షన్స్, సోషల్లీ అండ్ ఎడ్యుకేషనల్లీ బ్యాక్‌వర్డు పీపుల్‌కి మన సమాజములో సాంఘిక న్యాయము, ఆర్థిక స్తోమత కలిగే దానికి ఈ ప్రభుత్వము కొంత ప్రయత్నము చేయాలనే చిత్తశుద్ధితో వుంది. దీనికి, ఎన్నికలకు ఏమాత్రము సంబంధము లేదు. సమాజములో అన్ని వర్గాలకు అందులో ముఖ్యముగా వెనుకపడ్డ వర్గాలకు సహాయము చేస్తేనే ఒక సోషలిస్టు సమాజము తరహాలాంటిది ఏర్పాటు కావడానికి అవకాశం వుందని ప్రభుత్వము ఖచ్చితమైన నిర్ణయములో వుంది. కొన్ని సం. ల పాటు కేంద్ర ప్రభుత్వము, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా దీనిని బాగా ఆలోచించాలి. తగినంతవరకు ఆర్థిక సహాయాన్ని చేకూర్చుకోవాలి. ఆర్థిక సహాయముతోపాటే సంఘములో కూడా గౌరవము వస్తుందని మనకు తెలుసు. దురదృష్టము. నేను యిప్పుడు హైకోర్టు జడ్జిమెంటును క్రిటిసైజ్ చేసే పరిస్థితులలో శాసనసభ వేదికనుంచి చెప్పలేను కాని నాకు వున్న భావాలు వున్నవి. దీనిని మన రాష్ట్రములో 3 సార్లు కొట్టివేసినట్లు వున్నారు. వెనుక ఒకసారి చేశాము. దానిని కొట్టివేశారు. వారు చెప్పిన మాటలను దృష్టిలో పెట్టుకొని మంత్రివర్గము ఏదో కొన్ని కమ్యూనిటీలను మాత్రమే ఆర్బిట్రరీగా చేసినదనే భావానికి తావు లేకుండా అర్హులైన వారితో ఒక కమీషనును ఏర్పాటుచేసి, రాష్ట్ర వ్యాప్తముగా పర్యటనచేసి, సోషల్, ఎకనమికల్, ఎడ్యుకేషనల్ కండిషన్స్ చూసి సిఫార్సు చేయాలని అన్నాము. దానివల్ల కొంత ఆలశ్యము అయినది. ఆలస్యము అయినప్పటికి ఏదో ఒక సిఫార్సు వారు

చేశారు. ఆ సిఫార్సును ప్రభుత్వము బాగా ఆలోచించి నిర్ణయాలు చేసేముందు కొంత మంది స్నేహితులు లక్ష్మణబాపూజీవంటి వారితో మాట్లాడి నిర్ణయాలు చేశాము. దురదృష్టము కొద్ది దానిని హైకోర్టు కొట్టివేయడము జరిగింది. మనము సహజముగా సుప్రీమ్ కోర్టుకు అప్పీలు పెట్టాము. ఈ నెలాఖరుకు సుప్రీమ్ కోర్టు ముందుకు రావచ్చునని లక్ష్మణ్‌గారు నాతో చెప్పారు. సుప్రీమ్ కోర్టువారు స్టే యిచ్చివుంటే మన కార్యకలాపాలు కొంతవరకు సాగడానికి అవకాశము వుండేది. స్టే యివ్వకపోయినప్పటికి, ప్రింటింగు లాంఛనాలు లేకపోయినప్పటికి వినడానికి తయారుగా వున్నారని విని సంతోష పడ్డాను. ఈ సందర్భములో తగిన హోదా కలిగిన అడ్వకేటును పెట్టినది. బ్యాక్ వర్డ్ క్లాసెస్ తరపున లక్ష్మణ్‌గారు, ఇతర స్నేహితులు వచ్చి నాతో చెప్పినారు. థర్డ్ పార్టీగా ఇంటర్‌వీన్ అయి వారి తరపున తగిన హోదా కలిగిన ప్లీడరును పెట్టుకొంటే ఆయన ఖర్చులు కూడా యివ్వడానికి నేను ఒప్పుకొన్నాను. దీనిలో ఎవరికి ఏమి అనుమానము వుండడానికి వీలు లేదు. ప్రభుత్వ ప్లీడరు సరిగా చేశారా లేదా అనే మాట లేకుండా వుండటానికి మాకు సంబంధించినంతవరకు అది మంచిది అనుకొంటున్నాను, థర్డ్ పార్టీ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సుప్రీమ్ కోర్టుకు మనవి చేయగలిగిన శక్తి వుండి చేసినట్లయితే దానికికూడా సహాయపడతాను. కమిషను రిపోర్టు రాగానే వెంటనే ఆలోచన చేయడం జరిగింది. నిర్ణయము చేయడము జరిగింది, నిర్ణయము చేసిన తరువాత అన్ని ఇన్‌స్టిట్యూషన్స్‌కి, సర్వీసు కమిషనుకు, పంచాయతీరాజ్ ఇన్‌స్టిట్యూషన్స్‌కి ఉత్తర్వులు జారీ చేయబడినవి. సర్వీసు కమిషను కండక్ట్ చేసిన గ్రూప్ 1 సర్వీసెసెకి రిటన్ టెస్ట్ అయినప్పటికి, ఓరల్ టెస్ట్ వున్న సందర్భములో బ్యాక్‌వర్డ్ కమిషనుయొక్క సిఫార్సులను అంగీకరించినట్లు మేము ఉత్తర్వులు యిచ్చాము. కాబట్టి దానిని మనస్సులో పెట్టుకొని చేయవలసి వుంటుందని చెప్పడము జరిగింది అని కౌన్సిల్‌లో ఒక క్వశ్చన్‌కు ఆన్సరు చెబుతూ ఈ రోజున చెప్పడము జరిగింది. దీనిలో మేము తగు శద్ధ తీసుకొనలేదనే విషయము లేదు. ఢిల్లీలో సోషల్ వెల్‌ఫేర్ మినిష్టర్సు కాన్ఫరెన్స్ జరిగింది. దానికి హాజరైన ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్‌నుంచే తప్ప ఇంకే ముఖ్యమంత్రి హాజరు కాలేదు, దానిలో రిజెన్‌గా చెప్పాను. అక్కడ ప్లీడ్ చేసినది మనవి చేస్తాను.

I would also like to draw your attention to certain difficulties in the extension of employment and educational opportunities for Backward Classes other than Scheduled Castes and Scheduled Tribes Though constitution permits preferences in the case of Backward Classes, our experience is that the conditions are not easy to implement. We have set up a Backward Class Commission which listed the Backward groups in the State and we have issued orders providing for reservation in services and educational institutions for the groups in the State. This order has been struck down by the High Court and though we are taking up the matter in appeal, it seems to me that there may be need for appropriate legislative action to set out acceptable criteria for defining what constitutes the Backward class in order to ensure that those provisions for their benefit are not subject to attack on constitutional grounds.

ఇది నేను అక్కడ చెప్పిన విషయము. దానితో సంతోషపడి పూరుకోలేదు. ఆ సమావేశము ఈ సంవత్సరము మే నెల 22 న జరిగింది, తరువాత జూలై 20 వ తేదీన సెక్రిటేరియట్ తరఫున పోయిన ఉత్తరములో క్లియర్‌గా చెప్పాము. ఆ వుత్తరమంతా చదవవలసిన అవసరము లేదు. లక్ష్మణబాపూజీగారు ఢిల్లీ వెళుతున్నప్పుడు దాని కాపీ కూడా యిచ్చాము.

Though this Government are going in appeal, it is felt necessary to amend the Constitution to set out the acceptable criteria of defining దానిలో చెప్పింది ఇక్కడ చెప్పకొని వారికి వ్రాయడం జరిగింది. ఈ మధ్య నేను ప్రధాన మంత్రిగారిని కలుసుకొన్నప్పుడు ఈ సంగతి వారితో చెప్పడం జరిగింది. ఏదైనా కాన్‌స్టిట్యూషనల్ ఎమెండ్‌మెంట్స్ అవసరమయితే ఇలా డిపార్టుమెంటు చేత ఎగ్జామిన్ చేయించి ఒక స్వరూపం తీసుకువస్తే, తీసుకువచ్చేట్లు తమరు బహిరంగంగా చెబితే దానికో ప్రత్యేకత వస్తుందని వారికి నేను చెప్పి వచ్చాను. మళ్ళీ అవకాశం వచ్చినప్పుడు తప్పకుండా చెబుతాను, దానిలో అనుమానం ఏమాత్రం లేదు. గవర్నమెంట్ వ్యవహరించేటప్పుడు పబ్లిక్‌గా వ్యవహరించాలి కాని ప్రయివేటుగా వ్యవహరించడానికి అవకాశం లేదు. అనేక ఇన్‌స్టిట్యూషన్స్‌కు మేలు జరిగాలి కాబట్టి ఉత్తర్వు ద్వారా, ఆర్డరుద్వారా మనం చేయవలసిందే తప్ప ఇంకోటి కాదు. పోయిన సంవత్సరం మేము బ్యాక్‌వర్డ్ క్లాసెస్, లిస్టెడ్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్, ఎకనమికల్లీ బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌కు 65, 66 లక్షలు వున్నప్పుడు ఈ సంవత్సరం కోటి రూపాయలు చేయాలని, అందులో లిస్టెడ్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌కు 70 లక్షలు ఇవ్వాలని, అదర్ ఎకనమికల్లి బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌కు 30 లక్షలు ఇవ్వాలని మేము కేటాయించాము. ఇప్పుడాక సందిగ్ధావస్థలో వున్నాము. లిస్టెడ్ బ్యాక్‌వర్డు క్లాసెస్ అని ఆర్డరులో ఇవ్వటానికి లేదు. ఎకనమికల్లి బ్యాక్‌వర్డు క్లాస్ ఈ లిస్టును దృష్టిలో పెట్టకొని చెప్పవచ్చు. కాని అప్పుడు స్నేహితులు ఎక్కువ భాగం ఎకనమికల్లి బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌కు ఇస్తే నువ్వు తప్పుచేశావు అని అనవచ్చు.

శ్రీ కె. లక్ష్మణ్‌బాపూజీ :- ఆర్టికల్ 46 క్రింద వీకర్ సెక్షన్ అని మీరు నోటిపై చేయవచ్చు, ఎడ్యుకేషనల్ ఫెసిలిటీస్, స్కాలర్‌షిప్స్ ఇవ్వవచ్చు కదా,

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- మాకు ఆక్షేపణ లేదు. If that is possible, certainly వారికి ఇవ్వాలనే ప్రత్యేకంగా ఎలాట్ చేసింది కాబట్టి దానిని ఇవ్వటానికి లీగల్, కాన్‌స్టిట్యూషనల్ అబ్జెక్షన్ వుంటే తప్ప మానసికమైన అనుమానం లేదు. 46 కూడా మేము ఎగ్జామిన్ చేస్తాము. మీరుకూడా చేయించండి. అలా వీలు వుందంటే లక్షణంగా ఇష్యూ చేయడానికి ఏ మాత్రం అభ్యంతరం లేదని నేను మనవి చేస్తున్నాను. So long as money is set part for listed backward classes we have no objection if it is otherwise valid అయినప్పటికీ నేను ఒక సలహా చెబుతాను. మనం వారికి అధికారం ఇచ్చేదానికంటే - నెలలోపు తేలుతుంది. సుప్రీం కోర్టుని కూడా తేలుతుంది - సుప్రీంకోర్టు మనం ఇచ్చిన ఆర్డర్‌ను అంగీకరించారా మనకు ఇచ్చింది

లేదు. ఆటోమాటికల్లీ ఆర్డర్స్ కెన్ బి ఇస్యూడ్, ఒకవేళ అంగీకరించక పోతే We will sit together and decide how best this money can be distributed to those listed backward classes.

శ్రీ కె. లక్ష్మణ్‌బాపూజీ :- ఇటువంటి విషయాలన్నీ పరిశీలించటానికి ఒక ఎడ్వైజరీ కమిటీ వుంటే It will be very helpful to the Government also.

Sri K. Brahmananda Reddy :- We will certainly consider. There is no big difficulty. We can have an advisory committee. We are not against it. లక్ష్మణ్‌గారు బ్యాక్‌వర్డు క్లాసెస్ యొక్క హాస్టల్స్ గురించి చెప్పారు. మన స్టేటులో ప్రైవేటు హాస్టల్స్ 181, గవర్నమెంటు హాస్టల్స్ 43 వున్నాయి. ప్రైవేటు హాస్టల్స్‌లో బాయిస్ అండ్ గరల్స్ 6,563 వున్నారు.

శ్రీ సి. వి. కె. రావు :- వీటిల్లో దొంగ లెక్కలు వున్నాయి.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- దొంగ లెక్కలు లేవు. ఇవి డబ్బు ఇచ్చే లెక్కలు, గవర్నమెంటు హాస్టల్స్‌లో 2,294 మంది మొత్తం 8,857 మంది వున్నారు. ప్రైవేటు హాస్టల్స్ బ్యాక్‌వర్డు క్లాసెస్‌కు వున్నవాటికి ఇప్పుడు హరిజన హాస్టల్స్ మాదిరే ఇస్తున్నాము.

శ్రీ కె. లక్ష్మణ్‌బాపూజీ :- ఓన్ బిల్డింగ్ వున్నవారికి ఏమీ ఇవ్వడంలేదు. కిరాయికి తీసుకొన్న హాస్టల్స్‌కే ఇస్తున్నారు.

Sri K. Brahmananda Reddy :- According to the Director, there is no distinction made, అద్దెకు తీసుకున్నా, స్వంత భవనంవున్నా దేర్ ఈజ్ నో డిస్టిన్‌క్షన్.

శ్రీ కె. లక్ష్మణ్‌బాపూజీ :- గవర్నమెంటు హాస్టల్స్ మీరు డిస్ట్రిక్టు లెవెల్‌లో ఎక్కువ సార్టు చేయవచ్చుకదా.

Sri K. Brahmananda Reddy .- We can start. 43 హాస్టల్స్ వున్నాయి. మళ్ళీ ఇన్ ఎడిషన్ 22 స్టార్టు చేశారు. లాస్ట్ జూన్ నుండి గవర్నమెంటు తరఫున స్టార్టు చేశారు.

శ్రీ కె. ఎస్. నారాయణ :- ముఖ్యమంత్రిగారు ప్రధాన మంత్రిగారికి ఉత్తరం వ్రాశామని చెప్పారు. వారు ఏమన్నారు ? వారి నుంచి సమాధానం వచ్చిందా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- ఇంకా రాలేదు. వస్తే చెబుతాను.

శ్రీ కె. లక్ష్మణ్‌బాపూజీ :- కలుసుకున్నప్పుడు మాట్లాడారు కదా. ఆమె అనుకూలంగా వున్నారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- అనుకూలంగా వున్నట్లుగా నాకు కన్పించింది.

ఇంతకుముందే హరిజనులకు హౌస్ సైట్స్ ఇస్తున్నట్లు మంత్రిగారు చెప్పారు. అక్కడ 25 పర్సెంట్ బ్యాక్‌వర్డ్ క్లాస్ వారికి ఏర్పాటు చేయమన్నాము. హరిజనులకు వచ్చే డబ్బు తక్కువ ఏమీ గాదు. అయినా వారి హౌస్‌సైట్స్ కొరకు డబ్బు పెంచడం చేశాము. హరిజన హాస్టల్స్‌లో కూడా 10 పర్సెంట్ బ్యాక్‌వర్డ్ క్లాస్ స్టూడెంట్స్‌కు వుండి తీరాలని చెప్పాము. ఈ మధ్య పత్రికలలో కూడా వచ్చింది. కేంద్ర ప్రభుత్వం క్రాష్ ప్రోగ్రామ్ హౌస్ సైట్ విషయంలో అలోచిస్తున్నదని వచ్చింది. వారు ఎన్నాళ్ళు ఆలోచిస్తారో తెలియదు. కేవలం హరిజనులకు, గిరిజనులకు అని చెప్పలేదు. Since the conditions of housing in the rural areas particularly for the landless workers were most acute. అది రాష్ట్ర ప్రభుత్వాలకు సహాయం చేస్తుందన్నారు. ఇది నేను రెండు సంవత్సరాలనుండి మనవి చేస్తున్నాను. ఎట్‌లీస్టు మ్యాచింగ్ గ్రాంట్ అయినా ఇవ్వండి. ఈ హెడ్ క్రింద రాష్ట్ర ప్రభుత్వం ఎంతవరకు కేటాయిస్తుందో అంత సొమ్ము మీరు ఇస్తే ఇంకా స్పీడ్‌గా, ఇంకా ఎక్కువమందికి చేయడానికి అవకాశం వుంటుందని రెండు సంవత్సరాలనుంచి చెబుతున్నాను. ఇప్పటికైనా ఒప్పుకున్నారు. అది కొంచెం ఎక్కువగా వస్తే మనం అదనంగా సహాయం చేయడానికి అవకాశం దొరుకుతుందని మనవి చేస్తున్నాను. ఆర్టిజాన్స్ వున్నారు. పాటర్స్ వున్నారు, ఫిషర్‌మెన్ వున్నారు; బ్లాక్‌స్మిత్స్ వున్నారు, రకరకాలవారు వున్నారు. వారికి లైసెన్స్ ఫీజ్ తీసేశాము. దానితోబాటు ఎకనమిక్ డెవలప్‌మెంటుకు ప్రభుత్వం తప్పకుండా ఆలోచిస్తుందని మనవి చేస్తున్నాను.

Mr. Speaker .- The House now stands adjourned to meet again at 8-30 a. m., tomorrow.

(The House then adjourned till half past Eight of the clock on Thursday, the 12th August, 1971.)

## APPENDIX
## STATEMENT ON REVENUE DEMANDS FOR 1971-72

### ADVERSE SEASONAL CONDITIONS

The early rains of April and May, 1971 had generated hopes of favourable seasonal conditions this year. However, the below normal rain fall received in June, 1971 and the unprecedented dry spell in July, 1971 have completely altered the situation. Reports received from the District Collectors disclose that irrigation tanks in many areas are without water and that irrigated cultivation could not commence Sowings of dry crops has also been affected and where crops had earlier been sown, they are reported to be withering away. In many parts, agricultural labour is without employment and reports of scarcity of drinking water and fodder in some areas have been coming in. Prices of food grains are also showing a raising trend. There was also a full fledged debate on seasonal conditions in the Legislative Assembly on 3rd August, 1971 following which, action has been taken on the lines indicated below :—

(a) An amount of Rs. 2 crores has been sanctioned by the Government and placed at the disposal of the Board of Revenue for allocation among the various districts according to needs for various drought relief measures.

(b) Telegraphic instructions have been issued to all Collectors not to resort to coercive processes in collection of land revenue and loans and where coercive processes have already been initiated to withdraw the proceedings.

(c) 10,000 tonnes of food-grains will be released immediately by the State Government for distribution through Super Bazar, Co-operative Societies. etc. Fair price shops will be opened wherever necessary.

The seasonal conditions are being closely watched and the Collectors have been instructed to send wireless reports once in every 5 days this month.

The Government of India have been addressed to send a study team to assess the drought situation and the nature and magnitude of the relief operations required and recommend appropriate Central assistance.

**Floods—September, 1970—Twin Cities :**

As the House is aware, the unprecedented rains on 21st September, 1970 in the twin Cities of Hyderabad and Secunderabad caused immense havoc inundating the lowlying areas in Hyderabad, damaging houses, the surface and underground drainage system and causing untold havoc and misery to a number of people. Relief measures to provide immediate succour to the affected public were undertaken. Long term measures to prevent the recurrence of similar calamities and to rehabilitate persons living in lowlying areas have also been taken on hand. The Government have sanctioned a sum of Rs. 1 crore for acquisition of lands, construction of tenaments and grant of loans for repair and reconstruction of houses while over Rs. 2 crores have been sanctioned for repairs to surface and underground drainage systems roads and buildings- More funds will be released for the twin cities. The districts of Adilabad, Nizamabad, Medak, Khammam, Kurnool, West Godavari and East Godavari were also affected due to unprecedented rains in August, 1970 A sum of Rs. 2.52 cores was realeased for all the above districts towards relief loans and works.

## (2) LAND REFORMS

A Bill for the extension of the scheme for the preparation and maintenance of a statutory Record of Rights now in force in the Telengana area of the State to the Andhra area was introduced during the current session and has been referred to a Joint Select Committee which has been requested to report back by 31st August, 1971.

A Bill further to amend the Andhra Pradesh Ceiling on Agricultural Holdings Act, 1961, with a view to render null and void alienations or transfers which have taken place on or after 5th June, 1971 and to provide for revisions to the District Collectors and other matters has been passed by the Assembly and is now going to the Council.

Section 38-E of the Andhra Pradesh (Telangana Area) Tenancy and Agricultural Lands Act, 1950 which provided for compulsory transfer of agricultural lands in the Telangana region of the State from land holders to tenants subject to certain conditions was struck down by the High Court of Andhra Pradesh. An amending Act (Act No 15 of 1971) has since been passed revalidating the Section after rectifying the defects pointed out in the High Court's judgment. Steps are being taken to see that the provisions of the amended section are implemented throughout Telangana expeditiously.

Legislation has already been undertaken to amend the Andhra Tenancy Act, 1956 which is in force in the Andhra area of the State with a view to provide for substantial reduction in rates of rents payable by tenants to landlords, security of tenure, right of first preference to the tenant in purchase of land proposed to be sold by the land-holder and ceiling on tenancy. A Bill for this purpose which has been passed by both Houses of Legislature is awaiting the assent of the President of India

(3) ABOLITION OF INTERMEDIARIES

**Estates in Andhra area :**

In pursuance of the legislation already enacted for the abolition of estates, out of the total estimated number of 11,206 estates situated in the Andhra area of the State 11,131 estates of various categories have been taken over by the Government under the Estate Abolition Act leaving a balance of 75 estates. The issue of notification in respect of the remaining estates has had to be held up pending final determination of their tenure by the appropriate authorities.

**Jagirs in Telangana area :**

Under the Andhra Pradesh (Telangana Area) Abolition of Jagirs Regulation, 1358 Fasli, in all 975. Jagirs were taken over. Provisional Commutation Awards have been issued in all the 975 jagirs. Final Commutation Awards have also been issued in respect of 892 jagirs, while 64 cases have been closed for want of records.

(4) WAIVER OF INTEREST ON LAND REVENUE DUES

According to Section 7 of the Revenue Recovery Act, 1864 arrears of land revenue shall bear interest at the rate of 6% per annum. It was brought to notice of the Government that the calcu

lation of interest due on arears of land revenue had not been attended to properly for some years. In view of the difficulties in preparation of accounts, and as it would cause hard-ship to the ryots if the interest amount of past faslis is collected at this stage after such a long time, Government have ordered that the levy and collection of interest on arrears of land revenue up to 1st July, 1970 in the State (to the extent that it has not already been levied and collected) in the State be waived.

**Pattadar's Pass Book :**

Government have recently issued instructions for preparation and maintenance of non-statutory enjoyment registers to indicate the the actual state of enjoyment on ground individualwise The registers will indicate the actual extent of enjoyment on ground by different individuals irrespective of whether the land is held on a single or joint patta and whether the survey number has been sub-divided or not. The Instructions also provide for issue of Pass Books to the ryots in the form of an extract of the enjoyment register This measure has been designed as an immediate facility to the ryots pending preparation of a formal Record of Rights, in the Andhra area of the State and pending up-to-dating of the Record of Rights in the Telangana area of the State.

**Village Accounts :**

The question of revision and integration of village accounts, with a view to bring uniformity in both the regions of the State, is engaging the attention of the Government, and a decision will be taken before the end of this year.

**Credit Pass Books and Pilot Programme :**

The question whether the system of revenue registry could be rendered more sophisticated so as to serve as a creditcard in respect of each individual ryot has been engaging the attention of the Government. It has been suggested that should such a system be evolved it would facilitate drawal of loans by ryots from different financial institutions. It has been recoginised that development of such a system may involve the enactment of appropriate legislation which may have to provide for the preparation and maintenance of a credit record the presentation and the endorsement of such a credit record at the time of grant of loans and other related matters. Pending further study of this question, Government decided in July, 1970 to implement a pilot project in 6 taluks of the State for bringing the Revenue Registry/Record of Rights up-to-date and for preparing a record of existing encumbrances For this purpose, Peddapuram taluk of East Godavari district, Voyalpadu taluk of Chittor district, Kurnool taluk of Kurnool district in Andhra and Yellareddy taluk of

Nizamabad district, Huzurnagar taluk of Nalgonda district and Vikarabad taluk of Hyderabad district were selected and special staff was also appointed for undertaking the work.

**Jamabandi :**

In the Andhra area of this State the practice has been to conduct Jamabandi at the Taluk Headquarters while in Telangana the instructions provide for holding the Jamabandi in 3 or 4 Centres in a Taluk. The Government have examined the question as to how the system of Jamabandhi can be made more useful and effective and instructions are being issued that hereafter Jamabandi shall be held at each Firka Headquarters It is expected that this will provide for effective checking of the accounts and field inspections, avoiding disturbance to the Village Offieers and make it easier for the ryots to have their grievances redressed.

**Sivai Jamabandi occupation of Kharij Khata lands in Telangana :**

Representations have been received by Government that penalties are being imposed on persons who have occupied Kharij Khata lands in the Telengana area of the State. Government have since made it clear that there should be no levy of penalities in cases where the occupants are landless poor persons who are eligible for the assignment of land under their occupation. The District Collectors have been instructed to keep this in view while deling with or reviewing such cases.

**Waiver of water rate penalties :**

A number of representations were received by the Government about the levy of penalties for irregular irrigation of lands from Government sources of irrigation. It was represented that in some cases the irregularity was only of a technical nature and that such irrigation had not caused any diminution of supply of water to the regular ayacut. It was also represented that in some cases penalties were levied for irrigation of certain lands which had been excluded from the regular ayacut but the irrigation of which was inevitable having regard to the situation of the adjoining lands. It was also represented that the high rates of penalties and the recovery of land revenue postponed due to drought and cyclone had resulted in a cumulative demand which was unduly burdensome The Government examined the matter and issued orders instructing the Collectors to review the cases in which penalties were levied or proposed to be levied during faslis 1376 to 1379, with a view to waiving collection of penalties in all cases where there had been no tampering with any irrigation source or where the irregular irrigation had not resulted in a diminution of supply of water to the regular ayacut. In all other cases, the District Collectors were authorised to determine the quantum of penalty not exceeding twice the normal charge for water, having regard to the circumstances of each case.

A Bill to repeal the Andhra Pradesh Sugarcane Crop Land Revenue Assessment Act, 1965, has been passed by the Assembly and is now before the Council.

## (5) ASSIGNMENT OF LANDS

With a view to expediting assignment of Government waste lands to landless Poor, the State Government launched with effect from 1st November, 1969 a Special Crash Programme. During the period from November, 1969 up to the end of March, 1971, 9.86 lakh acres of banjar lands have been assigned to the landless poor people. Under the Crash Programme, action is also being taken to evict the ineligible sivaijamadars in unauthorised occupation of Government waste lands. An extent of 98,257 acres was clearep from the possession of such persons and made available for assignment to landless poor people during the period from November, 1969 to March, 1971. Besides Government have also issued special instructions to all the District Collectors in April, 1971 directing them to complete the eviction of the ineligible sivaiamadars from unauthrised occupation of Government waste lands expeditiously so that more land could be made available for assignment to landless poor people. As much progress could not be achieved in this regard due to the recent strike of N. G Os etc., the need to evict the inligible sivaijamadars was again stressed in the recent Collectors' Conference. The total extent of land yet to be assigned is reported to be 4.71 lakh acres Of this figure, 1.50 lakh acres is under the occupation of eligible sivaijamadars; 1 18 lakh acres is under the occupation of ineligible sivaijamadars; and the remaining 2 03 lakh acres is unoccupied land It is expected that the work under crash programme will be completed by the end of March, 1972.

In view of the land hunger prevalent, Government ordered that such of those areas which do not contain forest growth or where the forest growth is not economical be inspected jointly by the officers of both Revenue and Forest Departments and de-reservation proposals sent to Government through the Chief Conservator of Forests. Accordingly joint inspections have been carried out and the joint team recommended de-reservation of 1,23,886 acres in various districts of the State. The Government accepted their recommendation and issued orders in G. O. Ms. No 2204, Food and Agriculture Department, dated 27th November, 1970 that these lands be disreserved and handed over to the District Collectors after getting the tree growth thereon cleared for their assignment to the landless poor.

**House sites :**

The policy regarding assignment of Government lands for house sites in Municipalities and other towns is contained in the B. S. O. 21. It has now been decided to extend the provisions of this B. S.O. to the Telangana area also.

**Lease of Lanka Lands -**

According to the practice being followed in the past, in villages where the total extent of lanka lands is 100 acres or more, every year 1/3rd of the total extent of lankas available in the village used to be reserved for sale by pubic auction and the remaining 2/3rd only disposed of in accordance with the orders then in force in favour of Co-operative Societies consisting of eligible persons. On receipt of representations from various sources, Government modified the policy and directed that the system of auctioning of 1/3rd of the lanka lands in villages having 100 acres or more be dispensed with and that in future all lanka lands should be leased out to Co-operative Societies of landless poor only without any reservation for disposal by public auction. This order came into effect from 12th June, 1970.

## (6) SURVEY

**Reorganisation of the Department :**

The Government have had under consideration. for some time past, the question of Reorganisation of the Survey and Land Records Branch of the Directorate of Settlements, Survey and Land Records in this State with a view to achieving greater efficiency and utility in the present scope of operations of the Branch. The more important objectives sought to be achieved as a result of the Reorganisation are:

(a) Improvement in the maintenance of Land Records in all the districts of the State by strengthening the district based survey maintenance establishment;

(b) Expediting the survey of the unsurveyed agency areas in the Andhra area of the State; and

(c) Renderinig the existing staff strengthin the different areas of the State flexible enough to undertake additional items of work such as land acqutaion, assignment, splitting up of Joint Pattas, etc., without the need for piecemeal sanction of additional staff and consequent recruitment of fresh persons and their retrenchment from time to time.

Accordingly, orders have been issued in G.O.Ms. No. 473, Revenue, dated 29th May, 1971 for strenthening the district maintenance establishment, etc., as a result of the above orders in each of the districts of the State there shall be a Deputy Surveyor for each firka, a Surveyor for each taluk and Deputy Inspector for each division with one Inspector at the district headquarters to attend to maintenence work. There will also be a Task-force of 20 Surveyors attached to each district headed by an Inspector and assisted by a Deputy Inspector. The maintenence establishment will be provided with 20/25 draftsmen headed by a Senior Draftsman.

**Agency Survey :**

For the purpose of survey of the unsurveyed Scheduled areas of the State and thereby ensuring the maintanance of a proper record of holdings and thus facilitate creation of a sense of security in the minds of the tribals in regard to the lands occupied by them, the Andhra Pradesh Scheduled Areas Ryotwari Settlement Regulation 1970 has been made and brought into force from 1st July, 1971. Four agency survey units have been set up in the year 1969 with head quarters at Parvatipuram, Anakapalli, Rajahmundry and Bhadrachalam. In G.O. Ms. No. 473. Revenue. dated 29th May, 1971, Government decided among others that the work relating to the survey of Agency Areas should be expedited and towards this end, a fifth Survey Party at Peddapuram in East Godavari district was constitued with effect from 20th July, 1971. Out of an area approximately of 3,645 sq. K. Ms. for survey an area of 1,466 Sq. K.Ms. was completed under measurement. For an area of 548 Sq. K. Ms; records have been supplied to revenue authorities for the issue of provisional pattas

**Twin Cities :**

The entire area of approximately 170 Sq. K. Ms. coming up for survey has been surveyed. An officer of a rank of Deputy Collector has been appointed as Final Check Officer, with effect from 1st August, 1967 for conducting final check operations. Records have been sent to Final Check Officer covering an area of 164.27 Sq. K.Ms. and for area of 87.65 Sq. K.Ms. records have bean received back from the Final Check Officer. Maps have been prepared for an area of 27.06 Sq K.Ms.

**Splitting up of Joint Pattas :**

The Scheme for Splitting up of Joint Pattas is in progress. By the end of March, 1971 out of the total number of 30,05,567 Joint Pattas in all the districts of Andhra Region, the Special Deputy Tahsildars have completed enquiries in respect of 9,58,157 Joint Pattas.

**Re-survey of Telangana :**

In the Re-survey of the Telangana Region under the diagonal and offset system as against an approximate area of 91.346.71 Sq. K.Ms. coming up for survey in the entire Telangana Region (excluding forest area) measurement operations have been completed in an area of 31,897 Sq. K.Ms. Maps were also prepared for an area of 17,265 Sq. K.Ms., out of which maps for an extent of 265 Sq. K.Ms. have been printed in the Central Survey Office, Hyderabad. The Government have however ordered that the further extension of operations relating to the re-survey of the villages in Telangana area under D & O System be suspended and that expeditious action be taken to complete the re-assesment and mapping operations in respect of villages in the Telangana area in which measurement operations under the Re-survey Scheme have already, been completed.

Final Check Officers in the cadre of a Deputy Tahsildar were posted for 10 Taluks at the rate of one each from August, 1970 to finalise the registry of holdings. The work is in progress.

## (7) REGISTRATION AND STAMPS

The question of toning up Administration of the Registration and Stamps Department has been engaging the attention of the Government for sometime. With a view to ensuring closer supervision of the Registration Offices and also to save touring time, the Government have reorganised the set up of the Registration and Stamps Department by dividing the existing 15 Registration Districts under 5 regions each region being manned by one Deputy Inspector-General (Registration and Stamps).

In order to check under-valuation of properties and consequent evasion in stamp duty it has been proposed that the Indian Stamp Act may be amended suitably providing for the levy of stamp duty on the true market value of the property in cases where it is felt that the consideration or value set forth in the instrument does not represent the true market value. A Bill has been introduced in this connection in the present sitting. As the Honourable Members are aware, the said Bill has been referred to the Select Committee.

Under the practice followed hitherto the appointments, etc., of private Stamp Vendors are dealt with by the Revenue Department. Since the officers of the Registration and Stamps Department are likely to have a better appreciation of the difficulties of the public in obtaining stamps and the performance of private stamp vendors, Government have considered the matter and issued orders entrusting the appointments, etc., of private stamp v endors to the Regisration Department.

With a view to facilitating the better functioning of stamp vendors, Government also purpose to issue orders doing away with the celling on commission allowed to private stamp vendors, thereby removing a disincentive to increased sales. Government have also decided in principle to under take direct sales of stamps to the public from Registration Offices in one district on a pilot basis and the scheme is likely to be sanctioned shortly.

---

## రెవిన్యూ డిమాండ్లపై వివరణ

### ప్రతికూల ఋతు పరిస్థితులు

1971 ఏప్రిల్, మే మాసాలలో వర్షాలు పడటం మూలంగా ఈ సంవత్సరం ఋతు పరిస్థితులు అనుకూలంగా వుండగలవనే ఆశ కలిగింది. కాని జూన్ నెలలో చాల తక్కువ వర్షాలు బడ్డాయి. జూలై నెలలో ఇదివరకెప్పుడూ లేనంతగా వర్షాభావస్థితి ఏర్పడింది. అందుమూలంగా పరిస్థితి పూర్తిగా మారిపోయింది. అనేక ప్రాంతాలలో

సాగునీటి చెరువులలో నీరులేదని, అందుచేత సేద్యపు పనులు ప్రారంభించడానికి వీలు పడలేదని జిల్లా కలెక్టర్లు పంపిన నివేదికలు తెలుపుతున్నాయి. మెట్ట పంటలకు సంబంధించి విత్తనాలు చల్లే పని దెబ్బతిన్నది. చల్లినచోట్ల పంటలు ఎండిపోతున్నట్లు వార్తలు అందుతున్నాయి. పెక్కు తావులలో వ్యవసాయ కూలీలకు పనిపాట్లు లేకుండ పోయాయి. కొన్నిచోట్ల మంచినీటికి కొరత ఏర్పడినట్లు, పశుగ్రాసానికి కూడ కొరత ఏర్పడినట్లు సమాచారం అందుతున్నది. ఆహార ధాన్యాల ధరలు హెచ్చుముఖం పడుతున్నాయి. ఋతు పరిస్థితులను గురించి 1971 ఆగస్టు 3వ తేదీన శాసనసభలో సమగ్రమైన చర్చ జరిగింది, దానిని పురస్కరించుకొని దిగువ తెల్పిన రీతిలో చర్య తీసుకోబడింది :

(ఎ) ప్రభుత్వం రూ. 2 కోట్ల మొత్తాన్ని మంజూరుచేసి రెవిన్యూబోర్డు ఆధీనంలో వుంచింది. అవసరాలనుబట్టి వివిధమైన అనావృష్టి సహాయ కార్యక్రమాలకోసం ఆ యా జిల్లాలకు ఈ మొత్తంనుంచి కేటాయింపు చేస్తారు.

(బి) భూమిశిస్తును, అప్పులను వసూలు చేయటంలో నిర్బంధ చర్యలు వేటినీ అనుసరించవద్దని. అట్టిచర్యలు ఇదివరకే ప్రారంభమైన సందర్భాలలో వాటిని ఉపసంహరించవలసిందిగాను కలెక్టర్లు అందరకు టెలిగ్రాంలద్వారా ఆదేశాలు పంపబడ్డాయి,

(సి) రాష్ట్రప్రభుత్వం వెంటనే 10,000 టన్నుల ఆహార ధాన్యాలను విడుదల చేస్తుంది. సూపర్ బజార్లు, సహకార సంఘాలు మున్నగు వాటిద్వారా వీటిని పంపిణీ చేస్తారు. అవసరమైన తావులలో సరసధరల దుకాణాలను తెరవడం జరుగుతుంది.

ఋతు పరిస్థితులను ఎప్పటికప్పుడు జాగ్రత్తగా గమనించటం జరుగుతున్నది. ఈ నెలలో ప్రతి ఐదురోజులకు ఒకసారి వైరులెస్ నివేదికలు పంపవలసిందిగా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వబడ్డాయి.

అనావృష్టి పరిస్థితి గురించి తెలుసుకోవడానికి, సహాయ కార్యక్రమాలు ఏరూపంలో ఎంతమేరకు అవసరమో నిర్ధారించి సముచితమైన కేంద్ర సహాయం విషయంలో సిఫారసు చేసే నిమిత్తం పరిశీలక బృందాన్ని పంపవలసిందిగా భారత ప్రభుత్వాన్ని కోరటం జరిగింది.

## 1970 సెప్టెంబరులో జంటనగరాలలో వచ్చిన వరదలు :

హైదరాబాదు, సికింద్రాబాదు జంట నగరాలలో 21-9-1970 తేదీన కనీవినీ ఎరుగని రీతిలో వర్షం కురిసిన సంగతి సభవారికి తెలిసినదే. దానివల్ల ఎంతో భీభత్సం ఏర్పడింది. హైద్రాబాదు నగరంలో లోతట్టు ప్రాంతాలు ముంపుకు లోనయ్యాయి. ఇళ్ళు దెబ్బతిన్నాయి. మురుగు కాలువలు, భూగర్భ మురుగు పారుదల ఏర్పాటుకూడా దెబ్బతిన్నది. అనేకమంది ప్రజలు చెప్పనలవికాని కష్టాలకు గురిఅయ్యారు, బాధలకు గురి

అయిన ప్రజలకు తక్షణ సహాయం అందజేయబడింది. ఇటువంటి ఉపద్రవాలు ముందు జరగకుండ నివారించడానికి లోతట్టు ప్రాంతాలలో నివసించే వారికి పునరావాస సౌకర్యాలు కల్పించడానికి దీర్ఘకాలిక కార్యక్రమాలుకూడ చేపట్టబడ్డాయి. భూసేకరణ, ఇండ్ల నిర్మాణం ఇండ్లను మరమ్మతు చేసుకోవడానికి తిరిగి నిర్మించుకోవడానికి అప్పుల మంజూరు కోసం ప్రభుత్వం రూ. 1 కోటి మంజూరు చేసింది. ఉపరితల, భూగర్భ నీటిపారుదల కాలువలు, రోడ్లు, భవనాల మరమ్మతు నిమిత్తం రూ. 2 కోట్లకు పైగా మంజూరు చేయబడింది. జంటనగరాలకు మరికొంత మొత్తం విడుదల కాగలదు.

1970 ఆగస్టు మాసంలో కురిసిన విపరీతమైన వర్షాలవల్ల ఆదిలాబాదు, నిజామాబాదు, మెదక్, ఖమ్మం, కర్నూలు, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాలుకూడ దెబ్బతిన్నాయి. సహాయ కార్యక్రమాలు, అప్పులు, పనుల నిమిత్తం రూ. 2.52 కోట్ల మొత్తం విడుదల చేయబడింది.

## 2. భూ సంస్కరణలు :

చట్టబద్ధమైన హక్కుల రికార్డును తయారుచేసి, నిర్వహించడం కోసం పథకం ఒకటి రాష్ట్రంలోని తెలంగాణా ప్రాంతంలో ప్రస్తుతం అమలులో వుంది. దానిని ఆంధ్ర ప్రాంతానికి కూడ విస్తరింపచేసే నిమిత్తం బిల్లును ప్రస్తుత సమావేశంలో ప్రవేశపెట్టి, జాయింట్ సెలెక్టు కమిటీకి పంపడం జరిగింది, ఆ బిల్లును 1971 ఆగస్టు 31 నాటికి నివేదికలో తిరిగి పంపవలసిందిగా ఆ కమిటీని కోరడం జరిగింది.

1971, జూన్ 5వ తేదీన లేదా అటుపిమ్మట జరిగిన అన్యాక్రాంతములు లేదా బదిలీలను రద్దుపరచడానికి, జిల్లా కలెక్టర్లు, ఇతరవిషయాలకు సంబంధించిన సవరణలను నిబంధించడానికినీ 1961, ఆంధ్రప్రదేశ వ్యవసాయ కమతాల గరిష్ఠ పరిమితి చట్టాన్ని ఇంకను సవరించు బిల్లును శాసనసభ ఆమోదించింది. అది ఇప్పుడు శాసన పరిషత్తుకు పంపబడుతున్నది.

రాష్ట్రంలోని తెలంగాణా ప్రాంతంలోగల వ్యవసాయ భూములను, కొన్ని షరతులకు లోబడి- భూమిదారులనుండి కౌలుదార్లకు తప్పనిసరి బదిలీని నిబంధించే 1950, ఆంధ్రప్రదేశ (తెలంగాణా ప్రాంతపు) కౌలుదారీ, వ్యవసాయ భూముల చట్టములోని 38 4ఇ విభాగమును ఆంధ్రప్రదేశ హైకోర్టు కొట్టివేసింది. అందువలన హైకోర్టు తీర్పులో సూచింపబడిన లోపాలను సరిదిద్దిన మీదట ఆ విభాగమును తిరిగి చెల్లుబడిచేస్తూ సవరణ చట్టము (1971లో 15వ చట్టము) చేయబడింది. సవరింపిన విభాగంలోని నిబంధనలను తెలంగాణా అంతటా త్వరితంగా అమలు జరిపేటట్లు చూడడానికి చర్యలు తీసుకోబడుతున్నాయి.

కౌలుదార్లు భూస్వాములకు చెల్లించవలసిన కౌలు రేట్లలో గణనీయమైన తగ్గింపు, స్వాస్థ్యపు భద్రత, భూమిదారు అమ్మదలచిన భూమిని కొనుగోలు చేయడంలో కౌలు

దారుకు మొదటి ప్రాధాన్యత హక్కు, కౌలుదారీ గరిష్ఠపరిమితి-ఈ విషయాలకు సంబంధించి నిబంధించే ఉద్దేశంతో, రాష్ట్రంలోని ఆంధ్రప్రాంతంలో అమలునందున్న 1956, ఆంధ్ర కౌలుదారీ చట్టాన్ని సవరించడానికి అవసరమైన శాసనం ఇదివరకే చేపట్టబడింది. ఇందుకోసం శాసనమండలి ఉభయసభలు ఆమోదించిన బిల్లు రాష్ట్రపతి ఆమోదం పొందవలసివుంది.

## 3. మధ్యస్థ స్వామ్యాల రద్దు :

ఆంధ్రప్రాంతంలోని ఎస్టేట్లు :- ఎస్టేట్ల రద్దుకు సంబంధించి ఇదివరకే అమలు నందున్న శాసనాన్ని పురస్కరించుకొని, రాష్ట్రమందలి ఆంధ్రప్రాంతంలో వున్న మొత్తం 11,206 ఎస్టేట్లలోను, ఎస్టేట్ల రద్దు చట్టంక్రింద వివిధ తరగతులకు చెందిన 11,131 ఎస్టేట్లను ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్నది. ఇంకా 75 ఎస్టేట్లను స్వాధీనం పరచుకోవలసివుంది. ఆ యా అధికార వర్గాలు తక్కిన ఎస్టేట్ల స్వామ్యం గురించి తుది నిర్ణయం చేయవలసి వున్నందున వాటివిషయంలో ప్రకటన జారీచేసే పని ఆపివేయాల్సి వచ్చింది.

తెలంగాణా ప్రాంతంలో జాగీర్లు :- 1358, ఫసలీ, ఆంధ్రప్రదేశ (తెలంగాణా ప్రాంతపు) జాగీర్లరద్దు రెగ్యులేషను క్రింద మొత్తం 975 జాగీర్లు స్వాధీనం చేసుకోబడినాయి. మొత్తం 975 జాగీర్ల విషయంలోను తాత్కాలిక కమ్యుటేషను అవార్డులు జారీచేయబడినాయి. 892 జాగీర్ల విషయంలో తుది అవార్డులుకూడ జారీ చేయబడినాయి. కాగా 64 జాగీర్ల విషయంలో రికార్డులు లేనందువల్ల ఆ కేసులు ముగింపు చేయబడినాయి.

## 4. భూమిశిస్తు బకాయిలపై వడ్డీ మాఫీ :

1864, శిస్తు వసూలు చట్టం, 7వ విభాగం ప్రకారం భూమిశిస్తు బకాయిలపై సాలుకు 6% వడ్డీ వుంటుంది. భూమిశిస్తు బకాయిలపై రావలసిన వడ్డీని లెక్కకట్టే పనిని ఇటీవలి సంవత్సరాలలో సరిగా చూడడంలేదని ప్రభుత్వ దృష్టికి వచ్చింది. లెక్కలను తయారుచేయడంలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. గడచిపోయిన ఫసలీలకు చెందిన వడ్డీని చాలాకాలం గతించిన తరువాత ఇప్పుడు వసూలు చేయడంవల్ల రైతులకు చిక్కులు ఏర్పడతాయి. అందుచేత రాష్ట్రంలో 1-7-1970 వరకు భూమిశిస్తు బకాయిలపై వడ్డీని (ఇదివరకే విధించకుండ వసూలు చేయకుండ వున్న మేరకు) విధించడాన్ని, వసూలు చేయడాన్ని మాఫీ చేయవలసిందిగా ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

పట్టాదారు ప్యాసు పుస్తకం :- చట్టబద్ధమైనవికాక యితర అనుభోగాన్ని రిజిష్టర్లను తయారుచేసి నిర్వహించడం గురించి ప్రభుత్వం ఇటీవలనే ఆదేశాలు జారీ చేసింది. భూములు వాస్తవంగా ఎవరి అనుభోగం క్రింద ఉన్నాయో వ్యక్తివారిగా ఈ రిజిష్టరులో తెలుపుతారు. భూమి విడిపట్టా క్రింద వున్నా, ఉమ్మడిపట్టా క్రిందవున్నా,

సర్వేనెంబరు సబుడివిజన్ అయినా కాకున్నా దానితో, నిమిత్తం లేకుండ ఆ యా వ్యక్తుల వాస్తవ అనుభోగంలో ఉన్నభూమి విస్తీర్ణాన్ని ఈ రికార్డులు తెలియబరుస్తాయి. అనుభోగ రిజిష్టరులో నుంచి భాగాలను ఎత్తి వ్రాసిన రూపంలో రైతులకు ప్యాసుపుస్తకాలు ఇవ్వాలనికూడ ఈ ఆదేశాలు సూచిస్తున్నాయి. ఆంధ్రప్రాంతంలో హక్కుల రికార్డు తయారయ్యేలోపుగాను తెలంగాణా ప్రాంతంలో హక్కుల రికార్డును, తాజాపరిచే లోపుగాను రైతులకు ఈ ప్యాసుపుస్తకం సౌకర్యవంతంగా ఉంటుంది.

గ్రామలెక్కలు :- రాష్ట్రంలోని రెండు ప్రాంతాలలోను ఒకేవిధమైన పద్ధతి అమలులో ఉండేటట్లు చూడడంకోసం గ్రామలెక్కలను సవరించి ఏకీకరించే సమస్యను ప్రభుత్వం పరిశీలిస్తున్నది. ఈ సంవత్సరం లోపుగానే ఈ విషయం నిర్ణయం తీసుకో బడుతుంది.

పరపతి ప్యాసు పుస్తకాలు, పైలెటు కార్యక్రమం :- ప్రతి రైతు విషయం లోను రెవిన్యూ రిజిస్ట్రీ పరపతి కార్డుగా ఉపయోగపడే నిమిత్తం దానిని మరింత ఆధునిక పరచే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నది. అట్టి విధానం రూపొందించినట్లయితే రైతులు ఆర్థికం సహాయంచేసే సంస్థలనుంచి ఋణాలు పొందడానికి వీలుపడగలదని సూచించబడింది. అట్టి విధానం రూపొందించడానికి తగిన శాసనం చేయడం అవసరం కావచ్చునని గుర్తించబడింది. పరపతి కార్డును తయారు చేయడం నిర్వహించడం ఋణాల మంజూరుచేసే సమయంలో, పరపతి కార్డును సమర్పించడం, దానిపై ఎండార్సు చేయడం తదితర విషయాల గురించి ఈ శాసనంలో నిబంధనలు చేయవలసి వుంటుంది. ఈ అంశం గురించి మరికొంత పరిశీలన జరిపేలోపుగా రెవిన్యూ రిజిస్ట్రీ-హక్కుల రికార్డును తాజాపరచడానికి ఇప్పుడున్న ఋణాది భారముల రికార్డును తయారుచేయడానికి రాష్ట్రంలోని 6 తాలూకాలలో పైలెటు ప్రాజెక్టు అమలుపరచడానికి 1970 జూలైలో ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం తూర్పుగోదావరి జిల్లా పెద్దాపురం తాలూకా, చిత్తూరుజిల్లా వాయల్పాడు తాలూకా, కర్నూలుజిల్లా కర్నూలు తాలూకా, నిజామాబాదు జిల్లా యెల్లారెడ్డి తాలూకా, నల్గొండజిల్లా హుజూరునగరు తాలూకా, హైదరాబాదు జిల్లా వికారాబాదు తాలూకా, ఎంపిక చేయబడ్డాయి. ఈ పనిని చేపట్టే నిమిత్తం ప్రత్యేక సిబ్బంది మంజూరు చేయబడింది.

జమాబందీ :- రాష్ట్రమందలి ఆంధ్రప్రాంతంలో జమాబంది తాలూకా ప్రధాన కార్యస్థానంలో జరుగుతుంది. కాగా తెలంగాణాలో ఒక తాలూకాలోని 3, 4 కేంద్రాలలో జరపడానికి ఆదేశాలున్నాయి. జమాబందీ పనిని మరింత ప్రయోజనకరంగాను, కట్టు దిట్టంగాను నిర్వహించడం గురించి ప్రభుత్వం పరిశీలించింది. ఇటుపై ప్రతి ఫిర్కా ప్రధాన కార్యస్థానంలో జమాబందీ జరపవలసిందిగా ఆదేశాలు జారీ అవుతున్నాయి. దీనివల్ల లెక్కలను కట్టుదిట్టంగా సరిచూడడానికి, క్షేత్ర తనిఖీలకు వీలు ఉంటుందని, గ్రామాధి కార్లకు పని భంగంవుండదని, రైతులు తమ యిబ్బందులు తొలగించుకోవడానికి సులభ తరంగా వుంటుందని భావించబడుతున్నది.

తెలంగాణాలో ఖారిజ్ ఖాతా భూముల శివాయ జమాబందీల ఆక్రమణ :- మన రాష్ట్రమందలి తెలంగాణా ప్రాంతంలో ఖారిజు ఖాతా భూములను ఆక్రమించుకొన్న వ్యక్తులపై జరిమానాలు విధించబడుతున్నాయని తెలుపుతూ పంపిన విన్నపాలు ప్రభుత్వానికి అందాయి. అట్టి ఆక్రమణదార్లు భూములులేని పేదవారై వుండి వారి ఆక్రమణక్రింద వున్న భూమి కేటాయింపు చేసేందుకు వారు అర్హులైనట్లయితే అటువంటి సందర్భాలలో జరిమానా విధించరాదని ప్రభుత్వం ఇటీవల స్పష్టంగా తెలియచేసింది. అట్టి కేసులను పరిష్కరించేటప్పుడు లేదా సమీక్షించేటప్పుడు జిల్లాకలెక్టర్లు ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకోవాలని ఆదేశించడం జరిగింది.

నీటితీరువ జరిమానాల మాఫీ :- ప్రభుత్వ నీటిపారుదల వనరులనుంచి క్రమవిరుద్ధంగా నీరు తీసుకొని భూములను సాగుచేసినందుకుగాను జరిమానాలు విధిస్తున్న విషయం గురించి ప్రభుత్వానికి పెక్కు విన్నపాలు అందాయి. కొన్ని సందర్భాలలో క్రమవిరుద్ధంగా నీరు తీసుకోవడమన్నది కేవలం సాంకేతికపరమైన అంశమని ఆవిధంగా నీరు తీసుకోవడంవల్ల మామూలు ఆయకట్టుకు జరిగే నీటి సరఫరా తక్కువ కాలేదని విన్నవించుకోబడింది. మామూలు ఆయకట్టు నుండి మినహాయించబడిన కొన్ని భూములకు నీరు పారుదల చేసుకొన్నందుకు కొన్ని సందర్భాలలో జరిమానాలు విధించబడుతున్నాయని, అయితే వాటికి ఆనుకొనివున్న భూముల ఉనికిని దృష్టియందుంచుకొన్నప్పుడు పై భూములకు తప్పనిసరిగా నీరుపారుదల చేసుకోవలసి వుంటుందని తెలియచేయబడినది. అనావృష్టి, తుఫాను కారణంగా వాయిదావేయబడిన అధిక జరిమానాలు, భూమిశిస్తు వసూళ్ళు కలిపి పెద్దమొత్తాలు అయ్యాయని అవి రైతులకు ఎంతో భారంగా ఉన్నాయని విజ్ఞప్తి చేయబడింది. ప్రభుత్వం ఈ విషయాన్ని పరిశీలించింది. ఏదైనా నీటిపారుదల వనరులనుంచి నీరు తీసుకొనిన సందర్భాలలోగాని క్రమవిరుద్ధంగా నీరుపారుదల చేసుకొన్నందువల్ల మామూలు ఆయకటుకు జరిగే నీటిసరఫరా తక్కువ కానటువంటి సందర్భాలలోగాని జరిమానా వసూళ్ళను మాఫీ చేయవలసిన విషయాన్ని దృష్టిలో ఉంచుకొని 1376 నుండి 1379 వరకు గల ఫసలీ సంవత్సరాలలో జరిమానాలు విధించబడిన లేదా విధించుటకు ప్రతిపాదింపబడిన కేసులను తిరిగి పరిశీలించవలసినదిగా కలెక్టర్లను ఆదేశిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఇతర కేసుల విషయంలో అట్టి ప్రతికేసు పరిస్థితులను దృష్టియందుంచుకొని మామూలు నీటితీరువ రేటుకు రెండింతలు మించకుండా జరిమానా మొత్తాన్ని నిర్ధారణ చేసేందుకు జిల్లా కలెక్టర్లకు అధికారం ఇవ్వబడింది.

1965 ఆంధ్రప్రదేశ్ చెఱకుపంట భూమిశిస్తు చట్టాన్ని రద్దుచేసే బిల్లును శాసనసభ ఆమోదించింది. ఆ బిల్లు ప్రస్తుతం శాసన పరిషత్తు పరిశీలనలో వున్నది.

## 5. భూముల కేటాయింపు :

భూములులేని పేదవారికి బంజరు భూములను కేటాయించే కార్యక్రమాన్ని సత్వరంగా అమలు పరచే ఉద్దేశ్యంతో రాష్ట్రప్రభుత్వం 1-11-69 తేదీ లగాయతు ఒకప్రత్యేక

కార్యక్రమాన్ని ప్రారంభించింది. 1969 నవంబరు నుంచి 1971 మార్చి ఆఖరువరకు భూములులేని పేదవారికి 9.86 లక్షల ఎకరాల బంజరు భూములు కేటాయించబడ్డాయి. బంజరు భూములను అనధికృత ఆక్రమణ క్రింద ఉంచుకొన్న అనర్హులైన శివాయ జమాబందీదార్లను తొలగించేటందుకుగాను ప్రత్యేక కార్యక్రమం క్రిందచర్యలు తీసుకోబడు తున్నాయి. 1969 నవంబరు నుంచి 1971 మార్చి వరకు అటువంటి వ్యక్తులనుండి 98.257 ఎకరాలమేరకు భూమిని స్వాధీనము చేసుకొని భూములులేని పేదవారికి కేటాయింపు చేయడానికి అవి అందుబాటులో ఉంచబడ్డాయి. ఇంతేకాక భూములులేని పేద వారికి కేటాయించే నిమిత్తం మరికొంత భూమిని అందుబాటులో వుంచేందుకు వీలుగా బంజరు భూములను అనధికృతంగా ఆక్రమించుకొని వున్న అనర్హులైన శివాయ జమాబందీదార్లను వాటినుండి తొలగించే పనిని సత్వరంగా పూర్తిచేయవలసిందని ఆదేశిస్తూ ప్రభుత్వం 1971 ఏప్రిలులో జిల్లా కలెక్టర్లందరికి ప్రత్యేక సూచనలను కూడా జారీచేసింది. ఇటీవల ఎన్. జి. ఓ. లు సమ్మె జరిపిన కారణంగాను తదితర కారణాల వల్లను ఈ విషయంలో పని చురుకుగా సాగలేదు. కాబట్టి ఇటీవల జరిగిన కలెక్టర్ల సమావేశములో అనర్హులైన శివాయ జమాబందీ దార్లను తొలగించవలసిన ఆవశ్యకతను గురించి మళ్ళీ నొక్కి చెప్పడం జరిగింది. ఇంకా 4.71 లక్షల ఎకరాలు కేటాయించ వలసి వున్నదని తెలియజేయబడంది. అందులో 1.50 లక్షల ఎకరాలు అర్హులైన శివాయ జమాబందీదార్ల ఆక్రమణలో వున్నదని, 1.18 లక్షల ఎకరాలు అనర్హులైన శివాయ జమాబంది దార్ల ఆక్రమణలో ఉన్నదని మిగతా 2.03 లక్షల ఎకరాలభూమి అనాక్రమిత భూమిగా ఉన్నదని తెలియజేయబడింది. ప్రత్యేక కార్యక్రమంక్రింది పని 1972 మార్చి ఆఖరు వరకు పూర్తి కాగలదని ఆశించబడుతున్నది.

పెక్కుమంది భూముల కేటాయింపు కోరుతున్నందువల్ల అడవులు లేనటువంటి ప్రాంతాలను, అడవులు ఉన్నప్పటికి అవి లాభదాయకంగా లేని ప్రాంతాలను రివిన్యూ అటవీ శాఖలకు చెందిన అధికారులు ఉమ్మడిగా తనిఖీ చేయాలని అడవుల ముఖ్య సంరక్షణాధికారి ద్వారా ఆ ప్రాంతాలయందలి భూములను అటవీ రిజర్వేషను నుంచి తొలగించే ప్రతిపాదనలను పంపవలసినదిగా ప్రభుత్వం ఉత్తర్వులు చేసింది. ఆ ప్రకారంగా ఆ అధికార్ల సమిష్టి బృందం ఉమ్మడిగా తనిఖీలు జరిపి రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో 1,23,886 ఎకరాల భూమిని అడవుల రిజర్వేషనునుండి తొలగించవలసినదిగా సిఫార్సు చేసింది. ప్రభుత్వం ఆ బృందం సిఫార్సులను ఆమోదించింది. ఆ భూములను రిజర్వేషను నుంచి తొలగించాలని, భూములులేని పేదవారికి కేటాయింపు చేసేందుకుగాను ఆ భూములపైగల చెట్లు చేమలు కొట్టివేయించిన మీదట వాటిని జిల్లా కలక్టర్లకు అప్పగించాలని ఆదేశిస్తూ ప్రభుత్వం 27-11-70 తేదీ గల ఆహార, వ్యవసాయశాఖ మిస్ నెం. 2201 జి.ఓ. లో ఉత్తర్వులు జారీచేసింది.

ఇంటి స్థలాలు :- మునిసిపాలిటీలలోను, ఇతర పట్టణాలలోను ప్రభుత్వ భూములను ఇంటి స్థలాల నిమిత్తం కేటాయించడానికి సంబంధించిన విధానం 21-వ బోర్డు స్థాయి వుత్తరువులో వున్నది. ఈసారి యీ వుత్తరువు నిబంధనలను తెలంగాణా

ప్రాంతానికి కూడా విస్తరింపచేయడానికి నిర్ణయించబడింది.

లంక భూముల కౌలు :- ఇదివరకు అనుసరిస్తున్న పద్ధతి ప్రకారం 100 ఎకరాలు, అంతకన్నా ఎక్కువ లంక భూములుగల గ్రామాలలో ప్రతి సంవత్సరం 1/3 వంతు విస్తీర్ణంగల లంక భూములు బహిరంగ వేలంలో అమ్మేటందుకు కేటాయించబడేవి. మిగిలిన 2/3 వంతు భూమిని అప్పటిలో వర్తించే ఉత్తరువునుబట్టి అర్హులైన వ్యక్తులతో కూడిన సహకార సంఘాలకు ఇచ్చేవారు. వివిధ వర్గాలనుంచి విన్నపాలు అందిన మీదట ప్రభుత్వం విధానాన్ని మార్పుచేసింది. 100 ఎకరాలు, అంతకంటే ఎక్కువ లంకభూములున్న గ్రామాలలో 1/3 వంతు భూమిని వేలంవేసే పద్ధతిని రద్దుపరచి అన్ని లంక భూములను భూములులేని పేదవారి సహకార సంఘాలకు కౌలుకు యివ్వాలని ప్రభుత్వం ఉత్తర్వుచేసింది. ఈ ఉత్తర్వు 1970 జూన్, 12 తేది నుంచి అమలులోనికి వచ్చినది.

## 6. సర్వే :

### సర్వేశాఖ పునర్ వ్యవస్థీకరణ

రాష్ట్రంలోని సెటిల్మెంట్లు, సర్వే మరియు లాండు రికార్డుల డైరక్టరేటులోని సర్వే. లాండు రికార్డుల విభాగం ఇప్పుడు నిర్వహిస్తున్న కార్య కలాపాలకు సంబంధించి ఎక్కువ సామర్థ్యాన్ని, ప్రయోజనాన్ని సాధించే వుద్దేశంతో ఆ విభాగాన్ని పునర్ వ్యవస్థీకరించే విషయంగురించి ప్రభుత్వం కొంతకాలంగా పరిశీలిస్తున్నది. పునర్ వ్యవస్థీకరించడం మూలాన సాధించదలుచుకున్న ముఖ్య లక్ష్యాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

(ఎ) రాష్ట్రంలోని జిల్లాలు అన్నిటిలోను జిల్లా స్థాయి సర్వే నిర్వహణ సిబ్బందిని పటిష్ఠం చేయడంద్వారా ల్యాండు రికార్డుల నిర్వహణను మెరుగు పరచడం,

(బి) రాష్ట్రంలో ఆంధ్రప్రాంతంలోని సర్వేకాని ఏజన్సీ ప్రాంతాల సర్వే పనిని త్వరితపరచడం;

(సి) భూమి సేకరణ, కేటాయింపు, ఉమ్మడి పట్టాల విభజన మున్నగు అవసరపు అంశాలను నిర్వహించడానికి రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలోవున్న సిబ్బంది తగినదిగా వుండేటట్లు చేయడం, దాని మూలంగా అదనపు సిబ్బందిని అప్పుడప్పుడు మంజూరుచేయడం, కొత్తవారిని చేర్చుకోవడం ఆ తరువాత వారిని తొలగించే అవసరం ఏర్పడదు.

ఆ ప్రకారంగా జిల్లా నిర్వహణ సిబ్బంది మున్నగువాటిని పటిష్ఠం చేయడం కోసం 29-5-71 వ తేదీగల రెవిన్యూ శాఖవారి జి. ఒ. మిస్. నెం. 473 లో ఉత్తరువులు జారీ చేయబడ్డాయి. పైన తెలిపిన ఉత్తరువుల ప్రకారం నిర్వహణ

కార్యాన్ని చూడడంకోసం రాష్ట్రంలోని ఒక్కొక్క జిల్లా ప్రధాన కార్యాలయంలోను ఒక ఇన్‌స్పెక్టరు, ఒక్కొక్క డివిజనులోను ఒక డిప్యూటీ ఇన్‌స్పెక్టరు, ఒక్కొక్క తాలూకాలోను ఒక సర్వేయరు, ఒక్కొక్క ఫిర్కాలోను ఒక డిప్యూటీ సర్వేయరు ఉంటారు. ఇన్‌స్పెక్టరు అధిపతిగాను, డిప్యూటి ఇన్‌స్పెక్టరు సహాయాధిపతిగాను ఒక్కొక్క జిల్లాకు అనుబంధంగా 20 మంది సర్వేయర్లతోకూడిన కార్య సాధక దళం కూడా ఒకటి వుంటుంది. సీనియరు డ్రాఫ్ట్సుమన్ అధిపతిగా 20/25 డ్రాఫ్ట్సు మన్ల నిర్వహణకు సంబంధించిన పనులను చూస్తారు.

ఏజన్సీ సర్వే :- రాష్ట్రంలోని సర్వేకాని షెడ్యూలు ప్రాంతాలను సర్వే చేయడం కోసం, దాని మూలంగా కమతాలకు సంబంధించి సక్రమమైన రికార్డులను నిర్వహించేటట్టు చూడడంకోసం, తద్వారా ఆదివాసుల ఆక్రమణలో వున్న భూములకు సంబంధించి వారిలో భద్రతా భావాన్ని కల్పించడంకోసం 1970 ఆంధ్ర ప్రదేశ్ షెడ్యూలు ప్రాంతాల రైత్వారీ సెటిల్మెంటు రెగ్యులేషను చేయబడి, 1-7-71 తేదీనుంచి అమలులోనికి తేబడింది. పార్వతీపురం, అనకాపల్లి, రాజమండ్రి, భద్రాచలం ప్రధాన కార్య స్థానాలుగా 1969-వ సంవత్సరంలో ఏజన్సీ సర్వే యూనిట్లు నాలుగు నెలకొల్పబడ్డాయి. ఇతర అంశాలతోపాటు ఏజన్సీ ప్రాంతాలలో సర్వే పనిని త్వరగా పూర్తి చేయాలని, 29-5-71 వ తేదీ గల రెవిన్యూ శాఖవారి మిస్. నెం. 473 జి. ఒ. లో ప్రభుత్వం నిర్ణయించింది. అందుగురించి తూర్పు గోదావరి జిల్లా పెద్దాపురంలో 20-7-71 వ తేదీనుంచి ఐదవ సర్వే పార్టీ ఒకటి నెలకొల్పబడింది. సుమారు 3,645 చదరపు కిలో మిటర్లను సర్వే చేయవలసి వుండగా అందులో 1,466 చదరపు కిలో మీటర్లను కొలవడం పూర్తి అయింది. తాత్కాలిక పట్టాలను ఇవ్వడంకోసం రెవిన్యూ అధికారులకు 548 చ. కి. మీ. ప్రాంతానికి సంబంధించిన రికార్డులు అందజేయబడ్డాయి.

జంట నగరాలు :- మొత్తం ప్రాంతం అంతా అంటే సుమారు 170 చ.కి.మీ. సర్వే చేయబడింది. అంతిమ తనిఖీ పనులకోసం 1-8-67-వ తేదీ నుంచి డిప్యూటీ కలెక్టరు హోదాగల అధికారి అంతిమ తనఖీ అధికారిగా నియమించబడ్డారు.

164.27 చ. కి. మీ. కు సంబంధించిన రికార్డులు అంతిమ తనిఖీ అధికారికి పంపడం జరిగింది. అందులో 87.65 చ. కి. మీ. కు సంబంధించిన రికార్డులు ఆయన నుంచి తిరిగి వచ్చాయి. 27.06 చ. కి. మీ. ప్రాంతానికి సంబంధించి మ్యాపులు తయారుచేయబడ్డాయి.

ఉమ్మడి పట్టాల విభజన :- ఉమ్మడి పట్టాలను విభజించే పథకం కొనసాగుతున్నది. ఆంధ్ర ప్రాంతంలోని జిల్లాలు అన్నిటిలోను మొత్తం 30,05,567 ఉమ్మడి పట్టాలు వుండగా అందు విచారణలను 7 ఉమ్మడి పట్టాలకు సంబంధించి స్పెషల్ డిప్యూటీ తహసిల్దారు విచారణలను పూర్తిచేశారు.

తెలంగాణాలో రీ సర్వే :- డయాగ్నలు, ఆఫ్‌సెట్ పద్ధతి ప్రకారం తెలం

గాణా ప్రాంతంలో రీ సర్వే చేయటానికి సంబంధించి మొత్తం తెలంగాణా ప్రాంతంలో అటవీ ప్రాంతంపోగా సుమారు 91. 246. 71 చ. కి. మీ. ప్రాంతాన్ని సర్వే చేయవలసివుండగా 31, 897 చ. కి. మీ. ప్రాంతానికి సంబంధించి కొలతలు పూర్తి అయ్యాయి. 17,265 చ.కి.మీ. ప్రాంతానికి సంబంధించి మ్యాపులుకూడా తయారుచేయబడ్డాయి. అందులో 265 చ. కి. మీ. ప్రాంతానికి సంబంధించిన మ్యాపులు హైదరాబాదులోని కేంద్ర సర్వే కార్యాలయంలో ముద్రించబడ్డాయి. డి. అండ్. ఓ. పద్ధతిప్రకారం తెలంగాణా ప్రాంతంలోని గ్రామాలను రీ సర్వే చేయటానికి సంబధించిన కార్యకలాపాలను కొనసాగించకుండా నిలుపుదల చేయవలసిందిగాను, తెలంగాణా ప్రాంతంలో రీ సర్వే పథకం ప్రకారం ఇదివరకే కొలతలు పూర్తిచేయబడిన గ్రామాలకు సంబంధించి రీ అసెస్మెంటు, మ్యాపింగు కార్యకలాపాలను త్వరగా పూర్తిచేయటానికి చర్య తీసుకోవలసిందిగాను ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

కమతాల రిజిష్టరును పరిష్కరించడంకోసం డిప్యూటీ తహశీల్దారు హోదాకు చెందిన అంతిమ తనిఖీ అధికార్లను తాలూకాకు ఒకరు చొప్పున 1970 ఆగస్టు నుంచి 10 తాలూకాలకు నియమించడం జరిగింది. ఈపని కొనసాగుతూ వున్నది.

## 7. రిజిస్ట్రేషను, స్టాంపులు :

రిజిస్ట్రేషను, స్టాంపులశాఖ మరింత సమర్ధవంతంగా పనిచేసేటట్లు చూడడం కోసం కొంతకాలంగా ప్రభుత్వం ఆ విషయంపట్ల శ్రద్ధ చూపుతున్నది. రిజిస్ట్రేషను కార్యాలయాలను సన్నిహితంగా పర్యవేక్షించేటట్లు చూడడంకోసం పర్యటన కాలాన్ని వృథాకాకుండా చూడడంకోసం రిజిస్ట్రేషను, స్టాంపుల శాఖను ప్రభుత్వం పునర్వ్యవస్థీకరించింది. ప్రస్తుతమున్న 15 రిజిస్ట్రేషను జిల్లాలను 5 ప్రాంతాలుగా విభజించటం జరిగింది. ప్రతి ప్రాంతం ఒక డిప్యూటీ ఇన్‌స్పెక్టరు జనరలు (రిజిస్ట్రేషను, స్టాంపులు) అజమాయిషీ క్రింద పనిచేస్తుంది.

ఆస్తులను విలువ తగ్గించి చూపడాన్ని అరికట్టడానికి తద్వారా స్టాంపు సుంకం నుంచి తప్పించుకోవడాన్ని నిరోధించడానికిగాను, పత్రంలో తెలిపిన ప్రతిఫలం లేదా విలువ నిజమైన మార్కెటు విలువకు సమానంగా లేదని భావించిన సందర్భాలలో ఆస్తి నిజమైన మార్కెటు విలువపై స్టాంపు సుంకాన్ని విధించేందుకు వీలుగా నిబంధనచేస్తూ భారత స్టాంపుల చట్టాన్ని తగు రీతిగా సవరించాలని సంకల్పించడమైనది. ప్రస్తుత సమావేశంలో దీనికి సంబంధించి ఒక బిల్లు ప్రవేశపెట్టబడింది. సదరు బిల్లు సెలెక్టు కమిటీకి పంపిన విషయం గౌరవనీయులైన సభ్యులకు విదితమే.

ఇంతవరకు అమలులోవున్న విధానాన్ని అనుసరించి ప్రయివేటు స్టాంపువెండర్ల నియామకం మొదలైన విషయాలను రెవిన్యూశాఖ చూస్తున్నది. స్టాంపులు పొందటంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గురించి ప్రయివేటు స్టాంపు వెండర్ల విధి నిర్వహణను గురించి రిజిస్ట్రేషను, స్టాంపుల శాఖాధికారులు బాగా తెలుసుకొంటున్నందుకు

వీలున్నందువల్ల ప్రభుత్వం ఈ విషయాన్ని పరిశీలించి ప్రయివేటు స్టాంపు వెండర్ల నియామకాలు మొదలైన విషయాలను రిజిస్ట్రేషను శాఖకు అప్పగిస్తూ ఉత్తరువులను జారీచేసింది.

స్టాంపు వెండర్లు బాగా పనిచేసేటట్లు చూసేందుకుగాను ప్రయివేటు స్టాంపు వెండర్లకు లభించే కమీషనుపై గరిష్ఠ పరిమితిని తొలగిస్తూ తద్వారా స్టాంపులు అధికంగా విక్రయిస్తే ఎక్కువ కమీషను లభించేటట్లుగా ఏర్పాటుచేస్తూ ఉత్తరువులు జారీ చేయడానికికూడా ప్రభుత్వం సంకల్పిస్తున్నది. పైలెటు ప్రాతిపదికపై ఒక జిల్లాలోని రిజిస్ట్రేషను కార్యాలయాలు నేరుగా ప్రజలకు స్టాంపులు విక్రయించేటందుకు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను ప్రభుత్వం సూత్రప్రాయంగా ఆమోదించింది. ఈ పథకం త్వరలోనే మంజూరు చేయబడగలదు.

## STATEMENT ON EXCISE DEMAND FOR 1971-72

**Introduction :**

Prohibition was withdrawn in the Andhra area of the State with effect from the 1st of November, 1969 from which date the Andhra Pradesh Excise Act,1968 became applicable to the entire State of Andhra Pradesh. The excise year 1970-71 thus represents the second year after the with-drawal of the prohibition During this year further efforts were made towards the streamlinig excise administration in the State.

**Sale of toddy and arrack shops :**

In Telangana auctions were held as usual for sendhi and arrack shops for the abkari year commencing from 1 st October, 1970. In all 5,440 sendhi and 2,956 arrack shops were sanctioned for auction. Out of these, 5,438 toddy and 2,929 arrack shops were auctioned. The combined total rental for toddy and arrack shops for the year 1970-71 was Rs. 1,190 lakhs against the corresponding figure of Rs. 1,107 lakhs for the previous year.

In the Andhra area for the excise year 1970-71, 5,274 toddy shops and 6,002 arrack shops were sanctioned for auction. Out of these 5 059 toddy and 5,063 arrack shops were auctioned. The total combined rental of toddy and arrack shops was Rs. 955 lakhs against the rental of Rs. 611 lakhs for the previous period ending 30th September, 1970.

**Leases to Co-operatives :**

As a measure of assistance to the toddy tappers, a number of sendhi shops in the Telangana area of the State are being leased to toddy co-operative societies without being put up for auction. The Government have also decided that during the year 1971-72 all the

leases in favour of co-operatives during the previous year will be renewed in their favour except where they have committed mal- practices or otherwise come to adverse notice. The procedure for renewal has also been simplified. Government have also decided that the annual increment in the rental should be limited to 5 per cent as against 6¼ per cent during the year 1970–71. Further as a special concession, Government have decided that societies in whose favour shops had been leased during the year 1969–70 but in whose favour leases could not be renewed on technical grounds during the year 1970–71 should also be considered for leases during the year 1971–72, subject to the condition that they had not come to adverse notice.

**Manufacture and supply of arrack :**

In the Telangana area arrack is manufactured in the Government distilleries at Narayanaguda and Kamareddy for supply to the arrack shops. The Government have issued orders for the departmentalisation of the operations relating to the transport of molasses and rectified spirit to these distilleries and have sanctioned the required vehicles for this purpose. In the Andhra area, arrack is being manufactured by private distilleries under agreement with the Department and supplied to the arrack shops in that region.

The Government have decided in principle to set up a new Government distillery in the Andhra Area of the State. The distillery is likely to be located in a suitable place in the coastal districts and is estimated to cost Rs. 50 lakhs.

A Co-operative Sugar Factory in Rayalaseema has been given a letter of intent for manufacture of alcohol.

**Establishment of arrack srpply depots :**

In pursuance of Government's policy to departmentalise the entire operation relating to the transport and supply of arrack, Government have sanctioned the establishment of 107 arrack depots in the Andhra area of the State and 71 arrack depots in Telangana and have also authorised the purchase of the necessary equipment for this purpose. In the Telangana area of the State 60 departmental depots have now been established; the 11 remaining depots are being run by the Government Power Alcohol Factory and will be taken over shortly In the Andhra area of the State so far 78 depots have been established and the remaining 29 will also be opened shortly.

Transport of arrack from the distilleries to the arrack supply depots has now been undertaken in tanker lorries owned or hired by the Excise Department.

**Manufacture and sale of Indian-made Foreign Liquor and Beer :**

At present 9 (nine) units manufacturing Indian made foreign liquor and one brewery are functioning in Andhra Pradesh.

6. The Government have been following a liberal policy in the grant of permission for the setting up of new units for the manufacture of Indian made foreign liquor and beer. From the 1st of January, 1970, 34 letters of intent have been issued for the manufacture of Indian made foreign liquor and beer. During the same period 3 licences were given for such manufacture.

Sale of Indian made foreign liquor and beer throughout the State of Andhra Pradesh is now regulated under the fixed fee licensing system with effect from 1st of October, 1970. The Government have been following a liberal policy in the licensing of shops for sale of Indian made foreign liquor and beer. There are at present over 800 licensees throughout the State.

**Excise Revenue :**

During financial year 1970-71, total excise revenue, after excluding refunds, amounted to Rs. 35.23 crores against a corresponding figure of Rs. 25.33 crores for the previous year. Excise revenues are expected to register a further rise during the year 1971-72

**Excise Administration and Eradication of Illicit Distillation :**

The success of excise administration and the proper realisation of excise revenue depends largely on the eradication of illicit distillation. In the Andhra area of the State particularly where illicit distillation had taken root during the prohibition period special steps were found necessary to control and put down this evil. Government have sanctioned the commissioning of a special flying squad equipped with a van to be attached to each Excise Superintendent in the Andhra area of the State to function as an effective mobile striking force. These are in addition to the flying squads attached to the Deputy Commissioners. In December, 1970 the Government also sanctioned a substantial increase in the field staff in the Andhra area of the State for effective enforcement of the Excise Act.

The Government have also issued instructions to the Excise Officers to take the assistance of the police force in undertaking raids to check illicit distillation. Further, with a view to facilitating the prompt investigation of offences, Government have sanctioned the establishment of two new laboratories for chemical analysis of samples at Guntur and Kurnool.

---

## అబ్కారీ డిమాండ్లపై వివరణ 1971-72

**ప్రస్తావన :**

రాష్ట్రంలోని ఆంధ్రప్రాంతంలో 1969 నవంబరు 1వ తేదీనుంచి మద్య నిషేధం ఉపసంహరించబడింది. అప్పటినుంచి 1963 ఆంధ్రప్రదేశ్ అబ్కారీ చట్టం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అంతటిలోను వర్తింపు చేయబడింది. 1970-71 అబ్కారీ సంవత్సరం మద్యనిషేధాన్ని ఉపసంహరించిన తర్వాత రెండవ సంవత్సరం అవుతుంది. ఈ ఏడాది రాష్ట్రంలో అబ్కారీ పరిపాలనను సక్రమంగా నిర్వహించటానికి తగు కృషి జరిగింది.

## కల్లు, సారా దుకాణాల విక్రయం :

తెలంగాణాలో ఎప్పటివలె 1970 అక్టోబరు 1వ తేదీనుంచి ప్రారంభమైన అబ్కారీ సంవత్సరానికి కల్లు, సారా దుకాణాలను వేలం వేయడం జరిగింది. మొత్తం మీద 5,440 కల్లు దుకాణాలు. 2,956 సారా దుకాణాలు వేలం వేయటానికి అనుమతించ బడ్డాయి. అందులో 5,435 కల్లు దుకాణాల విషయంలోను, 2,929 సారాదుకాణాల విషయంలోను వేలంపాటలు అయ్యాయి. 1970-71 లో కల్లు, సారాదుకాణాలను వేలం వేయగా వచ్చిన మొత్తం రూ, 1,190 లక్షలు, కాగా నిరుడు వేలంమీద వచ్చిన మొత్తం రూ. 1,107 లక్షలు.

1970-71 అబ్కారీ సంవత్సరానికి ఆంధ్రప్రాంతంలో 5,274 కల్లు దుకాణాలు, 6,002 సారాదుకాణాలు వేలం వేయటానికి అనుమతించబడ్డాయి. అందులో 5,059 కల్లు దుకాణాల విషయంలోను 5,063 సారాదుకాణాల విషయంలోను వేలంపాటలు అయ్యాయి. కల్లు, సారాదుకాణాలకు వేలం వేయగా వచ్చిన మొత్తం రూ. 955 లక్షలు. కాగా 1970 సెప్టెంబరు నెలతో అంతమైన కాలంలో వేలంమీద వచ్చిన మొత్తం రూ. 611 లక్షలు.

## సహకార సంఘాలకు కౌళ్ళు :

గీత పనివారికి సహాయం చేయడంకోసం రాష్ట్రంలోని తెలంగాణా ప్రాంతంలో గీత పనివారి సహకార సంఘాలకు కొన్ని కల్లు దుకాణాలను కౌలుకు ఇవ్వడం జరుగు తున్నది. సహకార సంఘాలు అక్రమంగా వ్యవహరిస్తే లేదా ఇతర విధంగా చెడ్డగా నోటీసులోనికి వస్తేతప్ప ఆ ముందు సంవత్సరంలో సంఘాలకు ఇచ్చిన కౌళ్ళను 1971-72 లో పునర్నవీకరించటానికి కూడా ప్రభుత్వం నిర్ణయించింది. పునర్నవీకరించే విధానంకూడా సులభతరం చేయబడింది. సాలు సాలుకు దుకాణాల బాడుగను 6 1/4 శాతం చొప్పున కాకుండా 1970-71లో 5 శాతం ఎక్కువ చేయటానికి కూడా ప్రభుత్వం నిశ్చయించింది. అంతేకాకుండా ప్రత్యేక సౌకర్యంగా దుకాణాలను 1969-70లో కౌలుకు ఇచ్చి 1970-71లో సాంకేతిక కారణాలమీద పునర్నవీకరణ చేయటానికి వీలులేకుండా వున్న సంఘాలు చెడ్డగా నోటీసులోనికి రానిపక్షంలో 1971-72లో వాటి కౌళ్ళ విష యాన్ని పరిశీలించటానికి కూడా ప్రభుత్వం నిర్ణయించింది.

## సారా తయారీ, సరఫరా :

తెలంగాణాలో సారాదుకాణాలకు సరఫరాచేసే నిమిత్తం నారాయణగూడా,

కామారెడ్డిలలోని ప్రభుత్వ సారాబట్టీలలో సారా తయారుచేయబడుతున్నది. ఈ సారా బట్టీలకు బెల్లపుమడ్డి, శుద్ధిచేసిన స్పిరిటును రవాణాచేసేపని, శాఖపరం చేయడం కోసం ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఇందుకోసం ప్రభుత్వం అవసరమైన వాహనాలను కూడా మంజూరు చేసింది. ఆంధ్రప్రాంతంలో శాఖతో ఒప్పందం చేసుకున్నమీదట ప్రయివేటు సారాబట్టీలలో తయారైన సారా ఆ ప్రాంతంలోని సారాదుకాణాలకు సరఫరా చేయబడుతున్నది.

రాష్ట్రంలోని ఆంధ్రప్రాంతంలో కొత్తగా ప్రభుత్వ సారాబట్టీ నొకదాన్ని నెల కొల్పటానికి సూత్రప్రాయంగా ప్రభుత్వం నిర్ణయించింది. కోస్తా జిల్లాలలో అనువైన ప్రాంతంలో ఈ సారాబట్టీ నెలకొల్పబడుతుంది. ఇందుకు రూ. 50 లక్షలు ఖర్చు అవుతుందని అంచనా వేయబడింది.

రాయలసీమలోని సహకార పంచదార ఫ్యాక్టరీ ఒకదానికి సారా తయారుచేయటానికి అనుమతి ఇవ్వబడింది.

## సారా సరఫరా డిపోల ఏర్పాటు :

సారాయిని రవాణా చేయటానికి, సరఫరా చేయటానికి సంబంధించిన పూర్తి పనులన్నిటిని శాఖపరం చేయాలని ప్రభుత్వం నిర్ణయించుకొన్న విధానం దృష్ట్యా ఆంధ్రప్రాంతంలో 107 సారా డిపోలను తెలంగాణా ప్రాంతంలో 71 సారా డిపోలను ఏర్పాటు చేయటానికి ప్రభుత్వం మంజూరు చేసింది. అంతేకాకుండా ఇందుకు అవసరమైన సరంజామాను కొనుగోలు చేయటానికికూడా అనుమతి ఇచ్చింది. రాష్ట్రంలోని తెలంగాణా ప్రాంతంలో ప్రస్తుతం 60 శాఖీయ డిపోలను నెలకొల్పడం జరిగింది. మిగతా 11 డిపోలను ప్రభుత్వ పవర్ ఆల్కహాల్ ఫ్యాక్టరీ నిర్వహిస్తున్నది. వాటిని కూడా త్వరలో స్వాధీనం చేసుకోవడం జరుగుతుంది. రాష్ట్రంలోని ఆంధ్రప్రాంతంలో ఇంతవరకు 78 డిపోలు నెలకొల్పబడ్డాయి. మిగిలిన 29 డిపోలు త్వరలో ప్రారంభించ బడతాయి.

ఆబ్కారీశాఖ సొంత టాంకరు లారీలలోను లేదా అద్దెకు తెచ్చు కొన్నవాటిలోను సారా బట్టీలనుంచి డిపోలకు సారా రవాణా చేయబడుతున్నది.

## విదేశీరకం భారతీయ మద్యం, బీరు తయారీ అమ్మకం :

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో విదేశీరకం భారతీయ మద్యాన్ని తయారీచేసే యూనిట్లు తొమ్మిది, బ్రూవెరీ ఒకటి పనిచేస్తున్నాయి. విదేశీరకం భారతీయ మద్యాన్ని, బీరును తయారుచేయడం కోసం కొత్త యూనిట్లను మంజూరు చేయడంలో ప్రభుత్వం ఉదారవైఖరిని అనుసరిస్తున్నది. విదేశీరకం భారతీయ మద్యాన్ని, బీరును తయారు చేయడం కోసం 1970 జనవరి 1 నుంచి 34 అనుమతి పత్రాలు జారీచేయబడ్డాయి. అదేకాలంలో అట్టి తయారీకోసం 8 లైసెన్సులు ఇవ్వబడ్డాయి.

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అంతటా విదేశీరకం భారతీయ మద్యం. బీరు యొక్క విక్రయం 1970 అక్టోబరు 1 నుంచి నిర్ణీత రుసుం లైసెన్సింగు విధానం క్రింద క్రమబద్ధం చేయబడుతున్నది, విదేశీరకం భారతీయ మద్యం. బీరును అమ్మడం కోసం దుకాణాలను లైసెన్సును ఇవ్వడంలో ప్రభుత్వం ఉదారవైఖరిని అనుసరిస్తున్నది. ప్రస్తుతం రాష్ట్ర మొత్తంమీద ఇలాంటి లైసెన్సులు పొందినవారు 800 పైగా ఉన్నారు.

**అబ్కారీ ఆదాయం :**

వాపసుచేసిన పైకాలను మినహాయించిన మీదట 1969-70లో వచ్చిన మొత్తం అబ్కారీ అదాయం రూ. 25.33 కోట్లు కాగా 1970-71 ఆర్థిక సంవత్సరంలో రూ. 35.23 కోట్లు, అబ్కారీ ఆదాయం 1971-72లో ఇంకా పెరగగలదని ఆశించ బడుతున్నది.

**అబ్కారీ పరిపాలన—అక్రమ సారా తయారీ నిర్మూలన :**

అబ్కారీ పరిపాలన విజయవంతంగా నిర్వహించబడడం, అబ్కారీ ఆదాయం సక్రమంగా రాబట్టగల్గడం అక్రమ సారా తయారీని నిర్మూలన చేయడంమీద ఎక్కువగా ఆధారపడి ఉన్నది. ఆంధ్రప్రాంతంలో మద్యనిషేధం అమలులోవున్న కాలంలో అక్రమంగా సారా తయారుచేయడం ఎక్కువైంది. అందుచేత ముఖ్యంగ ఆ ప్రాంతంలో ఈ దురాచారాన్ని నిరోధించడానికి, నిర్మూలించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం అవసరం. ఇందుకుగాను ప్రత్యేక సంచార దళాలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం మంజూరు చేసింది. అవి సమర్థవంతమైన సంచార దళాలుగా పనిచేయడానికి వీలుగా ఆంధ్రప్రాంతంలోని అబ్కారీ సూపరింటెండెంట్ ఒక్కొక్కరికీ ఒక వాహనాన్ని సమకూర్చడం జరిగింది. ఈ దళాలు డిప్యూటీ కమీషనర్ల ఆధ్వర్యంలోవున్న సంచార దళాలకు అదనంగా ఉంటాయి. అబ్కారీ చట్టాన్ని సమర్థవంతంగా అమలుజరపడం కోసం 1970 డిసెంబరులో ఆంధ్రప్రాంతంలో క్షేత్ర సిబ్బందిని ప్రభుత్వం ఎక్కువగా మంజూరు చేసింది.

అక్రమ సారా తయారీని నిరోధించే విషయంలో దాడులు జరిపేటప్పుడు పోలీసు వారి సహాయాన్ని తీసుకోవలసిందిగా అబ్కారీ అధికారులకు ప్రభుత్వం ఆదేశాలనుకూడ జారీచేసింది. అంతేకాకుండ నేరాలను సక్రమంగా దర్యాప్తు చేయడంలో తోడ్పడగలందులకు మచ్చులను రసాయనిక విశ్లేషణంచేయడం కోసం గుంటూరు, కర్నూలులో క్రొత్తగా రెండు ప్రయోగశాలలను నెలకొల్పడానికి ప్రభుత్వం మంజూరు చేసింది.

## STATEMENT ON SALES TAX DEMANDS FOR 1971-72.

The Commercial Taxes Department is adminstering the following Acts :

1) Andhra Pradesh General Sales Tax Act, 1957.
2) Andhra Pradesh Entertainments Tax Act, 1939.
3) Central Sales Tax Act, 1956.
4) Hyderabad Horse Racing and Betting Tax Regulation, 1358 F.

The above Acts are administered by the Commissioner of Commercial Taxes, who is assisted by Deputy Commissioners and Commercial Tax Officers, Deputy Commercial Tax Officers and Assistant Commercial Tax Officers in the administration of the Acts. The entire State is divided into 7 divisions, eachdheaded by a Dy. Commissioner. Each division is divided into circles. The Commercial Tax Officers are in charge of circles comprising of a Revenue District or comprising of three or four Revenue Taluks, depending on the revenue potential of the area, and are assessing authorities in respect of Sales Tax for dealers whose total turnover is Rs. 3 lakhs and above per year. They are also the First Appellate authorities for dealers whose total turnovers are less than Rs. 50,000/- per year. Deputy Commercial Tax Officers are assessing authorities for dealers with a total turnover of less than Rs. 3 lakhs. Assistant Commercial Tax Officers exercise the powers of assessment in respect of dealers having a turnover of Rs. 40,000/- and below and whose assessments are transferred to them by the Deputy Commercial Tax Officers concerned. There are 5 posts of Assistant Commissioners for disposal of appeals against assessments from dealers with a total turnover of more than Rs. 50,000/- per year.

Another post of Assistant Commissioner was created and attached to Board to test check the assessments made by the Subordinate Officers and for making case studies.

Under section 3 of the Andhra Pradesh General Sales Tax Act, 1957 the State Government appointed an Appellate Tribunal consisting of a Chairman who is a judicial officer not below the rank of a District Judge, one Department Member not below the rank of a Deputy Commissioner of Commercial Taxes and one Accountant Member.

In the year 1962, a study of Sales Tax structure was undertaken by Dr. P. S. Lokanathan the then Director-General of the National Council of Applied Economic Research, New Delhi. Certain amendments were made to the Andhra Pradesh General

Sales Tax Act, 1957 based on the recommendations of the Council. As many years have elapsed since the last general review of the State sales tax law had been undertaken. on the recommendation made by the Sales Tax Advisory Committee, the Government requested the Dirdctor-General of the National Council (Sri Bhoothalingam) to undertake a study of the sales tax structure in the Andhra Pradesh State. The National Council has submitted its report and it is under examination of the Government.

The revenue derived during the last three years under the various Acts was as under :

| Name of the Act. | 1967-68 | 1968-69 | 1969-70 | 1970-71 (R. E.) | 1971-72. (B.E.) |
|---|---|---|---|---|---|
| | | | (Rupees in Crores) | | |
| Andhra Pradesh General Sales Tax Act | 30.17 | 36 05 | 39.99 | 41.50 | 51-00 |
| Central Sales Tax Act. | 2.34 | 3.06 | 3.16 | 4.00 | 4.20 |
| Andhra Pradesh Entertainments Tax Act. | 3.27 | 3.59 | 3.79 | 4.09 | 4.44 |
| | (Rupees in lakhs) | | | | |
| Hyderabad Horse Racing & Betting Tax Regulation, 1358 F. | 11.48 | 15.67 | 19.01 | 19.50 | 22.00 |

---

## DEMAND No. LV—CAPITAL OUTLAY ON SCHEMES OF GOVERNMENT TRADING—DAIRY WING :

I rise to move the Demnd for Rs. 9,25,17,900 in respect of Dairying Non-Plan Schemes.

Agriculture is the mainstay for the livelihood of millions of farmers in Andhra Pradesh as this State is predominantly an agricultural State. With more and more acreage being brought under assured irrigation under the multipurpose projects like Pochampad and Nagarjunasagar and mechanised cultivation being employed extensively in these areas there is vast need for utilising this potential and also for combining ancilliary activities like Dairy farming for improving the economy of the farmers further. As Dairying contri-

butes significantly in improving the economic conditions of the rural farmers, there is every need to foster this vital industry with the dual objeot of providing a profitable subsidiary occupation to the farmer and also improving the National Diet with Protien rich milk foods. The State has so far been renowned for its contribution of surplus food grains to the Country's food requirements. With the ushering of the white revolution, it is also possible for Andhra Pradesh to wipe out the deficit of Dairy products in the country.

As the State has also very great potential and promise for Dairy Development activities, adequate importance has been assigned for exploiting this potential by the State Government and towards creating necessary infra-structural marketing facilities, for successfully implementing the Dairy Schemes in the State. Consequently a very thoughtful scheme, viz, the gigantic Integrated Milk Project has been undertaken under the public sector as a Plan Scheme involving an outlay of Rs. 4.35 crores. This project envisages the tapping of vast surplus milk potential available in the Krishna, Guntur and West Godavari districts and connecting the same to the demand for quality milk in the cities of Hyderabad and Secunderabad. Of late the area around Hyderabad also improved considerably in milk production.

Realising the immense economic value of the Dairy Schemes in improving their economy, the farmers have taken to this subsidiary occupation in an encouraging manner as a potential source of ready income. The integrated Milk Project has acquired great popularity and the pressure of public representation for starting many dairy units including Cooling and Chilling Centres is growing day by day. The greatest beneficiaries under this scheme are the Weaker Sections, Small Farmers and Landless Agricultural Labour. About 100 Special Milk Co-operatives have been organised for releasing loans to such producers who do not have any agricultural holding or with a holding which is less than two acres. Under each such society, 37 members will be from the agricultural labour who have no landholding and 13 members will be from farmers who have two acres or less of holding. Loans will be advanced to these people to enable them to purchase the milch animals and supply milk. The loan will be initially limited to Rs. 750 per head. In this connection. the Government have also given the guarantee to the State Apex Bank to the extent Rs. 50.00 lakhs to facilitate the flow of credit to these Societes. In Telangana area Rs. 20.00 lakhs by the Government and Rs. 20.00 lakhs by the Commercial Banks were given as loans. till now for purchase of milch animals.

The Milk Schemes have also proved very useful from the consumers point of view because the consumers in about 20 cities and

towns are able to draw assured quantity of milk in hygienic manner. The cost of milk is also very reasonable compared to the cost charged by the private trade. In addition, welfare programmes like subsidised milk distribution to the low income groups in the slum areas, supply of milk to the school going children under the 'CARE, programme and the crash programme for 0 to 3 age-group children are being implemented in the twin cities to provide better nutrition to the low-income group population and children. In all 1,60,000 liters of milk is sold daily from various dairies in the state.

The demand provides for required finances for milk and operational costs for 1971-72, A sum of Rs. 9.25 crores has been provided under this budget head for Integrated Milk Project as indicated below :

| | | Rs. |
|---|---|---|
| 1. | Purchase of Milk ... ... | 6,82,29,800 |
| 2. | Operational Cost ... ... | 1,49,71,800 |
| 3. | Staff ... ... | 48,44,300 |
| 4. | New Schemes ... ... | 34,72,000 |
| 5. | "Operation Flood" Programme ... | 10,00,000 |
| | Total ... | 9,25,17,900 |

If there is milk potential in certain areas more number of Cooling or Chilling Centres are being established to give a wider coverage to the producers and consuming public. In this programme it is also ensured that regional parity among Telangana, Rayalaseema, and Coastal Andhra is maintained. No doubt more emphasis has been given for Dairy Schemes in Telangana area with the specific object of making the Central Dairy, Hyderabad self-sufficient and reduce its dependence of supplies from Vijayawada.

Beneficial as the Scheme is to the farmer on the one hand and to the consuming public on the other, Government have endeavoured to cover all the districts in the State with one or more dairy units. Progressively, more and more units will be established in the districts.

To give greater flexibility and to add to the operational efficiency of all the Milk Schemes, the Government have decided to form a Dairy Corporation to take care of all the future working of the several dairies in the State. With this and also with the prospect of launching the Operation Flood Schemes in the State it is hoped that Dairying would make substantial contribution towards the

economy of the farmers and cater to the needs of the public in increasing numbers.

The details of Plan funds and the new proposals under "22-Animal Husbandry" will be placed before the House when the main demand under "22-Animal Husbandry" is moved in the House on 18th August, 1971. During that demand the detailed achievements under Dairying and Milk Supply Schemes will be placed before the House.

---

## 1971–72 సంవత్సర పాడి పరిశ్రమశాఖ

## డిమాండు నెం. LV గురించి వివరణ

1971-72 సం॥లో నాన్‌ప్లాను పద్దుక్రింద పాడి పరిశ్రమ శాఖకు సంబంధించిన LV-డిమాండు క్రింద 9.25 కోట్ల రూపాయలకు సభవారి ఆమోదము నిమిత్తం ప్రతిపాదిస్తున్నాను.

ఆంధ్రప్రదేశ్‌లో లక్షలాది ప్రజలకు వ్యవసాయమే ప్రధానమైన జీవనాధారంగా వుంటున్నది. కాని పాడిలేని దేశానికి భవిష్యత్తులేదు. మన గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మకమైన అభివృద్ధిని కలిగిస్తున్న పాడిపరిశ్రమ కార్యక్రమాలు, ప్రగతిపథంలో పురోగమిస్తూ రాష్ట్రంలో శ్వేత విప్లవశకానికి పునాదులు వేశాయి. జీవనదులతో పొంగి పొరలుతూ పసిడిపంటలకు నిలయమై, 'అన్నదాత'గా ఖ్యాతిగాంచిన ఆంధ్రప్రదేశ్-పేదరికాన్ని పారద్రోలే పాడిపరిశ్రమ కార్యక్రమాలతో 'క్షీరదాత'గా ఖ్యాతిగాంచేరోజు వచ్చిందని, గౌరవ సభ్యులకు తెలుపడానికి సంతోషంగా వుంది. పాడిపరిశ్రమలో సన్నకారు రైతులు వ్యవసాయ కూలీలు- బలహీనవర్గాలకు ఉజ్వల భవిష్యత్తు వుందని ప్రజలకు, ప్రభుత్వానికి బాగా నమ్మకం కలిగింది. నాగార్జునసాగర్, పోచంపాడు వంటి బహుళార్థకమైన ప్రాజెక్టుల క్రింద, నమ్మకమైన నీటిపారుదల వసతులతో-అనేక ఎకరాలు విస్తారంగా సాగుబడిలోకి వచ్చే యీ ప్రాంతాలలో పాడిపరిశ్రమ కార్యక్రమాలద్వారా రైతుల ఆర్థిక స్థితిగతులు, యింకా మెరుగుపరచడానికి, జాతి ఆరోగ్యానికి అధికపాల ఉత్పత్తికిగల అవకాశాలను సద్వినియోగం చేసుకోవలసిన అగత్యం యెంతో వుంది.

మన రాష్ట్రంలో పాడిపరిశ్రమ అభివృద్ధికి ఎన్నో అవకాశాలు-మంచి భవిష్యత్తు వుంది. పాలపథకాలు, విజయవంతంగా అమలుచేయడానికిగాను, రాష్ట్ర ప్రభుత్వం, పాలకు తగిన మార్కెటు సదుపాయాలు కలుగజేసే ప్రణాళిక ఒకటి రూపొందించింది. అట్లా 4.34 కోట్ల రూపాయల పెట్టుబడితో ప్రణాళికా పథకంగా బృహత్తరమైన సంయుక్త పాలసరఫరా కార్యక్రమం, ప్రభుత్వ రంగంలో చేపట్టడం జరిగింది. కృష్ణా,

గుంటూరు, పశ్చిమగోదావరి జిల్లాలలో అదనంగా లభించే పాలఉత్పత్తి ప్రాంతాలను, నాణ్యమైన పాలకు మంచి గిరాకీగల హైదరాబాదు, సికిందరాబాదు నగరాలతో ముడి పెట్టడం జరిగింది. ఈమధ్యనే, హైదరాబాదు చుట్టుపట్టు ప్రాంతాలలో కూడా పాలఉత్పత్తి అభివృద్ధికి ఎన్నో అవకాశాలు వున్నట్లు ఋజువైంది.

పాడిపరిశ్రమలో రైతులు, తాము పొందే ఆర్థిక లాభాలను గుర్తించి, దీనిని తక్షణ ఆదాయాన్నిచ్చే అనుబంధ వృత్తిగా ఎంతో ఉత్సాహంతో స్వీకరిస్తున్నారు. సంయుక్త పాలప్రాజెక్టు దినదిన ప్రవర్థమానమై ప్రజాభిమానాన్ని చూరగొన్నది. ప్రజలు కొత్త కూలింగ్ సెంటర్లు, చిల్లింగ్ సెంటర్లు ప్రారంభించమని కోరుతున్నారు. ముఖ్యంగా ఈ పథకం భూవసతిలేని వ్యవసాయ కూలీలు, బడుగువర్గాల వారికి ఎంతో ప్రయోజనకరంగా ఉంది. ఇందుకు సుమారు 150 పాల సహకార సంఘాలు రెండు ఎకరాలకు తక్కువగాఉన్న ఉత్పత్తిదారులకు ప్రత్యేకంగా అప్పులివ్వడానికిగాను ఏర్పాటుచేయబడ్డాయి. ప్రతి సొసైటీలో 37 మంది భూవసతిలేని వ్యవసాయ కూలీలు, మరియు 13 మంది రెండు యకరాలవరకు భూవసతిగల సన్నకారు రైతులు సభ్యులుగా ఉంటారు. ప్రతి సభ్యునికీ పాడిపశువులు కొనడానికి, పాలు సప్లయి చేయడానికిగాను రూ. 750 అప్పుగా యివ్వబడును. ఈ సందర్భంలో సొసైటీలకు అప్పులు ఇవ్వడానికిగాను రాష్ట్ర ఎపెక్సు బ్యాంకుకు 55 లక్షల రూపాయలకు ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇంతవరకు తెలంగాణా ప్రాంతంలో పాడిపశువులు కొనడానికి ప్రభుత్వం తరఫున 20 లక్షల రూపాయలు, వాణిజ్య బ్యాంకులద్వారా 20 లక్షల రూపాయలు అప్పులుగా ఇవ్వబడ్డాయి.

పాలు వినియోగదారుల దృష్ట్యాకూడా పాలపథకాలు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నాయి. రాష్ట్రంలోని 20 పట్టణాలకు పాలు సరసమైన ధరకు సప్లయి చేయడం జరుగుతున్నది.

సబ్సిడీ పాలసంపిణీ పథకం క్రింద మురికి ప్రాంతాలలో ఉండే తక్కువ ఆదాయంగల కుటుంబాలకు పాలు సప్లయి చేయబడుతున్నాయి. CARE సంస్థ కార్యక్రమం క్రింద జంటనగరాలలో బడిపిల్లలకు మరియు తక్కువ ఆదాయంగల ప్రజల పిల్లలకు పుష్టికరమైన ఆహారం యివ్వడానికిగాను, మూడు సంవత్సరాల లోపు చంటిపిల్లలకు ఉచితంగా పాలు సప్లయి చేయబడుతున్నాయి. మొత్తంమీద రాష్ట్రంలోని ప్రభుత్వ డెయిరీలద్వారా ప్రతిరోజూ 1,69,000 లీటర్ల పాల అమ్మకం జరుగుతోంది.

ఈ డిమాండు 1971-72 సంవత్సరంలో ఉత్పత్తిదారులనుండి పాలు కొనుగోలు చేయడానికిగాను మరియు ఆపరేషనల్ ఖర్చుల అవసరాలకుగాను కోరడమైనది. ఈపద్దు క్రింద సంయుక్త పాలప్రాజెక్టు కొరకు దిగువ చూపిన విధంగా రూ. 9.25 కోట్లు

Appendix :
Demand No. LV — Capital Outlay
on Schemes of Goverment Trading
— Diary Wing

కేటాయించడమైనది :

| | | రూపాయలు |
|---|---|---|
| 1. పాలకొనుగోలు | .... | 6,82,29,800 |
| 2. ఆపరేషనల్ ఖర్చులు | .... | 1,49,71,800 |
| 3. సిబ్బంది | .... | 48,44,300 |
| 4. కొత్తపథకాలు | .... | 34,72,000 |
| 5. ఆపరేషన్ఫ్లడ్ కార్యక్రమం | .... | 10.00,000 |
| మొత్తం | .... | 9,25,17,900 |

పాలఉత్పత్తికి ఎక్కువ అవకాశాలుగల ప్రాంతాలలో ఎక్కువ పాలఉత్పత్తిదారులు మరియు వినియోగదారుల ప్రయోజనం కొరకు కూలింగ్ సెంటర్లు, చిల్లింగ్ సెంటర్లు స్థాపించబడుతున్నాయి. ఈ సందర్భంలో తెలంగాణా, రాయలసీమ, కోస్తా అంధ్రప్రాంతాలకు ప్రాంతీయ సరిసమానమైన స్థాయిలో కార్యక్రమాలు రూపొందించబడ్డాయి. హైదరాబాదు డెయిరీని స్వయం సమృద్ధంగా తయారుచేయడానికేగాక, విజయవాడ పాలమీద ఆధారపడటాన్ని తగ్గించడానికి, తెలంగాణాలో పాడిపథకాలకు ఎక్కువ ప్రాధాన్యత యివ్వడం జరుగుతోంది.

రైతుల మరియు పాల వినియోగదారుల ప్రయోజనం దృష్ట్యా, రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ఒకటి లేక అంతకు ఎక్కువ పాల పథకాలు అమలు చేయడానికి కృషిజరుగుతోంది. క్రమేణా అన్ని జిల్లాలలోకూడా ఎక్కువ కేంద్రాలు స్థాపించబడతాయి.

రాష్ట్రంలోని అన్ని ఆపరేషనల్ పాలపథకాలలో ఖర్చులు తగ్గించి, పనిపాటవ శక్తిని పెంచడానికేగాక అనేక డెయిరీల భవిష్యత్ కార్యక్రమలు నిర్వహించడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డెయిరీ కార్పొరేషన్ నొకదానిని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది.

రాష్ట్రంలో డెయిరీ కార్పొరేషన్ రూపొందడం, మరియు ఆపరేషన్ఫ్లడ్ కార్యక్రమాలు అమలుజరుపడంతో, పాడిపరిశ్రమద్వారా, రైతుల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడటమేగాక, వినియోగదారులు సరసమైన ధరకు నాణ్యమైన పాలు పొందగలుగుతారని ఆశించవచ్చు.

Appendix :
Demand No. LV — Capital Outlay on Schemes of Government Trading — Dairy Wing.

22 పశుసంవర్ధక డిమాండు క్రింద ప్రణాళికా నిధులలో, కొత్త పథకాలు, ఏ విధంగా అమలుపరచబడనున్నవో, వాటి వివరాలు ఆగస్టు 18వ తేదీన, 22-పశు సంవర్ధక డిమాండు చర్చకు వచ్చేరోజున సభముందు ఉంచబడును.

పాడి పరిశ్రమశాఖా పథకలు సాధించిన ఫలితాల పూర్తి వివరాలు, 22 - పశు సంవర్ధక డిమాండు చర్చ సందర్భములో సభవారికి స్పష్టీకరించబడును.